UNIVERSAL
LIBRARY
OU_206121
UNIVERSAL
LIBRARY

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T81 | D53C Accession No. T 1731

Author చరిగొండ ధర్మన్న

Title చిత్రభారతము .

This book should be returned on or before the date last marked below.

శ్రీ ర స్తు.

చిత్ర భారతము

చరికొండ ధర్మన్న ప్రణీతము

చెన్నపురి

వావిళ్ల రామస్వామిశాస్త్రులుఅండ్ సన్సు వారిచేఁ

ప్రకటితము.

1934

All Rights Reserved.

వేంకట్రామ అండ్ కో.,
నెం. 3993, మార్కెట్టు వీధి,
సికింద్రాబాదు.

PRINTED BY
V. VENKATESWARA SASTRULU
of V. RAMASWAMY SASTRULU & SONS,
AT THE 'VAVILLA' PRESS,
Madras.—1934.

పీఠిక.

తొలుదొలుత నీచిత్రభారతమును మ. రా. రా. శ్రీ రావుబహదూరు కందుకూరి వీరేశలింగముపంతులుగారు తమ చింతామణి మాసపత్రికయందుఁ బ్రకటించి 1898 సం.నఁ బుస్తకరూపముగాఁ బ్రచురించియుండిరి. అప్పుడు వారీగ్రంథమున కీక్రిందివిధమునఁ బీఠిక వ్రాసియుండిరి:—

"ఈచిత్రభారతము మిక్కిలి యపురూపమయిన గ్రంథము. ఇది యిప్పుడు దొరకుటయే యరుదుగ నున్నది. బ్రహ్మశ్రీ బహుజనపల్లి సీతారామాచార్యులవారు తమశబ్దరత్నాకరనిఘంటువులో దీనిని నామమాత్రావశిష్టములైన గ్రంథములలో నొకదానినిగాఁ జేర్చియున్నారు. పోలవరపు జమీన్దారుగారగు బ్రహ్మశ్రీ శ్రీరాజా కొచ్చెర్లకోట రామచంద్ర వేంకటకృష్ణరావుగారి సాహాయ్యమువలనఁ గొంతకాలముక్రిందట నాకీగ్రంథముయొక్క ప్రతియొకటి లభించెను. అదియుం శుద్ధమయినదికాదు. అక్కడక్కడఁ గొన్నిచోట్ల పద్యపాదములు సహితము విడువఁబడియుండినవి. అయినను నాకుఁ బ్రత్యంతరము దొరకకపోవుటచేతను, ఇంకను నుపేక్షచేసినచో నీయున్న ప్రతికూడ నశించునేమోయన్న భీతికలుగుటచేతను, లోపించినభాగములను యథాశక్తిని పూరించి వానిని వలయితములుచేసి, స్ఖాలిత్యములను సంస్కరించి చింతామణిలోఁ బ్రచురింప నారంభించి యిప్పటికి గ్రంథము నొకరీతిని సమగ్రముగా ముద్రింపించితిని. దీని ప్రతి యెవ్వరివద్దనైన నున్నచో వారు దయచేసి నాకుఁ బంపినయెడల సరిచూచి తగిన సంస్కరణములుచేసి వారి ప్రతిని వారికి వందనపూర్వకముగాఁ బంపివేసెదను.

చెన్నపురి, పరశువాకము,
23, వెల్లాలవీధి,
10-1-1898 సం॥

కందుకూరి-వీరేశలింగము."

పిమ్మట, ననేకసంస్కృతాంధ్రగ్రంథప్రకాశకులును సుప్రసిద్ధులును, బ్రహ్మశ్రీ వావిళ్ల రామస్వామిశాస్త్రులవారి పుత్త్రులును, మన్మిత్త్రులు నగు వేంకటేశ్వరశాస్త్రులుగారు కొంత కాలముక్రిందట నేదియో ప్రస్తావవశమునఁ "చిత్రభారతము పరిశుద్ధముగాఁ బ్రకటింపవలయునని యున్నది; కావున నది మీరొకసారి యామూలాగ్రముగఁ జదివి సాధ్యమైనంత వఱకు ముద్రాప్రమాదాదులు సవరించి యిచ్చినయెడల వెంటనే పునర్ముద్రణ ప్రయత్నము చేయుదు" నని చెప్పుచు శ్రీవీరేశలింగముపంతులుగారు ప్రచురించిన చిత్రభారతపుస్తకమొకటి నాకిచ్చిరి. నే నది యొకవిధముగాఁ జదివిచూచితిని; గాని, నాకది ప్రత్యంతరసాహాయ్యము లేక చక్కఁగాఁ బరిష్కరించుటకు సాధ్యము కాదని తోఁచినది. తరువాత నే నొకప్పుడు ప్రాచ్యలిఖిత పుస్తకభాండారమున బ్రహ్మశ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రులవారితో నీగ్రంథమునుగుఱించి ప్రస్తావింపఁగా వారిప్పుడీభాండాగారమునఁ బరిపూర్ణమైన చిత్రభారతప్రతి కలదని సెలవిచ్చిరి. ఈసంగతి నేను మన్మిత్త్రులగు వేంకటేశ్వరశాస్త్రులుగారితో మనవిచేసి, వారు నాకుఁ జదువఁగా నిచ్చినపుస్తకము నచ్చటచ్చటఁ గొన్నికొన్ని సవరణలు చేసియుంచినదానిని మరల వారికిచ్చితిని. వా రాగ్రంథమును బ్రభాకరశాస్త్రులవారిసాహాయ్యమున భాండాగారప్రతితోఁ జక్కఁగా సరిచూపించి సవరణలు చేయించి యిప్పటికీవిధమున సంపూర్ణముగను నిర్దుష్టముగాను బ్రకటింపఁగలిగిరి. అందందు దొరలిన స్వల్పములగు ముద్రాప్రమాదములు క్షంతవ్యములు.

వ్యయప్రయాసములు గణింపక యిట్లనేకసంస్కృతాంధ్రగ్రంథములను నిర్దుష్టములుగను, మనోహరములుగను ముద్రింపించి ప్రకటించుచుఁ జిరకాలమునుండి యుభయ భాషాసేవచేయుచున్న వావిళ్ళవారి కాంధ్రులెల్లరును గృతజ్ఞులుగాకయుండరు.

ఈచిత్రభారతమును రచియించినకవి చరికొండ ధర్మన్న. ఇతఁడు నియోగిబ్రాహ్మణుఁడు. ఆపస్తంబసూత్రుఁడు. కౌండిన్యసగోత్రుఁడు. తిమ్మనామాత్యునకును, మాదమ్మకును బుత్త్రుఁడు. వైష్ణవభక్తుఁడు. శతలేఖినీ సురత్రాణబిరుదకలితుఁడు. ఈవిషయములన్నియును గ్రంథకర్త తానే యీక్రిందిపద్యమున నిట్లు చెప్పుకొనియున్నాఁడు:—

సీ. కౌండిన్యగోత్రదుగ్ధసముద్రచంద్రుఁ డా
పస్తంబసూత్రశోభనగరిష్ఠు
సర్వవిద్యాభిజ్ఞుఁ జరికొండ తిమ్మనా
మాత్యాగ్రణికి మాదమకును గూర్మి
నందను నతిశాంతు నారాయణధ్యాన
తత్పరు శ్రీరంగధామ సదృశ
భట్టపరాశరప్రభురంగగురుపాద
నీరేజబంభరు నిర్మలాత్ము

తే. ధర్మనామాఖ్యయు సత్కవితాధురీణు
దాంతు శతలేఖినీ సురత్రాణ బిరుద
కలితు నను వేడ్కఁ బిలిపించి గారవించి
తేనియలు చిల్క నిట్లని యానతిచ్చె.

ఈకవి యీగ్రంథమును, ఏకశిలానగరముం బరిపాలించిన "మానభూపాలచిత్తాంబుఖానునకు" మంత్రియైన యెనుములపల్లి పెద్దామాత్యునకుఁ గృతి యిచ్చెను. శ్రీ వీరేశలింగముపంతులుగారు ప్రకటించిన గ్రంథమునందును, వారి యాంధ్రకవుల చరిత్రమునందును, గృతిపతియింటిపేరు "ఇనుములపల్లి" వారనియును, అతని ప్రభువు పేరు "మానభూనాథుఁ" డనియును గనుపట్టుచున్నది. చూ. "శ్రీ యినుముల పల్లి మాదసచివేశ్వరు పెద్దనమందిరంబునన్." "మానభూనాథ చిత్తాబ్జభానుఁ డతఁడు" మొదలైనవి. ఇది యిట్లుండఁగా, నిప్పుడు ప్రాచ్యలిఖితపుస్తకభాండారప్రతినిబట్టి సవరింపఁబడిన యీగ్రంథమునఁ గృతిపతియింటిపేరు "ఎనుములపల్లి" వారనియును, అతనిప్రభునిపేరు "మానభూపాల (చిత్తాంబుఖానుఁ)" డనియును గనఁబడుచున్నది. చూ "శ్రీ యెనుముల పల్లి మాదసచివేశ్వరుపెద్దన" "మానభూపాలచిత్తాంబుఖానఘనుఁడు" "మానధనుఁడైన" "చిత్తాంబుఖాన" విభుఁడు మొదలైనవి.

శ్రీపంతులుగారు తమ యాంధ్రకవులచరిత్రమునం దీకవికాలనిర్ణయముం జేయుసందర్భమున నిట్లు వ్రాసియున్నారు.

"ఈ మానభూనాథుఁ డెవ్వరో గ్రంథమువలన స్పష్టపడదుగాని యెనిమిదవయాశ్వాసాదియందలి యీక్రింది కృతిపతిసంబోధనపద్యమువలన నతఁడు శ్రీరంగరాయనికాలములోని యొక మండలేశ్వరుఁడని యూహింపఁదగియున్నది.

క. శ్రీరంగరాజసేవా పారంగతహృదయ!...

మొదటి శ్రీరంగరాజు విజయనగరసంస్థానమును ౧౫౭౪వ సంవత్సరము మొదలుకొని ౧౫౮౫ వ సంవత్సరము వఱకును పాలించెను. రెండవ శ్రీరంగరాజు ౧౬౧౪-వ సంవత్సరమునకు తరువాత రాజ్యమునకువచ్చెను. ఈకవి యీ యిరువురిరాజులలో నొకరికాలమునం దుండినందున పదునాఱవశతాబ్దముయొక్క యంతమునందో పదునేడవశతాబ్దముయొక్క యాదియందో యుండియుండుటకు సందేహము లేదు. ఇదిగాక కవియొక్కకాలమును నిర్ణయించుటకు గ్రంథమునందే యింకొకయాధారము కనఁబడుచున్నది. కృతినాయకునివంశమును వర్ణించుచు కందాళ అప్పలాచార్యులు కృతిపతియొక్క తండ్రికిని, పెదతండ్రికిని గురువైన ట్లీక్రిందిపద్యములలోఁ జెప్పియున్నాఁడు.

శా. వందారువ్రజదోషమేఘపవనున్ వారాశిగంభీరు నా
నందాత్మున్ హరిపాదభక్తు నిఖిలామ్నాయజ్ఞు విశ్వంభరా
మందారక్షితిజాతమున్ నిగమసన్మార్గప్రతిష్ఠాపరున్
గందాళప్పగురున్ వివేకనిధి లోకఖ్యాతు వర్ణించుచున్.

క. ఆదేశికపదకమలము, లాదరమున హృదయవీథి ననవరతంబున్
మోదమున నిల్పి శ్రీలల, నాథునిఁ గొలుతురు నారనయుం మాదనయున్.

ఈపద్యములనుబట్టి యీచిత్రభారతకృతిపతియు పాండురంగమాహాత్మ్యకృతిపతి కాలములోనివాఁడయిన ట్లేకగురుఁశిష్యత్వమువలనఁ దేటపడుచున్నందున, ఈధర్మకవి యించుమించుగా తెనాలిరామకృష్ణునికాలమువాఁడే. కందాళ అప్పలాచార్యులుగారు చిత్రభారతకృతిపతి తండ్రికి గురువైనందున, ధర్మకవి రామకృష్ణకవికిఁ గొన్నిసంవత్సరములుతరువాత

నుండిన నుండవచ్చును...ఈకవియొక్క చరిత్రమునుగూర్చి యిప్పుడు చెప్పినదానికంటె నధికమేమియుఁ దెలియరా నందున..."

శ్రీ వీరేశలింగముపంతులుగారు, వారికిలభించిన ప్రతియందలి పాఠమునుబట్టి యీ "మానసభూనాథుఁ" డెవ్వరో గ్రంథమువలన స్పష్టపడదు" అని వ్రాసియుండవచ్చును. ఇప్పుడు లభించినప్రతియందలి పాఠమునుబట్టి యీ "మానభూపాలచిత్తాంబుజభానఘనుఁడు" గాని, "మానఘనుఁడైన చిత్తాంబుజభానవిభుఁడు"గాని యెవ్వరైయున్నదియుఁ దెలిసికొనుట కవకాశముకలిగినదేమో చరిత్రకారులు పరిశీలింతురుగాత! ఈ చిత్రభారతమునందలికవిత్వ "మనర్గళమైనధారకలదై సలక్షణముగా నున్నది." కావున సరసులు చవిచూచెదరుగాత!

గులాబీ
అడయూరు, మద్రాసు. } ఓలేటి వేంకటరామశాస్త్రి.
24 జూలై 1934.

శ్రీ ర స్తు.

చిత్రభారతము

పీ ఠి క.

లక్ష్మీకుచపారిజాతకలికా
శ్లిష్టోరువక్షుండు దే
వాళిమౌళిమణిప్రభారుచిరపా
దాంభోజుఁ డుద్యద్దయా
లీలన్ ధర్మపురీశ్వరుండు గుణశా
లిన్ మాదనాంభోనిధి
ప్రాలేయద్యుతిఁ బెద్దనప్రభు సమ
గ్రశ్రీయుతుం జేయుతన్. 1

చ. మనసిజుఁ గన్నతల్లి నెఱమాటలతొయ్యలియత్తగారు చం
ద్రునిసయిదోడు శంకరునితోయజలోచనతోడిజోడు క
న్గొనల సిరుల్దొలంకు హరికోమలి యెప్పుడు నిల్చుఁ గాత శ్రీ
యెనుములపల్లి మాదసచివేశ్వరు పెద్దనమందిరంబునన్. 2

మ. దినముల్ బర్వతజాతమీఁది యనురక్తిం బాయఁగాఁజాలకే
తనదేహంబున నొక్కపా లొసఁగి తత్తచ్ఛీలచేతన్ దన[డిం
ర్చిన లోకంబులకెల్లఁ దల్లియును దండ్రిం దానె యా దేవుఁ
పున శ్రీయెన్ములపల్లిపెద్దవిభునిం బ్రోచున్ దయాయుక్తుఁడై.

చ. పొలుపుగ నల్లవేల్పునునుఁబొక్కిలితామరపువ్వుముద్దుఁగో
డలిచెలువంబుఁ జూచి పొగడన్ముఖపంకజమొక్క టిట్లు నా

కలవడదంచు మోములురయంబుననాలుగుదాల్చి మెచ్చునా
నలినజుఁడిచ్చుఁగాతఁ గృతినాథున కర్థిఁ జిరాయురున్నతుల్.

ఉ. సాహససంభవుండు సరసంబున నాడురహస్యభాషఁ ద
ద్వారనిబద్ధకీరము ధ్రువంబుగ నందఱిమ్రోలఁ బల్కఁగా
దూరమునందు సంతసము దూఁకొన నొయ్యన బుజ్జగించునా
భారతి నిల్పుఁగావుత శుభస్థితి నెప్పుడు మన్ముఖంబునన్. 5

క. చిట్టిలుక నెక్కి యాడెడు
అట్టడిరౌతునకుఁ జిలువరాజన్నిదముల్
గట్టుకొని మెఱయు శంకరు
పట్టికి నత్యంతభక్తిఁ బ్రణతి యొనర్తున్. 6

వ. తదనంతరంబ. 7

సీ. వాల్మీకముని కభివందనం బొనరించి
బాదరాయణునకుఁ బ్రణతి చేసి
బాణమయూరులపాదంబులకు మ్రొక్కి
కాళిదాసునకుఁ గెంగేలు మొగిచి
మామల్లదేవీకుమారభారవిమాఘు
జయదేవులకు నమస్కార మొసఁగి
ఘను నన్నపార్యుఁ దిక్కనసోమయాజుల
వర్ణించి వేములవాడభీము

తే. నాచనామాత్యు సోము శ్రీనాథుఁ జిమ్మ
పూఁడియమరేశు బమ్మెరపోతరాజు
శంభుదాసు వాళిక్కిభాస్కరుఁడు నాది
యైనసుకవులకెల్ల నెయ్యమున నెఱఁగి. 8

వ. ఇవ్విధంబున నభిమతదేవతాప్రార్థనంబును బురాతనమహా
కవికీర్తనంబునుం జేసి యొక్కమహాప్రబంధరచనాకుతూ
హలాయత్తచిత్తుండనై యున్నసమయంబున. 9

సీ. అక్షయస్తోభారదక్షదక్షిణభుజా
కాక్షేయకక్షత్రరక్షితంబు
హాటకకోటీరశాతకుంభకుంభప్రభా
మండితాంభోజాస్త్రమండలంబు
గంధసింధురదానగంధాంధమత్తపు
ష్పంధయఝంకారబంధురంబు
విశ్వవిశ్వంభరాఽనశ్వరైశ్వర్యప్ర
దాశ్వరత్నవ్రాతశాశ్వతంబు

తే. సంతతోత్సవతోషితశంభులింగ
సమ్ముఖేందుశిలావరచాపమంట
పస్థలీనృత్యదంగనాపాదరణిత
నూపురంబగు నేకశిలాపురంబు 10

సీ. చలివేఁడివెలుఁగులై కలువదమ్ములనేలు
కనుదోయి నేప్రొద్దుఁ గపుణ చిలుక
మేలైన తామరమేడ నాడెపుకన్య
కిరవైన యురము పెంపొంది నెఱపఁ
దొలుచూలుబాపనదొర నింపుతోఁ గన్న
పొక్కిలిపుటాలిపూవు చెలఁగఁ
బదియాఱువన్నెలపసిమిఁ జూపెడువింత
సరిగదుప్పటి మేనఁ జౌకళింపఁ

తే. బ్రాఁజదువుగుంపు మ్రోఁతలు పరిఢవిల్ల
మేటిజగముల నాడుమిన్నేటిపాప

పుట్టినిల్లైనయడుగులఁ బొల్చి యెపుడు
సంతసంబున వెలయుఁ బాంచాలివిభుఁడు. 11

తే. ఆజగన్నాథపరమదయాత్తమధ్య
మక్షమామండలుండు భీమప్రతాప
ఖండపరశుండు వైభవాఖండలుండు
భోగివంశాబ్ధిచంద్రుండు భూరిబలుఁడు. 12

సీ. అనువత్సరంబు బ్రాహ్మణులకు గోసహ
స్రము లిచ్చు నృగనరేశ్వరునిరీతిఁ
గంధుల కెనగఁ బాకాలచెర్వాదిగాఁ
జెఱువులు నిలుపు సగరుని కరణి
దీవ్యత్ప్రతాపుఁ డై దిగ్విజయంబుఁ గా
వించు మాంధాతృభూవిభునిలీల
దేవభూదేవతార్థిశ్రేణి కగ్రహా
రము లిచ్చు భార్గవరాముపగిది

తే. నిందుశేఖరపాదారవిందయుగళ
భావనాపరుఁ డంగనాపంచబాణుఁ
డతుల ధైర్యాభిభూతహిమాచలుండు
మానభూపాలచిత్తాంబుఖానఘనుఁడు. 13

సీ. సర్వసర్వంసహాసంరక్షణక్రియా
చాతుర్యసప్తమచక్రవర్తి
హారిదంతకరిదంతహారిరాజసురభూజ
తారకానిర్మలోదారకీర్తి
దుర్వారపరిపంథిగర్వగాఢాంధకా
రచ్ఛటావారణమార్తాండమూర్తి

హేమభూధేనుగంధేభఘోటకదాన
ధారాకృతాంభోనిధానపూర్తి
తే. యాతఁ డింపొందు లాట కర్ణాట భోట
ఝాట కరహాట పాండ్య పానాటగౌడ
చోళ మళయాళ రాజసంస్తూయమాన
మానధనుఁడైన చిత్తాంబుఖానవిభుఁడు. 14

శా. ఆరాజేంద్రశిఖావతంసనిజబాహాయత్తవిశ్వంభరా
ధౌరేయుండు విరోధిమంత్రిముఖముద్రాదక్షుఁ డుద్య
ద్దయా, పారీణుండు పటీరతారకసుధాపాణింధమశ్రీయశో
హారుం డెన్ములపల్లిమాధవవిభు పద్మామాత్యుఁ డుల్లాసియై. 15

సీ. లలితశాస్త్రాగమాలంకారనాటక
వ్యాఖ్యానదక్షవిద్వజ్జనంబు
లత్యంతమధురవాక్యప్రౌఢకావ్యని
ర్మాణబంధురకవిగ్రామణులును
శ్రవణసమ్మోదసంజననకారణహృద్య
గానవిద్యాభిజ్ఞగాయకులును
దత్తిలభరతమతంగాదిమునికృత
నాట్యకళా[1]ప్రాజ్ఞనర్తకులును
తే. బాంధవులు సోదరులు హితుల్ భామినులును
వందిమాగధవరులుఁ గొల్వఁగ వినూత్న
చంద్రకాంతశిలానద్ధసౌధరత్న
పీఠికాసీనుఁడై మనఃప్రేమ మీఱ. 16

---

1 ప్రౌఢ.

సీ. కౌండిన్యగోత్ర దుగ్ధసముద్ర చంద్రు నా
పస్తంబసూత్ర శోభనగరిష్ఠు
సర్వవిద్యాభిజ్ఞుఁ జరికొండ తిమ్మనా
మాత్యాగ్రణికి మాదమకును గూర్మి
నందను నతిశాంతు నారాయణాఖ్యాన
తత్పరు శ్రీరంగధామసదృశ
భట్టపరాశర ప్రభురంగగురుపాద
నీరేజబంభరు నిర్మలాత్ము
తే. ధర్మనామాహ్వయు సత్కవితాధురీణు
దాంతు శతలేఖినీసురత్రాణబిరుద
కలితు నను వేడ్కఁ బిలిపించి గారవించి
తేనియలు చిల్క నిట్లని యానతిచ్చె. 17

మ. శతలేఖన్యవధానపద్యరచనాసంధానసురత్రాణచి
హ్నితనామా! చరికొండ ధర్మసుకవీ! నీవాగ్విలాసంబు లా
శితికంఠోజ్జ్వలజూటకోటరకుటీశీతాంశురేఖాసుధా
న్వితగంగాకనకాబ్జనిర్ఝర రసావిర్భూతమాధుర్యముల్. 18
తే. కావున విచిత్రగతి నలంకారసరణి
మీఱ రసములు సిప్పిల మెచ్చు లొలుకఁ
దెనుఁగు గావింపు నాపేర ననఘ సుకవి
ధీరు లరుదందఁగాఁ జిత్రభారతంబు. 19

వ. అని యానతిచ్చి కర్పూరతాంబూలంబుతోడఁ గూడ జాం
బూనదాంబరాభరణ సంకుమదమృగమదగంధ సారంబులు
దోరహత్తులుగా నొసంగి యనిపిన నేనును భుజబలభీమ
ప్రతిగండభైరవ యిరువత్తు గండగోవాళ గండరగండ

భేరుండ మండలీకమృగబేంటుగార సమరరాహుత్తరాయ,
సంగ్రామధనంజయ, కోదండవిద్యాపాండిత్యరఘురామ
యపరిమితభూదానపరశురామ, నిరంతరభోగసుత్రామ
యష్టదిగ్రాజమనోభయంకర, దుష్టలాంకుశలారూసరిగ
జాంకుశ, [1]ఇప్పత్తేళుదండియరనాయంకరతలగుండగండ
హెన్నుకట్టుకుదిరికట్టుమండలీకరగండ, [2]యెబిరుందగండ
సర్వబిరుదరకోమర, వేశ్యాభుజంగ, యనవరతకనక
కర్పూరదానధారాప్రవాహాద్యనేకబిరుద ప్రశస్తమధ్య
మమండలాధీశ్వర, భోగివంశపయఃపారావారరాకాసుధా
కర, శ్రీ చిత్తాంబుఖానమహీమహేంద్ర దక్షిణబాహా
పరిలసద్విశ్వవిశ్వంభరాభారధౌరేయుండును, సుజనవిధే
యుండును, భాషానిర్జితభోగీంద్రుండును, భోగవినిర్జిత
దేవేంద్రుండును, ధరణీమండల వదాన్యాగ్రణియును
బంధుచింతామణియునునగు నమ్మంత్రిమణివాక్యంబు లంగీక
రించి మద్విరచితకావ్యకన్యకాకంఠమంగళసూత్రాయమా
నంబగు తదీయవంశక్రమం బభివర్ణించెద. 20

సీ. కీర్తింపఁగాఁ ద్రిలోకీపాలనక్రియా
దక్షుఁడై యెవ్వానితనయుఁ డమరె
సకలజగత్తమశ్ఛయసంహృతిక్రియా
దక్షుఁడై యెవ్వానితనయుఁ డమరె
భువనత్రయీపదాంభోజమానక్రియా
దక్షుఁడై యెవ్వానితనయుఁ డమరె
సర్వసర్వంసహాసంవాహనక్రియా
దక్షుఁడై యెవ్వానితనయుఁ డమరె

1 హి. 2 యెంతెంబరగండ.

తే. నతఁడు మునికోటిలో మొదలైనమేటి
జంగమస్థావరంబులజన్మభూమి
పుణ్యచరితుండు విమలతపోధనుండు
ప్రబలుఁడై మించి కశ్యపబ్రహ్మ వెలసె. 21

క. ఆమునికులదుగ్ధాంబుధి
సోముఁడు భువనప్రపూర్ణశుభ్రయశశ్శ్రీ
కాముఁడు పద్మాక్షీజన
కాముఁడు చెన్నప్రధానఘనుఁ డుదయించెన్. 22

చ. ధరపయిఁ జెన్నమంత్రి వనితామణియైతగు కాంచమాం
బకుఁ, సురుచిరకీర్తినారనయు శుభ్రయశోనిధి లక్క
రాజు శ్రీ, హరిచరణారవిందయుగళార్చనశీలుఁడు వల్ల
భన్న సు, స్థిరమతి సింగమంత్రియు నృసింహువరంబునఁ
బుట్టి రున్నతిన్. 23

క. అందగ్రజుండు నరహరి
కుందేందుసమానకీర్తి గుణవతి లక్కా
యిం దగ నుద్వాహంబయి
నందితసుజనుల ముఁగురు తనయులం గనియెన్. 24

వ. వారెవ్వరనిన. 25

ఉ. ధీరుఁడు సింగమంత్రియును ధీజనవర్యుఁడు ధర్మరాజు ల
క్ష్మీరమణీశపాదయుగచింతనశీలుఁడు తిమ్మనార్యుఁడుఁ
ధారుణి నుల్లసిల్లిరి వదాన్యగుణంబుల నందు సర్వధా
త్రీరమణస్తుతుం డనఁగఁ దిమ్మనమంత్రి చెలంగు నున్నతిన్.

క. చెన్నుగ నాతిమ్మన[1] య
మ్మన్నవలనఁ గనియె రూపమదనుల గుణసం
పన్నిధుల నత్యుదారుల
నన్నయమంత్రీంద్రు వేంగళార్యునిఁ గడఁకన్. 27

వ. అందు. 28

క. అన్నయ్య యర్థికోటికి
నన్నయ్య సమస్తవాంఛితార్థప్రదుఁడై
మున్నీడులేనిసంపద
మున్నిటితెలుంగునను సమున్నతిఁ దనరెన్. 29

ఉ. అమ్మహనీయకీర్తికిఁ బ్రియంబగు తమ్ముఁడు వెంగళన్న రూ
పమ్మున దానసంపదను బాహుబలంబున రూఢి మించఁగా
నెమ్మది లజ్జ నొందుదురు నీరజసంభవుఁ[2]డైనమేటి పెం
దమ్ముఁడు సాగరాత్మభవతమ్ముఁడు ధర్మతనూజుతమ్ముఁడున్.

తే. తజ్జనకపూర్వజుండగు ధర్మరాజు
ధర్మపథమున విహరించు ధర్మరాజు
శ్రీరమాధీశపాదరాజీవభక్తుఁ
డై తనర్చెను శుకయోగియట్ల జగతి. 31

వ. అందగ్రజుండు. 32

చ. నరహరిమంత్రిసింగఁడు దినంబును విప్రులకోర్కులీయఁ ద
ద్గురుతరకీర్తి మించి సురకోటుల నద్భుతమందఁ జేయఁగాఁ
బోరిఁబోరిఁ గల్పకంబు లుడి[3]పోయె మరున్నది వట్టిపోయెఁ
జందురుఁడును గందె సాగరము తోడనె భంగమునొందె
సిగ్గునన్. 33

---

1 ఁ గడుమన్ననతోఁ 2. డాసినట్టి. 3 పోయెను వెల్వెలఁబోయె మబ్బు. చం.

క. ఆమంత్రి కులవరేణ్యుని
భామామణి సింగమాంబ పతిహితసుగుణ
స్తోమావలంబ కనియెన్
హేమాచల ధైర్యయుతుల నిరువురసుతులన్. 34

సీ. పరమదయాసక్తి హరిపాదభక్తులు
మానితాచారంబుగా నొనర్చి
గురునమస్కారభూసురపురస్కారంబు
లనుదినవ్రతముగా నాచరించి
శిష్టరక్షణమును దుష్టశిక్షణమును
నిత్యకృత్యంబుగా నిర్వహించి
సత్యభాషణమును సాధుపోషణమును
నైజవర్తనముగా నోజపఱచి
తే. శౌనక వ్యాస శుక పరాశర వసిష్ఠ
నర విభీషణ గాంగేయ నారదాది
పరమభాగవతోత్తమ స్ఫురణమించు
వారు నారయ మాదయ్యగార లవని. 35

శా. వందారువ్రజదోష మేఘపవనుల్ వారాశిగంభీరు నా
నందాత్ముల్ హరిపాదభక్తు నిఖిలామ్నాయజ్ఞు విశ్వంభరా
మందారక్షితిజాతము న్నిగమ సన్మార్గప్రతిష్ఠాపకుల్
గందాళాప్పగురుల్ వివేకనిధి లోకఖ్యాతు వర్ణించుచున్.

క. ఆదేశికపదకమలము
లాదరమున హృదయవీథి ననవరతంబున్
మోదమున నిలిపి శ్రీలల
నాదయ మనినారు నారనయు మాదనయున్ 37

వ. అందు. 38

సీ. ఏమంత్రి కులదైవ మిందిరావల్లభుం
డళగుసింగరి దయాయత్తమూర్తి
యేమంత్రిమందిరం బెల్లభూసురసుహృ
జ్జనసమూహములకు మనికిపట్టు
ఏమంత్రిమానసతామరసంబు స
త్యదయాగుణముల కాస్థానసీమ
యేమంత్రిమతి పన్నగేంద్రపంకజగర్భ
చిత్రగుప్తాదుల సిగ్గుపఱుచు
తే. నతఁడు సతతాన్నదానపరాయణుండు
బ్రహ్మవిద్యాభినవబాదరాయణుండు
రత్నపూజాప్రహృష్టనారాయణుండు
శ్రీయుతుఁడు సింగమంత్రినారాయణుండు. 39

క. క్షమయెల్లఁ దానె కైకొని
కమలాక్షపదాబ్జభక్తి గలిగి సదా భో
గములం బొలుపొందిన యనం
తమహిమచే సింగమంత్రి నారయ వెలయున్. 40

తే. కోరియాతండు శ్రీవత్సగోత్రజాతుఁ
డైన [1]యప్పలనారయ యతివ సింగ
సానిగాంచిన చెన్నాఖ్యచంద్రవదనఁ
బరిణయంబయ్యె సంతోషభరితుఁ డగుచు. 41

సీ. వనజాక్షపదభక్తి ననసూయ యాటచే
నఖిలప్రపంచసమాత్మయయ్యె

1 యుప్పల.

నవిశంబు ధర్మవర్తన నరుంధతియాటఁ
బరమపాతివ్రత్యభరితయయ్యె
శ్రీసర్వమంగళాకృతిఁ దనర్చుటఁ జేసి
సత్కుమారోదయస్థానయయ్యె
నసమకుమారరూప మంగీకరించుట
నధికగోత్రాశ్రయఖ్యాతయయ్యె
తే. నరయ నారాయణప్రియ యగుటకతన
లక్షణాన్విత లావణ్యలక్ష్మి యయ్యె
ననుచునందఱుఁ గొనియాడ నతిశయించుఁ
జిరయశోగుణనికురంబ చెన్నమాంబ. 42

క. ఆజంపతులకుఁ గలిగిరి
తేజోవిభవమున విమలదీధితిభాస్వ
ద్రాజులు వైభవనిర్జర
రాజులు నరసింగవిభుఁడు రంగప్రభుఁడున్. 43

సీ. అమితప్రభావసౌమ్యాకారములయందుఁ
బ్రతిపోల్ప నశ్వినీసుతులనంగఁ
బరమకృపావిష్ణుపాదార్చనలయందు
గణుతింప రామలక్ష్మణులనంగఁ
జండకోదండదీక్షాసాహసములందు
శవణింపఁగాఁ గుశలవులనంగ
నురుతరబాహాబలోపాయములయందు
వివరింప రామకేశవులనంగఁ
తే. దగిలివర్తించుపూవును దావియనఁగఁ
దనువుఁ బ్రాణంబునన్ఁ బొగడ్తలకునెక్కి

పాయరానట్టి చెలిమి సౌభ్రాత్రమహిమఁ
జెంగలింతురు నరసింగరంగఘనులు. 44

ఉ. వారలలోన నగ్రజుఁ డవారితశౌర్యధురంధరుండు ది
గ్వారణదంతసంకలిత[1]భద్రయశోవిభవుండు దీనమం
దారుఁడు సంగరస్థలవిదారితశాత్రవుఁ డంగనామనో
హారుఁడు నారసింహసచివాగ్రణి మించు వసుంధరాస్థలిన్.

ఉ. సాగర యక్షరాజ జలజాతహితాత్మజ [2]వారివాహ తా
రాగణనాథులం దెలియరాక కవుల్ నెఱదాతలందు రా
యేగురి దానసంపదలు నేగుఱె సంతతభోగ వైభవ
శ్రీగుణశాలి నారయనృసింహునిత్యాగముఁ బేరుకొన్న
చోన్. 46

సీ. పట్టించె వేడ్క సద్వైష్ణవబ్రాహ్మణ
యాచకతతికి నానార్థములను
మట్టించెఁ గలన సామ్రాణితేజీల చే
మత్తారిరాజన్యమస్తకములఁ
బెట్టించె నెడనైన పృథ్వీస్థలంబుల
ధర్మసత్రంబు లుద్యానములును
గట్టించె నమృతాంశుకంజాప్తతారక
స్థితి మీఱఁ జెఱువులు దేవళములు
తే. నాతఁ డెన్నులపల్లివంశాంబురాశి
తోషకరనిత్యపరిపూర్ణతుహినకరుఁడు
దనరు సర్వంసహాధీశదండనాథ
మకుటమణియైన నరసింగమంత్రివరుఁడు. 47

1 కమ్ర. 2 మేఘవాహ.

ఉ. ఆనరసింగమంత్రికిఁ బ్రియంబగు తమ్ముఁడు రంగనాథుఁ డం
భోనిధికన్యకారమణపూజనశీలుఁడు పద్మలోచనా
మానసరాజహంసము సమస్తదిశావిపూర్ణకీర్తి ల
క్ష్మీనిధి దండనాథకులశేఖరుఁడై విలసిల్లు నుర్వరన్. 48

తే. రజతభూమిధరంబుతోఁ బ్రతిఘటింప
దేవళము గట్టి నృహరిఁ బ్రతిష్ఠచేసెఁ
గురవిపురమున వైభవస్ఫురణ మెఱయ
మంత్రినారయ రంగనామాత్యఘనుఁడు. 49

సీ. నాగేంద్రకేయూర నరసింహనరసింహ
విఖ్యాత మేమంత్రి విక్రమంబు
సాగరస్వర్ధేనుసంతానసంతాన
విశ్రుతం బేమంత్రి వితరణంబు
ధవళనీరేరుహ తారేశతారేశ
సంకాశ మేమంత్రి చారుయశము
పరనృపస్త్రీకుచాంకురహారపరిహార
కారణం బేమంత్రి ఖడ్గలతిక

తే. యతఁడు సౌందర్యవిజితదేవాధిరాజ
తనయ ధననాథజాత కందర్ప నిషధ
రాజ సకలాగమజ్ఞానభోజరాజు
బ్రహ్మవంశాంబునిధి రాజు రంగరాజు. 50

క. ఏతజ్జనకానుజుఁడగు
నాతతనయశాలి మాధవార్యుఁడు పుణ్యో
పేతగుణంబుల వెలయు ధ
రాతల కల్పమని సుకవిరాజులు పొగడన్. 51

సీ. జనవినుతాచారమున నిమ్మహామంత్రిఁ
జెప్పి వసిష్ఠునిఁ జెప్పవచ్చు
ననుపమకారుణ్యమున నిమ్మహామంత్రిఁ
జెప్పి శ్రీరామునిఁ జెప్పవచ్చుఁ
బుణ్యపాపవివేకమున నిమ్మహామంత్రిఁ
జెప్పి వైవస్వతుఁ జెప్పవచ్చు
వనజాక్షుపాదభావన నిమ్మహామంత్రిఁ
జెప్పి శ్రీశుకయోగిఁ జెప్పవచ్చు

ఆ. ననఁగ భూమియందు నతిశయకీర్తుల
వెలయు నుభయకులపవిత్రుఁ డగుచు
నిద్ధచరితుఁడైన యెన్నులపలి సింగ
మంత్రి నందనుండు మాధవుండు. 52

తే. అతఁడు కౌశికగోత్ర విఖ్యాతుఁడనఁగఁ
దనరు గొబ్బూరి లక్కయధర్మపత్ని
చెన్న సానమ్మగన్న రాజీవపత్ర
నేత్రఁ గృష్ణాఖ్యఁ బెండ్లాడె నింపుప్రేమ. 53

సీ. శుభలీల మంగళసూత్రంబు మోసిన
యతివలకీలేమ యగ్రగణ్య
తోడిపూసి కట్టియెప్పుడు సంతసిలునట్టి
యువిదలకీభామ యోజబంతి
యనవరతము మాధవారాధనము సేయు
ముదితలకీరామ మొదలిపేరు
కొడుకులఁ జల్లనికడుపునఁ గాంచిన
పొలఁతులకీచామ తిలకలక్ష్మి

తే. దీనజనతతిఁ బ్రోచి వర్ధిలినయట్టి
చెలువలకునెల్ల నీయింతి శేఖరంబు
ననుచు జనములు కొనియాడ నాదిలక్ష్మి
కరణి విలసిల్లి కృష్ణాంబ ధరణి వెలసె. 54

క. ఆలేమ గనియెఁ గీర్తి
శ్రీలలనావరుల రూపరేఖావిజిత
ప్రాలేయాంశుల విద్యా
నాళీకోద్భవుల సుతుల నలువుర వారల్. 55

సీ. సిద్ధబుద్ధిప్రభాజితకావ్యజీవకుం
భీనసకులరాజు పెద్దిరాజు
నానావిధోపాయ నయకళాజ్ఞానత
ర్జితవైరినృపమంత్రి సింగమంత్రి
యమృతధారాళనానార్థసంపద్వచ
స్స్థితిరమావరుశయ్య తిరుమలయ్య
యఖిలభూదేవతాహ్లాదకారణసము
ద్యమపుణ్యసంచారుఁ డన్నగారు
తే. ననఁగ శ్రీహరి భుజముల యనువుదోఁప
మానవత్వంబుఁ బొందు వంభోనిధాన
ములన మహిమయు గాంభీర్యమునుఁ దలిర్ప
మీఱుదురు సర్వలక్షణోదారులందు. 56

మ. అనతారాతివసుంధరారమణదుష్టామాత్యమంత్రక్రియా
వనదావానలుఁ డార్యహృద్వనజభాస్వన్మూర్తి మందాకినీ
వనజారాతిపటీరహీరహారశశ్వత్కీర్తి ధైర్యోల్లస
త్కనకక్ష్మాధరు నన్నగారిఁ బొగడంగా శక్యమే యేరికిన్.

క. కడుచిన్నయయ్య గుణములఁ
బొడవై దీనార్థి విబుధభూరుహమై యె
ప్పుడు ధర్మస్థితిచే న
ల్గడల న్నుతికెక్కె నన్నగారు ధరిత్రిన్. 58

తే. రామలక్ష్మణభరతు లారసిదినంబు
మనుపఁ జెలువొందు శత్రుఘ్నుమహిమమీఱ
నన్న లెల్లను దనుఁ బ్రేమ నాదరింప
నన్నగారును శత్రుఘ్నుఁ డై తనర్చు. 59

సీ. నలకూబరేందుకందర్పసౌందర్యంబు
మీఱు నెవ్వాని యాకారరేఖ
పరిపంథిమేదినీపతుల దేవతలఁగాఁ
జేయు నెవ్వాని కౌక్షేయకంబు
సకలభూసురవనీపకుల దౌర్గత్యంబుఁ
ద్రుంచు నెవ్వాని వీక్షాంచలంబు
పుండరీకమరాళపూర్ణచంద్రులభంగి
విలసిల్లు నెవ్వాని విశదకీర్తి

తే. యతఁడు హరివాసరార్చితక్షితినిలింప
జాలకృతసార్థకాశీర్వచఃప్రవర్ధ
మానమానితసంపత్సమగ్రుఁడగుచు
గరిమఁ జెలువొందు నలయన్నగారు ధరణి. 60

వ. తదగ్రజుండు. 61

సీ. అనిశంబుఁ దమ్ముల కాప్తుఁడై పూజ్యుఁడై
కందనిద్విజరాజు గలిగెనేని

సతతంబు గోత్రరక్షకుఁడై యజారుఁడై
వెలయు దేవేంద్రుఁడు గలిగెనేని
మధుపాశ్రయము గాక మ్రాన్పాటు నొందక
చెలఁగు మందారంబు గలిగెనేని
యొరుచేతఁ జిక్కక తిరుగుడువడక యూ
ర్ములు లేక తగు నబ్ధి గలిగెనేనిఁ

తే. గళల పెంపున సతులభోగముల దాన
గరిమ గాంభీర్యసంపద సరిసమానుఁ
డీడుజోడని పోల్పంగ నెసఁగు మాద
మంత్రిశేఖరు తిమ్మనామాత్యవరుఁడు. 62

చ. మదనవిలాసుఁడై యలరు మాదయతిమ్మనమంత్రిచంద్రుఁడ,
భ్యుదయము నొందఁ శాత్రవసమూహముఖాంబుజముల్
ముడింగె సన్మదమునఁ గీర్తిచంద్రిక సమస్తదిశావళి నిండె
సత్కళాస్పద మహిమంబునం జెలఁగె బాంధవకైరవకోటు
లున్నతిన్. 63

మ. అలఘుప్రాభవుఁడైన మాదవిభు తిమ్మామాత్యముఖ్యుండు
తా, నెలయూరన్ రజతాచలంబుగతి లక్ష్మీశాలయంబర్థి
నిశ్చలభక్తి న్విలసిల్లఁ జేసి మఱి పాంచాలీశ్వరప్రాంగణ
స్థలిఁ గట్టించె సువర్ణకుంభవిలసత్సౌధంబు నోర్గంటిలోన్. 64

వ. తదగ్రజుండు. 65

సీ. అతులితైశ్వర్యదుర్గాధీశుఁడయ్యు ల
క్ష్మీసమాకలితుఁడై చెలఁగినాఁడు
నిశ్చల సత్యహరిశ్చంద్రుఁడయ్యు వి
శ్వామిత్రదమనుఁడై యలరినాఁడు

భూరిలోకావనపురుషోత్తముండయ్యుఁ
    బుణ్యజనాప్తుఁడై పొదలినాఁడు
శ్రీకరాంగప్రభాలోకబాంధవుఁడయ్యుఁ
    గువలయాహ్లాదియై కూర్చినాఁడు
తే. తనరిపరిపంథిమంత్రమంత్రప్రభావ
తిమిరసంహారకారణతిగ్మకరుఁడు
సర్వసర్వంసహానాథ సచివముఖ్య
మౌళిమణియైన సింగనామాత్యవరుఁడు. 66

సీ. తనప్రతాపాగ్ని శాత్రవసమిత్తతి నేర్చి
    భూరిభూమీధ్రంబుఁ బుటము వెట్టఁ
దనకాంతిచంద్రిక జననేత్రకువలయం
    బుల నేలి మరుముఖాంబుజము ముడుఁచఁ
దనదానమేఘ మర్థినికాయచాతకా
    వళిఁ బ్రోచి చంద్రమండలముఁ బొదువఁ
దనకీర్తిలత దిశాదంతిదంతంబుల
    [1]కడఁ బ్రాఁకి కల్పవృక్షంబుఁ బొదువ
తే. నలరుఁజిత్తాంబుజానదయాత్తహేమ
చామరాందోళికార్జునచ్ఛత్రపీఠి
కాకరండకలాచిభృంగారకాది
రాజచిహ్నాంచితుఁడు సింగరాజు భువిని. 67

క. గరిమం దక్కిన సచివులు
సరియగుదురె సింగమంత్రిచంద్రునకు మహీ
వరనుతునకు సామిద్రో
హరగండాంకునకు మాదయకుమారునకున్. 68

---

1 కలఁ.

వ. ఏతదగ్రజుండు. 69

క. బాహుబలభీముఁ డశ్వా
రోహణరేవంతుఁ డఖిలరూఢయశస్కుం
డాహవనిర్జితరిపు వీ
రాహంకారుండు పెద్దనార్యుఁడు వెలయున్. 70

ఉ. నిద్దపుఁగీర్తిసుందరుల నీరజబాంధవసూతికం బెనుం
బెద్దన సత్కళామహిమ మీనపతాకునిమామకం బెనుం
బెద్దన రూపరేఖల నుపేంద్రుని ముద్దులపట్టికం బెనుం
బెద్దన మాదయప్రభుని పెద్దన మించు ధరాతలంబునన్.

సీ. ఏలించెఁ బతిచేత హిమధరాధరసేతు
పర్యంత మేదినీపతుల నెల్లఁ
బాలించె నిజబుద్ధిబలముచే నాజ్ఞావ
శంబులై చెలఁగ దేశంబు లెల్లఁ
గూలించె సంగరక్షోణి బాహాసిచే
దర్పితారాతిజాతంబు నెల్లఁ
దూలించె నీగిచే దుర్వారబుధబంధు
యాచకవ్రాతదైన్యంబు నెల్ల

తే. మించి చిత్తాంబుఖానభూమీమహేంద్ర
సకలసామ్రాజ్యలక్ష్మివిశారదుండు
భాగ్యసంపన్నుఁ డెన్నులపల్లి మాద
మంత్రిశేఖరు పెద్దనామాత్యవరుఁడు. 72

సీ. పరమపావనమూర్తి బంధుచింతామణి
పుణ్యాంగనాశిరోభూషణంబు

సౌందర్యగాంభీర్యసంభవస్థానంబు
కాయంబు దాల్చిన కల్పవల్లి
సౌభాగ్యసదనంబు సైరణ భూదేవి
యతిథులపాలిటి యన్నపూర్ణ
భూదేవతాకోటి పోషింప భామినీ
దేహంబుఁ గైకొన్న దివ్యసురభి

తే. లక్షణంబులప్రోవు శీలములతావు
చికురనిర్జితరోలంబ సింగమాంబ
యనుచు జనులెల్లఁ గొనియాడ నమ్మహాత్ముఁ
తనకు నర్ధాంగలక్ష్మిగాఁ దనర మఱియు. 73

తే. పాలవెల్లికి నల్లుఁడై పరఁగినట్టి
యాదిదేవుండు సర్వంసహావధూటిఁ
బెండ్లియాడినవిధమునఁ బెద్దమంత్రి
లక్ష్మిఁ బరిణయమయ్యె నుల్లాసమెసఁగ. 74

ష ష్ఠ్యం త ము లు.

తే. తమ్ములెల్లను దను నిధానమ్ముగాఁగ
దైవమును దేశికుండుఁగాఁ దాతగాఁగ
నాత్మఁ దలపోసి సేవఁజేయంగ మెఱయు
నీదృశగుణాఢ్యుఁడైన మంత్రీంద్రునకును. 75

క. మరుదశనమండలేశ్వర
హరిదంతకరీంద్రకచ్ఛపాధిప కిరిరా
డ్గిరిసార్వభౌమబంధుర
ధరణీధౌరేయునకు బుధవిధేయునకున్. 76

క. నిరుపమవితరణజితజల
ధరసురతరుసురభితరణితనయఖచరశం
కరసఖసుధాఘృణికి వి
స్ఫురణ నభోమణికి మంత్రిచూడామణికిన్. 77

క. దివిజతురగ విశదగిరి సి
తవనజ శరభ హరి హర శతధృతియువతి కై
రవహిత వృష విషధరధవ
ధవళయశోనిధికి సంతతదయాంబుధికిన్. 78

క. ధీరునకు రూపనిర్జిత
మారునకుం గృష్ణమాతుమారునకు గుణా
ధారునకుఁ జాపనిగమకు
మారునకుఁ విబుధసుకవిమందారునకున్. 79

క. శాతాసిహతోచ్చల దభి
యాతినృపాలకవిదారితాదిత్యునకుఁ
భూతలగురుపాండిత్యున
కాతతసత్యునకుఁ బెద్దనామాత్యునకున్. 80

*

ప్రథమాశ్వాసము.

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన చిత్ర
భారతంబను మహాపురాణంబునకుం బ్రారంభం బెట్టెదనిన.

ఆ. సకలపుణ్యతీర్థసంఘవరేణ్యంబు
పాపదావశిఖికిఁ బ్రావృషేణ్య
జలధరాగ్రగణ్య మిల నైమిశారణ్య
మఖిలమునిశరణ్య మగుచు వెలయు. 2

వ. మఱియు నప్పుణ్యక్షేత్రంబున సకలకాల పల్లవిత కోరకిత కుసుమిత ఫలిత చందన మందార మాతులుంగ మధూక సరళ సౌవీర జంబీర ఖర్జూర నారికేళ నారంగ తాల తక్కోల హింతాల తమాల కురంటక కోవిదార కపిత్థ జంబూ పనస బదరీ శమీబిల్వామలక వట యజ్ఞాంగ పున్నాగ పాటలాది ప్రభేదంబులందనరి ప్రియులకయివడి ననంగిపెనంగి మెఱయు మల్లికా మాధవీ నాగవల్లీ లవలీ సేవంతికైలా జాతి మరీచి ప్రముఖ నానా లతావితానంబుల సురభితా విశేషంబులచేత విబుధాళులకు ననుదినంబు సంతర్పణంబుచేయించుచు సత్ఫలంబులఁ ద్విజశ్రేణికి ననివారితసత్రంబు లిడునట్టి తరువాటికల విజృంభించి ఫలరస మకరందమహాప్రవాహంబులెల్ల హ్రదీభవించిన చందంబున నతి మధురపానీయంబులం బొలుపొంది తటప్రదేశ సుఖాసీన పరమహంసద్విజరాజ ప్రభావిశేషంబున నిరంతర విక

సితసితకమల కల్హార కుశేశయ కుముద కువలయవాసనావాసితంబులును, గలహంసకారండవ చక్రవాక టిట్టిభ బక బలాహక క్రౌంచ సారసాది నానాజలపక్షి సమూహకోలాహలంబులును దేవాభిషేకనిమిత్త మునికుమారపూర్యమాణ కరకమండలు సంభూత ఘుమఘుమధ్వానబధిరీకృత భూ నభోంతరంబులును నగు సరోవరంబులం గనుపట్టి, మునికన్యకా ప్రవర్ధమాన బాలలతాకీర్ణ పర్ణశాలా ప్రాంగణ ప్రదేశ వికీర్యమాణ నీవారచర్వణ లీలాలంపటమృగశాబకవినోదంబులం జెలువొంది మునిసందోహ పరిపాలిత కామధేను స్తన్యపానసమేధమానవత్సముఖ ప్రవత్పయః ఫేనజాలశమితరజఃపుంజం బై రంజిల్లి పుండరీకాక్ష ఖండేందుమౌళి పూజావేళా మునిరాజరణిత ఘంటాజాత ఘణఘణక్వణన చకితకురంగడింభక చంక్రమణవిలాసంబున నింపొంది శాఖామృగలంఘనాధూతమహీరుహ శాఖాగ్ర నిరంతర నిర్యత్పుష్పరస పంకిలాలవాలప్రదేశంబై విలసిల్లి యజస్ర మునిమాణవకపఠిత ఋగ్యజుస్సామాది బహువేదఘోషముఖరిత సకలదిక్చక్రంబై మెఱసి ఋషికృతాధ్వర దేవతాహ్వానస్వాన ప్రతిధ్వనిత చక్రవాళ గహ్వరంబై చెలంగి తపస్వికృతక్రతుహోమధూమబంధురగంధవాసిత సకలమహీమండలంబై యొసంగి మహాభారతంబు చందంబున నర్జున నకుల విలాసంబునం బొదలి చంద్రమండలంబుపగిది నిఖిల దేవతాభ్యవహారనిలయతాకలితంబై మించి దేవేంద్రసభామంటపంబులీల బుధగురు రంభాహారిణీగౌరవంబున మీఱి గ్రహమండలంబు తెఱంగున హంసజైవాతృక ప్రముఖాధిష్ఠానం బై వెలసి

రామాయణంబువై ఖరి ఖరదూషణవిరోధంబున నొనరు నన్నెలవునఁ జాంచల్యంబు బహిర్మారుతంబునందును, శ్రుతి సముల్లంఘనోద్యోగంబు తాపసకామినీకటాక్షాంచలంబు లందును, రాగంబు మానిపరిధానంబులందును రజో విజృంభణంబు కైతకంబులందును దమఃప్రసాదం బుపాంత గిరిగహ్వరంబులందును బ్రతికూలత్వం బరిషద్వర్గంబులం దును నాస్తికబుద్ధి యీషణత్రయంబునందును జిహ్వా చాపల్యంబు హరినామస్మరణంబునందును నిరంతరవ్యస నంబు నారాయణపదాంబుజద్వయీసేవైకపాకంబులందును గాని యొండెడ లేక పొలుచు నచ్చట విహరించుచుండేటి కూనల మేనులు మవ్వంబు నివ్వటిల్ల నందందదువ్వ శశాద నంబులును లీలాదృష్టివిలాసంబున నవ్వనం బెల్లఁ గువలయ తోరణాభిరామంబుగాఁ జేయు హరిణీసముదయంబులకు నెయ్యంబున సంతసంబంతంతకు జేచు జేఁచులును తాపససం రక్షితవన్యధాన్యభక్షణచకితమూషికావళికిం దల్లులగతిం జన్నిచ్చి రక్షించు పిల్లులును వనమక్షికాజక్షణకండూల హోమధేనువులయందు మచ్చికలు పిచ్చిలం దమగోళ్ల దూల వారించుశార్దూలంబులును, సంతతయోగాభ్యాసయోగిజన రేచితవాయుపానతుందిలదందశూకబృందంబుల భయం బుడిపి యాడడిలం దిరుగు మయూరంబులును సంతతసం తోషభరితాంతఃకరణమత్తశుండాలజాలంబులతోడంగూడి మాడి విహరించుహరులును, హరినికరసటాచ్ఛటాకంకతి కాయమాననఖతుండంబులై మైత్రి నెఱపు గండభేరుం డంబులును, వెండియు ననేకమృగంబులు నన్యోన్యవైరంబు లుడిగి యత్యంతసమ్మదంబున విహరించు మఱియును. 3

సీ. చెలఁగి "హరేర్న కించి ద్వ్యతిరిక్తమ
స్తి" యటంచుఁ బల్కు రాచిల్కగములు
వరుసమై "వాసుదేవస్సర్వమితి" యని
సతతంబుఁ బలవించు శారికలును
"నచ నచ నారాయణాత్పరం మంత్ర"మఁట
తెలివిని మ్రోయు నిందిందిరములు
మోదముతో "నమో వేదాంతవేదినే"
యని యెఱేఁగించు పికావళియును
తే. దపసులు సకలవేదశాస్త్రములుచదువ
నప్పుడు గవుల్లుపోయిన యట్టియెడలఁ
దీర్చి చదివించునట్టి సద్ద్విజకులంబుఁ
గలిగి విలసిల్లు నప్పుణ్యకాననంబు. 4

ఆ. ఆవనంబులోనఁ బావనశీలురు
శౌనకాదిమౌనిజనులుగూడి
సత్త్రయాగ మమర సమ్మదంబునఁ జేయఁ
గను దదీయమహిమ గనఁగఁ దలఁచి. 5

సీ. అరుణజటాబంధధరులు భస్మత్రిపుం
డ్రాంకితాలికులు కృష్ణాజినోత్త
రీయులు వల్కకౌశేయులు రుద్రాక్ష
భూషితదేహులు పుణ్యతీర్థ
జలపూర్ణఘనకమండలు హస్తు లభినవ
దండపాణులు జగద్వంద్యచరితు
లఖిలశాస్త్రాగమాభ్యాసవిశ్రాంతులు
స్ఫటికాక్షమాలికాభరణధారు

తే. లంబుజాతదళాక్షుపాదారవింద
యుగళసేవాప్రవీణులు నిగమజాల
మూర్తులజకల్పులును నైనమునులు యతులు
నేగుదెంచిరి శిష్యసమేతు లగుచు. 6.

సీ. మఱియుఁ గొందఱు ముక్తిమత్తకాశినియందు
వినుకలిమేలున మనముదగిలి
గంధంబు బంధమై కమ్మనిపువ్వులు
నొవ్వులై నవ్వులు దవ్వు లగుచు
రాకలు దుగఖంబురాకలై యారామ
కూటంబు ఘనకాలకూట మగుచు
భూరిరత్నాంకితభూషణంబులు దూష
ణంబులై చెలఁగ నెయ్యంబుమీఱ
తే. నిద్రయును మేలుకనుటయు నెఱయలేక
తుల్యమగు నాయవస్థలతోడనున్న
కాముకులకై వడి సురతకాంక్షఁ దిరుగు
నట్టి మౌనీంద్రులును వచ్చి రచ్చటికిని. 7

వ. ఇవ్విధంబున సమస్తధరణీమండలపుణ్యక్షేత్రనివాసు లైన మహాత్ములు శిష్యజనసమేతులై వచ్చి యవ్వనంబునిండ నిల్చి యుండి రయ్యవసరంబున వారలఁ జూడంగోరి విబుధజనమాన్యుండును దపోవిద్యాధన్యుండును సాత్యవతేయశిష్యకుమారుండును విమలాచారుండును సకలపురాణవచనరచనాపరితోషితమునిజాతుండును నగు సూతుండును జనుదెంచిన నతని మృదుమధురభాషణంబుల గారవించి సుఖాసీనుం గావించి యి ట్లనిరి. 8

చ. అనఘ పరాశరాత్మజముఖాంబుజసంభవమైన యీపురా
ణనికరమెల్లఁ దావకమనఃకమలంబున నున్నదందు మా
కు నొకపురాణరాజము నకుంఠితవాగ్విభవంబు మీఱఁ జె
ప్పి నిఖిల మానిసంతతికిఁ బ్రీతి యొనర్పుము తాపసోత్తమా!

తే. అనిన నారోమహర్షణతనయుఁ డనియె
వినుఁడు దత్తావధానులై మునివరేణ్యు
లార సకలాఘహరణంబు భూరిపుణ్య
కరము నగునది చెప్పెదఁ జరిత మొకటి. 10

శా. వ్యాసప్రోక్తమహాపురాణములు ముయ్యాఱు అందులోఁ జిత్ర
మై, శ్రీసౌభాగ్యవిలాసదంబయి బహుశ్రేయస్కరంబై
కడున్, భాసిల్లున్ సుపురాణ మొక్కటి ధరన్ బ్రహ్మాండ
మన్పేరఁ బెం,పై సర్గ ప్రతిసర్గ వంశ మను రాజాది ప్రశంసా
కృతిన్. 11

చ. చదివెడువారికి న్వినెడు సభ్యులకు న్మదివాంఛఁ జేయు బ
ల్లిదులకుఁ గల్గు విప్రులకు లేఁగలతోఁ గనుపట్టు లక్ష పె
న్మొదవుల నిచ్చినట్టిఫలమున్ హయమేధముఁ జేయుపుణ్య
మున్, గొదుకక ధాత్రియంతయు నకుంఠితదానము సేయు
శ్రేయమున్. 12

క. గ్రామములుఁ వేయు సాల
గ్రామంబులు లక్ష కోటికన్యాజనమున్
హేమాద్రు లనంతంబులుఁ
బ్రేమ నొసఁగుఫలము దీనిఁ బేర్కొనఁ గలుగున్. 13

క. అని పలికి మదిఁ బరాశర
తనయు న్భావించి మ్రొక్కి దామోదరపా

దనలినము నుతించి ముదం
బున సూతుఁడు శౌనకాదిమునులకుఁ జెప్పెన్. 14

చ. వినుఁడు మహాత్ములార పృథివీస్థలియందు విచిత్రలీలఁ గృ
ష్ణునకును దేవనాయకతనూజునకున్ రణమయ్యె నొక్క రా
జు నెపముచేత నర్జునునిఁ జుట్టలతోడ హరించె ధర్మనం
దనుఁ డొకరుండుఁ దక్క యదునాయకుఁ డుగ్రరథాంగ
ధారచేన్. 15

క. తదనంతరంబ క్రమ్మఱ
యదువిభుఁడు కృపాసముద్రుఁ డై వాణీశ
త్రిదశేశుల కాశ్చర్యం
బొదవ మనిచె నుభయసైన్యయోధులనెల్లన్. 16

క. ఇది చిత్రభారతంబన
ముదమున వర్ధిల్లె లోకమునఁ బుణ్యౌఘా
స్పదమై లక్ష్మీవల్లభ
పదమై కడుచిత్రమై సభారంజకమై. 17

వ. అనవుడు హరికథాశ్రవణాహ్లాదు లగు శౌనకాదు లతి
విస్మితహృదయులై యి ట్లనిరి. 18

సీ. కౌరవబలము నుగ్రతఁ జక్కఁజేయుచోఁ
సూతుఁడై మెఱసెఁ గృష్ణుండు గాఁడె?
[1]ఖాండవవన[2]దగ్ధ కాలమునందున
సురలఁ దోలించెఁ గృష్ణుండు గాఁడె?

---

1 భగదత్తుఁడు ...మై ...డించు వైష్ణవా..., ... వారించెఁ గృష్ణుండు
గాఁడె? 2 దాహ.

[1]కర్ణప్రముక్తమౌ దీర్ణపన్నగమహా
        శుగముఁ దప్పించెఁ గృష్ణుండు గాఁడె?
ప్రతినదప్పకయుండ నతిగుప్తసైంధవు
        నుఱుమాడఁజేసెఁ గృష్ణుండు గాఁడె?
తే. యర్జునున కెల్లభంగుల నైనశౌరి
కంటికిని ఱెప్పరీతి నిక్కముగఁ బ్రోవ
నతనితోఁ బార్థుఁ డేల కయ్యంబుఁ జేసెఁ
దామసం బెట్లు పుట్టె నాతనికి ననఘ. 19

వ. ఈవిశేషంబు సవిస్తారంబుగాఁ జెప్పి కృతార్థులం జేయుమనిన నారోమహర్షణకుమారుం డిట్లనియె మున్ను నారాయణధ్యానానురాగి యగుశుకయోగీంద్రుని నిక్కథ యువారస్వాంతుం డగు నిలావంతుండను ధనంజయనందనుం డడిగిన నతని మన్నించి యమ్మహానుభావుండు చెప్పినవృత్తాంతంబు నెఱింగించెద. దత్తావధానులరై వినుండని చెప్పం దొడంగె. 20

సీ. అనవరతంబు ననంతాధివాసమై
        పొలుపొందు వైకుంఠపురముఁ బోలి
విషధరప్రఖ్యాతవిశ్రమస్థానమై
        చెలువైన కైలాసశిఖరిఁ బోలి
నిర్ముక్తసందోహనిలయమై విలసిల్లు
        నీరజోద్భవునిమందిరముఁ బోలి
నవ్యసుధారసభవ్యభోగాఢ్యమై
        కనుపట్టు నాకలోకంబుఁ బోలి

---

1 కాసినముక్తనాగమహాశరంబును, బెండుగాఁ జేసెఁ గృష్ణుండు గాఁడె?

తే. జలజనిలయాధినాయకచరణనీర
జాతజాతతరంగిణీసత్ప్రవాహ
వారిపూరపవిత్రమై భూరిమహిమఁ
బొలిచెఁ బాతాళభువనంబు పుణ్యధనము. 21

చ. బలువగు [1]వేల్పుతేని నునుఁబానుపునుం గనుపట్టునిల్లు వె
న్నెలతలకానిసొమ్ముగమి నించినపెట్టియ యొట్టివేళలం
బులుఁగులరాచవారికలవోకలకుం జొరరాని యిక్క పెం
జిలువలమన్కిపట్టనుచుఁ జెప్పఁగ నొప్పు రసాతలంబు దాన్.

క. నాకులలోన మెలంగియు
నాకులఁ దమమహిమచేఁ దృణంబుగ మది నా
లోకించి భుజగవరులు ని
రాకులతఁ జరింతు రమ్మహానిలయమునన్. 23

తే. కుటిలగతిఁ దమకు నిజముగఁ గూర్చినట్టి
తామసగర్భమర్యాదఁ దప్పరామి
భావమున నూహచేసి యాఫణికులంబు
లాత్మకాంతాలకంబులయందు నిడియె. 24

శా. ఆభూమిన్ బ్రసహించు నెప్పుడు సుపర్ణాధీశమౌళిస్థగం
గాభంగామలపద్మగంధనికరవ్యాప్తప్రవాహాఢ్య[2]యై
యాభోగావతి పన్నగేశఫణదివ్యత్పద్మరాగచ్ఛటా
శోభానూనహిరణ్మయాంబుజములన్ జూడంగ నింపొం
దుచున్. 25

క. వినుఁ డానది శ్రుతిబాహ్యులు
ననవరతముఁ గుటిలగతులు నగుభోగివరుల్

---

1 నల్లవేల్పు. 2 తా, నైభాగీరథి.

దనవారిలోన మెలఁగినఁ
దనవారిఁగఁజేసి హరునితల యెక్కించెన్. 26

వ. అమ్మహాకూలంకషాకూల ప్రదేశంబున నమరావతియుంబోలె విబుధాలయంబై యర్చిష్మతియుఁబోలె శుచిస్థానంబై సంయమనీనిలయంబునుంబోలె ధర్మాధిష్ఠానంబై పుణ్యావతియుంబోలెఁ బుణ్యజనావాసంబై యమలావతియునుంబోలె రత్నాకరంబై గంధవతియుంబోలె మహాబలనివాసంబై యలకానగరియుంబోలె ధనదాశ్రయంబై యైశాన్యంబునుంబోలె సర్వజ్ఞక్షేత్రంబై యొప్పి భోగవతి యన నొక్కపురంబు గలదు. 27

క. ఆపురమున కధిపతియై
యేపట్టున రాజనీతి యెడలక ధర్మ
వ్యాపారం బుడుగక యా
లూ పేయుఁడు దండశూకలోకం బేలున్. 28

తే. అతఁ డిలావంతుఁ డనుపేర నమరు గాఁగి
యును కరీంద్రధరాహీశులును మదించి
తా రిలావంతు లనుకొన్న దాన వారి
సత్వధైర్యమనీషలు జడుపుగొనియె. 29

తే. ధర్మవర్తన భీమప్రతాపమహిమ
నర్జునఖ్యాతి తనయందు ననువుపఱచు
సత్యమున సత్వమున శరాసననిరూఢి
మీఱి [1]తనతండ్రులను విడంబించె నతఁడు. 30

వ. అని మఱియును. 31

---

1 తలిదండ్రులను

క. భోగవతీదక్షిణతట
భోగవతీపురమునందు బుధులు నుతింపన్
భోగవతీసతితో బహు
భోగవిశేషములఁ బ్రొద్దుపుచ్చుచు నుండెన్. 32

వ. అంత. 33

చ. అతఁ డొకనాఁడు మంత్రులు మహారసికు ల్సుములుం గవు
ల్బుధుల్, హితులుఁ బురోహితు ల్సరసిజేక్షణలుం బరి
వారముఁ దొరల్, చతురతఁ గొల్వ నైందవశిలాపరికల్పిత
సౌధవేదికో,న్నతనవరత్నకీలితకనత్కనకాసనమధ్యవర్తియై.

వ. పేరోలగం బున్నయవసరంబున. 35

చ. భువనములం బ్రసిద్ధిఁ గని పొల్చిన సద్ద్విజకోటికన్న నె
క్కువయగుహంసచక్రములు గోరి భజింపఁగ నంబుజాతుఁ
బె,క్కువిధములన్ స్మరించుపలుకుల్ శ్రుతియోగ్యములై
చెలంగ ము,క్తవనితచేతి కీరమనఁ [1]దేజీ శుకుం డరుదెంచె
వేడుకన్. 36

తే. ఇట్లు వచ్చిన శుకయోగి నెదురుకొని సు
ఖాసనాసీనుఁ గావించి యర్ఘ్యపాద్య
ముఖ్యపూజావిశేషసమ్ముదితుఁ జేసి
ప్రణతు లొనరించి మధురోక్తిఁ బలికె నతఁడు. 37

సీ. అనవరతంబు నత్యానందకారిపై
కామరోషవికారగరిమ మడఁచి
సులభుఁడై ద్విజరాజచూడావతంసమై
దనరెడు సర్వజ్ఞు ననుకరించి

---

1 జేరి.

నట్టిమహాత్ముండ వబ్జాక్షపాదార
విందభృంగమవు వివేకనిధివి
నీరాక చేతను [1]నెగడె మత్పుణ్యంబు
లనఘాత్మ నీవెఱుంగనిదొకింత
తే. యైనఁ గాలత్రయమునందు నరసి చూడ
లేదు ప్రాక్తనరాజావళీవిశేష
చరితములలోన మిగుల నాశ్చర్యహేతు
వయినకథ యెద్ది యది నాకు నానతిమ్ము. 38

క. నరనారాయణు లనఁగాఁ
బరఁగి నిరంతరము [2]సఖ్యభావోన్నతిఁ ద్రి
మ్మరు కృష్ణులకుం దమలో
దురమయ్యె నదేమి నెపము దొరలి మునీంద్రా. 39

తే. పాండుసూనులఁ బొసఁగు నాపదలు మాన్పఁ
బాలుపడి శోభనంబులు గీలుకొలుపఁ
జాలి చుట్టంబు మంత్రియు సఖుఁడు నగుచుఁ
గృష్ణుఁ డతిభక్తి వారి రక్షించు నెపుడు. 40

శా. ఆకుంతీసుతులందు నర్జునునితో నత్యంతమున్ మైత్రిమై
నాకృష్ణుండు మెలంగుఁ దొల్లి బలభద్రాదుల్ కడంకన్ సుభ
ద్రాకన్యామణి రాజరాజునకు నీఁదర్కించుచుండంగ మా
యాకృత్యంబున నీయఁడే నరున కయ్యబ్జాతపత్రేక్షణన్. 41

క. దివిజులు భయమందఁగ ఖాం
డవవన మనలునకు నిచ్చునాఁ డాలక్ష్మీ
ధవుఁడు సహాయంబై ని
ల్చి విజయునకు జయమొసఁగఁడె లీలయపోలెన్. 42

1 నీడేఱ. 2 సత్యభాషారతి.

తే. ఈవిశేషంబు విరివిగా నెఱుఁగఁ జెప్పి
చెవులపండువు సేయు మచ్చికదలిర్ప
మునివరేణ్య భవద్వాక్యజనితమధుర
సుధ గదా నన్ను నేఁడు విబుధుఁగఁ జేయు. 43

వ. అనవుడు నిలావంతునకు శుకయోగీంద్రుం డిట్లనియె. 44

తే. అనఘ మేలైనయది నన్ను నడిగితీవు
వినెడువారికిఁ జెప్పెడుఘనమతులకు
నఖిలపాతకహారియు నభిమతార్థ
దాయకమునగు తచ్చరిత్రంబు వినుము. 45

చ. కలఁడు మహాత్ముఁ డొక్కఁడు సుఖంబులు దుఃఖములు
న్సమంబుగా, మెలఁగి సుహృజ్జనంబులు నమిత్రులు నేక
విధంబుగాఁ జెలంగ లలితలోచనాతతి మృగీసమితి న్సరిగాఁ
దలంచు వాఁ,డిలను [1]దుల్యభావనయు నిట్లు భజించుటఁ
దుల్యమానినాన్. 46

చ. అలఘుతపోవిశేషమున నంబుజగర్భునితోడ శాంతమై
నలినదళాక్షుతోడ భువనస్తుతభూతహితప్రబుద్ధిచే
నల గిరిజేశుతోడ మహిమాతిశయంబున వ్యాసుతోడ నీ
తుల గుకుతోడఁ దుల్యుఁడనఁ దుల్యుఁడు మించె ధరా
తలంబున్. 47

తే. అతఁడు పరమాత్ముఁ గూర్చి బాహ్యమును లోను
నేకముగఁ జేసి లోకంబులెల్లఁ బొగడ
భూరిభాగీరథీనదీతీరమునను
విమలమతితోడఁ దపముఁ గావించుచుండె. 43

---

1 దుల్యభాగయను నేట జనించిన తుల్యమాని.

వ. అని శుకయోగీంద్రుం డిలాపాలున కెఱింగించిన తెఱంగు చెప్పుటయు విని యట మీఁది వృత్తాంతం బేమని యడుగుటయు. 49

మ. హరిదంత ద్విపదంతకాంతి లసదుద్యత్కీర్తి కాంతాననో
హరదుగ్ధాంబుధిసంభవారమణపాదాబ్జద్వయీభావనా
పరతేజోజితవిస్ఫురజ్జ్వలనజంభద్వేషిదంభోళి భా
స్కర కృష్ణారమణీమణీనరతనూజా మానసీమస్థా. 50

క. అనతారిమానభంజన
వినతాసూనుప్రతాపవిశ్రుతవనితా
జనతాపంచశిలీముఖ
ఘనతామరసాప్తతనయఘనదాననిధీ. 51

మాలిని.—

అతులితగుణరూపా హరిపుత్రేషుచాపా
హతవిమతమహీపా యాత్మవంశప్రదీపా
జితకలితతిశోపా శ్రీమహాభోగగోపా
క్షితిభరణదిలీపా క్ష్వేడకంఠప్రతాపా. 52

గద్యము. ఇది శ్రీమత్కౌండిన్యగోత్రపవిత్ర చరిగొండ తిమ్మనామాత్యపుత్త్ర సకలవిద్యాపారీణ శతఘంట సురత్రాణ సుకవిజనవిధేయ ధర్మననామధేయప్రణీతం బయినచిత్రభారతం బనుపురాణకథయందుఁ బ్రథమాశ్వాసము.

శ్రీ ర స్తు.

చిత్రభారతము

ద్వితీయాశ్వాసము.

ధర్మపురనృసింహా
రాధనతాత్పర్యబంధురగ్రామణి ధా
త్రీధవనుత గొనుములకలి
మాధవతనుజాత పద్దమంత్రివరేణ్యా. 1

వ. అ ధరింపుము మృదుమధురవచనరచనాపరితోషితముని
జాతుం డగుసూతుండు వారికి భా శ్రవణాహ్లాదు లగుశౌన
కాదులకు ని ట్లనియె. 2

క. పగ లెల్ల జలదరాశికిఁ
బగలై కొనసాగె నంతఁ బద్మాప్తుండుర్
మిగులంగ నుగ్రుఁడై జగ
ము గలంచఁగ గ్రీష్మకాలము ప్రాపించెన్. 3

ఆ. విశ్వకర్మబిడ్డ వేదన మాన్పంగ
రవి మథించి కిరణనివహములను
ధరణిమీఁద వైవ నమతరోగ్రంబులై
వఱలె ననఁగ దావవహ్ను లొదవె. 4

తే. లోకములజీవనంబెల్ల [1]లోనుబుచ్చి
తనకరంబులఁ గువలయస్థలము మేలుఁ
జెఱిచి కడువెట్టయైన రాజీవబంధుఁ
డెట్లు తా మిత్రుఁడయ్యెనో యెంచిచూడ. 5

సీ. భూతలంబెల్ల నద్భుతముగాఁ బగులంగఁ
బాతాళలోకంబు బైలుపడియె
జలధిలోఁగల నీరజంతుసంఘాతంబు
నుడుకెక్కి యంతంత నోదుఁగఁజొచ్చె
ధూళిసమాక్రాంతతోయదపదముగా
నెస రేఁగి గాడ్పులు విసరఁదొడఁగె
నతిగభీర నదీమహాప్రవాహంబుల
నిసుమెరుఁపడఁగ నీరెల్ల నింకె
తే. నౌర పురుహూతకవల్లభవాదులకును
[2]వెస వనితల యధరరసము సవి సుఖముఁ
గనిన నోరికి వేఁడి పాల్గొనినభంగిఁ
జేయునన వెట్ట మఱి వేఱ చెప్పనేల. 6

మ. అమరస్థానవిశేషమై తనరు హేమాద్రిన్ శివావాసమై
రమణీయం బగు రౌప్యభూధరముఁ దేరన్ బ్రహ్మ వీక్షించి
నెయ్యము సంధిల్లఁగ వానిపై సురనదిన్ హత్తించె లే
కున్న నా, యమరక్ష్మాధరము స్వారాచలము నీఱై పోవవే
యొండచేన్. 7

క. మృగతృష్ణల కగ్గలమై
మృగతృష్ణలు దిక్కులందు మించందొడఁగెన్

---

1 లోఁచిపుచ్చి. 2 పేరిమిని తలఁప దినంబు పీలు దినము.

మృగరాజులు నానావిధ
మృగరాజులు [1]హరులు కరులు మెలఁగక డాఁగెన్. 8

చ. మిటమిటఁగాయు నాతపము మించఁగ నోర్వక గండశైల
ములన్, పెటపెట ప్రేలి వేలముల పెంపువహించెను జీవ
కోటులుఁ, బొటబొటఁ బొక్కి భూమిగల భూజము
లందు మహోగ్రవృత్తిమైఁ, జిటచిట నిప్పు లుప్పతిలెఁ
జెప్పఁగరాని నిదాఘవేళలన్. 9

వ. అట్టి సమయంబున. 10

మ. గురుబాహాయుగమెత్తి వామచరణాంగుష్ఠంబునన్ భూమిఁ
ద్రొక్కి రమావల్లభు నాత్మలో నునిచి వీక్షింపంగ రా
నట్టి భాస్కరుపైఁ జూపులు నిల్పి తుల్యుఁడు సమగ్రబ్రహ్మ
నిష్ఠారతిన్,బరమాశ్చర్యముగాఁ దపంబు సలిపెన్ బంచాగ్ని
మధ్యంబునన్. 11

వ. అంత. 12

క. జీమూతాక్రాంతంబగు
భూమండల [2]మనఁగ నానభోమండలముఁ
జీమూతాక్రాంతముగా
జీమూతాగమము దోఁచెఁ జిత్తం బలరన్. 13

చ. అనిమిషనాథుఁ డమ్మునితపోనలకీలల నబ్ధియింకినన్
దనకు విపక్షుఁడై యచట దాఁగిన యాహిమవన్నగాత్మ
జున్, గినిసి విపక్షుఁ జేయఁ గమకించి ప్రచేతసు నింట నిర్గ
మం, బనిచెడు విల్లనంగ నపరాశ సురేశ్వరుచాప మొప్పెఁ
దాన్. 14

1 సిరులహరులు. 2 మున్ స్ఫురన్నభోమండలమున్.

తే. ఇంద్రగోపంబు లవనిపై నెల్లయెడలఁ
గానిపించె సురేంద్రుఁ డగ్గలికతోడఁ
దపముగావించు మౌనిఁ గ్రోధమునఁ జూడఁ
గన్నుగమిరాలు విస్ఫులింగము లనంగ. 15

చ. కరములు చాఁపి వడ్డిడుటకై బుధశుక్రుల సాక్షివెట్టి య
య్యరుణుఁడు భూమిచేతఁ దగ నప్పులు గైకొని యియ్య
కున్నచో, ధర తన మూలవృద్ధులకుఁ దక్కక సాగినవారిఁ
గూర్చి య,క్కఱగుడిఁ వ్రాసియాఁగె ననఁగాఁ బరివేషము
చుట్టె నాతనిన్. 16

తే. ఉత్తరపుదిక్కు మెఱుపుల నుల్లసిల్లెఁ
బూర్వదిగ్వాయుసంచయంబులు చెలంగెఁ
దగనహోరాత్రములును సంధ్యలును దెలియ
రాకయుండెను మేఘసంరంభమునను. 17

సీ. నిష్కళంకాత్మయై నెగడు వసుంధర
యత్యంతపంకాత్మయై చెలంగె
నమృతప్రవాహాఢ్య లయిన మహానదు
ల్గలుషవిషాఢ్యలై కలఁగఁబాఱె
రాజహంస మనోహరం బగుగగనంబు
సంతతఘనతమశ్ఛన్నమయ్యె
మాధవలక్ష్మీసమన్వితం బగునబ్ధి
పరజీవనాపేక్షఁ బరఁగి డొంకెఁ

తే జాతకంబుల మనములు చల్లనయ్యె
మలయుదావానలంబులు మ్రగ్గిపోయె
సస్యజాతంబు నానాఁట సఫలమయ్యె
విమలమైనట్టి వర్షాగమమున నధిప. 18

మ. ఘనరావంబు చెలంగ భృంగి వినుతుల్ గావించి పాడంగఁ
గా, ననమం దెచ్చట నీలకంఠవిలసన్నాట్యంబు రంజిల్లెఁ
దా, ఘనరావంబు చెలంగ భృంగి వినుతుల్ గావించి
పాడంగఁ గా, ననమం దెచ్చట నీలకంఠవిలసన్నాట్యంబు
రంజిల్లదే. 19

తే. పృథుతటిద్దేహనవ్యతాపింఛచికుర
గురుపయోధరకుచయునై కోర్కిమీఱఁ
బ్రావృడంగన యినునిపైఁ జేవఁగొన్న
తమిని వెడలంగనీయక దాఁచె నతని. 20

తే. మొగిలుగతి నిస్తుఁగొన్నట్టి మొగులు చెలఁగ
నలరు మెఱుపులకై నడి నలరు మొగ్గ
గములఁ బొడమెడు తావి భృంగములు గ్రోలి
తరులఁ గనుపట్టెఁ గేతకీతరుల మెఱసి. 21

సీ. కులపర్వతములు తెక్కలతోడ నెగసెనాఁ
గంధరంబులు మింటఁ గలయఁ బర్వె
మందరాచలమథ్యమానార్ణవధ్వాన
మన మేఘనిర్ఘోష మతిశయిల్లెఁ
గల్పాంతసమయాగ్నికణము లొక్కుమ్మడిఁ
బడియెనో యనఁగఁ బెన్పిడుగులురలె
వజ్రంబు దేవతావల్లభుం డురువడి
జళిపించె ననఁగఁ జంచలలు మెఱసె

తే. మత్తశుండాలశుండాసమానపతద
నూనధారాళధారానవీననీర

పూరపరిపూరితాశానభోధరిత్రి
గాఁగ వానలు గురిసె లోకములు [1]బెదర. 22

వ. అప్పుడు. 23

తే. పరమహంస యనంగఁ దాఁ బరఁగి యమృత
దేహియై మంగళాకృతిఁ దేరి బుధతఁ
జెంది విజ్ఞానగురుఁడు నాఁ జెలఁగి యతఁడు
పర్వత భృగుస్థలమునఁ దపంబు సలిపె. 24

వ. మఱియును. 25

క. తొరలెడు వానలఁ దడియుచు
గిరిచఱిఁ గూర్చుండి యోగికేసరి దినముల్
మరుదశనంబునఁ గడపుచుఁ
చిరకాలం బుగ్రతపముఁ జేయుచు నుండెన్. 26

వ. అంత. 27

తే. ఎలమి మేలైనవర్షంబు లెల్లజాఱ
స్వాంతమునఁ దూలి గద్గదస్వరము గదురఁ
దుదిశరత్తులఁ బోదివి వృద్ధులవిధమున
నరిగె నెందేని మేఘంబు లాకసమున. 28

క. జలదములముంపు దప్పినఁ
గలితప్రభఁ బొల్చె దిశలు గర్దమ మింకెన్
జలి యంతంతకుఁ మించెం
గొలఁది తఱిగి నదములెల్లఁ గొంచెము లయ్యెన్. 29

క. కమలారులైన హేమం
తముఁ దద్రాత్రిచయమును ఘనములై తోఁచెన్

---

1 చెదర.

గమలాప్తములగు నిను తే
జముఁ బగళులు గొంచెపడియెఁ జలిచే నధిపా. 30

క. అనుపమ మగు హేమంతము
ఘనసత్త్వం బేమొ యుష్ణకరునిన్ శీతాం
శునిఁ గావించెను దన్నిశ
లను బగలుగఁ జేసె జనములకుఁ జిత్రముగాన్. 31

తే. స్థావరములైన యద్రులుఁ జలికి వెఱచి
యీడుమీఱినసానులతోడికూట
ములు విసర్జింప లేవన్నఁ దలఁప నోరులు
సతులఁబాసి [1]చరింపఁగఁ జాలఁగలరె. 32

తే. జ్వలనుఁ డెప్పుడు జగత్ప్రాణసఖుఁ డటంచుఁ
బలుకుమాట యథార్థమై నిలిచె ననఘ
యట్లు గాకున్న హేమంత మడరినప్పు
డతని ప్రాపున బ్రతుకునే యఖిలజనము ? 33

సీ. ఇంతంత యనరాని యివములెల్లెడఁ బర్వ
[2]వసుమతి వడవడ వడఁకఁజొచ్చె
వసనాభివిసము లప్పసముఁబూనిన వాయు
విసరంబు తీవ్రన విసరఁదొడఁగె
భూనభోదిగ్భాగములుఁ గానరాకుండ
గుఱిలేని పెనుమంచు గురియఁదొడఁగె
శీతంబునకు నరశ్రేణు లోసర్చిన
నెగడులు తఱచుగా నెగడి మెఱసె

---

1 తరింపఁగఁ. 2 వనభూమి.

తే. నెల్లరోగంబులును నింపి వెల్లివిఱిసె
వెజ్జులకుఁ బండువయ్యెఁ బూవిలుతుమామ
విపులశీతలచంద్రికావితతి చల్లెఁ
దరులుఁ దామరసిరులు నుద్దవిడి ముదిసె. 34

క. చేతోభవకోపంబున
శీతలమని విటులు సతులుఁ జేరక యంతం
జేతోభవదండన మీ
శీతలమని వెఱచి కలసి చెలఁగుదు రాత్మన్. 35

ఉ. అమ్ముని యట్టివేళ హృదయంబున నంబురుహాక్షు నిల్పి లో
కమ్ముల కద్భుతంబుగ వికార మెఱుంగక కంఠదఘ్ననీ
రమ్ములలోననుండి యుదరమ్ము దకంబులఁ బ్రోదిసేయుచున్
నెమ్మిఁ దపం బొనర్చె ధరణీపతులున్ సురలు న్వడంకఁగన్.

తే. ఇవ్విధంబున నేడువేలేండ్లు తపము
ఘోరమతిఁ జేసె నామౌనికుంజరుండు
గరుడగంధర్వయక్షకింపురుషసిద్ధ
సాధ్యవిద్యాధరాదులు సన్నుతింప. 37

క. ఆసమయంబునఁ దనమది
వాసవుఁ డిట్లని తలంచె వసుధాభుజగా
వాసనివాసులవర్తన
మీసారి వినంగరా దిదేమి విధంబో. 38

క. సారమతిఁ గీడుమేలును
జారులచేఁ దెలియవలయు జగతీశులకున్
జారులు రాజులకెల్లను
దూరము గనిపించు కన్నుదోయి తలంపన్. 39

వ. అని వితర్కించి. 40

క. చారుల లోకత్రయ సం
చారుల సూనృతవచఃప్రచారుల విమలా
చారుల సంతతగూఢవి
చారుల రావించి యతఁడు సమ్మతి ననిచెన్. 41

సీ. మీరు భూమికిఁ జేరి గౌరవం బొనరంగ
నచ్చోటఁ దనరు బ్రాహ్మణులు వేద
విధి సంచరించు నవ్విధము రాజులు నీతి
విహరించు తెఱఁగు ప్రసిద్ధులైన
వైశ్యుల [1]పుణ్యభావంబును శూద్రుల
వర్తనమును బ్రజాళి చరించు
కట్టడయును యోగిగణములు గావించు
తపముచందంబు సత్ బ్రహ్మచారు

తే. లైన వారలగతియు గృహస్థులయిన
వారి నడకలుఁ దగుపతివ్రతల మేలుఁ
దెలిసి పాతాళభువనవార్తలు నిజంబు
గాఁగఁ బరికించి రండు వేగంబు మీఱ. 42

వ. అని రహస్యంబుగాఁ జెప్పి యనిచినఁ జారులు క్రమంబున ధరణీతలంబునకు డిగ్గి భూకాంతానితంబావలంబిత రత్నమేఖలాకారంబు లగుపారావారంబులను, సమస్తవస్తువిస్తారరూపంబు లగుసప్తద్వీపంబులను, దటప్రదేశదేదీప్యమానరత్నజాలంబు లగుపుణ్యశైలంబులను, ననవరతాసీనయోగిజనంబు లగువనంబులను, నిరంతరవికసితసితకమల

1 పణ్యభావంబును.

కల్హారమాలికాసారంబు లగుకాసారంబులను, మహాపాతకంబులనెల్లం బుణ్యంబులుగాఁ జేయ సమర్థంబు లగుతీర్థంబులను బవిత్రంబు లగుపుణ్యక్షేత్రంబులను, ముక్తికాంతానితాంతనిధానంబు లగుమహానదీ[1]విధానంబులను, ననంతతపోధనులగు మునులను, నానావిధవస్తుసమాస్పదంబు లగుజనపదంబులను, నజస్ర లక్ష్మీవిహారంబు లగుపురంబులను, వేదవిద్యావినిర్జితవాణీవరు లగువిప్రవరులను, సర్వసర్వంసహాభారభరణదక్షదక్షిణబాహాదండవిజృంభమాణకఠోరకుఠారధారావినిర్జితవైరిరాజన్యులగు రాజన్యులను, సంపూజితయక్షవర్యు లగువార్యులను, బుణ్యగుణభద్రు లగుశూద్రులను గనుంగొనుచు వచ్చివచ్చి పురోభాగంబున.

చ. కనుఁగవ యింతమూసి కరకంజము లూరు యుగంబుఁ జేర్చి
మే,ను నిగుడఁ జేసి శ్రీవరు మనోజలజంబున నిల్పి యింద్రి
యా,ళిని బిగఁబట్టి గాడ్పులఁ జలింపఁగనీక కడంగి స్వస్తి
కా,సనమున నున్నతుల్యమునిచంద్రునిఁ గాంచిరి భీత
చిత్తులై. 44

వ. ఇవ్విధంబున నమ్మౌనీంద్రుం గనుంగొని తమలో నిట్లనిరి.

ఆ. ఇతఁడు పరమహంసుఁడే నిక్కమగుఁగాక
యున్న నుగ్రగతిని నుండునెట్టు
లిమ్మహాత్ము తేజ మేచినఁ గువలయం
బెల్ల ముచ్చముడుఁగదే తలంప. 46

మ. హరుఁడో యీతఁ డటైన శూలమును నేణాంకుండు
ఫాలాక్షమున్, బరిశీలింపఁగ నేల కానఁబడ; వజ్రప్రోద్ఘ

1 వితానంబులను.

వుండో; ముఖాంబురుహంబుల్ మఱినాల్గు గావలదె;
యంభోజాక్షుఁడో ఖడ్గముల్, విరిగెందమ్మియు శంఖచక్ర
ములు నేవీ బుద్ధి నీక్షించినన్. 47

ఉ. ఇమ్మునినాథుఁ డేపనికి నీగతి ఘోరతపంబుసేయ నె
య్యమ్మునఁ బూనెనో కడుభయంకరమై ప్రసరించు నిట్టి తే
జమ్మున నెల్లలోకములు స్రగ్గవె వాయువు లేనిచోట దీ
పమ్మునుబోలె నీఁ డచలభావము నొందె దృఢవ్రతస్థుఁడై.

తే. ఇతఁడు గావించుతపము సురేశ్వరునకుఁ
జెప్పకుండిన మోసంబు చెందు ననుచు
నచట నిల్వక దివమున కరిగి రంత
వాయువేగులు వేగులు వారు వెరచి. 49

వ. ఇట్లు చారు లతిత్వరితంబున నాకలోకంబున కేగి యమ
రేశ్వరుం గాంచి దండప్రణామంబు లాచరించి నిటలతటం
బున నంజలిపుటంబు ఘటియించి యి ట్లనిరి. 50

ఉ దేవరపంపున న్ధర కతిత్వరితంబున నేగి యచ్చటన్
బావను లైనభూసురులఁ బార్థివులం బరికించి పుణ్యతీ
ర్థావళుల న్మహానదుల నారసి మౌనులఁ జూచి బంధుర
గ్రావములన్ వనంబులను గన్గొనిజాహ్నవిఁ జేరఁబోవుచోన్.

శా. చండాంశుండునుబోలె నుగ్రతరతేజఃస్ఫూర్తి ఫాలా
నలాక్షుండునోబలె మహాప్రభావమున రక్షోహంతయున్
బోలె బ్రహ్మాండాంతర్గతజంతుసంఘహృదయవ్యాప్తాకృతిం
బద్మగర్భుండుంబోలెఁ దపంబునం దగు మునీంద్రుం డున్న
వాఁ డచ్చటన్. 52

తే. అతనితపమున లోకంబు లడరె గిరులు
వడఁకె జలధులు పిండలి వండులయ్యె
ధరణి కంపించె సూర్యచంద్రులును లడఁగెఁ
దారకంబులు రాలె దిక్తటులు బ్రీలె. 53

వ. కావున నమ్మహామునీంద్రుం డేమినిమిత్తంబున నట్టితపంబుఁ జేయుచున్నవాఁడో దానికిం దగినకార్యం బూహింపు మనియును, నతనిపేరు తుల్యుండనియును, విన్నవించిన దురంతచింతాక్రాంతుండై కొలువుకూటంబున కేతెంచి ప్రతీహారులచే దిక్పాలపూర్వకంబుగా సకలదేవతావరులను స్వాచార్యుం డగుగురునిఁ రావించి యథోచితంబుగా సత్కరించి వారలు చుట్టునుం బరివేష్టింప భద్రచింతామణి పీఠికాసీనుండై యందఱఁ గలయం గనుంగొని యిట్లనియె.

చ. ఘనుఁ డొకయోగి తుల్యుఁ డనఁగా ధరణీస్థలియందు నేరికి
న్గనఁ గనరానితేజమున విజ్జనవీఁగి తపంబు సేయఁగా
వనరుహమిత్రచంద్ర నగవర్గసముద్రనదీనదక్ష్మా
జనతతియు న్గలంచెనని చారులు చెప్పినమాట వింటిరే. 55

తే. ధరణియాపద మానువిధంబుఁ దుల్య
మునితప ముడుగురీతియు మనకు విపుల
సౌఖ్యమున నుండుకార్యంబుఁ జప్పచేసి
పలుకుఁడీ మీరు మీయుక్తిబలము మెఱయ. 56

వ. అనవుడు నప్పాకశాసనునకు నఖిలామరాధిపులయనుమతంబున సకలనీతివిద్యాగురుం డగుగురుం డిట్లనియె. 57

క. బలిమిఁ జేయరానిపని యెట్టిదైనను
పాయబలముచేతఁ జేయవచ్చు

సాహసంబుచేసి చనరాని జలనిధి
నావచేఁ దరించుతేప ననఘ. 58

ఆ. మునులు తపముఁజేయుచును బహిరింద్రియం
బుల మనంబుతోడఁ గలిపి నిలిపి
యచలనిష్ఠఁ బొల్తు రదిగాన వారి మ
నంబుఁ గలఁపఁ దద్వ్రతంబు చెదరు. 59

క. మనసిజు నీక్షణమున రాఁ
బనుపు మతం డమ్మునీంద్రుభావముఁ గడునే
ర్పునఁ జొచ్చి తపము మాన్పెడు
ననఘా! యాతని కసాధ్యమైనది గలదే. 60

వ. మఱియును. 61

ఆ. ధరణిజనులు వడఁకఁ దపముగావించు ము
నీంద్రకోటి మాన్ప నిందువదన
లోపినట్లు విధుఁడు నోపఁడు నిక్కువ
మచ్చరలను బిల్వనంపి పంపు. 62

వ. అని యమ్ముని తపోవిఘ్నోపాయంబుఁ జెప్పిన గురు నభి
నందించి పురందరుండు పుండ్రేక్షుకోదండనిర్జితయోగిజన
తపోదర్పుండైన కందర్పునిం దలంచిన. 63

సీ. వనితలచేతి వేదనకొప్పు తనకొప్పు
పసఁజూడ నొసపరిబాగుమీఱఁ
దనమోముసిరిసీడు కొనఁగోరి కొనగోరి
కస్తూరికాతిలకంబు చెలఁగ
వనజాక్షి[1]సంతన తనమేన తనమేన
మాము[2]పెక్ప్రాయంబు మహిమఁజూప

---

1 కోరిన. 2 లేఁబ్రాయంబు.

మెఱుఁగుఁజుక్కలతోడ సరులైన సరులైన
తనయురంబున నిండి తళుకులీన
తే. కేళి సలిపెడు తన మంచికేలి యుంగ
రముల కాంతులతతియుంగరముల విరుల
నందియలమించు పదముల నంది యలర
వంబు మీఱంగ నింద్రుభావంబు దనర. 64

చ. ననువులు మందె మేలములు నారుల పెక్కొలయల్కవేళ
లం, బెనఁగి కవుంగిలించునెడ పేరులయొత్తులు గోరుటొత్తు
లుం, దనువున మీఱఁగా నలసతం జెలునవ్వులుఁ గొప్పుఁ
బువ్వులున్, గనుఁగవకెంపులున్ రతుల గర్వము సొంపులు
నింపుదోఁపఁగన్. 65

ఉ. పూవులవిల్లు నమ్ములును బూనుచు బంగరుబ్రాఁత నిండు
మా,దావళి దట్టిగట్టి యొరదాఁకిన కెంజిగురాకుబాకు శో
భావృతిగా నమర్చి వలిపంబుఁ బయిన్ వలెవాటు వైచి ల
క్ష్మీ వనితాకుమారకుఁడు మేని మెఱుంగుజగంబునిండఁగన్.
మ. చెలికాఁడైన వసంతుఁ డాదరముతోఁ [1]జేయూఁదఁగాఁ
జల్లగా,లి లసచ్చామరపాణియై నడవ [2]నాళీకద్విషుండున్
సుధా,జలపూర్ణంబగు గిండి దేరఁ దనదక్షత్వంబు మీఱంగ
నిం,తులమానం బెడలంగ వచ్చె నమరేంద్రుం డిచ్చలో
మెచ్చఁగన్. 67

వ. ఇట్లు వచ్చిన భావసంభవుని నయ్యింద్రుం డాలింగనంబు
చేసి గారవించి సుఖాసీనుం గావించి కుశలం బడిగిన
యనంతరంబ రంభం దలంచిన. 68

---

1 జేయూఁతగాఁ. 2 బలీవర్క్ హిమాంశుండుదా.

చ. చెలువమురచ్చ కాముకులజీవన మంగజరాజ్యలక్ష్మి శూ
రులు గనుపట్టిపద్ధతి మరుద్గణికామణి సోమయాజుల
న్వలవఁగఁజేయు నౌషధము స్వర్గవిభూషణ మంబురాశిస
త్కులభవపుణ్యరాశి నలకూబరుప్రాణపదంబు రంభదాన్.

మ కురులం [1]దావిచయం బొసంగు విరులం గొప్పొప్పఁగాఁ
దీర్చి కస్తురి ఫాలంబున సోగబొట్టిడి కళాస్తోమంబుపైఁ జల్లు
ముంగర నాసన్ధరియించి లేనగవు వీఁక న్మోవి పల్లొత్తుల్
మరువై దాఁచఁగఁ గ్రొత్తముత్తియపుఁ గమ్మల్వీనుల న్మించఁ
గాన్. 70

ఉ. ఏపునఁ దారహారము వహించి మనోహరహీరకాంతి సం
దీపితమైన క్రొమ్మొగపుతీఁగ ధరించి సమస్తరత్నసం
స్థాపితమేఖలాన్వితనితంబముసోయగమూరుశోభలం
బై పడి మేలి పన్నవలిపంబున మీఁటిదుబాళిచేయఁగాన్.

ఉ. చేరిక గోరు[2]కోణములఁ జెక్కి విలాసము వేసినట్టి బం
గారపుఁగుండల్ గెలువఁగాంచి నిశాతనవాంకుశంబుల
న్జీరిన కుంభికుంభముల చెన్ను వహించినయట్టి క్రొత్తకెం
జీరలతోడి చన్నుఁగవ చెల్వముఁ బయ్యెదఁ జౌకళింపఁగాన్

సీ. తన కన్నుదోయి యుద్దండ మన్మథబాణ
జలజమీనములకు సామి గాఁగ
దననెమ్మొగంబు చంద్రసరోజ మణిదర్ప
ణావళులకు బడియచ్చుగాఁగ
దనతనూయష్టిసౌదామినీవల్లి కా
తపనీయములకు విధాతగాఁగ

---

1 బాపటయుం బొసంగ. 2 బాణముల.

దనమందగమనసౌందర్యంబు మదకేకి
దంతిహంసల కోజబంతిగాఁగఁ
తే. దనమృదుధ్వని కోకిలోత్కరవిపంచి
కాళికాళికి నొజ్జగా గర్వమొప్పఁ
దనవిలాసంబు మదనవిత్తంబుగాఁగ
రమణిఁ గనుపట్టె విభ్రమారంభ రంభ. 73

తే. అందియలు మ్రోయ మేనిసోయగపుఁదావి
కళులు వెల్లుగ మూఁగి ఝుమ్మని చెలంగ
గురుపయోధరధమ్మిల్లభరముకతన
నడచువేళల నిరుపేదనడుము వడఁక. 74

ఉ. మేనక మూఁపుతోడ నును మేనొరయం గరపద్మమూఁది చే
తోనయమొప్పఁగా హరిణితోఁ దనముచ్చట చెప్పుచుం
బ్రియం, బాని సుకేశితోఁ జదురులాడుచు నొయ్యన
మంజుఘోషతో, లేనగవొప్ప మానము చలింపఁగ మద్యము
లెత్తి యాడుచున్. 75

సీ. తాటంకమణిభానుధాళధళ్యంబులు
చెక్కుటద్దములపైఁ జిందులాడ
నవ్యహారప్రభానైగనిగ్యంబులు
కుచపర్వతంబులఁ గుప్పలుఉకఁ
దరణి మ్మేఖలాధాగధగ్యంబులు
కటిమండలంబుపైఁ బుటములెగయఁ
చారు కంకణదీప్తి చాకచక్యంబులు
హస్తపంకజముల నలముకొనఁగ
తే. గరిమఁ బదియాఁఱువన్నె బంగారుసిరులు
మెఱపులునుగూడి రూపమై మెలఁగునట్టి

యనువుమీఱంగ వచ్చె దేవాధినాథు
కొలువునకు రంభ కుచజితకుంభికుంభ. 76

వ. ఇవ్విధంబున వచ్చి కృతాంజలి యైయున్న రంభనుం దక్కిన రంభోరులం గరుణావలోకనంబుల మన్నించి జంభారి నిజ కార్యారంభం బెఱింగింపందలంచి పంచబాణున కిట్లనియె.

సీ. అనఘ నీరూపతేజోంశంబు సౌందర్య
వంతుల కుపమానవస్తువయ్యె
భవదీయకోదండపాండిత్యవిభవంబు
సకలధానుష్కసౌష్ఠవము గెలిచెఁ
బావకవిపులప్రతాపానలజ్వాల
నగచాపుదేహంబు సగము చేసె
యుష్మదీయశరప్రయోగవైదగ్ధ్యంబు
కంజగర్భుని తల[1]గడిచిపాఱె

తే నిన్ను నొకపరి మదిఁ దేఁకొన్న యంత
సర్వవిరహులు నాజ్ఞావశంవదైక
మానసాంభోజులగుచుఁ బ్రిమ్మరుదురనిన
[2]మీఱటి వినుతింప శేషుండు నేరఁగలఁడె. 78

మ. నన రేవిల్లు మదాళిసంఘము గుణం బబ్జాతపత్రాక్షీదృ
ష్టినికాయంబు శరోత్కరంబు లవిఘుం జేపట్టి నీవివ్వ నే
ర్పున రెండొక్కటి గాఁగఁ జేయుదు బలీ రూపంబునం
జెందకే, యనఘా! నీకు సమానుఁడుంగలఁడె బ్రహ్మాండాంత
రాళంబునన్. 79

1 గడచి. 2 నిన్ను.

ఉ. ఆ యమరాచలంబు ధనువై విలసిల్లఁగ విష్ణుఁడమ్ము గా
వేయిశిరంబులం బరిఢవిల్లెడుశింజినిఁ గూర్చియున్న శూ
లాయుధు మాటమాత్రమున నంగము వ్రయ్యఁగ మోఁది
మించితో, తీయనివింటనే వెనుకతీయనిబీరమునన్ మనో
భవా. 80

క. [1]కఱకై మీఱియు నాయ
క్కఱకై చనుదేఱ నిన్నుఁ గనుఁగొనినపుడే
చెఱకువిలుఁ బూనఁజూచిన
చెఱకున్ లోనైరి సకలసిద్ధులుఁ దనరన్. 81

ఉ. చండకఠోర విష్ణుకరచక్రముకంటె మదీయదీర్ఘదో
ర్దండవిజృంభమాణభిదురంబునకంటెఁ బరేతరాడ్గదా
దండముకంటెఁ జంద్రధరదారుణశూలముకంటె నెక్కుడై
మెండుకొనుం గదా భవదమేయమృదుప్రసవాంబకంబు దాన్

క. హరిహరకమలభవాదుల
సరకుగొనక గెలుచునీకు సామాన్యమునీ
శ్వరులను జయించుటనఁగా
సరకా నరకాంతకాత్మసంభవ తలఁపన్. 83

వ. ఐన నొక్క కార్యంబు వినుము. తుల్యుం డనుమునీం
ద్రుండు దారుణంబగు తపంబు గావింప లోకంబులు చీకాకు
పడియెఁ, గావున నతని తపంబునకు విఘ్నంబు సేయవలయు;
నీకు సహాయంబుగా రంభాదిదేవతాంభోజాక్షుల నంపెద
ననిన నింద్రునకు నిందిరానందనుం డిట్లనియె. మద్ధనుః
ప్రభావం బవధరింపుము. 84

1 కఱకులయి మించి నాయ,క్కఱకుం జనుదేని వారిఁ గని నీవపుడే, చెఱకువిలుఁబూనునంత నె.

క. పిడికిట నడఁకెడునడుమున్
గడుఁదియ్యని మేను భృంగకలితగుణంబున్
విడివడనికొప్పు నేర్పడి
పడఁతుక గతియయ్యె మించి పౌరుషవృత్తిన్. 85

క. మును లెంత నాకు రుద్రుం
డన లక్ష్యస్థాణురూప మాపద్మజుఁడున్
గనుఁగొనఁగ నజప్రాయం
బనఁ దక్కినవారి నెన్నఁదగునే యెచటన్. 86

వ. దేవా! యమ్మునితపంబు వారించి నీకు మెప్పు పుట్టించెదఁ జూడుమీ యన నతండు మనంబున ఘనంబగు సంతసంబున ననర్ఘ్యమణి భూషణాంబరాదులు గట్టనిచ్చి ప్రియపూర్వకంబుగా ననిపి రంభ కిట్లనియె. 87

సీ. నీకుచంబులు శూరనికరంబులకునెల్ల
రమణీయశైలదుర్గములుగావె
నీవాలుఁజూపులు నిఖిలపల్లవులకుఁ
బంచాస్త్రశరపరంపరలు గావె
నీముద్దులొల్కెడి నెయ్యంపుఁబల్కులు
విటజనాకర్షణవిద్య గాదె
నీమందహాసంబు కాముకశ్రేణిపై
మరుఁడుచల్లెడి సౌఖ్యమందుగాదె
తే. సరసిజానన నీతోడి సురతకేళి
పరమమైనట్టి సాయుజ్యపదముగాదె
నీవిలాసంబు మదిలోన [1]నేర్పుమీఱఁ
దలఁచుచుండుటయును జన్మఫలముగాదె. 88

1 నెవ్వదీఱ.

T.1731

సీ. అతివ హవ్యములు దేవాళికిచ్చుటలు నీ
[1]విందుల నాదటఁబొందఁగోరి
దీక్షితులగుచు వేదికమీఁద నిలుచుటల్
నీకుచవేదిపై నిల్వఁదలఁచి
సోమపానముఁజేసి సొక్కుట దలఁప నీ
యధరామృతంబున కాసఁజేసి
యవభృథస్నానంబు లాచరించుటలెల్ల
నీనునుఁజెమటల నానఁబూని
తే. వీతిహోత్రునిలో నేయి వేల్చుటయును
బోలఁతి పొలయల్క కాఁకలఁబొరయఁ జూచి
యనుదినమును గ్రీడింతురు యజ్వలిట్లు
సవనములఁజేసి నీవిలా[2]సంబుఁ గనఁగ. 89

తే. కడునిశాతంబులైన ఖడ్గములకైన
నింతయును భీతినొందక యెదురుపోవు
[3]లోఁడుదు రొకింత నీవల్గిచూడఁ గీర
వాణి నీచూడ్కి యది యెంతవాఁడి చెపుమ. 90

క. ధరణీతలమున యోగీ
శ్వరుఁ డొక్కఁడు తుల్యుఁడనఁగ సంతతనిష్ఠా
పరుఁడై తపమొనరింపఁగఁ
దరుణీ, భువనంబులెల్లఁ దల్లడమందెన్. 91

క. కావున భువనత్రయమును
గావుము; ననుఁ బ్రోవు; తుల్యు ఘనతప ముడుపం

---

1 పొరుగువారని వారిపొందుఁగోరి. 2 సవనములను. 3 లోఁడుదురు డొంకి నీవల్గిచూడఁ.

గావు నయోపాయంబులు
వేవేలును నీవుదక్క, విమలేందుముఖీ! 92

వ. అని ప్రియంబును మన్ననయుందోఁప నానతిచ్చినఁ గరకమ
లంబులు మొగిడ్చి రంభ జంభారి కిట్లని విన్నవించె. 93

ఉ. ఇచ్చక మొప్ప నీయెదుట నిచ్చలు లెల్లను బుద్ధిమాలి తా
రిచ్చకువచ్చినట్టిగతి నేవిధినైనను బల్కనిమ్ము కా
ర్చిచ్చును నమ్మహాముహాలని చిత్తమునొచ్చినఁ గీడుదప్పునే
పచ్చనివింటిజోదు హరుపైఁబడి యేగతియయ్యెఁజెప్పుమా!

ఆ. ఎదిరిసత్వమెఱిఁగి యెదిరినచోఁ గదా
విభుఁడు జయమునొందు వేవిధములఁ
గొలఁదికానిపనులకును బోవఁగాఁ గీడు
కొలఁదిగనక వెంటఁ గూడకున్నె. 95

ఆ. వినఁ గానిమ్ము నీయాజ్ఞ ననిమిషేంద్ర!
ధరణిపై నుగ్రవృత్తితోఁ దపముసేయు
తుల్యుని భుజంగతుల్యుఁగాఁ దుదినొనర్చి
యతులసంభోగముల సోలి యాడఁజేతు. 96

క. నీయాన నమ్ము చూపెద
నాయోగిని నగుచు నేరుపంతయునట నే
నీయానన్ము చూపెద
నాయోగికి నగుచుఁ బోయి యనిమిషనాథా! 97

వ. అని యప్పద్మలోచన సహస్రలోచనుచిత్తంబు మెచ్చు
నట్లుగాఁ బలికిన నతండు సంతసిల్లి యయ్యిందువదనకు నపరి
మిత భూషణాంబరాదులు వినయపూర్వకంబుగా నొసంగి
యనిపిన. 98

క. అంత సకలవనలక్ష్మీ
కాంతము వనరాశికన్యకాసుతవిజయో
దంతము జితమానవతీ
స్వాంతము నై నివ్వటిలు వసంతము వచ్చెన్. 99

సీ. మంచున [1]మేనెల్ల మర్దించి పత్రసం
చయమును డుల్చు విశల్యకరణి
ముదిసిన తరుజాతమునకుఁ జిత్రంబుగాఁ
దారుణ్య మొసఁగు సంధానకరణి
పసరుచందముదోఁచి యొసఁగెడు కోరక
వ్రాతంబునకును సౌవర్ణకరణి
హరునిచే మటుమాయమై మేనెలుంగని
చిత్తజాతునకు సంజీవకరణి
తే. పలుకనేరని కోకిల ప్రకరమునకు
నంచిత స్వరమిచ్చు మహౌషధంబు
కాముకశ్రేణులకు నెల్లఁ గాలపూట
మనఁగ మించె వసంతసమాగమంబు. 100

చ. చలమున మూఁగలైన పికసంఘము నమ్మరుచే కటారి మా
గలుగ నొసర్చుటొప్పగు జగంబున ఱాఁగలుగాని యట్టి రా
చిలుకలనెల్ల ఱాఁగలుగఁజేసి మనోభవు సేనలోన రాఁ
గలుగనొనర్చెఁ జిత్రములుగా వసంతుని చేఁతలన్నియున్.
తే. తరువులకు మేఘుఁడప్పులు దానొసంగి
యవి వసంతునికిమ్మని యప్పగింప
దానికి ఫలములియ్యఁ బత్త్రంబులిచ్చె
ననఁగఁ దరువులపత్త్రంబు లవనిరాలె. 102

1 మేలెల్ల డించిన.

తే. అలవసంతుఁడు కొమ్మలయందుఁ బ్రేమఁ
బత్త్రభంగము లొనరింప బహుళ భూరు
హములఁ గనుపట్టు కొమ్మలయందు నెల్లఁ
బత్త్రభంగంబు చేసె నభంగలీల. 103

సీ. కెంజాయ పల్లవపుంజంబు గీల్కొని
యధికసంధ్యారక్తి ననుసరింప
గట్టియై యెండసోఁకని తరుచ్ఛాయలు
తిమిరంపుగుంపుల కొమరుదాల్పఁ
గోరకంబులు నిండుకొని సందడిలునట్టి
తారకంబులతోడఁ దరస్తరింపఁ
బుప్పొడి దట్టమై కప్పినతావులు
వరచంద్రికా వైభవంబుఁజూపఁ

తే. దొరుఁగుపూఁదేనియలు మంచుతోడ నొరయ
నేలులై పాలు ఫలరసమిందుకాంత
జనితసలిలంబుఁ దులకింప వనములెల్లఁ
జాల సితపక్షరాత్రుల చందమయ్యె. 104

మ. ఒగరెక్కం గడు లేఁతలై మృదువులై యోగ్యంబులై
యున్న యా, చిగురాకు లధమ కింతదోపముల నుచ్ఛేదిం
పఁగాఁ జాలు మం,దుగతిఁ మేసి పికంబులెల్లఁ దరుసందో
హంబులఁ వ్రాలి సో,లి గరిష్ఠంబగు పంచమస్వరముఁ
గ్రోల్చెఁ మన్మథప్రీతిగాన్. 105

క. పరిపక్వఫలములెల్లం
బరికించి తదీయరసముఁ బానము గావిం
చి రుచులఁజొక్కి కడుం బో
తరమున రొదఁజేసెఁ శుకవితానము పేర్మిన్ 106

తే. భూరి మధుపానమునఁ జొక్కి పుష్పరేణు
పటలి భూతిగఁదాల్చి నేర్పరితనమున
ఝుంకృతులు శృంగనాదంబుజాడ గాఁగఁ
దుమ్మెదలపిండు మించె సిద్ధులవిధమున. 107

క. వెన్నెలతళుకును మించిన
వెన్నెల బిసకాండములు ప్రవీణతతోడఁ
గ్రొన్నెలఁదగు రాయంచల
గున్నలు జనరాండ్రకిచ్చెఁ గోరికతోడన్. 108

చ. మలయము నేలి పద్మినుల మంజులసౌరభ మెల్లఁ గ్రోలి పు
వ్వులఁ గనుపట్టు మేలితరువుల్ముదమందఁగ వ్రాలి కైతకం
బులఁ బొడకట్టుధూళి దివిఁబోవఁగఁ ద్రోలి మృదుత్వశీలియై
కలయఁ జరించెఁ జల్లనగుగాలి సదాను[1]నదన్మదాలియై 109

వ. ఇట్లు సమస్త మహీరుహంబులకు సంతసంబొసంగు వసంత
సమయంబున ననంతధ్యానపరాయణుండై హృదయస్థిత
నారాయణుండును నిర్మలప్రచారుండును నిర్వికారుండును
నగు తుల్యుం డుగ్రతపంబుఁ జేయుచుండెనంత. 110

సీ. చెలువైన చిల్కతేజీమీఁద నొసపరి
కెందమ్మి పక్కెరఁ బొందుపఱిచి
క్రొత్తదాసనపుఁదేకులు గీలుకొల్పిన
బిసదైన దగులాలసరియొనర్చి
కురువేరు నెరులచిక్కులుదిద్ది సవరించి
కట్టిన [2]సరివెలికట్లు వైచి
నవకింశుకప్రసూనదళంబు సరిలేని
యరిగఁ బ్రియంబున నవధరించి

---

1 సరన్మదాలియై. 2 వెలిసమకట్లు.

తే. యిరుఁగెలంకులనుంచిన యొఱలతోడఁ
దనరు చిగురాకుఖడ్గాలుదారలీల
నొనరఁదామరనూలున బెనఁచికట్టి
కలువతావులుఁ జెలువంపుగతి ఘటింప. 111

సీ. తనకు జోడెఱుఁగని దంట తామరతేకు
జొంపంపు సొంపైన జోడుదాల్చి
తనకొక[1]దాపుకోర్వని మహావీరుఁడు
[2]దాపున చిగురుటత్తళముగట్టి
తనతలమీఁదనింతయు లేని నెఱజోదు
కలిగొట్టుపూబొమ్మికంబుఁ బూని
తనకొక్క[3]మాత్రైనఁ దలఁపని కడుదిట్ట
కమలకర్ణిక ఖేటకముగఁ గట్టి
తే. తనకుఁ [4]జేమించినట్టి దిద్ధరణి లేని
ఘనుఁడు నాళంబుతోడి పంకజముఁ గేల
నిడుగుఁగాఁ బట్టి సురలు వర్ణింప నపుడు
ననల విల్కాఁడు యుద్ధసన్నద్ధుఁ డయ్యె. 112

మ. చెలువంబైన కనుపట్టు రాచిలుకతేజీనెక్కి మిన్నంద భం
జళిఁ ద్రొక్కింపుచు వింతవింతగతులన్ సవ్యాపసవ్యంబులన్
గలయం ద్రోలుచు మండలీకరణరేఖ న్జూపుచున్నించెఁ బూ
విలుకాఁ డభ్రగరాజువాహనముపై విష్ణుండునాఁ బొల్పు
గన్. 113

వ. మఱియును. 114

---

1 తావుగోరని. 2 తావుల. 3 మాత్రైనఁ దలఁపని పెనుదిట్ట. 4 జేయి
మించినట్టిదిద్ధరణి లేని.

సీ. పక్షపాతముకల్మి పార్శ్వభాగంబుల
[1]నీలకంఠంబులు సోలినడువ
బల్కుల నమృతంబు లొల్కఁ బల్కెడుశుక
ప్రముఖ సద్ద్విజకోటి బలసికొలువ
గన్నులకింపైన కాంతిఁ బ్రొద్దులుపుచ్చు
రాజహంసలు క్రమారంభ మొనర
నరమర లేనినెయ్యమున నల్లల్లనఁ
గదిసి ముందఱ మరుద్గణము రాఁగ
తే. పంబి భృంగిశ మధురగానంబు చెలఁగ
మాధవుఁడు నెయ్యుఁడై మహామహిమ మొసఁగఁ
దలఁప నొరులకు లేనట్టి బలము మెఱయఁ
దథ్యవిషమాంబకఖ్యాతిదాల్చి యతఁడు. 115

వ. సపరివారుఁడై నిజకేతన ఛత్రచామరాది లాంఛనంబులు వెలుంగ బ్రహ్మవిద్యాకల్యాండగు తుల్యుండు దపంబు సేయు వనంబు వొచ్చి నిల్చినంత రంభయు జంభారి పంపుఁ బూని దన నెయ్యంపుఁజెలులు కొలువ వచ్చుచుం దన లోన. 116

చ. అనిమిషనాథుఁ డిట్టిపనికై ననుఁబంపెఁ దదీయకార్యమే
యనువుననైనఁ జేసి హృదయంబున సంతసమందఁ గందునో
మునివరు మోసపుచ్చుటకు ముందఱనిల్వ నతండెఱింగి నె
మ్మనమునఁ గందునో చనుట మానితినేని బలారి[2]గందునో.
క. అని తలపోయుచుఁ గూరిమి
వనజాక్షులఁ గూడి మనసు వదలియు బీరం

1 నీలకంఠాశ్వంబు, నీలకంఠాంగము. 2 గుందునో !

బు నిగుడ మునివరు నాశ్రమ
వనమున కేతెంచె దివ్యవనితామణి దాన్. 118

వ. ఇట్లు వచ్చి సఖీసమేతంబుగా దివ్యయానావతరణంబుఁ జేసి
యందు. 119

ఉ. ఇచ్చకు వేడ్కసేయఁదగు నీడల నీడలఁ గమ్మతావులం
బొచ్చెము లేక చల్లఁగలపొన్నల[1]గున్నల మించుబాయలన్
నిచ్చలుఁ బూచి పెంపొదవు నిమ్మల యిమ్ములఁ బాంథకోటిపై
మచ్చరికించునట్టి యెలమావులతావుల సంచరించుచున్. 120

ఉ. మూఁగుచుఁ దోడిచేడియల ముచ్చటలం గికురించి యొండు
చోఁ, దాఁగుచుఁ బుష్పసౌరభకదంబములన్ గల తీవ
యుయ్యెలం, దూఁగుచుఁ బువ్వుఁదేనియలతుంపురుగుం
పులచేత నిచ్చమై, దోఁగుచు నిండు జవ్వనముతో మురి
పంబున విట్టువీఁగుచున్. 121

క. చెలఁగుచు మర్మపుఁబలుకులఁ
గలఁగుచుఁ గరతాళగతుల కనురూపముగా
మలఁగుచు రాయంచలగతి
మెలఁగుచు నంతంత వేల్పుమెలఁతలు వరుసన్. 122

వ. ఇత్తెఱంగున నమ్మత్తకాశినులు దమలోన. 123

క. మరువము మేను లతాంగి
మరువము దగ[2]మ్మమ్ము హరుని మాఱుకొనిన య
మ్మరువమ్ము మానుటకు నై
మరువమ్మిది బ్రహ్మచేసె మానసమలరన్. 124

---

1 లిన్నెల. 2 మున్ను.

క. వ్రీడావతి చనుదోయికి
నీడని పోల్పంగ ఫలము లేవియనం దా
నీడనకలవని వేఱొక
ప్రోడ వలుకఁ దోడిచెలులు పొదలిరి వేడ్కన్. 125

క. పడఁతీ! తావులకున్ బై
పడ నేటికిఁ బోఁగడ లివియ పంచాస్త్రునకున్
విడిపట్టు సతులసిగ్గుల
విడిపట్టుగదా యటంచు వెఱతురు చేరన్. 126

మ. చెలియా, యప్రతిమానగంధములచేఁ జెన్నొందు సం
పెంగ దాఁ, గలుషాకారులటంచు భృంగవరుల న్గారించి
సంపెంగదా, తలఁపన్ దీనిగుణంబులెల్ల విని పాంథవ్రాత
ముల్ సంతసం,బుల పొందంగని భీతినొందుననిసన్ భూమిన్
విచిత్రంబుగాన్. 127

ఉ. మానిని, యొఱ్ఱనై తనరు మంకెనపువ్వులమీఁది భృంగసం
తానముఁ జూచితే వనమున న్విహరించు రమావధూటికిన్
బూనికఁ బుష్పజాలములఁ బూజలొనర్చి వసంతుఁ డింపు
తోఁ, దానిడు ధూపవహ్ని జనితంబగు ధూమమురీతి
నొప్పెడున్. 128

ఉ. శంబరవైరి వీనిసుమజాలము చేతనె నేర్పుతోడఁ గ్రో
ధంబున శంబరాసురునిఁ దార్కొని యేచిన వాని మాంసర
క్తంబులు పీల్చి యాఁగదురుద్రాళిఁగ నోపక క్రక్కుచున్న
భా,వంబనరాగవత్కుసుమవల్లరుల న్గనుపట్టె నిపముల్.

ఉ. విన్నఁదనంబుతోడఁ గడువెల్వెలఁబాఱెడు నిందువంక నే
మున్నది గెల్వ నాకనుచు నుద్ధతిమారుఁడు చందమామ

నుఁ, బిన్నఁగఁజేసి మోదుగకుఁ బెద్దఱికంబిడి యిందు
వంక నే, కొన్న జయంబులెన్నియని కోరి పఠింపుదు నంబు
జానా! 130

ఉ. వారిజము ల్మహీజమగువారిజము ల్సమమైనపేరికై
పోరుచు మన్మథుం డనుపఁ బోయి తమిం యువకోటిఁ
గాఁడుచో, సారసమై చెలంగమిని సారసము న్మణిగించి
మించె నీ, వారిజ మాత్మరాగజిత వారిజబంధురరాగ
పూరమై. 131

ఉ. ఓ యెలనాఁగ, కేసరములోలిఁ గనుంగొని తమ్ములంటి వా
నో యలనాగకేసరములో వివరింపుము రాకపోకలం
రాయని మేలుగల్గి ద్విజరాజకరగ్రహణోచితంబులై
వేయువిధంబుల న్బరిఢవిల్లునె పద్మము లెన్నిచూడఁగన్.

చ తరువరమైన యీకోలవి దయ్యె మెఱుంగ మరుండు పాం
థులం, వెఱవఁగఁజేయఁ బెంచి వనవీథుల నుంచిన నెల్ల
వారల, న్దఱిమి హరించు నక్కొఱవిదయ్యముఁబోలె [1]నట
చ్ఛిలీముఖో, త్కరరవఘోరవాఙ్కృతిఁ బతత్సుమనోనల
[2]జాలకీలలన్. 132

చ. కొసరనితావిమించు కలిగొట్టు మనోభవభూవిభుండు సం
తసమును జెందునట్లుగ ధనంబులుపెట్టెడుఁ గాపుఁబోలెఁ
దాఁగొసరునఁ జాల భక్తిఁ [3]గలిగొట్టు మనోహరగంధ
బంధురప్రసవసమాజ మంచు మదిఁ బాంథులు భీతివహింతు
రెంతయున్. 134

---

1 రటీ. 2 కీలఖిన్నతన్. 3 గలకాంటి.

చ. మారుఁడు కోపగించి కుసుమంబులచేఁ గడకంటఁ జూచి బ
న్నీరని తామధువ్రతనిజేష్టభటాళికి నప్పగించినన్
వారణఁ జేసి యాకులము వార లొసంగెడు పన్నుగాఁగఁ బ
న్నీరనిశంబు నిచ్చుఁ గడునేర్పరి గొజ్జఁగిగా తలంచినన్.

చ. చెలువముతోఁ బ్రవాళములచే సుమనోనికరంబు గప్పి ని
ర్మలగురుభక్తిమై ఫలసమాజము విప్రకరార్పితంబుగా
మెలఁగుచు మాధవుండు మది మెచ్చఁగ లచ్చికి మందిరంబు
నా, నలరి యశస్వితోడ నెనయా వనచూతము చూత
మంగనా! 136

చ. వినుతవయోవిలాసమున వీఁగుకసాలము నంటుకొమ్మయుం
చు [1]నొక సరోజనేత్ర దనచుట్టుతీకం బెతిఁగింపఁ జేరినం
తనె నిజకుంతలంబుల బెనంగుచుఁ జన్నుల నంటినంత న
ప్పనికయి సిగ్గుఁజెందె నవపల్లవకృత్యముగాఁగ నవ్వుచున్.

శా. నెమ్మి న్శంకరుఁ డాత్మమౌళిఁ గదియ న్నీరేజవిద్వేషితో
నిమ్మారేడుదళంబు దాల్చి తనలో నిందీవరాప్తప్రకా
శమ్మెల్లం బదిలమ్మైనాళ్లపనిగాఁ జర్చించి మెచ్చున్సుమీ
యిమ్మారేడుగణింపనైన జగము ల్వీక్షింప నీభూజమున్.

ఉ. చందన మెల్ల భోగులకు శైత్యగుణంబున మంచిదయ్యె వె
[2]చ్చందనమయ్యెఁ బాంధుల నజస్రము నేచు నెపంబు రాజు
మెచ్చం దనమీఁదితప్పునకుఁ జాలఁగ అంపపుకోఁత
కోర్చియుఁ, డెందము చల్లఁ[3]జేసెడినదే కడుచిత్రము దీని
శాంతమున్. 139

1 నగ. 2 ల్చందనమాని. 3 చేసె వినుఁడీ.

ఉ. లాలనతోఁ బయోధరఫలంబుల పెంపున నారిగా రస
జ్ఞాళిఁ దలంచి వచ్చిన రయంబున దట్టముగాఁగ [1]నవ్విటా
హేల దలిర్ప నారి కెడ మే యని తక్కినవార లెల్లఁ గాం
తా లలిఁ బల్కు నారికెడ మయ్యెఁ జుమీ యిది మ్రాను
జాతిలోన్. 140

క. కరవీరము మన్మథభీ
[2]కర వీరమ్మా ర్తవమగుగతి నుండంగాఁ
బరికించి విటులు సిగ్గునఁ
బరికించిరి దానిఫ్రూఁత పసలెముఁగరాకో. 141

క. అరిఁ బూని మదనుఁ డేసిన
యరిఁ బూనికఁ జెలుచుఁ జిన్నవైనంగానీ
విరవాదు లనుచుఁ గడున
వ్విరి వాదులు మాని వేల్పువెలఁదులు తమలోన్. 142

క. ఏలాలత లెన్నైనను
నేలాలతలుండ ననుచు నింతులు తమలో
నేలలు పాడుచుఁ దగు ను
య్యాలలుగాఁ జేసి యూఁగి రతిముద మొదవన్. 143

క. పొదరిండ్లకంటెఁ జెలువగు
పొదరిండ్లుంగల్గ విటుల పొందికకై యి
మ్మదనాగయానలకు న
మ్మదనాగమ పర్ణశాల మఱియొండేలా. 144

క. ఈకుసుమగుచ్ఛమతి భృం
గాకీర్ణం బగుచు నొప్పె నతివా, చూడన్

1 నప్పుడే. 2 కరవీరము మూర్తమైన.

రాకాంతంబున గ్రహణ
వ్యాకులిత శశాంకబింబమని పోల్పంగన్. 145

వ. అని వినోదాలాపంబులాడుచుం జనిచని. 146

ఉ. సుందరులెల్లఁ దత్తరపుఁజూపుల నవ్వనమెల్లఁ జూడ నిం
దం దిమిరంబు పర్విన గడంగి యొకించుక నవ్వినంతలో
నం దమమీఁద వెన్నెలబెణంగయితోఁచిన రాత్రియన్న బు
ద్ధిం దళదంబుజాతములఁ దేటి గనుంగొన మాని రంతటన్.

వ. అందు. 148

ఉ. అందనిపువ్వుఁగొమ్మలకు నై చరణాగ్రము లూఁది నిక్కి
యా,నందముతోడ హస్తనలినంబులు సాఁచినఁ గక్షదీధి
తుల్, చిందులుద్రొక్క నీవి [1]విడి చీరకటిప్రభ లెల్ల
దిక్కులం, జిందఁగ నాననాబ్జములఁ జెల్వపుఘర్మకణంబు
లొల్కఁగన్. 149

ఉ. నిక్కలనాత్మసంచయము నిక్కలతాతతులంటి యత్తఱిం
జిక్కనిపువ్వుఁదేనియలు చిక్కఁ గరంబులు జీరువాఱఁగాఁ
జొక్కపుఁదావికిన్మదులఁ జొక్క నఖాగ్రముల న్సురాం
గనల్, దక్కఁగఁ బుష్పగుచ్ఛములు దక్క మనోహరలీలఁ
గోయఁగన్. 150

తే. మాధవీపుష్పముననున్న మత్తషట్ప
దమని యెఱుఁగక జంబూఫలమని చేరి
పట్టఁబోయిన నది కేలు కుట్టినంత
నులికిపడె నొక్కసఖి తోడిచెలులు నగఁగ. 151

---

1 తరి చీరఁగటి.

ఉ. పయ్యెదజాఱ సంతసము పర్వఁ గడున్ని గుడించునూర్పులుం
బయ్యెదఁ జేరఁ జన్నుఁగవ బాగులు గన్గొని చక్రవాకముల్
దయ్య మెఱుంగు లుప్పతిలి తార్కొని చంపలఁ జెంపఁ
గొట్టఁగా,దయ్య మెఱుంగు వీరలవిధం బని కొందఱు బంతు
లాడఁగన్. 152

వ. మఱియుఁ గొంద ఱిందీవరాక్షు లక్షీణప్రభావంబున భావ
సంభవుని పట్టపుటేనుంగుల చందంబున మందమందగమనం
బులు మీఱ మిక్కిలి చలంబున మస్కప లెక్క-లెక్క
మిగిలి పిక్కటిలిన చొక్కపుఁదేనియ లొక్క పెట్టఁదొరఁగం
దిరుగుపడి పరిమళంబులు మరగి పరిభ్రమించు తుమ్మెదలు
తండోపతండంబులై యుండఁగొన నీల మేఘ ఘటాచ్ఛన్న
చంద్రబింబ సహస్రంబుల నవ్వుమవ్వంపుఁబువ్వు[1]గుత్తులు
చేరఁ దదళికఫలకలులితచికురనికరంబులం దమపిల్లలని
యుల్లంబుల నుల్లసిల్లి మాటిమాటికిం జేరు తేఁటిదాఁట్లఁ
జోపంజాఁపు కరంబులు కిసలయవిసరంబు లనెడు నాస
మెసవం జేరి కోకిలంబుల చీకాకుపఱుప వెఱపునం గడవ
నడుమ నమ్మురిపంబుఁ జూచి యచ్చటచ్చటఁ దిరుగు తమ
కౌదమలని రాయంచలు ముంచుకొనినం జనలేక నిలిచి
పయ్యెద చెఱంగుల విసరఁ గవిసి చెన్నుగల గబ్బిగుబ్బలఁ
దమకులంబువారలని ప్రేమపెక్కువల జక్కవలు చుట్టు
ముట్టిన నలయికలఁ జెమర్చి వణఁకునంగంబుల నిష్యంద
మానమరందబిందుసందోహమందపవనచలితలలితలతానిక
రంబు ననుకరించి మించిన వేడుకఁ దమ తమ యిచ్ఛల

1 గుత్తులజాడఁ.

విచ్చలవిడి సంచరించి యలరు నలరులం దెచ్చి యొక్కచో
నిలిచి యొకర్తు నుద్దేశించి. 153

చ. ఫలరసపూర్ణవాహినియు భవ్యమరందమహాస్రవంతియుఁ
జలజవిరోధికాంతమణి జాతతరంగిణి గూడి యచ్చటన్
గలఁకలు దేఱిపాఱు ననఁగా నదిఁ జూచి త్రివేణిసంగమ
స్థలమని మాధవుండు విడఁజాలఁడు సంతతసమ్మదంబునన్.

తే. కీరవారంబు [1]మెప్పుదేఁ గీరవాణి
వాణిఁ జేరంగ నేప్రొద్దు వదరుచున్న
దకట ద్విజకులమయ్యుఁ బాంథాలినేచు
నతివ బలుగూళ్లఁ బెరిగిన కతననేమొ? 155

క. ఈ కోకిలములు విరహులఁ
జీకాకుపడంగఁ జేయుఁ జెలియా యివి ప
ల్లాకులు పెంచినకతమున
నో కడు [2]బుల్లాకు మేఁతనో వివరింపన్. 156

వ. అని యానందరసపూరితహృదయారవిందలై సరసాలా
పంబు లాడుకొనుచు నందఱుంగూడి. 157

సీ. సమపీవరోన్నతస్తనమండలంబులు
మహనీయకుంభయుగ్మములుగాఁగఁ
నునుపోయగంబులఁ దనరెడు నూరుకాం
డంబు లనూనతుండములుగాఁగఁ
ధవళాంశుసంకాశదశననిర్యత్ప్రభా
సముదయం బతుల దంతములుగాఁగఁ

1 ముక్కునఁ గెంపుదేర. 2 బల్లా.

గరఁగి చెక్కులవెంట దొరుఁగు కస్తూరిబొ
ట్లాతతదానధారాళిగాఁగఁ

తే. శంబరారాతి పట్టపుసామజముల
పోల్కిఁ బరిణతిమీఱంగఁ బోతరించి
మందగమనంబు లెసఁగ సమందలీల
వనములోపల విహరించి వచ్చివచ్చి. 158

క. చందనగిరిభవపవన
స్యందితకల్హారకమలసందోహరసా
నందభరపరిభ్రమదిం
దిందిరమగు నొక్క కొలను గనుఁగొనిరి సురతరుణుల్. 159

వ. అని శుకయోగీంద్రుం డిలావంతునకుఁ జెప్పినవిధంబు దప్పకుండ నెఱింగించిన విని యట మీఁది వృత్తాంతం బేమని యడుగుటయు. 160

శా. ముగ్ధాంభోరుహలోచనామదన, [1]శంభుప్రాభవోపేత, స
మ్యగ్ధాత్రీధరధీర, భోగికులసమ్రాడ్బంధురప్రజ్ఞ, శ్రీ దు
గ్ధాంభోధిగభీర, దానఘన, సింధుశ్రీదతారేట్సుధా భుగ్ధే
నుప్రతిమానభోగకలనా, భూమండలాఖండలా!

క. భూరిపరిపంథినిచయా
వారణ కుంజరఘటా నివారణలీలా
ఘోరపరాక్రమఘనకం
ఠీరవ సుగుణాఢ్య సత్యనిత్యాభరణా. 162

---

1 శుంభత్ప్రాభవోపేత.

భుజంగప్రయాతము.—

సరోజాతవిద్విడ్భుజంగేంద్రతారా
హారక్ష్మాధరాజప్రియాకుందహారా
మరక్షోణిజాతద్యుమత్తేభదుగ్ధా
బ్ధిరమ్యోల్లసత్కీర్తిదీప్తిప్రచారా. 163

గద్యము. ఇది శ్రీమత్కౌండిన్యగోత్రపవిత్ర చరిగొండ తిమ్మనామాత్యపుత్త్ర సకలవిద్యాపారీణ శతఘంట సురత్రాణ సుకవిజనవిధేయ ధర్మననామధేయప్రణీతం బయినచిత్రభారతం బనుపురాణకథయందుఁ ద్వితీయాశ్వాసము.

శ్రీరస్తు.

చిత్రభారతము

తృతీయాశ్వాసము.

శ్రీరమణీరమణపదాం
భోరుహషట్చరణ, కల్పభూమీరుహదా
నా, రామాజనమదన, ద
యారసరఘురామ, పెద్దనామాత్యమణీ. 1

వ. అవధరింపుము మృదుమధురవచనరచనాపరితోషితముని జాతుం డగుసూతుండు హరికథాశ్రవణాహ్లాదు లగుశౌనకాదులకు నిట్లనియె నట్లాకొలను గనుంగొని యద్దరి నిలిచి యావేల్పుముద్దియలు తద్దయు వేడుకం దమలో నిట్లనిరి.

సీ. తనసొమ్ములైయున్న ఘనతరపద్మరా
గప్రభాపటలి నల్లడలఁ బర్వఁ
దనజీవనస్థితి మనియెద నని రాజ
హంసమండలము నెయ్యమునఁ గొల్వఁ
దన నిత్యమధురత్వమునకుఁ దక్కినవారిఁ
జౌకసేయుచుఁ గవీశ్వరులు పొగడఁ
దనకు నీడై సంతతంబును వికసించి
పుండరీకంబులు దండి మెఱయఁ

తే. దన్నుఁబాయని సిరిఁ జూచి తలఁగ లేక
వేడ్కఁ బ్రమదాళులెల్ల సేవించుచుండ
సరసులకునెల్ల మేటియై సార్వభౌము
చందమున నుల్లసిల్లి యీ సరసి మెఱసె. 3

చ. సరసిజనేత్ర చూడు జలజాతదళంబులపైఁ బయఃకణా
లి రమణ మీఱె మారుఁడు చలింపని ధైర్యమున న్విరో
ధులం, బోరిగొని చేరవచ్చినను బుత్త్రునిశౌర్యము మెచ్చి
లచ్చి దా,మరకతరత్నపాత్త్రికల మౌక్తికసంఘ మొసంగు
కైవడిన్. 4

చ. అలశశి తన్నొఱింగి కమలాకృతి నీటఁ దపంబుఁ జేసి ని
ష్కలుషవధూజనాననతఁ గాంచిన నాశ్రయహైన్యజాత
విహ్వలతఁ దదంక మీ కువలయత్వము నొంది విధుం
గుఱించి యిం,దులఁ బటు నిష్ఠమై నిలిచెనో తరుణీనయ
నత్వసిద్ధికిన్. 5

క. తన పతియగు ద్విజరాజున
కును దను రాగంబుఁ జూడఁగోరియొ యతఁ డిం
పునఁ దారలతోఁగూడిన
నును మొగమునఁ గెంపుగదిరెనో తొగగమికిన్. 6

మ. మకరందంబున దానము ల్సలిపి, జిహ్మప్రక్రియ ల్మాని, కొం
జక పుష్పాళ్లు విభూతిగా నలఁది, యైశ్వర్యంబుతోఁ బుష్ప
లి,ట్పఙ్క్తికరంబుల్ హరుఁ డంగజాతుని హరింప న్వాని దేహా
ప్తికై, ప్రకటప్రేమఁ దపంబుఁ జేసె విలసత్పద్మాసనస్థేమతన్.

తే. కందమూలంబులు భుజించి కమలవనము
లందు నెలవొప్పఁ జేసి ద్విజాళిపొగడ

భువనసంచారమహిమచేఁ బోలిచి రాజ
హంసతతు లెల్ల హంసాలి ననుకరించె. 8

వ. ఇట్లు తదీయవిశేషంబు లీక్షించి యిది యంభోనిధియుం బోలెఁ గమలోదయస్థానంబై చంద్రమండలంబునుంబోలె నమృతమయంబై రామరాజ్యంబునుంబోలె లక్ష్మణానందకరంబై కౌరవసభయుంబోలె ధార్తరాష్ట్రనివాసంబై మించి నేత్రోత్సవంబు గావించె నని సంతసించి సలిలక్రీడాసంసక్తచిత్తలై య త్తరుణులు త త్తీరంబున. 9

చ. [1]వలుదవిభూషణంబులు జవంబున డుల్చి చెలంగి వస్త్రముల్
గలయ బిగించి పెన్నెరులు గట్టిగఁ గొప్పులు దిద్ది మంద
యానలు వనవీథిఁ గ్రుమ్మర మనంబుల నిండిన నేదదీఱ మె
చ్చులు దిలకించు నా సరసిఁ జొచ్చిరి సంతస మెచ్చరింపఁగన్.

వ. అయ్యవసరంబున. 11

సీ. అంగుష్ఠములు ముట్టి యంఘ్రితలంబులఁ
జెంది గుల్భంబుల నంది యూరు
వులఁ జేరి జఘనస్థలులు సోఁకి నాభిరం
ధ్రములను సుడిసి పక్షముల నూది
చన్నులుపట్టి కక్షంబుల నొరసి కం
ఠములు నిమిరి కపోలములు పుణికి
యధరంబు లాని నయనముల నొరసి ఫా
లములఁ జుంబించి శీర్షముల నంటి

తే. క్రమముమీఱఁగ నిరతాభిరతిదలిర్పఁ
గళల నెళవులు పరికించు కాంతు లనఁగఁ

---

1 వలదురుభూషణంబులు.

జాలి నీరేజపత్రలోచనలనెల్ల
సారసామోదయుతసరోజలము లలమె. 12

చ. [1]జలములుచొచ్చి యీఁదునెడ సారసనేత్రలమోముఁదమ్ము
లుం, జలజములుం గనంగ నొకచందమున న్విలసిల్లఁ దుమ్మె
దల్, దలఁచఁగలేక పిల్లలని తార్కొని వే కురులందుఁ
జొచ్చి మేఁతలుగ మరందము ల్గురిసెఁ దక్కని ప్రేమల
ముద్దుసేయుచున్. 13

ఉ. పాటలగంధులెల్ల మురిపంబులఁ బంతములెక్కఁ జల్లుఁ బో
రాటము లాడుచు న్గువలయంబులఁ దమ్ముల వేఁటలాడు
చున్, గూటువగూడి కేకిసలు గొట్టుచు నోలలు వెట్టి యా
డుచున్, పాటికి నీఁదుచు న్మునిఁగి చయ్యన నొండొకచోటఁ
[2]దేలుచున్. 14

క. కరకమలము లాననపం
కరుహంబులు నేత్రపద్మగణమున్ బాదాం
బురుహంబులుఁ జొప్పడ నా
తరుణులు పద్మినులె యనుట తథ్యం బయ్యెన్. 15

తే. అధరరాగంబు గన్నులయందుఁ జేరె
నడలయలసత తలఁపులఁ గడలుకొనియెఁ
గేళిరుచి పెంపు లూర్పులఁ గీలుకొనియె
సరసిలో నోలలాడెడి సతులకెల్ల. 16

వ. ఇవ్విధంబున జలక్రీడావినోదంబులు సలిపి యలసతం జెంది
చాలించి యయ్యిందువదన లుదకంబు వెడలివచ్చు నవస
రంబున. 17

---

1 చలమునఁ జొచ్చి. 2 దేలఁగన్.

చ. తడిసిన మేలివస్త్రములఁ దార్కొని మేనులసోయగంబు వె,ల్వడునెడఁ జూడ నొప్పెఁ జనవల్లభ, చిత్తజరాజ్యలక్ష్మి నే,ర్పడర సమస్తపాంథహృదయంబులకుం గడునద్భుతంబుగా, నెడపక విశ్వరూపము వహించినకైవడి నేమి చెప్పుదున్. 18

చ. జలములు జాఱఁగాఁ జికురజాలము మించె సుధాంశుమ్రింగి త,త్కళ లఱగించుకో వెరవుగానక క్రక్కెడు రాహురీతి వా,నలు గనుపట్టి నప్పటి ఘనంబు తెఱంగునఁ బుష్పఁదేనియం, గళములబంటిఁగ్రోలి తిరుగ న్వెడలించు నళివ్రజాకృతిన్. 19

తే ఇట్టి చెలువంబు చూపఱ కింపొనర్ప
మేనితడియొత్తు లెడలించి మించుదుప్ప
టముల సవరించి కురులనీరముల జార్చి
వేడ్కఁ గైసేయఁదొడఁగి రావెలఁదులెల్ల. 20

ఉ. చారుపటీరపంకమునఁ జాలఁగఁ బన్నిరుపోసి మంచి కస్తూరిని మేళవించి తమ చొక్కపుమేనుల మెత్తుకొన్న యొ,య్యారపు బాగుమించెఁ గుసుమాయుధుఁ డుర్విసువర్ణకారుఁడై, మీఱెడు వన్నెకై పటిక మెత్తిన హేమశిలాకలో యనన్. 21

తే. ముత్తియంబుల కమ్మలు ముంగరలును
[1]జల్లిబోటులు బవిరెలుఁ జంద్రికలును
మొగపుఁదీవెలుఁ గంకణంబులు సరంబు
లును మొదలుగాఁగసొమ్ములెల్లను ధరించి. 22

1 జల్లిబొట్టులు.

క. కురులు కొనగోళ్లచే దు
వ్వి రసంబులు చిల్క కమ్మవిరులం జెవిపై
నెరవిరులు బాగుగా ని
ల్పిరి కొప్పులు దిద్ది యానిలింపాబ్జముఖుల్. 23

వ. ఇవ్విధంబున నవ్విలాసినులు చీనిచీనాంబరసుగంధానులేప
నానర్ఘ్యమణిభూషణ మనోహరమాల్యంబులు ధరించి. 24

సీ. ముఖచంద్రరోచులు మోహరించినఁ జూచి
వేనలిచీఁకట్లు వెనుకఁ దొలఁగఁ
గౌను సింగంబులఁ గనుఁగొని కుచకుంభి
కుంభముల్ ఆవికల కొంగులీఁగఁ
బలుకు కోకిలకూఁత లలరిన నధరంపుఁ
బల్లవంబులు ద్విజపంక్తిఁ జేర
దరహాసచంద్రికల్ తళుకుచూపినఁ బాద
సరసిజాతంబులు సంచలింప

తే వళులి మట్టియలందియల్ సరవి మొరయఁ
గాంచికాదామకింకిణీక్వణన మెసఁగ
నీరజాక్షులు సురపాన్ననీడఁ దపముఁ
జేయుచున్నట్టి తుల్యఁ గాంచిరి ముదమున. 25

వ. అయ్యవసరంబున. 26

క. ఒక్క కమలాక్షి యలసతఁ
జిక్కితి వని యుత్తరీయచేలమునఁ గదుఁ
గ్రిక్కిఱిసిన నునుగుబ్బలఁ
జిక్కిన గంధంబు [1]కమ్మ చెమటల నార్చెన్. 27

---

1 గ్రమ్మఁ జెమటల.

ఆ. నెలఁత యొక్కతె పాపట నెరులుదిద్ద
బాహుయుగ మెత్తి తనకక్షభాగసీమఁ
బొడమి బంగారు తళుకులఁ బోలునట్టి
వాల్మెఱుంగుల మునికి నివాళిఁ జేసె. 28

క. ఒకకోమలి యమ్మునినా
యకు డగ్గఱి తపముఁ జేసి యలసితి విఁకఁ గొం
చక మోవిఫలము భిక్షగఁ
బ్రకటితగతిఁ గొను మటంచుఁ బకపక నవ్వెన్. 29

తే. జపము సన్నంపు టెలుఁగున జరపు నతనిఁ
జేరి వేఱొక వికచరాజీవనేత్ర
మొగము మొగమునఁ జేరిచి నగవులొలుక
వ్రాయఁగారాని పలుకులు పలికె నపుడు. 30

ఉ. వేఱొక కొందఱింతులు ప్రవీణతతో మునినాథుఁ డున్న
య,బ్భూరుహమ్ముల్ల డాయఁ జని పువ్వులఁగోయుద మంచుఁ
గొమ్ములన్, మీఱిన వేడ్కనెక్కుతఱి నీవులు [1]జాఱఁగఁ
గానవచ్చె నూ,గారుల మేలు, నాభులనయంబులు, నూరుల
సోయగంబులున్. 31

వ. అయ్యవసరంబున నమ్మునిచంద్రుండు తన మనఃకమలపీఠం
బున నిఖిల దేవతాకిరీటసంస్థాపితానర్ఘ్యమణిఘృణిపరివేష్టిత
పాదారవిందయుగళుండును సనకసనందనాదిపురాతన
యోగిజనసంస్తూయమానగుణాలంకారుండును కౌస్తుభ
మణిహారుండును లక్ష్మీకఠోరస్తనసంఘట్టనజాతకిణసంకాశ
శ్రీవత్సాంకుండును రూపనిర్జితసహస్రకోటిమిహిరతముం

1 జార్చినఁ.

డును పీతాంబరధరుండును శంఖచక్రగదాదిలాంఛనకలిత కరకమలుండును సకల భక్తపరాయణుండును నగు శ్రీమన్నారాయణుని నిలిపి బాహ్యేంద్రియంబులఁ గిఱురు పెట్టి నిశ్చలుండును నిర్వికారుండునునై స్థాణువు చందంబున నుండుట యెఱింగియును రంభ తన సౌందర్య గర్వంబు పెంపున ముందటికీ డెఱుంగక యతనిం జేరి. 32

తే. చెలియ తెచ్చిన వీణఁ గెంజేతనంది
కొని మెఱుఁగు గవియఁగ గవిసెన యొడల్చి
తీఁగెలు బిగించి సారెలు దిద్ది శ్రుతులు
గూర్చి యుత్తరతుంబికఁ గుచముఁ జేర్చి. 33

సీ. తనభూషణంబులఁ దనరెడు మాణిక్య
గణము లొక్కుమ్మడిఁ గరఁగిపాఱ
నీరసాకృతిఁ బొల్చునిష్ఠుర స్థాణువుల్
భాసురలీలఁ గ్రొమ్మోసులెత్త
నాసమీపంబున నల్లల్లఁ జరియించు
మృగపతీజాతంబు మేఁత లుడుగఁ
జైతన్యమొంది వస్త్రంబులఁ గనుపట్టు
చిత్రరూపంబులు శిరములూఁచ
తే. నొళవు చెమరింప దివ్యపయోజనేత్ర
గ్రామములు మూఁడు నిఖిలమూర్ఛనల తెఱఁగు
మంద్రమధ్యమతారక్రమంబు మెఱయఁ
బాడె రెండవశారదభంగిఁ బొంగి. 34

వ. అప్పుడు. 35

క. అనిమిషనాథునిబన్నము
మునివరుతప ముడుపఁగోరి మును దానే తెం
చిన మదనుఁడుఁ దన బలముల
కును సెలవిడి చెఱకువింట గుణమెక్కించెన్. 36

క. కోయిలలదిఁ గనుఁగొని వెసఁ
గోయని కూయంగఁ జిలుకగుంపులు కినుకం
బాయని నెమ్మొగములఁ గెం
జాయలు దులకింప వెక్కసంబుగఁ బల్కెన్. 37

వ. అంత. 38

శా. నాదబ్రహ్మములక్ష్యమైమనుపులోనన్మోఁగ్రయుచుండంగ నా
హ్లాదం బొప్ప సుఖించుచున్నమునికై యారంభ పాడంగఁ
ద,న్నాదం బాత్మవశంబుఁ జేయుచు మహానాదామృతాంభో
నిధిన్,[1]స్వాదూత్కర్షము దాల్ప నాతఁడు తపోవశ్యత్వము
న్వీడునే. 39

క. తనమనమున మును నిలిపిన
వనజాక్షునిపాదములకు వందనమిడి మ్రో
ల నిలిచినదానిఁ దా నో
య్యనఁ గనుఁగొనె నతఁడు లోచనానందముగాన్. 40

వ. ఇవ్విధంబున నప్పూపబోఁడిం దప్పక చూచి తనలో నిట్లనియె.

ఉ. కారుమెఱుంగులెల్లనొగిఁ గాయముగా సవరించి మేలి బం
గారపునిగ్గుతోఁ గలిపి కమ్మని వెన్నెలతేటఁ దోఁచి శృం
గారరసంబునం గరుపుకట్టి మనోజసువర్ణకారకుం
డీరమణీశిరోమణిని నింపున మున్నొనరించె బాపురే! 42

1 స్వాదోత్కర్షము.

తే. పలుక విహరింప నేర్చిన పసిఁడిబొమ్మ
రూపు గైకొని మెలఁగు మెఱుంగుఁదీఁగె
పాకఁగఁ జైతన్యమొందిన పుష్పలతిక
గాని యిది కాంత యని నమ్మఁగాదు మదిని. 43

తే. చంద్రమండలిమీఁద నక్షత్రపంక్తి
యుండు నంద్రది చూడ నయుక్తమయ్యె
వనితవదనేందుమండలంబునకుఁ గ్రిందఁ
బాదనఖతారకలు గానఁబడియెఁగాన. 44

చ. ఎలమిఁ గుశేశయప్రతతినెల్లను గెంజిగురాకుగుంపుతోఁ
గలిపి మనోజధాత తన కౌశలమేర్పడఁ గ్రొత్తలత్తుకల్
చిలుకుచు దీనిపాదములు చేసిన నీగతి నొప్పెఁగాక కెం
పులఁ దులకించు నీచెలువముం గను నే యటుగాక తక్కునన్.

తే. సోగవట్రువ బాగున సొబగులైన
కంజదళనేత్రరదముల కాంతి దనరెఁ
బంచబాణుని లేమ చేపట్టినట్టి
దాసనపుఁబువ్వుబంతుల వాసి మెఱసి. 46

క. మానినిజంఘాయుగ మిల
లోనం దూణులకు గాహళులకుం బరువై
యీనని వరిగర్భములకు
నీనని సంపదలఁ దావహించె దళముగాన్. 47

ఉ. నిండిన వేడ్కమీఱ నిట నీరరుహాయతనేత్ర రత్నపుం
బెండెము పెట్టుటెల్ల మది బెగ్గిలి పెన్బొలయల్కవేళలన్
దండము వెట్టినట్టి మగతండము నూరులఁ జేరకుండఁగాఁ
బెండెముఁ బెట్టుచేయనుచుఁ జేర్చినుతింపఁగ బుద్ధిపుట్టెడున్.

తే. కమలముల మేలుఁ జెందొవగముల చెలువు
మత్స్యకచ్ఛపరేఖాసమగ్రతయును
గలుగ నీయింతిపదములు కొలనులయ్యె
మురిపముల హంసకంబులు మొరయునపుడు. 49

చ. కరభము లీడుపచ్చునఁగాఁ దగునెప్పుడు చేతులంబహి
ష్కరణమునందవే ననఁటికంబము లెన్నఁగ సాటియా ఫల
స్ఫురణనశింపవేనిఁ గరిపోతకరంబుల జోడుదూఁగు బ
ర్బరతవహించ దేని సురభామినియూరుయుగంబుతోడుతన్.

తే. అమృత మధరంబునన్ దేజ మాననమునఁ
గమ్మతెమ్మెర యూర్పుల ఖమ్ము నడుము
నుంచుటీక్షించి యో యాపయోజముఖకిఁ
బృథ్వి యయ్యెను దాఁ గటి పెంపుకతన. 51

తే. రత్నకీలిత కాంచనరశన చేత
నింతి కటిచక్రమొప్పె మహీస్థలమునఁ
గమ్మిమెక్కించి వొక్కముగా నమర్చి
యున్న మన్మథరథచక్రమో యనంగ. 52

క. వనితజఘనంబుమీఁదుగఁ
గనుపట్టి మనోజ్ఞరత్నకాంచీదామం
బనుపమగతి నొప్పెడుఁ గం
తు [1]నివాసద్వారబంధతోరణమనఁగన్. 53

ఉ. కౌనునభంబుగాని హారిక్రమ్రవలగ్నముగాదుచూడ న
ట్లైనను దానిమీఁదఁబొడవైన పయోధరమండలంబు శో
భానిధియైనచందురుఁడు [2]భాస్వరతారకలుం గ్రమంబునన్
గానఁగవచ్చునే పోలుపుగా నిఁక సందియ మేల దీనికిన్. 54

1 నివాసకవాటబద్ధతోరణ. 2 భాసుర.

సీ. కుటిలవర్తనమయ్యెఁ గుంతలదేశంబు
దలకూడె సుమనోవితానమహిమ
నిష్ఠురత్వంబున నెగడెడు చోళమం
డల మతిసౌభాగ్యముల వహించెఁ
దప్పకచూడంగ నుప్పతిల్లెడు నంగ
రాజ్యంబు బంగారురాశియయ్యెఁ
గడువెక్కసంబైన కాంచీప్రదేశంబు
సకలసంపదల కాస్థానమయ్యె
తే. శంబరారాతియను మేటి సార్వభౌముఁ
డతివయౌవనభూమి నెయ్యమున నేల
మధ్యరాష్ట్రంబునందు క్షామంబు మిగుల
నయ్యె నచ్చటివివరంబు దయ్యె మెఱుఁగు. 55

క. చనుఁగవయును జఘనంబును
ఘనతకునై పోరుచుండఁగాఁ గలఁబడకుం
డను మదనుఁడు నడుమను ద్ర
వ్యనఖాతమనంగ నాభివివరము పొల్చెన్. 56

తే. తనరునూగారుతో వళిత్రయము మించె
ఘనపయోధరభరము నోర్వనినడుముకు
శంబరారాతినీలకీలంబుతోడఁ
గూడబంగారుకట్లు గీల్కొలిపె ననఁగ. 57

తే. పసిఁడికుండల కుంభికుంభములఁ జక్ర
వాకములఁ బువ్వుగుత్తుల వసుమతీధ
రములఁ బరిహాసమొనరించి రాయిడించి
చెన్నుమీఱెడు నీయింతిచన్నుదోయి. 58

క. ఈలలనబాహాయుగ్మముఁ
బోలుటకై యీమృణాళములు వల్లికలున్
హేలివసంతులఁ గూర్చి వి
శాలవనమునందుఁ దపము సలుపుచునుండెన్. 59

క. గణుతింపఁగ మరుశంఖము
[1]మణితాప్తికినై తపస్సమాధి నిలిచి యా
మణిదీప్తి మెఱయుతరుణీ
మణికంఠంబై సువర్ణమహిమం దనరెన్. 60

క. పగడంపుఁదియ్యమోవికిఁ
బగడంబుగఁ దాల్చి కెంపు బాగులచే దా
ని గెలువ[2]నోదవమినో యీ
చిగురాకుంబోలు నింతిచేఁగట్టువడెన్. 61

క. హల్లకగంధికి మదనుఁడు
పల్లవరాగంపుముద్రపై నమృతముఁ దాఁ
జల్లుచు నధరముఁ జేసెనొ
పల్లవ[3]రాగంబుగాఁగఁ బ్రతిభాస్ఫూర్తిన్. 62

తే. పండువెన్నెలఁగాయు నీపడఁతిమోము
నందుఁ గెమ్మోవి తనరె సుధాశనప్ర
చయము సుధఁగ్రోలఁగాఁబూని చంద్రునందు
మించుఁ గెంపులగిండిఁ గీలించె ననఁగ. 63

క. ఈపడఁతి మెఱుఁగుఁజెక్కులు
చూపట్టెన్ రతియు భావజుండునుఁ దమలో

1 మణిదీప్తికినై. 2 నోపమినో. 3 రాగదముగాఁగఁ.

నేపున నలరుచుఁ జిహ్వాము
లాపోవఁగఁజూచు మెఱుఁగుటద్దములనఁగన్. 64

క. రమణికి నాసిక తనరెను
గమలానందనుఁడు పాంథగణపక్షిసమూ
హముఁ బడనూఁదఁగఁ దిలసూ
నమునం గావించు జమిలినాళమురీతిన్. 65

తే. మించు బవిరెలకెంపులు మేలువాలుఁ
గన్నుఁగవకొల్కులకు వింతకాంతినొసఁగ
వెలఁది ముత్యాలకమ్మలకళలు గండ
ఫలకముల నిండ నింతిపీనులు దనర్చె. 66

తే. వెల్లదామరతేకుల విరియఁదోలి
వాలుగలనెల్ల నొకవంక వలఁబెట్టి
చికిలిచేసిన యలుఁగులఁ గికురుపఱచి
కామినికి నొప్పె నీవాలుఁగన్నుదోయి. 67

ఉ. వమ్మొక యింతలేక నిడువాలిక బాగును సోగలాగునున్
గమ్మ నవీనకాంతి గతిఁ గ్రమ్మఁగఁజేసి దివానిశంబులున్
నెమ్మి లతాంతసాయకుఁడు నిక్కముగా సవరించు వింటికిన్
బొమ్మలఁ బెట్టినట్టి కనుబొమ్మలు చూడఁగనొప్పె బాపురే.

చ. కమలజుఁ డీవధూటియలికంబటు చూచి మునిద్రుమప్రసూ
నము నొనరించి పోలదని నవ్వుచుఁ జెట్లనుగట్టి క్రొన్నెలం
గ్రమమునఁ జేసిన న్సవతురామికి రోసి [1]నవోఁడురాజునుం
దమకముతోడ నాకసమున న్వడిఁ బాఱఁగవైచె సిగ్గునన్.

---

1 తదిందురేఖను.

చ. పొలఁతిముఖాబ్జసంపదలఁ బొందఁ దలంచియొ చంద్రుఁ
డబ్జతోఁ, జెలఁగినఁ దమ్మి యబ్జతను జెందినచో సమమైన
వేరికై, చలమున రెంటికిం బగ నిజంబుగ నిద్దఱఁ జెల్లెఁ
గాక యీ, నెలవుననున్న తమ్మికిని నింగి శశాంకున కేల
పోరగున్. 70

చ. తరుణిముఖారవిందమునఁ దానకమై విలసిల్లు తుమ్మెద
ల్పరిమళలోభయుక్తిఁ దెగిపాఱక నిల్చెనొ కాక మోము
చంద్రునికళంక మీగతి వినోదము సల్పెనొ కాక యింతి
లేఁ, గురుల మెఱుంగు చందములోకో వివరింపఁగఁ జోద్య
మయ్యెడిన్. 71

ఉ. అన్న సరోజగర్భుఁ డనయంబుగ దర్శనిశన్ బ్రభాతమున్
బున్నమరేల భేదగతిఁ బొందఁగఁజేయ మఱందు మించఁ
జే,సె న్నలినాక్షి పెన్నెరులచీఁకటి [1]చాయలు నిండియుం
డఁగాఁ, గన్నులఁ దెల్లవాఱఁగ మొగంబున వెన్నెల
లుప్పతిల్లఁగన్. 72

వ. అని యివ్విధంబున నమ్మునీంద్రుం డయ్యిందువదన సకలా
వయవంబులం జూచి చూచి తనివిచాలక మఱియు నిట్లని
వితర్కించె. 73

సీ. కిసలయంబులమేలు కెందామరలఁగూర్చి
యిచ్చోట బ్రహ్మదా నేమి చేసెఁ
గరికరంబులసారు కదళీతరులఁగూర్చి
యిచ్చోట బ్రహ్మదా నేమిచేసె

---

1 ఛాయలు.

గజకుంభములబాగు కందుకంబులఁగూర్చి
యిచ్చోట బ్రహ్మదానేమిచేసెఁ
జంద్రబింబముచాయ సరసిజంబునఁగూర్చి
యిచ్చోట బ్రహ్మదానేమిచేసె
తే. బర్హములమేలు షట్పదపంక్తిఁ గూర్చి
యెలమి నిచ్చోట బ్రహ్మదానేమిచేసె
ననుచుఁ జరణోరుకుచముఖ ఘనకచముల
పసలు వీక్షించి చిత్తవిభ్రాంతినొంది. 74

క. కనుఁగొనెడు యోగివల్లభు
ఘనతరమైనట్టి ధైర్యకంచుకము దలం
ప నితరసాధనములచేఁ
జినుఁగునెయని మరుఁడు విరులచేఁ బగిలించెన్. 75

వ. అయ్యవసరంబున నయ్యతివరుం డాత్మాధీనుండయ్యెనని
తలంచి. 76

ఉ. ఆరమణీశిరోమణి నయంబున నమ్మునినాథుఁ జేరి యొ
య్యారపురీతి నిల్చి వినయంబున హస్తయుగంబు మోడ్చి
క్రొంగ్రొక్కారు మెఱుంగుతోడఁ జెలికారముఁ జేయు సువర్ణ
కాంతులన్, మిటారి యట్టి చన్నుఁగవ మేలిమి కానుకగా
నొసంగుచున్. 77

సీ. ప్రవహించు శృంగారరసపూర మమ్ముని
మేనికి జలకంబుగా నొనర్చి
[1]తళతళత్కాంతిచేఁ దనరెడు దరహాస
చంద్రికావితతి వస్త్రముగ నొసఁగి

---

1 మందహాసవికాసమహిమంబుచందనపంకంబుగా సమర్పణమొనర్చి.

[1]మవ్వంపుఁ దేనియల్ చివ్వన నిడువాక్య
ములు ప్రసూనములుగాఁ బూజఁ జేసి
చొక్కంపు నిడువాలుచూపు మెఱుంగులు
పొసఁగు నీరాజనంబులుగఁ జేసి
తే. యమృతరసములు చిప్పిలు నధరబింబ
మదన నైవేద్యమునుగ నియ్యఁగఁ దలంచి
యడుగుఁ దమ్ములకెరఁగి నెయ్యంబుతోడ
రంభ యిట్లను [2]సంగమారంభ యగుచు. 78
తే. స్వర్గసౌఖ్యంబులకునెల్ల సంయమీంద్ర
గణనఁ జేసిన నేనె కారణము సూవె
యట్లు గాకున్న నాకొఱకై నరేంద్రు
లాహవంబునఁ జెగివత్తురా ముదమున ? 79
క. వినుమట్టియేను నిన్నుం
గనుఁగొని కాంక్షించియుండఁగా వేడుకఁ గై
కొన వేల? రతులకుం బై
కొనవేల? సుఖానుభవముఁ గొనవేల? తగన్. 80
క. తనువులు నొచ్చినపిదపం
గను బ్రహ్మానందకేళికం బెుఁ బ్రయాసం
బునఁ జెందక పద్మాక్షీ
జనితాసంగములు మిగుల సౌఖ్యముగావే. 81
శా నీ వీమోక్షము గోరి యోగముల నెంతే డస్సి డెందం
బులో, నేవెంటం గొనరాని మీఁది యమృతం బేలా విచా
రింప? నా, నీవీమోక్షముఁ జేసి యోగముల నెంతే నెమ్మదిం

1 అచ్చపుఁ దేనియల్ బిచ్చిలుమృదువాక్య. 2 సంభ్రమారంభ.

డాయ నీ, వేవెంటఁ జనకుండఁ గల్గు నమృతం బిచ్చోట
నామోవిపై. 82

సీ. నా గుబ్బచన్ను లున్నత హేమభూమీధ్ర
శిఖరములకు నీడు సేయవచ్చు
నాజఘనంబు బృందారకానేకప
శీర్షంబునకు నీడు సేయవచ్చు
నాకరంబులు సురానోకహంబులఁ బొల్చు
చిగురాకులకు నీడు సేయవచ్చుఁ
నా మందహాస ముద్దామ మందాకినీ
తోయంబులకు నీడుసేయవచ్చు

తే. నా యధరరుచి దేవతానాథసతత
సేవ్యసుధసొంపునకు నీడుసేయవచ్చుఁ
గాన నాతోడి యోగంబు గల్గెనేని
దివ్యభోగంబులెల్ల సిద్ధించినట్లు. 83

వ. అని యిచ్చునచ్చంబు హెచ్చంజేరి మీఁదఁ జలువలు
గొలుపు కప్పురంపుఁ బలుకులు వోని ముద్దుఁబలుకులను,
వలరాజు వాఁడితూపులకు మెఱుంగుసూపు నోరచూపు
లను, సుధారసంబు తేటలగు పాటలను, మదననివాసంబు
లగు పెక్కు విలాసంబులనుం గరఁగించితినని సంతసిల్లి
కరంబులు మొగిడ్చి. 84

ఉ. అమ్మునినాథు నెమ్మొగమునందుఁ గటాక్షమునిల్పి రంభలోఁ
గ్రమ్మెడు సాహసంబు వెలిఁగానఁగవచ్చు నలీకమోహముల్
ముమ్మరమై తనర్పఁ దన మోమొక యించుక వాంచి పాద
పద్మమ్మున నేల వ్రాయుచు సుధారసమొల్కఁగఁ బల్కె
నేర్పునన్. 85

సీ. పచ్చవిల్తునికాఁక నొచ్చినదేహంబు
నీ చల్ల కౌఁగిట నిలుపకున్న
వెన్నెల మంటచే వేఁగు చన్దోయి నీ
కరవారిజంబులఁ గప్పకున్న
వేఁడి నిట్టూర్పుల వెచ్చనౌ మోవి నీ
యధరామృతముచేత నార్పకున్నఁ
జెలులు చెప్పఁగ నైన చింతాభరంబు నీ
తియ్యనిపల్కులఁ దీర్పకున్న
తే. నెవ్విధంబున నీవల పీఁదనేర్తు
ననుచు నమ్మునికేలంట నతఁడు దొడ్డ
బ్రహ్మవిద్య మనంబునఁ బాదుకొలిపి
దానిచేఁతకు రోసి డెందమునఁ గినిసి. 86

శా. కంఠారావ మొనర్చె నత్తఱి మహోగ్రస్ఫూర్తి దిఙ్నాగ ముల్, గుంఠీభూతమదంబులై పడఁకఁగా గోత్రంబు లూటాడఁగాఁ, గంఠేకాల సరోరుహప్రభవ నాకస్వామి భోగీంద్ర వై,కుంఠులద్దరిలంగ లోకములు సంక్షోభంబునం బొందఁగన్. 87

క. భూపాలక విను తుల్యుఁడు
శాపజలం బపుడు కేల సవరించి మహా
కోపస్ఫురితాధరుఁడై
యాపడఁతుకఁ జూచి యిట్టులనియెం బెలుచన్. 88

ఉ. ఓసి దురాత్మురాల, వినయోక్తులచే నను వెఱ్ఱిఁ జేయు వేరాసలు మాను నిప్పు చెదలంటఁగ నేర్చునె బల్మిఁ బైఁబడంగా సమకట్టి చేరితివి గానఁ దురంగమ వై చరింపు నీ మై సొబగెల్లఁ బొల్లువడ మర్త్యునిమోచి ధరాతలంబునన్.

వ. అని శపియించిన. 90

సీ. సైంహికేయచ్ఛన్న చంద్రబింబమురీతి
వదనంబు మిక్కిలి వాడి కంద
హిమసిక్త రక్తపద్మముల చాడ్పున నశ్రు
పులతోడి కెంపుఁగన్నులును మొగుడ
శ్యేనత్రసచ్చారికానినాదంబు చొ
ప్పున భీతి గద్గదస్వనము పొడమఁ
బెనుగాలిచేతఁ గంపించు వల్లికభంగిఁ
దల్లడపాటునఁ దనువు వణఁక

తే. నొదవు చంపకవాసన కులికిపఱచు
నళుల కైవడిఁ గుంతలంబులు విడంగ
తెచ్చువడి సొమ్మసిలి యంత వెచ్చివెచ్చి
తన్నెఱుంగని పెనుమూర్ఛ ధరణి వ్రాలి. 91

ఉ. అత్తఱిఁ గొంతసేపునకు నయ్యెలనాఁగ మనంబు ధీరతా
యత్తముఁ జేసి లేచి తనువంతయుఁ గంపము నొందుచుండ
రా,జోత్తమ తుల్యుపాదముల కొయ్యనఁ జాఁగిలి మ్రొక్కి
నిల్చి లో, నత్తిన శోకము న్భయము నద్భుతముం బిరుసై
పెనంగఁగన్. 92

మ. మునిచూడామణి నీమనంబు కినుకం బొందంగ లక్ష్యం
బఱీ, వనజాతాక్ష లలాటలోచన సుపర్వజ్యేష్ఠ దేవేం
ద్రులై,నను నిల్వంగ భయంబునొందుదురన న్నాబోటి
యంబేదలెల్లను నీముందఱ నిల్వనోపుదురె చెల్లంబో
కృపంజూడవే. 93

మ. అనఘా, పిచ్చుకమీఁద వేయుదురె బ్రహ్మాస్త్రంబు రౌద్రా
కృతిఁ, నను రోషించి తురంగరూపమున నానాదేశముల్
భ్రమ్మరం,గ నరుఁ మోవఁగ నానతిచ్చితిరి నాకా యట్టి
కష్టంపు రూ,పున వర్తింపఁబడఁ భవత్కారుణచేఁ బోషించి
రక్షింపవే. 94

సీ. విటుఁడు పల్లొత్తినఁ గటకటపడుమోవి
యినుపకళ్లెములకు నెట్టులోర్చుఁ?
గొనగోరు సోఁకినఁ గ్రొవ్వాఁడు దేహంబు
ఘనకశాహతుల నేగతి సహించు?
వలిపపయ్యెద మోవఁ దలఁకెడియంసంబు
పక్కెర నేరీతి నిక్కి తాల్చు?
నొరులు పాదాంభోజయుగళి మోవఁగనున్న
యే నన్యుల వహింప నెట్లు నేర్తు?
తే. సంతతము మందగమనాలసంబులైన
నాదుపాదంబు లిలఁ బవనంబులీల
పర్వఁబెట్టంగఁ జాలునే పరమయోగి
వర్య! నాకిట్టి దుర్దశ వలదు మాన్పు. 95

వ. అని తనలోన. 96

ఉ. కూరిమితోడఁ జేరి నలకూబరు నంతటివాఁడు మత్పదాం
భోరుహలాక్ష కుంకుమపుబొట్టుగఁ గైకొని యెల్లవేళలం
గారవ మెచ్చరింపఁ దన కౌఁగిటిలోపల నిద్రఁబోల్పుగాఁ
గూరుకుచుండు నాకు వెడగుఱ్ఱపురూపమువచ్చె దైవమా!

వ. అని యివ్విధంబునఁ జింతించుచుఁ దోడిచెలుల చందంబులు
వీక్షించుచు నొల్లం బోయిన యుల్లంబున దీనరయై యప్పరమ

మునీంద్రుపాదారవిందంబులకుఁ బునఃపునః ప్రణామంబు
లాచరించి కన్నీరు సోన గురియఁ బెదవులు దడుపుచు నత
నికి దయ పుట్టునట్లుగా వెండియు నిట్లని విన్నవించె. 98

తే. ఎంతకాలంబునకు నాకు నే నెపమున
శాపమోక్షంబు గల్గెడు సజ్జనాగ్ర
గణ్య! నీ నెమ్మనంబునఁ గరుణఁ జేసి
యానతీఁదగు నశ్వతఁ బూనఁజాల. 99

క. అని కరుణపుట్టఁ బల్కెడు
వనితకు నా తుల్యమౌని వాత్సల్యముతో
ననియెం దరుణీ! దుఃఖం
బునఁ జెందకు వినుము శాపమోక్షక్రమమున్. 100

చ. వినయవివేకశాలి పరవీరభయంకరదోర్బలుండు కుం
డినగరంబునాయకుఁ డనింద్యచరిత్రుఁడు పుణ్యమూర్తి రా
మ నల భగీరథ ప్రముఖ మానవనాథ సమానరమ్యవ
ర్తనుఁడు చతుర్ధనుం డనఁగ రాజొకఁ డుర్వర యేలుఁ
గోమలీ. 101

ఉ. ఆతనికిం బురాకృతమహాసుకృతంబున మేనితోడ నే
యాతతసౌఖ్యసంపదల నత్యధికం బగుపుణ్యవిష్టప
వ్రాతము చూడఁగాఁ గలదు వారిజలోచన, యా నృపా
లకుఁ, బ్రీతిఁ దురంగ రూపము ధరించి వహింపుము నేర్పు
మీఱఁగన్. 102

క. ఆనృపతికి సంతోషం
బానఁగ లోకములు చూపి యరుదెంచిన నీ

మేని చెలువంబు తొల్లిటి
పూనిక నే యుండునటకుఁ బొమ్మని యనిపెన్. 103

వ. ఇవ్విధంబున ననుప నంతకుమున్న యమ్మునీంద్రు కోపంబు
నకు బెదరి. 104

సీ. రతిరాజు బాణసంతతిమూలఁ బడవైచి
చాపంబు గడపటఁ జప్పఁజేసె
జంద్రుఁడు తన రాక జాడఁగాదని రోసి
యుల్లంబులోఁ గంది వెల్లఁబాతె
మలయానిలుండు సోమరినై తినని మేని
బడలికతో సుడివడి చలించె
దొరయైన యా వసంతుండు నేగెడుత్రోవఁ
గానక యడవిఁ జీకాకుపడియెఁ

తే. చిలుక గుంపులుఁ గండుగోయిలలగములు
నోలయఁజాలక చెట్లనె [1]యొదుగఁజొచ్చె
వలుద రాయంచగమియు వంకల నణంగె
మధుపకులమెల్లఁ దమ్ములమఱుపుసొచ్చె. 105

వ. ఆ రంభయుఁ దన గర్వసంరంభం బుడిగి కన్నీరుదొరుఁగ
విన్నంబోయి యరవిరి దమ్మిపైఁ బరిభ్రమించు మదభ్రమర
బృందంబు చందంబున వదనంబుపైఁ జికురంబులు వ్రేల
వడి దూలఁ బుప్పొడి గప్పిన కొదమ నునుదీఁగె బాగున
ధరణీపరాగంబునం గనుపట్టి తనువల్లిక వణంక నయ్యాశ్ర
మంబు వెడలివచ్చునెడఁ దోడంగూడి యరుదెంచిన పువ్వుఁ
బోండ్లయందు నొక ప్రోఢ యిట్లనియె. 106

1 యొదిగె జక్కి, వలుసు రాయంచ.

సీ. వనిత యమ్ముని ప్రోడ వద్దనె వద్దనె
చెప్పితి నామాట సేయవైతి
చేర నేటికిఁ గీడుగోరనె గోరనె
సన్నఁ జేసినఁ మానఁ జాలవైతి
రమణి పోదము వీడి రా వేల రావేల
గాదని చెప్పినఁ గానవైతి
నిక్కపువరుఁడని నీవింత నీ వింత
పిల్లచేఁతలుఁ జేసి జేలవైతి
తే. వకట నీనేర[1]మని యెంత యనినఫలముఁ
నేమిరాఁ గందు నీ చిన్ని మోముదమ్మి
మెఱుఁగుదప్పిన యద్దంబు తెఱఁగుదాల్చె
నేమిచేయుదు నింక నాకేది దిక్కు. 107
క. అని వగచుచు నాయంగన
మన మూఱడిలంగ మంచి మాటలచే నో
య్యన తన్వి దాని యనుమతిఁ
జనియె నిజస్థానమునకు సఖులుం దానున్. 108
వ. తదనంతరం బారంభ తచ్ఛాపదవానలజ్వాల సోఁకి వసి
వాళ్లువాడు తనువల్లిచే బెడంక నల్ల నల్లనవచ్చి చతుర్థన
భావపరిపాలితంబైన కుండినసగరసమీపంబున నొక్క
వనాంతరంబున. 109
సీ. నెరులసౌరభులందు నెమ్మోముసిరి చంద్రు
నందుఁ గన్నుల మెఱుంగంబుజాత
ములయందు మోవిచాయలు బింబములయందుఁ
గంఠంబుసొంపు శంఖంబునందుఁ

1 మేమని యెంతు నబల, ముట్టినను గందు.

జనుదోయిగరిమంబు చక్రవాకములందుఁ
గౌనువిలాస మాకసమునందు
జఘనమండలియొప్పు సైకతస్థలియందు
నడుగులపస చివురాకులందు
తే. నడలమురిపంబు గజగమనములయందు
మేనిచెలువంబు క్రొక్కారుమెఱుపులందుఁ
బలుకు [1]సుకుమార మెల్ల రాచిలుకలందుఁ
జేరఁ దొలిమేను వదలి యాచిగురుఁబోఁడి. 110

సీ. ప్రియునికెమ్మోవి చుంబింపనోపని లేమ
కఠినఖలీన మేగతి వహించు
హారంబు బరువని యలయు లతాతన్వి
వాగెల నెట్టి కైవడి ధరించు
జడసోఁకు లోర్వఁగాఁ జాలనితరళాక్షి
కడువంక పల్లమే కరణిఁ బూను
నొడ్డాణమును దాల్పనోపని సతిపొట్టఁ
బట్టెడబిగి నెటువలె సహించు
తే. మిగుల మెత్తని నడుపుల మెలఁగునింతి
మనసుకంటెను జవమున మసలునెట్టు
లనుచు దేవత లద్భుత మంది చూడ
రాజకులనాథ సాంబ్రాణి తేజి యయ్యె. 111

వ. ఇట్లు రంభ తురంగంబై చరించుచుండె నంత. 112

ఉ. కుండినవల్లభుండు రిపుకుంజరసింహపరాక్రముండు దో
ర్దండధృతావనీతలుఁడు దానజితామరభూజచంద్రమా

---

1 సుడికార.

ర్తాండతనూభవుండు వనితామదనుం డొకనాఁడు వేడ్క
తో, మండలనాథులున్ హితులు మాన్యులు భామలుఁ జేరి
కొల్వఁగన్. 113

తే. భానుఁ డుదయాద్రిపై నున్నపగిది రత్న
ఖచితసింహాసనంబుపైఁ గడుముదమున
నాత్మ తేజంబు దిక్కుల నాక్రమింప
నోలగం బుండె సకల నేత్రోత్సవముగ. 114

వ. అప్పుడు 115

క. కరికుంభజాతమౌక్తిక
పరికరమును సంకుమదము ఫలములు వింజా
మరలు మృగమదముఁ గప్పుర
సికమున్ గొనివచ్చె నొక్క చెంచయ్యేడకున్. 116

తే. వచ్చి కడుసంభ్రమంబున వసుమతీంద్రు
నంఘ్రులకు మ్రొక్కి యా యుపాయనములెల్ల
సమ్ముఖంబునఁ బెట్టి హస్తములు మొగిచి
తనవచఃప్రౌఢి మెఱయ నిట్లనుచుఁ బలికె. 117

శా. సామీ! గూడెములోని మా ప్రజలు నిచ్చల్ పండుగల్
సేయుచుం, బ్రేమం దామరతంపరై మనుదు: రేభీతి న్నదిం
బొందకే, యేమేతప్పులుచేసినన్ గరుణ నీవేప్రొద్దు మన్నిం
పఁగా, మామా పల్లెలలోననుందు మెలమి న్నాబోటివా
రారయన్. 118

వ. అని విన్నవించిన నా చతుర్థనుండు సంతసిల్లి యా చెంచు
నకు నిట్లనియె. 119

చ. కలుగునె చేరువన్ బొలము కందువలన్ మృగకోటిపత్తు
లున్, మెలఁగునె క్రందుగా ననుచు మేల్నగవొప్ప నతండు

పల్కినఁ, నిలిచి ముదంబుమీఱఁగ వనేచరముఖ్యుఁడు హ_స్తనీరజంబులు మొగిడించి ఫాలమున మోపి చతుర్థను తోడ నిట్లనున్. 120

ఆ. మెకములేమి [1]బ్రాఁతి మేదినీవల్లభ
మందలై మెలంగు మావనముల
శరభ సింహ నాగ శార్దూల భల్లూక
హరిణ కిటి శశాదులైనవెల్ల. 121

తే. కారుఁగోళ్లును గౌఁజులుఁ గక్కెరలు[2]ను
బారువములుఁ బూరేళ్లును గేరజములు
గువ్వలును మొదలుగ లెక్కకొలఁదిమీఱఁ
గలవు పులుఁగులు నేతులు గ్రక్కఁ గ్రొవ్వి. 122

వ. మఱియును. 123

క. కూరిమితోఁ దిరుగుచుఁ గ
స్తూరీమృగకులము పొదలుదూఱఁగ ముందుల్
చీరినఁ దెరువుల నెత్తురు
కాఱ నచట నెపుడు పచ్చికస్తురి గలుగున్. 124

వ. అని విన్నవించిన సంతసంబునం బొదలి వేత్రహస్తులం జూచి వేఁటరులం బోటరుల వేడుకలవేటి యగువేఁటకులం బిలువనంపి తగినవారల నిలిపి యోలంబు సాలించి యంతఃపురంబున కరిగి మజ్జనభోజనాదులు సలిపి యనంతరంబు.

సీ. పసిఁడిప్రాఁతల పచ్చపట్టు దట్టిగఁ గట్టి
కస్తూరి దట్టంబుగా నలంది

---

1 భ్రాతి; భ్రాంతి. 2 వు, యూరములును.

గరుడపచ్చలమించు కడియాలు ధరియించి
యురమున నీలంపుసరులు దాల్చి
మహనీయవైడూర్యమణి కీలితంబులై
పొలుపొందుకుండలములు ధరించి
మంచుచెల్వము నేవగించు నున్నని పాగ
గట్టిగా నొసపరిఁ జుట్టచుట్టి
తే. జమునినాలుకఁ బురణింపఁ జాలునట్టి
వన్నెయడిదంబు దాఁపలివంకఁ బూని
శరశరాసనములు పరిచరులుదేర
రాజు చనుదెంచె నంతఃపురంబు వెడలి. 126

వ. ఇవ్విధంబున మృగయోచిత శృంగారంబు నంగీకరించి నిజ మనోరథంబునకుం దగిన రథం బారోహణంబుఁ జేసి యతం డత్యంతసంతోషభరితాంతఃకరణుం డై మున్ను దనకు మృగంబుల నొప్పు చెప్పిన యచ్చొప్పరి ముందఱ నడువఁ బురంబు వెడలి చనునప్పుడు విక్రమప్రచండసింహోపమేయంబు లగుసారమేయంబులను మృగాక్రమణక్రియాభంగులం బొంగుసివ్వంగులను బలవత్పక్షిహృదయపాటన పాటవంబు లగుసాళువంబులను వినోదకారణంబు లగు నోరణంబులను వెండియు మెకంబుల నీవలావలం జననీక కన్నుల చెన్నులఁ దగులువఱచు వలలును వలలం జిక్కువడ ముడివెట్టి యిష్టంబుగాఁ బురికొని పురిదిగుచు నురులం దలం గీలించి తమ యొరవుదెరవునం జననీక పట్టికొట్టిన నలువులులం బెట్టుదట్టింపుబోనులును బోనులం బోనమిడి [1]కోడెలజాడలం బొదలంజేరి యిరుఁగెలంకుల నొత్తుదు

---

1 గోడలజాడలంబొదలి... నొత్తుకత్తెరలననొప్పు తెరలనుం.

క త్తెరల నెత్తుడు తెరలను బూని తమ మేనిపొంకంబునులు బింకంబులును భయంకరంబులు గాఁగ సంతతహింసిత మృగవ్రాతులగు కిరాతులు సంతోషంబున. 127

సీ. నీలికాసెలమీఁదఁ గిలుకొల్పినయట్టి
నెలవంకకత్తుల తళుకు లెసఁగఁ
బొలుచు జుంజురుమీసముల నీలకాంతుల
మొగముల నఱుక్రమ్మి ముంచుకొనఁగ
మిట్టగుడ్డులమీఁదఁ దొట్టిన కెంజాయ
చరమసంధ్యారక్తి చౌకళింపఁ
గర్ణార్పితంబులై గనుపట్టు సంకుటా
కులు కృష్ణపక్షతారల హసింపఁ

తే. జెలఁగి తలముళ్లు వాకట్టు తిలకములును
గను మెఱుంగులు [1]గుతిమందులును ధరించి
పందివాటులు చేపట్టి పంతములకు
నొండొరులఁ గూడఁ బోయిరి దండి మెఱసి. 128

వ. అందు. 129

సీ. ఎరమీఁదిపులినైన గొఱియచందంబునఁ
గొనివత్తు మిదె చూడు మనెడువారు
నతిమెడు సింగంబునైనఁ బ్రాణంబుతో
డనె పట్టి తెచ్చెద మనెడువారుఁ
జంపించు గండభేరుండంబునైనను
గనుకట్టు కట్టెద మనెడువారుఁ

1 గుడి.

జాలఁ గోపించిన శరభాధిపంబునై
నను మెడఁ గట్టెద మనెడువారు
తే. ఘోరమృగముల గమియించుకొని ప్రతాప
మడర సురియలఁ బొడిచెద మనెడువారు
నగుచు నా నరపాలునియగ్రవీథి
నడచి రంతంతఁ జెంచులు పుడమి వడఁక. 130

వ. ఇవ్విధంబునఁ బ్రబలంబు లగుశబరబలంబులు గొలువ నాత్మ
జనపరివృతుండై చనిచని. 131

క. ముందటఁ గనియెన్ నరపతి
చందనపున్నాగపనసశాలకుటజమా
కందపిచుమందజంబూ
తిందుకసరళాదితతతం దగునటవిన్. 132

వ. ఇట్లు గనుంగొని చొత్తెంచి యందు. 133

క. తగువారలుఁ దానును నా
మృగములు విహరించునట్టి మెలఁకువఁ గని లో
నిగురొత్తెడు వేడుకతో
జగతీశుఁడు సన్నఁ జేసి శబరులకనియెన్. 134

క. కెలెఱఁగి వలలు పన్నుఁడు
చాలేర్పడఁ దెరలుచుట్టి వాగుండురులన్
గిలించి బోను లొడ్డుఁడు
కాలాగక రొప్పుఁ డడవిఁగల మృగవితతిన్. 135

వ. అని యానతిచ్చుటయుఁ జెంచు లుచ్చులువెట్టిన నెలవుల
మేకంబులు దారుకొఁ పెఱింగి కీలుకొయ్యలు గిలించి వల
లొడ్డియు, దొడ్డివైపుగాఁ దెరలుచుట్టియు, నురులువదలించి

తోరణంబుల గతిం గట్టియు, బోనులు మాఁటియు, మెకం
బుల నడుము చేకొని యచ్చట నొక్కతమగంబు పన్నిన.

ఉ. ఆతమగంబుపై నరవరాగ్రణి సమ్ముఖవర్తి మానవ
వ్రాతముతోడ నెక్కి నిడువాలిక రూపులఁ జాపదండముల్
జేతులఁ బూని వేఁటరులఁ జీరి మృగంబులఁ జోప బంపి ని
ర్భీతకిరాతులన్ వలల క్రేవలఁ గొందఱ నిల్పెఁ [1]జాల్పుగన్.

వ. అయ్యవసరంబున మేఁతలవెంబడి మూతులు సాఁచి తల వంపులై నిలువుగుంపులు చాయం బసిమిగల కసవులు మెసంగి దృశ్యంబు లగుబుశ్యంబుల నెలమిఁ గదిసి మిసమిసమెఱయు సస్యంబు లాస్యంబులం జర్వించి గర్వించి అంకెలువేయు జంకలను, నొగరుగల చిగురుం బ్రోవులు గోవులు వట్టి మేనుల తేటలం బొల్చు లేఁటికొదమలను, మదులం బొదలు మదనకదనోత్సాహంబుల మోహంబులు వొదవం బదరు మదవతులయెడ సకరుణంబు లగుహారిణంబులను దట్టంపునీడల జాడల లలితంబులై పొదల యిరువులఁ బిల్లలపొందులకుఁ గ్రందుకొనుపందులను, మవ్వంబు నివ్వటిల్లం దమ కందంబులైన కందంబు లాస్వాదించి వెండ్రుక దెగం బొడిచి కడచి మూఁకలం బాయు నేకలంబులను, దమ రమణీసముదయంబుఁ గవయుటకై హెచ్చిన మచ్చరంబునం బెచ్చు పెరిగిన[2]గవలగవులం దగిలి కయ్యంబునకుం జీరుకొట్టుచుం గన్నులనిప్పు లుప్పతిల్లం బరస్పర యుద్ధంబు ప్రవృద్ధంబుగా నొనర్చి యచ్చట మనుమెకంబులం బెదరించు మనుమెకంబులను, గొలఁదియుంగాని తిండిమెండునన్ గండెక్కి నిక్కి సొక్కి నిర్భీకంబులై

1 బొల్పుగన్. 2 వగలందగిలి.

తిరుగు భల్లూకంబులను, నిచ్చకువచ్చు మృగము కలిమి నలమి పొలభక్షించి మించుగబ్బుగల బెబ్బులులను, నుడుగక తుడుమువడి బెడిదంబున జముని లాయంబునం గలలు లాయంబును నుద్దవిడిఁ గొమ్ములంజిమ్మఁ దలంచు కారుపోతులను, మదంబు ముదంబునం బిడులవెదకి నెఱిం గను మొఱంగి పొందం జేర వారణంబుసేయ డాయునెడఁ జిక్కనగువెక్కసంబున సాహంకారంబుగా ఘీంకారంబు లొనర్చి యుద్ధంబులకు సన్నద్ధంబులై తలపడి పిఱుతివియక నిలిచి పొలిచి యన్యోన్యదంతంబుల నింతింతలు చిదురుపలుచెదర నొండొండ వెనకకుం జాఁగి తూగి కయ్యంబు సేయుచు శౌర్యధురంధరంబులై కనుపట్టు గంధసింధురంబులను, కుంభికుంభస్థలంబులు చించి మెదడు భుజించి తదుదంచితమౌక్తికజాలంబు లోలంబుల వెదఁజల్లుచు నభంగ విక్రమంబులం బొంగు సింగంబులను గంభీరవంబులం గంఠారవంబులచే నుడి వఱిచి విఱిచి తదామిషం బొక్క నిముసంబున మ్రింగి నింగి ముట్టినసంతసంబున సరభసంబులై తిరుగు శరభసముదయంబులను, శరభంబులఁ జెండాడి గుండెలుం గండలును మేసిమేసి సిరిగలిగి మెండుకొను గండభేరుండంబులను మృగహింసాచంచు లగుచెంచులు నేర్పున వలలకుం జేరికగా నొత్తి తెచ్చిన. 138

సీ. విపులధ్వనికి నుల్కి విపినాంతరమునెల్లఁ
జీఁకటిగొనఁగ నీక్షించుఁ గొన్ని
గాడ్పులఁ బసిగొని కలఁకమైఁ జెవులు రి
క్కించి నల్లడలు నాలించుఁ గొన్ని

తెరలచందము గని వెఱచి తీవ్రంబుగా
    సఱచి యంతంతఁ గేళ్లుఱుకుఁ గొన్ని
వీఁకమైఁ జని పోగుదాఁక క్రమ్మఱ భీతి
    నేపరి పొదలసందీగుఁ గొన్ని

తే. వెనుకవారలు తఱుమంగ వేగిరమునఁ
బిల్లతండంబు తమమ్రోలఁ బెట్టుకొనుచుఁ
గినుకతో వచ్చి యచ్చట జనులఁ జూచి
నిగుడఁజాలక గుంపుగా నిలుచుఁ గొన్ని. 139

క. అప్పుడు ధరణీకాంతుఁడు
ముప్పిరిఁగొను సంభ్రమము ప్రమోదము వెలుఁగుం
జొప్పడఁగ నామృగంబులఁ
దప్పక కన్గొని గృహీతధనురస్త్రుం డై. 140

క. ఎందును బధికులు పోడఁగని
[1]డెందములోఁ గలఁకఁబడుచుఁ దిట్టుదురను నీ
కుం దేల? వలదు మాన్పెదఁ
గుందేలా! యనుచు నతఁడు కూలఁగ నేసెన్. 141

క. కలకలముసేయు మనుజుల
యెలుఁగులు విని చెదరనట్టి యెలుఁగుల నేసెఁ
బొలమెల్లఁ గలికిచూపుల
యొలములచే నిర్లుకొలుపు నిర్లం ద్రుంచెన్. 142

క. ఏరీతినోర్తు నే భూ
దారుఁడ నగుటెఱిఁగి యెఱిఁగి తామిచ్చట భూ

1 తెందేఁపలుగాఁగ నిన్నుఁ దిట్టుదురను నీ.

దారత్వముఁ గైకొనెనని
యారాజు వరాహమ్ముల రయంబునఁ ద్రుంచెన్. 143

తే. ఖడ్గినై యుండు బెట్టిఁగియు గణనసేయ
కిచట నాత్రోల ఖడ్గి దా నెట్లు నిలిచె
నంచుఁ గినిసినగతిఁ ద్రుంచె నామృగంబు
శిరము శరమున నాశ్చర్యకరముగాఁగ. 144

చ. తరగనియట్టి దానజలధారలచేఁ గనుపట్టు కుంభినీ
వరుఁడనఁబొల్చి సత్త్వమున వ్రాలిననాసరిగాఁగరింద్రుఁడుత్
దరగనియట్టి దానజలధారలచేఁ గనుపట్టి కుంభినీ
వరుఁడనఁ బొల్చి సత్త్వమున వ్రాలుట యెట్లని యేసెఁ
దూపునన్ 145

ఆ. సకల మహిషసమూహంబు సంహరించి
యానృపాలునిబాణంబు లాగ్రహమునఁ
జేకొనియె నట్టి తన్మహిషీకులంబు
నని జయించినచోఁ గొల్లలాడఁ[1]దగదె. 146

వ. వెండియు. 147

సీ. కొలఁదిమీఱినయట్టి కొమ్ములునెమ్ములుఁ
దోరంబులై తోఁచు తొడలు మెడలు
గరిమమై చూపట్టు శిరములు నురములుఁ
బలుదెఱంగులమించు పండ్లురొండ్లుఁ
జెలువంబు పచరించు చెక్కులు ముక్కులుఁ
బసలదేఱెడిక్రొవ్వు బరులుసిరులుఁ
బొంకంబులైనట్టి బోరలు మోరలు
లోలంబులైన తోలువులుఁ జెవులు

1 గలదె.

తే. నెఱుఁగరాకుండఁ జక్కఁగాఁ దఱిఁగినట్లు
వనములోపలఁ గలమృగవ్రాతములను
జేతికసివోవ నారాజశేఖరుండు
వాలుఁ గ్రొవ్వాఁడితూపులపాలు చేసె. 148

వ. ఇవ్విధంబున నమ్మహీవరుండు మృగంబులం జంపి యంతరంగంబున సంతసంబంది తన యిఱుఁగెలంకుల మెలంకువలు సల్పు వేఁటరులకు సెలవుపెట్టినం బొంగి నింగి వగుల నార్పులు నిగుడించి వివిధవాద్యంబులు మొరయించిన హతశేషమృగంబులలో బెదరి తెగువలం బాఱినం దెగువలలను జొచ్చునెడ బిసలుబెడిసిన ముచ్చుముడింగి పడునేకలంబులను, నేకలంబుల జోకలం బాసి క్రేళ్లుఱికి చనునెడఁ గాలు వలలఁ జిక్కిన మొక్కలంబున నీడ్చి యీడ్చుకొన లేక కాలువలంజిక్కిన గండుమీనుల తెఱంగునం బొరలు హరిణంబులను, హరిణంబులకంటెను మున్ను నిగుడం దలంచి తెరలు దెరలం [1]దూరి జాలు చనునెడల మెడల కడలందగిలిన యురులుబిగియ నురులు మనుబోతులను, మనుబోతులకంటెం బెల్లెగసి తుటుములుగట్టి చన డొంకల చెంతలంబెట్టిన బోనులందగిలి నొప్పులుగొనియున్న దుప్పులనుం జూచి రభసంబునం బొడిచియు నీడ్చియుం జిమ్మియు డాసియు వ్రేసియుం బొరిగొని వెండియు నెట్టకేలకుం దప్పిగొని పఱచు మృగంబులం గని. 149

చ. బలమునఁ దీవ్రతఁ హరులపాటివియంచు నుతించి కుక్కలం, గళములు దువ్వి లుబ్ధకులు గట్టినపట్టెడలూడ్చి చూపి

1 దూలి జాలి.

నం,బులుల నెలుంగులం బ్రిదిలిపోవఁగనీయక యొక్కొ-
టొక్కటే, చలముమెయిన్ హరించెఁ దమ చండత సర్వ
జనాద్భుతంబుగాన్. 150

చ. కనుఁగవఁ గట్టినట్టి కుడుకల్ దలఁగించి మృగాలినెల్లఁ గ్ర
న్ననఁ గనిపించి పోవిడిచినన్ వెరవొప్పఁగఁ బాఱి మూఁగి
మూఁ,గి నిగిడి లాఁచిపట్టుకొనెఁ గిడ్డడఁగాఁ జెనులేటి
గుంపులన్, వినుతపరాక్రమంబులగు వేఁట సివంగులు
రాజు మెచ్చఁగన్. 151

తే. ఉరులఁ గొమ్ములను ధరించు హరిణతతుల
విడువ నవి పరమృగముల వెంటఁబఱచి
కలసి పోరాడి వానికొమ్ములఁ దవిల్చి
పండఁబడియెను లుబ్ధకప్రతతి పొగడ. 152

తే. ఇవ్విధంబునఁ దమనేర్పు లెల్లఁ జూపు
శునకముల బిరుదు సివంగులను గురంగ
ములఁ బ్రియంబున దువ్వుచు బుజ్జగించి
చెంచు లానందమున సంచరించి మఱియు. 153

క. బలుసాళువముల నోరణ
ముల డేగల వైచి యోదముల నీరములన్
మెలఁగి చతురత్వ మేర్పడఁ
బొలియించిరి పొలములోని పులుఁగులనెల్లన్. 154

వ. ఇట్లు వేఁటలాడి చాలించి ప్రాణంబులతోడఁ గస్తూరిమృగం
బులను సౌరభంబులకుం దల్లులగు జవ్వాజిపిల్లులనుం బట్టి
తెచ్చియిచ్చిన భిల్లులకుం బసదనంబులు గొల్లలుగా నిచ్చి
తన్నుఁ గొల్చివచ్చిన సామంత వీరభటవారంబులకు మృగ

మాంసంబులు దోరవాత్తుగా నిచ్చి యొక్క రమ్యప్రదేశం
బునం దానును విశ్రమించి యచ్చట. 155

ఉ నేతులుగారు మాంసముల నిగ్గులు గ్రమ్మెడు నీరుద్రెళ్లఁగాఁ
జేతుల నొత్తుచుం బెదురుచివ్వల నంటఁగఁ గ్రుచ్చి వ్రచ్చి
సం,జోతిగ నిమ్మపంటిపులుసుం లవణాదులఁగూర్చి వేడ్క
ను,ర్వీతలభర్త యాత్మహితబృందముతో భుజియించె
న త్తఱిన్. 156

క. మనమున మృగయాక్రీడలు
గొనియాడుచు బలములెల్లఁ గొలువ నిజస్యం
దన మెక్కి ముదంబున నా
జననాయకుఁ డాత్మపురికిఁ జని తన యెదుటన్. 157

క. పరుషఖలీనముతో భా
స్వరమణి సంఘటితహేమపల్యాణముతో
మెరయుచు సకిలింపుచు నిజ
ఖురపుటముల ధరణిఁ ద్రవ్వు గుఱ్ఱముఁ గనియెన్. 158

తే. కని తదంతికమునకు నజ్జనవరేణ్యుఁ
డరిగి తేరట డిగ్గి నెయ్యంబుమీఱఁ
గలితలక్షణలక్షితాంగముల నివిరి
దానిచందంబు లిట్లని తలఁచె నతఁడు. 159

క. పదములచొప్పును వడియొ
ప్పిదము నలంకారలక్ష్మి పేర్మియు ధారా
స్పదభావముఁగల్గి శుభ
ప్రదమై హాయ మమరె సత్ప్రబంధమురీతిన్. 160

సీ. సురలోకమునసుండి ధరణీతలంబున
కవతరించిన యుత్తమాశ్వ మొక్కొ
యక్షనాయకుని లాయంబు వెల్వడి వసుం
ధరకు నేతెంచిన తురగ మొక్కొ
రాజీవబాంధవురథముఁ బూనఁగ లేక
వసుధ కేతెంచిన వాహ మొక్కొ
శరధివల్లభుని మందురలోన వెల్వడి
యుర్వికి డిగిన గంధర్వ మొక్కొ
తే. కాకయుండిన నీశుభ్ర కాంతిమహిమ
మీ మనోవేగచాతుర్య మీశుభాంగ
పాటవము నీమహాబలప్రాభవంబుఁ
గలుగ నేర్చునె పెఱతురంగముల కెందు. 161

క. అని బహువిధములఁ బలుకుచు
మనుజేంద్రుం డత్తురంగముఁ గైకొని కుం
డిననగరి కేగెఁ దూర్య
స్వనములు కడునిగుడ సకలజనములుఁ బొగడన్. 162

తే. అరిగి నిజమందిరముఁ జొచ్చి యత్తురంగ
రత్నమును మందురాభ్యంతరంబునందు
నిలిపి చిత్తంబు దానిపై నెలవుకొలిపి
యంగసేవకు నియమించె నర్హజనుల 163

వ. వెండియు హృద్యఖాద్యవిశేషంబులం బోషించుచు నొక్క
నాఁడు పేరోలగంబునసుండి తనమంత్రులకు నిట్లనియె.164

క. ఏవనమున వేఁటాడం
గా వేడుక నేగ నచటఁ గలిగినతురగం

బేవిధమున మెలఁగెడినో
యావిధ మెఱుఁగుటకు నెక్కి యాడఁగవలయున్. 165

క. కావున మీ రీక్షణమున
దైవజ్ఞులఁ బిలిచి చంద్రతారాబలముల్
భావించి శుభముహూర్తము
ధీవిలసితు లగుచుఁ దెలిసి తెండు హయంబున్. 166

తే. అనుడు మంత్రులు సర్వసిద్ధాంతవిదుల
నడిగి తెలిసిన శుభసమయంబునందు
హయముఁ బల్లించి తేఁబంపి రావిభుండుఁ
గొలువు వీడ్కొని నగరిలోపలికి నరిగె. 167

వ. అని శుకయోగీంద్రుం డిలావంతునకు నెఱింగించిన తెఱంగుఁ జెప్పిన విని యట మీఁది వృత్తాంతం బేమని యడుగుటయును. 168

శా. అంభోజాతభవాన్వయాంబునిధి తారాధీశ, భోగీంద్ర ది
క్కుంభిస్తంభధరకూర్మ దుర్వహ మహాక్షోణీభరాధారదో
స్తంభ ప్రాభవ, బంధుయాచనకవిద్వల్లోకమందారతే
జోఽంభోజాప్తః నృసింహ వీరవర సంప్రాప్తాతిభాగ్యాధికా.

క. బాహాసితీక్ష్ణధారా
రాహుముఖగ్రస్త విమతరాజ మహాల
క్ష్మీహరిమందిర స్వామి
ద్రోహరగండాంక దానరుచిరశశాంకా. 170

సుగంధి.—

తారకా శశాంకకుంద తార కాశ మల్లికా
శారదాభ్ర కల్పభూజ శారదాత్రిదృక్సుధా

హారనాగ పుండరీక హారనాగరాజ నీ
హారగోత్ర శుభ్రకీర్తిహార గోత్రరక్షకా. 171

గద్యము. ఇది శ్రీమత్కౌండిన్యగోత్రపవిత్ర చరిగొండ తిమ్మనామాత్యపుత్త్ర సకలవిద్యాపారీణ శతఘంట సురత్రాణ సుకవిజనవిధేయ ధర్మననామధేయప్రణీతం బయినచిత్రభారతం బనుపురాణకథయందుఁ దృతీయాశ్వాసము.

శ్రీరస్తు.

చిత్రభారతము

చతుర్థాశ్వాసము.

నరసింహపదాబ్జ
ధ్యానపరాయణమరాళ తారాధిపభో
గీనసమకీర్తి పూర్వ
స్థానాయకవినుతచరిత మాదయపెద్దా. 1

వ. అవధరింపుము మృదుమధురవచనరచనాపరితోషితముని
జాతుం డగుసూతుండు హరికథాశ్రవణాహ్లాదు లగుశౌన
కాదులకు నిట్లనియె నట్లు చతుర్థవజననాథుం డభ్యంత
రంబునకుం జని. 2

క. ఒడలఁగల తొడవులన్నియు
నెడలిచి కామినులచేతికిచ్చి ప్రియంబే
ర్పడఁ బందిరిలోపలఁ దగ
నిడినకనకపీఠి నున్నయెడ ముద మొదవన్. 3

మ. కొనగోరుల్ దలసోఁకఁ జన్నులమెఱుంగుల్ దిక్కులం
బర్వ నల్లన లేఁగౌను వడంకఁ గంకణము లుల్లాసంబుగా
మ్రోయ నక్కునఁ బేరుల్ [1]గుదులై పెనంగొన బెణంకుం

1 విరులై.

జూపులొడ్డింపఁగా, జననాథాగ్రణి కంటె నొక్కతె తలన్
సంపెంగతైలంబునన్. 4

చ. ఒక చపలాక్షి యొయ్యన నృపోత్తము నౌదలపైఁ దనర్చు
నా, చికురభరంబు పాపిటలు చేసి మనోహరచందనంపుటం
టకలియిడెం గరంబులు తడంబడ రాచుచు రత్నకంకణ
ప్రకరముఁ గుండలంబులును రాపడి మ్రోయఁగఁ దూఁగి
యాడఁగన్. 5

ఉ. కొందఱు భామినీమణులు గొజ్జఁగినీరు సువర్ణకుంభ రా
జిం దగ ముంచి చేరి యభిషేకము చేసిరి మోము లప్పు
డం,దందఁ జెమర్పఁ జన్ను లొరయం గరమూలరుచుల్
దిశావళిం, జిందఁగ వింత సంభ్రమము చేఁ బదనూపురకోటి
మ్రోయఁగన్. 6

ఉ వెలొక ప్రౌఢ చేరి పృథివీరమణాగ్రణికిన్ శిరంబు నీ
రారిచి మేనిపైని గనుకట్టు తడి న్వెసనొత్తి పచ్చక
ర్పూరముఁ జందనంబు నగరు న్సమకూర్చిన ధూప మిచ్చి
యొ,య్యారపు బాగునన్ సురఁటి యల్లనఁ ద్రిప్పె మనో
హారంబుగన్. 7

తే. చెలువయొక్కతె వెలిపట్టు చేలఁ గట్టెఁ
గాంతయొక్కతె మేఖలఁ గటినమర్చె
నిందుముఖి యోర్తి యుత్తర జందియంబు
లంసపీఠికఁ జేర్చె జనాధిపతికి. 8

శా. బంగారంచులపట్టుపచ్చడము శుంభల్లీలమై నొక్కసా
రంగీలోచన గప్పె నొక్కతె కచవ్రాతమ్ము సారింపుచున్

1 దగన్.

జెంగల్వల్ సవరించి కొప్పిడియె రాజీవాక్షి యొక్క_ర్తప్రే
మం గస్తూరిని బొట్టుఁబెట్టె నభిరామం బైనఫాలంబునన్.

ఉ. శ్రీ విలసిల్లి సంతత సువృత్తమునం గడువన్నె కెక్కి నా
నావిధసద్గుణాళివలనం బొగడొందుచు నాయకప్రమో
దావహమై లతాంగిగతి నక్కునఁ జేర్పఁగ నందమైన హా
రావళి యొక్క_ కోమలి నృపాగ్రణికంఠముఁజేర్చె వేడుకన్.

క. శ్రుతిభూషణయోగ్యం డీ
పతియని తలపోసి యొక్క_భామామణి వి
శ్రుతరత్నకీలితములగు
శ్రుతిభూషణయుగళి మిడియె శోభనలీలన్. 11

చ. హరితరుపంచకంబు నిఖిలార్థుల కర్థము లిచ్చునప్పుడుక్
గరఁగక వ్రేళ్లు క్రిందుపడెఁగా యని డెందమునందు రోసి
యీ, నరపతి వ్రేళ్లుదారత ధనం బిడునప్పుడు క్రిందుగా
మికి, [1]స్విరుదు ఘటించె నాఁగఁ దరుణీమణి యొక్క_తే
గూర్చె నూర్మికల్. 12

ఉ. వేలొక పద్మనేత్ర నునువింత మెఱుంగులనొప్పు మేలికై
వారముతీరు గన్గొని ధ్రువంబుగ నిందుల తారతమ్య మీ
డేరఁగఁ బల్కు_మంచుఁ బ్రకటించినకైవడి నిల్పె మోహ
నా, కారపు టద్దముం దెలిమొగంబును మానవనాథుమ్ముం
దటన్. 13

ఉ. రాజశిరోవతంసునకు రమ్యగుణంబులఁ బొల్చి స్నేహసం
యోజనదాల్చి చంచలతనొంది మెఱుంగుల నుల్లసిల్లి వి

1 న్దరుణి యొకర్తు మెచ్చి బిరుదంబుగ నుం... వలల్ ఘటించెగాన్.

భ్రాజిత నైజదృక్తతిని బాటియనం గనుపట్టునట్టి నీ
రాజన మిచ్చి రింతులు గరంబులఁ బళ్లెర మెత్తి త్రిప్పుచున్.

వ. ఇవ్విధంబున నలంకృతుండై నిజదేవతానమస్కారంబు గావించి షడ్రసోపేతరుచిరాన్నంబులు భుజియించి హస్త ప్రక్షాళనం బొనరించి కర్పూరతాంబూలం బవధరించి యశ్వారోహణకుతూహలుండై యంతఃపురంబు వెడలి. 15

సీ. ఆత్మఫాలాగ్రబద్ధాంజలులై చేరి
సామంతలోకంబు సాఁగి[1]కొలువ
నవ్యఘంటాకేతనశ్రేణు లొరయంగ
భద్రదంతావళపంక్తు లమరఁ
గల్యాణపల్యాణకలితంబులైనట్టి
ఘనజవనాశ్వసంఘములు మెఱయ
బహువిధశస్త్రాస్త్రపాణులై యిరుమేలఁ
[2]బాటెల్లి వడి వీరభటులు చెలఁగ

తే. శంఖభేరీమృదంగనిస్సాణపటహ
కాహళీవేణుముఖవాద్యఘనరవంబు
చక్రవాళాద్రిగహ్వరస్థానసుప్త
మృగకులాధిశజాలంబు మేలుకొలుప. 16

ఉ. ఒద్దికతోడ మంత్రులు నయోచితభాషలు పల్కఁ గర్ణ ముల్, బ్రద్దలువాఱు వాయిని బళా యని వందిజనంబు మాగధుల్, తద్దయుఁజేరి యాత్మబిరుదప్రకరంబుల సన్నుతింపఁగా, ముద్దియ లింపుగా భువనమోహనవైఖరిఁ గూడి పాడఁగన్. 17

---

1 నిలువ. 2 బటువడియిడివి.

ఆ. సంతసమునొంది మేదినీకాంతుఁ డపుడు
గన్నుసన్నల నిజమంత్రిగణముఁ బిలువ
నదియ సుముహూర్తమంచు నాహయముఁ దెచ్చి
నిండువేడుకతో మ్రోల నిల్పుటయును. 18

సీ. వలుద ముత్యాలకోవల నేర్చి కట్టిన
మంచిబంగరుకనుమలువుతోడఁ
బచ్చలుగూర్చిన పయిఁడిపుట్టముమీఁది
కెంబట్టు జగి తలాటంబుతోడఁ
బద్మరాగోపలబంధబంధురమైన
నవ్యకాంచన ఖలీనంబుతోడఁ
బనిరువాణంబున భాసిల్లు మేలివ
జ్రంబుల పసిఁడి పల్లంబుతోడ

తే. నిరుగెలంకులఁగట్టిన యొరలనున్న
ఖడ్గములతోడ మెఱుఁగు సంగడులతోడ
బిరుదు నూపురములతోడ మెఱయుహయము
పార్థివోత్తమునకు నేత్రపర్వమయ్యె. 19

క. ఆ సామ్రాణికిఁ జూపుల
దోసముపాయంగ నగరుధూపంబు మహో
ల్లాసంబుగ నిడి పూజలు
చేసి జయధ్వనులు నిగుడ శ్రీకరలీలన్. 20

ఉ. ఆతఱిఁ జేరవచ్చి వినయమ్మున నమ్మనుజేశ్వరుండు సం
ప్రీతిఁ బ్రదక్షిణంబు లొనరించి నమస్కృతిఁ జేసి పండిత
వ్రాతము దీవనల్ వినుచు వామపదాబ్జము మున్నుగాఁగ

విఖ్యాతిగ నెక్కె దైవతహయంబు సురేశ్వరుఁ డెక్కు
వైఖరిన్. 21

వ. ఇత్తెఱంగున నత్తురంగారోహణంబుఁ జేసి సంతోషభరి
తాంతఃకరణుండై చతురంగబలంబులుం గొలువ రాజ
మార్గంబునం జనునప్పుడు. 22

శా. ఆరాజేంద్రుని రూపరేఖయుఁ దురంగారోహణక్రీడయుఁ
ఘోరానేకపసంచయంబుల తెఱంగుఁ ఘోటకవ్రాతసం
చారప్రక్రియయుఁ బదాతులవిలాసంబు న్నిరీక్షింపఁగాఁ
బౌరుల్ నిల్చిరి భర్మహర్మ్యశిఖరవ్రాతప్రదేశంబులన్ 23

వ. అప్పుడు. 24

ఉ. మించిన నీలహర్మ్యతతి మేఘము సొంపువహింప నందు వ
ర్తించు సతుల్ తటిల్లతలతీరు భజింప మృదంగమండలో
దంచితరావముల్ స్తనితధర్మముఁ దాల్పఁగ మాన
వేశ్వరుస్సుంచెఁ బ్రసూనవృష్టి జనముల్ గొనియాడ ననేక
భంగులన్. 25

వ. అయ్యవసరంబునఁ గొందఱు ప్రౌఢకాంతలు చతుర్ధనమహీ
కాంతునిం జూచి తమలో నిట్లనిరి. 26

మ. తరుణీ, వీనికి సార్వభౌమత యథార్థం బయ్యెఁ గాకుండిన
న్వరదానంబు మహాప్రవాహములు దిగ్వ్యాప్తంబులై నే
యటే, హారు తేకైవడిఁ గొల్చివచ్చు విను కొమ్మా రాజ
కంఠీరవ, స్ఫురణఁ బొల్చుఁగదే పరాక్రమకళాస్ఫూర్తి
న్వివేకించినన్. 27

మ. చెలియా, మిక్కిలి చిత్రమయ్యెడి నిరీక్షింపం గళావైభ
వోజ్జ్వలుఁడై వేగినవేళ రాజు విహరింపం బూనెఁ దత్సం

గతిన్, జలనం బందక పుండరీకము వికాసస్ఫూర్తిఁ జెన్నొం దెఁ గాంతులఁ బెంపెక్కె సమస్తతారకలు సంతోషంబునం బొందెడిన్. 28

క. అని పౌరులు గొనియాడుచుఁ
దనుఁ జూడఁగ ధరణి విభుఁడు తద్ఘోటక వ
ల్గనకేళి నధికవేగం
బునఁ బుటభేదనము వెడలిపోయె నరేంద్రా. 29

వ. ఇవ్విధంబున నద్ధరణీపురుహూతుండు సకలసేనాసమేతుండై పురంబు వెలువడి యొక్కవాహ్యాళిప్రదేశంబున కరిగి సమస్తసైన్యంబులును దిదృక్షాధీనంబులై యంతనంత నిలువ నచ్చుట. 30

ఉ అప్పుడు సాహిణీలు గదియం జని రెండుకెలంకులం బ్రియం బొప్పఁ జెలంగ మాగధమ్మృదూక్తినినాదమె కాని సేనలోఁ జప్పుడు మాన్పఁగన్ జబుకుసాదులు గుబ్బముఁ [1]గుస్తరింపఁ గా,నప్పృథివీశ్వరుండు దనహస్తములం గళలంది వేడుకన్.

చ. కొదమమహాతురంగమముఁ గోరిక లీరిక లెత్త నెంతయున్ బెదరఁగనీక యల్ల నడపించెను వీథులఁ జూపఁబూని త త్పదములయందియల్ చెవులపండువుగా మొరయంగ దేహముల్, గదలనియట్లతోఁచ మెడఁగట్టిన జంగు గణంగి మ్రోయఁగన్. 32

చ. పొడవుగఁ దాఁగ నెక్కి మదివూనికమోదము నామతింప లే వడియన రానితీవ్రమున వాటముగాని తెఱంగు దోఁపఁగా

1 మస్తరింపఁగా.

నడుగులజాడ యేర్పడఁగ నానరనాథుఁడు నేర్పు పెంపునన్
బోడ మెడుజుంటితేనియలఁబోలెడు పల్కుల బుజ్జగింపుచున్.

ఉ. రాగల సన్నఁజేసి సుకరంబుగ వామకరంబులోని య
వ్వాగె యొకింత చేర్చి కళవైచుచు ధేయను నంతలోన ను
ద్వేగ మెలర్పఁ జూపులకు వెక్కసమై కనుపట్టి దివ్యశో
భాగుణశాలి యైనహరి పాఱెఁ జెలంగి దువాళి వీథులన్.

వ. మఱియును. 35

సీ. వాగెలు గుదియించి రాగసన్నలుసేయ
హరిణప్లుటంబుల నవఘళించు
నోర చందంబుగా నొక్కింతచూపిన
మండలీకరణక్రమంబు నిల్పుఁ
గేలుసారించి జంకించి యల్లల్లన
పట్టినఁ గుఱుచలఁబాఱితిరుగు
సమముగా నిల్పి హస్తములసల్లించిన
నలసతలేక నూఱాఱుదాఁటు

తే. మూఁడుపదములు ధరణిపై మోపియాడు
రెండువంకల జమిలిపేరెములువాఱు
సకలసైనికులెల్ల నాశ్చర్య మనుచు
వర్ణనముసేయ మించె నవ్వారువంబు. 36

క. జననాథుఁడు దనగుణములుఁ
గనియుర్ విని యొఱుఁగలేనికతనఁ బదాబ్జం
బునఁ దాటించినఁ దురగం
బనిమిషమార్గమున కెగసె నాతనిఁ గొనుచున్. 37

వ. ఇత్తెఱంగున నయ్యుత్తమాశ్వంబు కారణజన్మంబు గావునఁ బార్ష్ణిఘాతావమానంబు సైరింపక యమ్మహీకాంతునిం గొనుచు గగనంబునకు నుద్గమించె నిక్కడ మంత్రిపురోహితసేనాపతిప్రముఖాఖిలజనంబులు చింతాక్రాంతస్వాంతులై చేయునది లేక పునఃపునరవలోకితగగనభాగు లగుచు మగుడి పురంబునకు వచ్చి వేదనాదోదూయమానం బగు తత్పుత్త్రకళత్త్రవర్గంబు నూఱడించి దివసంబులు గడుపుచుండి రంత నక్కడఁ జతుర్థనుండు మందాకినీతీరంబుఁ జేరుసమయంబున. 38

ఉ. నారదుఁ డేగుదెంచి నరనాథున కిట్లను నోమహీశ యీ
వారువ మిట్లు నిన్నుఁ గొనివచ్చుట యొండువిధంబుగాదు
బృందారకులెన్న దివ్యభువనంబుల నన్నిటిఁ జూపి తావకా
గారముఁ జేర్చు నిందు కొక కారణమున్న దినిక్క మింతయున్.

క. అని యనిమిషముని చనుటయుఁ
దనమనమున నున్న భయము దలఁగించి చతు
ర్థనజనపతి మందాకినిఁ
గనుఁగొని కొనియాడఁ దొడఁగె గంభీరోక్తిన్. 40

సీ. ధన్యుఁడై భువనైకమాన్యుఁడై కనుపట్టు
శాంతనవున కిది జన్మభూమి
మునిశాపసంతాపమునఁ గ్రాఁగిపోయిన
సగరుల కిది మోక్షసాధనంబు
బ్రహ్మహత్యాదిపాపప్రపంచమునకు
నెన్నిచూడఁగ నిది యెదురుచుక్క
కృత్తికాషడ్గర్భగేహనిర్గతుఁడైన
కొమరుసామికి నిది గూర్మిదాది

తే. యనఁగఁ బెంపొందు నీనదికబ్జగర్భు
కరకమండలువఁట [1]జనుఃకారణంబు
హరిపదంబఁట తెంకి శంకరునిమౌళి
కేలిగృహమఁట మహిమ యింకేల పొగడ. 41

చ. తెలుపగు నీటిపైఁ బసిమిదేఱెడు నల్లదె హేమనీరజం
బుల నడరొందఁ గప్పుకొను పుప్పొడి యొప్పిదమో సురాం
గనా, వలి విహరింపఁగాఁ దలఁచి వచ్చి ముదంబున నీఁదు
లాడఁ జన్నులఁగల కుంకుముల్ గరఁగి నూతనరాగము
మీఁదఁ జూపెనో. 42

ఉ. ఫేనసమూహముల్ రుచులఁ బెంపగు గొజ్జఁగిపువ్వుగుంపులై
కానఁబడంగఁ, దుంపరలు గమ్మని మల్లియలై తనర్పఁ, బెం
పూనిన సుళ్లు మొల్లవిరులై విలసిల్లఁగ, నింపుపుట్టియో
పూనె హరుండు [2]వేసవిని పొందఁ గడుందగు నిమ్మహానదిన్.

వ. అని మఱియుం దదీయ విశేషంబులు గొనియాడి సంతోష
భరితాంతఃకరణుండై మనంబున నమస్కరించె నంత. 44

చ. అనిశము దానవారి కిరవై యమృతాకృతిఁ బొల్చి యభ్ర
ముఙ్, దనకు వశంబుగా మెలఁగఁ దా హరిలక్ష్మికి మూల
కారణం, బనఁదగి దుగ్ధవారిధి క్రియం గనుపట్టు సురేభ
మంబు సే,చనమున కేగుదేర నృపచంద్రుఁడు గన్గొనెఁ దత్త
టంబునన్. 45

క. తెలిచెలువము వడిబెడఁగుఙ్
లలితావర్తములఁగల విలాసము ఫేనం

---

1 జన్మకారణంబు. 2 లేనగవుపొంద.

బుల యొప్పుఁగలిగి సురనది
పొలుపునఁ జను దివిజతురగముం గనుఁగొనియెన్. 46

వ. ఇట్లు కనుంగొని యాశ్చర్యహృదయుండై చనిచని ముందట.

సీ. బహువిధమాణిక్యపటలకాంతిచ్ఛటా
రాజితకృతకధరాధరములఁ
గాంచననీరేజకహ్లారవాసిత
విమలాంబుదీర్ఘికాసముదయముల
సురతక్రియాసముత్సుకవిలాసివ్రాత
సంచారయోగ్యకుంజస్థలముల
మార్గణయాచనాదౌర్గత్యమోచనా
కల్పవిభ్రాజితకల్పకముల

తే. దేవతాసార్వభౌమకీర్తిప్రతాప
భవ్యబిరుదాంకమాలికాపఠనలీలఁ
గిన్నరీద్వంద్వశారికాకీరపికము
లను నిరీక్షించి పొంగె నా జనవిభుండు 48

వ. మఱియు. 49

క. అటఁ జనిచని కనుఁగొనియెం
బటుతురగనిరూప్యమాణపథమున నతఁడు
త్కటవినుతదైత్యమానస
పుటభేదనమైన దివిజపుటభేదనమున్. 50

వ. కనుఁగొని తదుపరిభాగంబునం జనిచని. 51

చ. కరకరితోడి రిత్త యలుకల్పచరించి మనోజకేళికిం
బురిగొననీక [1]కోపమునఁ బోనడవం గడునల్గి వేలుపుం

1 కాఁకమెయిఁ బోరడవం.

దెఱవలతోడఁ బాసి తమదివ్యగృహంబుల కేఁగి శయ్యలం
బొరలెడు దేవతావిటుల పోఁడిమిఁ జూచి హసించె
నెంతయున్. 52

ఉ. శూరులు కొంద ఱుద్ధవిడిఁ జొచ్చి నిలింపవధూగృహం
బులం, జేరిన సోమయాజులను జిందఱవందఱగా నదల్చి
నం, దొరవుఁ గయ్యమైనయెడ దూఱి రసజ్ఞులు కొంద
ఱచ్చటన్, ధీరత నిల్చి యాంతగవుదీర్పఁగఁ జూచె విభుండు
నవ్వుచున్. 53

ఉ. ఒక్కవిటోత్తముండు [1]దనుఁ బొందఁగఁ జూచిన కాంతఁ
జూచి వే,ఱొక్కఁడు గన్నులార్చుటకు నోర్వక కోపము
మీఱి వానితో, నెక్కటిపోరికై తివిరి యింతులు మూఁ
కలుగట్టి చూడఁగా, నిక్కవసాము సేయ నతనిం గని
నవ్వె నరేంద్రుఁ [2]డెగ్గుచేన్. 54

చ. వరుఁ డొకకొంతకాలము ప్రవాసముగాఁ జనివచ్చినంత స
త్వరమతి నాపరానిప్రమదంబున డగ్గఱి కౌఁగిలించి మో
విరుచుల నానె నొక్కయరవిందదళాయతనేత్ర యంత ని
ద్దఱును విచేష్టలై వసుధాతలనాథుఁడు చూచి మెచ్చఁగన్

సీ. కలలోపలను వియోగము లేక విభులతో
సౌధడోలాకేళి సలుపువారుఁ
గినిసిపోయిననాథులను బుజ్జగింపఁగాఁ
దరుణులతోఁ గూడి తనరువారు
సంతతనిధువనశ్రాంతలై పతులపే
రురముపాన్పులపైనిఁ బొరలువారుఁ

---

1 ననుపొందగ. 2 దేగుచోన్.

జందన ప్రసవభూషణముల కాంతులు
శృంగార మొనరింపఁ జెలఁగువారుఁ
తే. బ్రియులయధరామృతంబెల్లఁ బీల్చి సొక్కి
ప్రేమతోడుత నరగన్ను పెట్టువారు
నగుచు విహరించు నచ్చరచిగురుఁబోండ్ల
చేతఁ గన్పట్టువాడ వీక్షించె నతఁడు 56

వ. ఇవ్విధంబున వివిధవిలాసంబులుగల దేవతావిలాసినీవాటికం జూచి యల్లన చనిచని సహస్రమణికుంభ ప్రభాకిమ్మీరిత వ్యోమతలంబును, కేతనోపకేతనసమూహావిరాజితంబును, మరకతమణిమయతోరణాలంకృతంబును, బద్ధరాగ గేహాళి సంయుతంబును, నీలమణిబద్ధకుడ్య ప్రదేశంబును, సహస్ర విద్రుమస్తంభసంలక్షితంబును, దివ్య వైడూర్యమణికల్పిత సోపానవిశేషంబును, బుష్యరాగ వేదికోపలక్షితంబును, మనోజ్ఞకాంతివిరాజమానగోమేధికకృతప్రాంగణస్థలంబును, వజ్రనిర్మితరంగవల్లీసముదాయాభిరామంబును, నక్షత్ర విడంబముక్తాఫలవితానమనోహరంబును నై మెఱయు పురందరసభామందిరంబుఁ గని. 57

ఉ. ఆమహనీయహర్మ్యమున నత్యధిక ప్రభఁ బొల్చునట్టి చిం
తామణి పీఠికాతలమున న్మణిభూషణపుష్పమాలికా
స్తోమమనోజ్ఞవస్త్రపరిశోభితుఁ డై సురసార్వభౌముఁ డు
ద్దామరణస్థలీవిజయదంబగు వజ్రము కేల మీఱఁగన్. 58

సీ. మేనులుగై కొన్న మెఱుఁగుఁ దీఁగెలనంగ
నప్సరోభామిను లలమి కొలువ
గాత్రముల్ పూనిన గానవిద్య లనంగ
గంధర్వకాంతలు గదిసి పాడ

నంగంబుదాల్చిన శృంగారరసమన
నూర్వశినటనల నుబుసుపుచ్చు
దేహంబు లెత్తిన తేటవెన్నెలలనఁ
గిన్నరాంగన లూడిగెములు సేయ
తే. నిర్జరీవీజ్యమానమాణిక్యకలిత
చామరోద్భవపవమానచలితలలిత
కుటిలకుంతలవికసితనిటలుఁ డగుచు
నిండుగొలువుండఁ గనుఁగొనె నృపవరుండు. 59

వ. కనుంగొని మనంబున ఘనంబగుసంతోషంబునం జెంది తత్ప్రాంతంబుననున్న సిద్ధవిద్యాధరగరుడగంధర్వాదిదివ్య గణంబుల నాలోకింపుచుఁ దురంగగమన నీయమానుండై చనిచని. 60

ఉ. భీష్మపరాక్రమస్ఫురణఁ బేర్చిన వీరులయుజ్జ్వలప్రతా
పోష్మవిజృంభణంబున మహోగ్రవిభావసుపాలనంబునం
గ్రీష్మము దాసయయ్యెఁ బ్రజఁ గేవలశైత్యము నందఁ
జేయు నర్చిష్మతిపేర నొప్పెడుపురి న్వెఱఁగొందుచుఁ
జూచె దవ్వులన్. 61

శా. ప్రాకారంబులు రమ్యహర్మ్యమణి కుంభస్తోమముల్ గోపురా
నీకంబుల్ ధనధాన్యరాసులును మాణిక్యావళీకల్పితా
నేకక్షోణిధరంబులుం సరసులుల్ లీలావనవ్రాతముల్
శ్రీకింబట్టగు పౌరసంచయము నర్థిం గాంచి యాముందటన్.

సీ. సంతుష్టమానసస్వాహాస్వధాకాంత
లుభయపార్శ్వంబుల నోలగింప
శృంగచతుష్టయాంచితమస్తకద్వయం
బున రత్నకోటీరములు వెలుంగ

సమిదాజ్యచరుహవిశ్చర్వణోజ్జ్వల ముఖం
బులయందు సప్తజిహ్వలు చలింప
మూఁడునాలుగుహస్తముల స్రుక్స్రువాదిసా
ధనసముదాయంబు తనరుచుండఁ
తే. జబుకుసాదులు మ్రోలకైజా యొనర్చి
సూటివడవాఁగె బట్టుపొట్టేటితేజిఁ
గూర్మిఁ జూచుచు విబుధులు గొలువనున్న
యనలు నీక్షించి యావిభుం డనియె నిట్లు. 63

సీ. ఈపుణ్యనిధి పార్వతీశ్వరునకుఁ బ్రతా
పసమృద్ధి గావించుఫాలనేత్ర
మీ సర్వభక్షకుం డేచిన వాహినీ
పతిపాం గణంగించు బాడబాగ్ని
యీమహాతేజస్వి భీమవిక్రమశాలి
యగుకుమారునిఁ గన్నయట్టిప్రోడ
యీభవ్యమూర్తి దేవేంద్రముఖ్యులకు భా
మపదార్థరుచిగూర్చు మంజులాస్య
తే. మీజగద్రక్షకుఁడు రేల నినుని తేజ
మెల్లఁ గైకొని వెలుఁగొందు బల్లిదుండు
గాన నిట్టి బృహద్భానుఁ గానఁగల్లు
వాఁడెపో పుణ్యుఁ డనుచు భావమున మ్రొక్కె. 64

వ. ఇట్లు కృతనమస్కారుండై హయగమనవేగంబున నర్చిష్మతీ
నగరంబు గడచి యరిగి యరిగి. 65

ఉ. దారుణపాశతోమరగదాపరిఘాదులఁ బూని లోక సం
హారసమర్థులై కడుభయంకరులై కనుపట్టి కింకరుల్
సారము మీఱఁ గావఁదగుసంయమనీనగరంబుఁ గాంచి య

బ్భ్రమణేంద్రుఁ డద్భుతముఁ బొందుచు భావములోన
నుబ్బుచున్. 66

సీ. భూరిభుజాదండభూషణంబుగనొప్పు
దారుణతరగదాదండ మమర
నతిభయానకమూ_ర్తి యగుమృత్యుదేవత
గరములు మోడ్చి ముంగల వసింపఁ
[1]జండకోదండభీషణపాణియై వైరి
దుర్వారవీరజిత్తుఁడు భజింప
నఖిలప్రపంచభయంకరకింకర
శ్రేణులు గ్రందుగాఁ జేరి నిలువఁ
తే. బ్రాణిసంఘాతముల పుణ్యపాతకాయు
రర్థములజాడ వ్రాసి యాయవ్యయముగఁ
జిత్రగుప్తుండు వినిపింపఁ జిత్రలీలఁ
గొలువుగూర్చున్న జముని గన్గొనియొనంత. 67

వ. కని తద్విశేషంబు లిట్లని తలంచె. 68

సీ. పాపపుణ్యములందుఁ బక్షపాతము లేక
వ_ర్తించుటను సమవ_ర్తి యయ్యె
వరుసఁదప్పక ప్రజాపరిపాలనము సేయ
ధర్మరాజఖ్యాతి దాల్చి మించెఁ
బ్రళయకాలమునాఁడు ప్రాణిసంఘాతంబు
నణఁగించుకతనఁ గృతాంతుఁ డయ్యె
సమదారివీరుల సంగరాంగణములఁ
బ్రహరించుటను దండపాణి యయ్యె

---

1 జండకోదండభీషణ ఖడ్గపాణియై దుర్వారలీలఁ జిత్రుఁడు భజింప.

తే. నిమ్నహోత్రునిగరిమంబు నెన్నవశమె
నాలుగైదాఱుమోముల నలినగర్భ
హరకుమారులకైనఁ దథ్యముగ ననుచుఁ
దలఁచి లోపల నమ్మహీధవుఁడు మ్రొక్కె. 69

వ. అయ్యవసరంబున నత్తురంగంబు గగనంబునఁ దన్నుం గొని
చన నరిగి నైరృతీపరిపాలితం బగు పుణ్యావతీపురంబుఁ
గాంచి. 70

తే. కర్బురావాసయోగ్యతకలిమిఁ జేసి
కర్బురావాసమహిమంబుఁ గాంచి మించి
పుణ్యజనములు తనయందుఁ బొల్చుకతనఁ
బుణ్యవతి యనుపేర నీపురము దనరె. 71

వ. అని సంతసిల్లునెడ నా హయంబు రయంబున నభ్రపథంబునం
గొనిచనం జనిచని యసురవతీనగరంబు డగ్గఱి యందు. 72

తే త్రిపథగాసూర్యనందనాకృష్ణవేణి
కాదినదులును మిహికాచలాత్మనంద
నాప్రముఖనదులు నతిసౌందర్యమహిమఁ
దాల్చి యిరుమేర నిండి మోదమునఁ గొలువ. 73

క. ప్రియమొందు వరుణుఁ గని వి
స్మయమొందుచు నచటఁ బాయఁజాలకయుండన్
రయమున నేగె నరేంద్రుఁడు
హయరత్నాయత్తుఁ డగుచు నట ముందఱికిన్ 74

తే. అతిజవంబున నారీతి నరిగి యరిగి
మంజులోపవనవ్రాతమహితకుసుమ
జాతమకరందసంసిక్తశీతపవన
కలిత యగుగంధవతి వేడ్కఁ గాంచి యందు. 75

చ. అనిశముఁ బద్మినీసముదయంబు రతిం బసిగొంచు నొయ్య
నొ, య్యనఁ జనుచుం బయిక్ గువలయస్థితరేణువు చల్లు
కొంచుఁ ద, ద్వనములయందుఁ గ్రుమ్మరుచుఁ దార్కొని
తుమ్మెదపిండు వెంటరాఁ, గనఁబడియెక్ నృపాలునకు గంధ
వహుండును గంధనాగమై. 76

వ. అప్పుడు. 77

క. మానసవేగతురంగా
ధీనుండై సురలుఁపొగడ దివ్యపథమునక్
నానాద్భుతములఁ జూచుచు
నా నరనాయకుఁడు చనియె నలకాపురికిక్. 78

సీ. పల్లవసంయోగభవ్యసౌభాగ్యంబు
నొందిన కొమ్మలయొప్పిదంబుఁ
గమనీయపద్మరాగప్రభాతతులచేఁ
గడుఁ బొల్చు సరసులగౌరవంబు
భువనసంచారవిభూతిఁ బెంపొందిన
రాజహంసాళివిక్రమగుణంబు
ననుపమశాఖాచయాలంబనంబున
వఱలు సద్ద్విజకోటివైభవంబుఁ
తే. గలిగి సుమనోవితానవిఖ్యాతిఁ జెంది
మానితం బగునిప్పురిమహిమ యుపవ
నంబులగరిమ మొక్కచందముననున్న
దారయఁగఁ జిత్ర మనుచు నయ్యవనివిభుఁడు. 79

సీ. భూషణమాణిక్యములు నీరమైపాఱఁ
గిన్నరుల్ మోహనక్రీడఁబాడఁ

దాళసంఘప్రభేదంబుల గతులచే
యక్షకామినులు నాట్యంబులాడఁ
గ్రంత లంతంతఁ జక్కటిగాఁగ జడియుచు
వేత్రహస్తులు నిండువేడ్కనిలువ
నైజప్రతాపగుణంబు లొక్కుమ్మడి
వందిమాగధకవివరులు పొగడఁ

తే. జండకోదండశరఖడ్గభిండివాల
శూలకుంతగదాపరిఘాళిఁ బూని
వీరరసమెల్ల రూపులై మీఱినట్లు
యక్షకిన్నరవరులు నెయ్యమునఁ గొలువ. 80

సీ. ఆత్మప్రియావిరహానలజ్వాలచేఁ
గందుట నంగంబు కాంతి చెదర
వేఁడినిట్టూర్పులవెచ్చవాడినయట్టి
బింబాధరంబున బీట లెగయ
నంతరంగములోని చింతాభరంబున
విమలాననంబు వెల్వెలకఁబాఱ
ననవరతంబు నిద్రాహారములులేమి
బడలిక తొడవులు సడలి రాల

తే. నుబుసుపోకకుఁ దనయొద్దనున్నవారి
తోడఁ బ్రియురాలి మేలిసుద్దులు నుడువుచుఁ
గాంచనాంచితమణిపీఠికాతలమున
నుండి చేరువ నలకూబరుండు గొలువ. 81

తే. పెద్దకొలువున మాణిక్యపీఠియందు
నుచితవైభవ మేర్పడ నున్నయట్టి

కిన్నరేశ్వరుఁ బ్రేమ నీక్షించె నా న
రేశ్వరుఁడు దనమనమున నెసఁక మెసఁగ. 82

సీ. సత్పురివాళప్రభాసమితి యెల్లెడఁ బర్వ
యధికసంధ్యారాగ మట్లు చెలఁగ
నీలంపుమణులందు జాలువాఱినకాంతి
యొఱపుచీఁకటిగుంపు వెఱపు జూప
నభినవముక్తాఫలానీకములయొప్పు
తారకాదీప్తిచందంబు గెలువ
నిర్మలవజ్రమాణిక్యసౌభాగ్యంబు
పూర్ణిమాచంద్రికాస్ఫురణ నెఱపఁ
తే. బద్మరాగావళిప్రభాపటలమెల్ల
లేఁతయెండల తెఱఁగున భాతిఁ దనర
మీఱినక్తందివంబు లేమియును బుద్ధి
నెఱుఁగనీనట్టి [1]బాందురునిండ్లఁ జూచె. 83

తే. అంత నారాజు ఘోటకాయత్తుఁ డగుచు
నరిగి యభ్రంకషస్వచ్ఛహర్మ్యసాల
మహితనానామణిప్రభామహితచండ
భానుమండలియైన యైశానిఁ గనియె. 84

క. కని యచ్చటఁ బ్రమథులు మును
లును సిద్ధులు సాధ్యులు సురలుఁ రుద్రులుఁ గొ
ల్వాన నిల్వ నలరు నీశా
నునిఁ జూచి నమస్కరించి నుతియించె వెసన్. 85

1 రతనంపుటిండ్ల.

క. ఆసైంధవవశగతుఁడై
భాసురగతి నతఁడు చనియెఁ బ్రమథేశ నిజా
వాసమునకు నున్నతకై
లాసమునకు ధవళరుచి విలాసంబునకున్. 86

వ. చని. 87

క. భూకాంతుఁడు తత్తటమున
శ్రీకంఠశిరశ్శశాంక రేఖాకిరణ
వ్యాకులితస్థలనలినీ
లోకంబగు నుపవనంబు లోలతఁ గాంచెన్. 88

వ. ఇట్లు కాంచి. 89

తే. కోరి వెండియు నా వెండికొండ డాయ
నరిగి భక్తియు ముదము నచ్చెరువు నాత్మ
లోన సందడిగొనఁగ నెమ్మేను పొంగ
నాననము వంచి మ్రొక్కి యిట్లని నుతించె. 90

తే. శృంగములబాగుఁ బైచాయ చెలువుఁబాద
వైపులంబును జూడఁ బర్వతవరంబు
నందికేశ్వరుచందంబునం దనర్చె
భాసురంబుగ శంకరావాస మగుట. 91

చ. హరిచరణంబునం బొడమె నండ్రు విధాతృకమండలూదక
స్ఫురణ జనించె నండ్రు మనుజుల్ సురవాహిని నట్లు
గాదు నీ, వెరవునఁ జూచి తారపృథివీధరబంధురకందరం
బునం, దిరవుగఁ బుట్టినట్టి సెలయేఱని యిప్పుడు నిశ్చయిం
చితిన్. 92

చ. హరహర యిగ్గిరిస్థలము నందులమింటికనామలంతలుం
గరముల రుక్మిణీప్రభలు గల్గినపాదము లియ్యకున్ననా
డరుచులకోరనించక యొడంబడి వేడుకతోడ బ్రాలు ప్రో
వరు నెలవంకచుంచుల నవశ్యము గట్టక నవ్వ రెంతయున్.

వ. అని వినుతింపుచుం బురోభాగంబున నొక్క మహోత్సేధ
సౌధంబునందు. 94

చ. అనుపమ రాజశేఖరు లనంతవిభూతులు సద్విభూతి వ
ర్ధనులు హరిద్విశేషపరిధాను లుదారులు శంకరుల్ జగ
ద్వినుతపరాక్రమాఢ్యులు పవిత్రులునైన గణంబులెల్ల స
ద్వినయముతోడఁ గొల్వఁగ నవీనరుచుల్ దిలకించు పీఠికన్.

చ. కదలుప రానితేసు గిరికందరభాగపుటూరు, చుట్టగా
మెదలెడు వేరు సౌఖ్యములుమీఱి యొసంగెడు వేరు
మూలిపైఁ, బొదలెడు నేఱుఁగల్లు ఫణిభూషణుఁ డింపులు
మీఱ వేడుకన్, ద్రిదశులు కోరి కొల్వఁగ సతీయుతుఁడై
ఘనరాజసంబునన్. 96

సీ. మొలకకెంజడలలో మూఁడుత్రోవలయేఱు
బాలేందురేఖ జంపాల [1]లూఁగఁ
జెఱకువిల్కానికిఁ జుఱుకుచూపినకన్ను
తేట కుంకుమఁబొట్టు తెఱఁగు దాల్పఁ
గళలచేఁ బ్రొద్దులు గడపనేర్చిన లోచ
నంబులఁ గరుణారసంబు చిల్క
నెకిరింత బెదరించు మెకమువన్నియమించు
చెఱఁగుదుప్పటి కటిసీమ మెఱయ

---

1 లూఁకు.

తే. మొదలిచదువులుపదురులఁ బొదలునట్టి
మ్రోఁతగనుపట్టుబహుముఖంబులఁ దనర్చు
బిరుదమణి నూపురము సవ్యచరణ వారి
జమున వెలుఁగొంద సంతతోత్సాహలీల. 97

సీ. నెలవంకతీరునఁ బొలుపగుదంతంబు
నెమ్మోముమీఁద వెన్నెలలుగాయ
దానవారికి మూఁగి తలరనితేఁటులఁ
గర్ణచామరము లొక్కట హరింప
నడుమఁ దార్కొలిపిన నాగబంధపుముడి
పొంకంబుగల కుండబొజ్జగదలఁ
బసిఁడినిగ్గులుదేరు బాహుదండంబులఁ
బాశాంకుశంబులు బాగుఁజూప

తే. మౌళి శశిరేఖ దిలకింప మదమెలర్ప
నంబ చిఱునవ్వునవ్వ నెయ్యమున నెలుక
పిలుక వార్వంబు నంతంతఁ బేరెమెక్కి
యాడు లంబోదరుఁడు మోద[1]మామతింప. 98

శా. చాపజ్యాకిణకర్కశంబు లగుహస్తంబుల్ [2]మరుద్భూజశా
ఖా పాణింధమరీతిఁ జెన్ను మెఱయంగా మౌళి మాణి
క్యశో, భాపుంజంబు దినేంద్రమండలముఁ గప్పం జాప
బాణంబు లా, టోపం బొప్ప ధరించి యచ్చట గుహుం
డున్ బ్రేమతోఁ గొల్వఁగన్. 99

వ. ఇవ్విధంబున గరుడగంధర్వకిన్నరకింపురుషయక్ష రాక్షస
సిద్ధసాధ్యవిద్యాధరామరేంద్రాదిదిక్పాలకులు గొలువం

1 మావహింప. 2 నమేరుద్రుశాఖా.

పేరోలగంబున్న పన్నగాభరణుం డగుపరమేశ్వరుండు
మనంబున మెచ్చునట్లుగా మణికుండలహయగ్రీవులు కుంభీ
నసరాజకుమారులు నుదంచితస్వయంభూతస్వరామోదను
లగు పరివాదినులు ధరించి సమ్మేళనంబుఁ జేసి షడ్జగాంధార
మధ్యమనామంబులం బ్రసిద్ధంబు లగు గ్రామత్రయంబు
లును, స్థాయ్యారోహ్యవరోహి సంచారిభేదంబుల నొనరు
నలంకారవిధంబు లరువది మూఁడును, జనసమ్మోహనకారి
ణులగుమూర్ఛన లైదువేలున్నలువదియుఁ, దచ్చతుర్గుణితం
బులగు శుద్ధంబు లిఱువదివేలున్నూటఱువదియు ననేకంబు
లగుకూటతానంబులును ద్వావింశతి శ్రుతిభేదంబులుం
గల షడ్జాదిసప్తస్వరంబులం దనరుసప్తగ్రహవిశేషంబులం
జెన్నొందు షాడవౌడవ సంపూర్ణంబు లనంబరఁగు రాగం
బులు మున్నూటఱువదినాల్గుఁ దత్తన్మిత్రసంయుక్తంబుగా
నప్పరమేశ్వరు ప్రబంధంబులు పాడఁ జిత్రసేనమణిపూరు
లను గంధర్వనాయకులు తాళంబులు ధరించి త్రుటిక్షణ
లవకాష్ఠానిమేషకళాచతుర్భాగానుద్రుత ద్రుతలఘు
గురుప్లుతంబు లనుకాలభేదంబులను ధ్రువ చిత్రవార్తిక
దక్షిణచిత్రతరంగంబు లగుమార్గచతుష్టయంబులు నావాప
నిష్క్రామ విక్షేపప్రవేశకనిశ్శబ్దాదిక్రియాభేదంబులునగు
ద్రుత లఘుగురు ప్లుతకృతంబులగు పంచాంగంబులు నతీతా
నాగతసమంబు లగుగ్రహంబులను జతురశ్రత్ర్యశ్ర మిశ్ర
ఖండసంకీర్ణజాతులును ద్రుతమధ్యవిలంబితంబు లగులయ
లును గోపుచ్ఛ స్రోతోవహాపిపీలికాయవాదిభేదంబు లగు
యతులును దత్తత్ప్రస్తారంబులు ప్రాణదశకంబునందనరు
చంచత్పుట చాచపుట షట్పితాపుత్రక సంపద్వేష్టా

కోద్ఘట్టాదితాళదర్పంబులు మొదలగునూటొక్కతాళం
బులనొత్త భృంగీశ్వరుండు పతాకాత్రిపతాకార్ధచంద్ర
కటకాముఖ్యాద్యసంయుత హస్తంబు లిఱువదినాల్గును
స్వస్తిక గజదంతాది సంయుతహస్తంబులు పదుమూఁ
డునుస్థాయిసంచారివ్యభిచారిభేదంబులందనరు దృష్టులు
ముపద్విత్రిమిదియుం గుంచితావనతకంపిత సమంబులనం
బొల్చు శిరోభేదంబులను వృశ్చిక¹ఛిద్రమయూరమండలాది
కరణంబులుం జక్రాదిభ్రమణవిశేషంబులుగలతాండవంబు
బహువిధగతులంజూపిరంత. 100

శా. శుభ్రాంశూజ్జ్వలమౌళి మెచ్చి శిరమస్తోకంబుగా నూఁపె
జూ, టాభ్రద్వీపవతీప్రవాహచలనవ్యాధూతహేమాంబు
జా, దభ్రామోదభరప్రమత్తమధుపద్వంద్వాతిఝంకార
²రిం,ఖాభ్రాజచ్చటులోర్విరావములు దిగ్వ్యాప్తంబులై
నిండఁగన్. 101

వ. అయ్యవసరంబున. 102

శా. ఆవిశ్వేశ్వరుఁ జూచి యవ్విభుఁడు జాతానందుఁడై
“శ్రీమహా. దేవాయ త్రిపురాంతకాయ గిరిజాధీశాయ
కుంభీనస, గ్రైవేయాయ నమో నమోస్తు విమలాకారాయ,
తే మేచక, గ్రీవాయ ప్రమథాధిపాయ” యని మ్రొక్కెన్
నిర్వికారాత్ముఁడై. 103

మ. అనఘా, వెండియు నూర్ధ్వమార్గమున నశ్వాధీనుఁడై రాజు
దాఁ, జనియెన్ భూమికి లక్షయోజనముపై చాయ న్విలో
కింప భావనసేయంగ నశక్యమై తనరు దివ్యజ్యోతిరాకార

---

1 ఛత్ర. 2 శం, కాభ్రాచ్ఛచ్చటులోర్విరావములు.

మై, ఘనమై మించిన భానుమండలము వేడ్కం జూచి
సాశ్చర్యుఁడై. 104

ఉ. సారథి కుంటియట్టె రథచక్ర మొకండటె పాముపిండు దు
ర్వారపు రజ్జుసంఘమఁటె వాహము లెన్నఁగ బేసియట్టె
సం, చారతలంబు రిత్తయఁటె సర్వము పొందుగఁగూర్చి
యెప్పుడుం, మేరువుచుట్టివారునఁటె మిత్రచరిత్రము చిత్ర
[1]మెంతయున్. 105

సీ. జలజాలయానాథు చక్కని కుడికన్ను
జగములమించు తేజముల చెన్ను
ద్విజసమూహములు సేవించు మ్రొక్కుల దిన్న
చదువులఁ గొనియాడు మొదలిపన్న
మనఘులబ్జజలోకమున కేగు పెంద్రోవ
సానదీటిన రశ్మిచయముచేవ
గాఢాంధకారసంఘమునకు వెఱఁగొంగ
ధరణీజలంబులఁ దార్చుదొంగ
తే. తెలివిమీఱంగ మింటను దిరుగుదంట
కలువలకుఁగుందు జక్కవ కవలపొందు
మూఁడుమూర్తులు కలరూపు వేఁడిప్రాపు
నగునితనిఁ గంటి భవముల నడఁపఁగంటి. 106

వ. అనునవసరంబున. 107

చ. అనుపమ వేగశాలి యగునశ్వము దన్గొనియేఁగ రాజు స
య్యనఁ జనియొం దినేశనిలయంబునకంటెను మీఁద లక్ష
యోజనముల మేర నెంతయు విశాలతఁ బొల్పగు చంద్ర

---

1 మాత్రయున్.

మండలం, బునికటసీమకున్ దివిజపుంగవు లద్భుతమంది
చూడఁగన్. 108

క. చని యాజననాథుఁడు దన
మనమున సంతసము సంభ్రమంబు న్వెఱఁగున్
బెనఁగొనఁగ వనజవైరిం
గని యీగతిఁ బొగడె నాగకన్యాతనయా. 109

సీ. సురవరు లమృతంబు వరుసఁ గ్రోలెడుకోర
కాముకశ్రేణికి ఖడ్గధార
శివునియౌఁదలమీఁది చిన్ని క్రొవ్విరిమొగ్గ
మిసిమిమించిన సుధారసముబుగ్గ
కలుములనిచ్చు చక్కనికాంత సైదోడు
తోయజబాంధవుతోడిజోడు
నిఖిలలోకంబుల నిక్కుచీఁకటిమిత్తి
విలసిల్లు షోడశకళలగుత్తి
తే. నిండుచెలువంపుఁబ్రోవు వెన్నెలలతావు
కలువలకు విందు తామరగములకుందు
దీధితులసీమ రోహిణీదేవిప్రేమ
లోకహితకారి యీచక్రవాకవైరి. 110

సీ అనుచు నబ్జారాతిఁ గొనియాడు యాచతు
ర్థనుఁడు హయంబు తన్గొని చనంగఁ
దారకా కవిసౌమ్యధరణిజగురుసౌరి
సప్తర్షిమండలస్థలులు గడచి
ధ్రువుని నాలోకించి మ్రొక్కి తదూర్ధ్వలో
కంబులు దాఁటి తేజంబులకును

నిత్యాలయంబగు సత్యలోకముఁ జేర
      నరిగి నేత్రానంద మావహిల్లఁ
తే. జారుమాణిక్యకీలితసౌధయూధ
వారిజోత్పలరుచిరకాసారవార
సతతఫలభారనతపారిజాతజాత
భూషితంబగు నొకమహాపురవరంబు 111

క. వీక్షించి యందు నృపహ
ర్యక్షుం డైందవశిలామయంబును మణిసం
లక్షితవేదీయుతము
ధ్యక్షోణియు నైనయొక్కహర్మ్యములోనఁ. 112

సీ. ఎల్లదివ్యులకు మునీంద్రసంఘములకు
      మొదలై చెలంగెడు మూలదుంప
పాలునీరును నేరుపఱుప నేర్చినయట్టి
      యంచతేజీనెక్కి యాడురౌతు
పనిలేనిపనికైనఁబాటి కైలాటకం
      బులు సేయుమునిఁగన్న ప్రోడవేల్పు
దొడ్డకొంచెము లేక తుదినెట్టిపరమైన
      జనవున నిచ్చు జన్యాళికాఁడు
తే. వెలఁది తన తలవాకిలి వెడలనీక
పలుకులోపల నడపించుపాటి జాణ
బొడ్డుతామరపువ్వునఁ బొడమినట్టి
[1]ముద్దుపాపఁడు నాలుగుమోములాఁడు. 113

1 ముదుకలాగుల.

తే. సకలయోగీంద్రవరులును సంయములును
గరుడగంధర్వయక్షకింపురుషసిద్ధ
సాధ్యసురనాగకిన్నరసముదయంబు
వినయసంభ్రమరీతి సేవింపుచుండ. 114

సీ. ఏరాజవదనకు హేమగర్భానన
కమలముల్ భవ్యశృంగాటకంబు
లేకంబుకంఠికి నిందురేఖదలంపఁ
గొప్పుపైఁ జెలువొందు కుసుమకళిక
యేపద్మనేత్రకు నిందిరాపార్వతీ
కంజాతముఖులు సంగడపుఁ జెలువ
లేనీలవేణికి నానావిధామ్నాయ
[1]పఠన యాదృచ్ఛికభాషణంబు

తే. లేజగజ్జననికి నంచ యెక్కిరింత
యే లతాకోమలాంగికి నీ సరోజ
సంభవాండంబులోనున్న సకలభువన
ములును జిన్నారిపొన్నారి బొమ్మరిండ్లు. 115

తే. అట్టివాగ్దేవి మాతృక లలమికొలువఁ
గమలపీఠికఁ దనయంతికంబునందుఁ
గదిసి కూర్చుండఁ బేరోలగముననున్న
నలినగర్భునిఁ జూచి వందనమొనర్చి. 116

వ. ఇవ్విధంబున సమస్తముని యోగిదేవతాసమేతుండును, భారతీసమన్వితుండును నగునప్పయోరుహగర్భునకు రత్నగర్భావల్లభుండు వినయపూర్వకంబుగా నమస్కరించియున్న

1 పటలి.

యవసరంబున నయ్యుత్తమాశ్వంబు సత్యలోకంబుననుండి
తిరిగితుల్యమునిశాపార్ణవంబునకుఁ దరియనంబోని చక్ర
వాళపర్వతంబునకు డిగ్గుటయునన్నగంబుఁ జూచి యతండు
సంతోషభరితాంతఃకరణుండై యిట్లని తలంచె. 117

సీ. అనిశంబుఁ బగఁగొన్నయట్టి తేజస్తమం
బులకును బొలిమేరఁ దెలుపునిక్క
సర్వంసహాకాంత సవరించు హేమ నా
నారత్నరచితశృంగారరచన
పుండరీకాదిదిక్కుండాలసంఘంబు
దండమై విహరించు తానకంబు
గ్రహతారకాదు లొక్కట నహర్నిశమును
సరవితోఁ దిరుగు విశ్రామభూమి
తే పొడవులకునెల్లఁ బొడవు వేల్పులు చరించు
నెలవు దివ్యౌషధంబులు గలపొలంబు
గండభేరుండశరభసంఘాతములకు
మనికిపట్టును నయ్యె నీక్ష్మాధరంబు. 118

వ. అని పొగడునవసరంబున నాహయంబు దన్నుంగొని చన
నతివిశాలంబగుహేమ[1]భూమీధరంబు గడచి శుద్ధోదక
సముద్రోత్తరతీరంబు చేరునెడ. 119

క. పాపాంధకారపటలీ
దీపము సనకాదిసకలదివ్యమునీంద్రా
టోపము భాస్వచ్ఛ్వేత
ద్వీపము[2]ను జతుర్థనాఖ్యవిభుఁ డీక్షించెన్. 120

---

1 భూమిగడచి. 2 సతురంగుఁడైనవిభుఁ.

వ. అది మఱియు ననంతచంద్రప్రభాపాండురంబును, నగణిత
కల్పపాదపసమాకీర్ణంబును గనకకమలకల్హార గంధబంధురం
బునునై కనుపట్టెఁ దన్మధ్యంబున. 121

క. అమరావతియను నొక్కపు
రము శంకరధరకనకధరాధరశృంగో
పమ రమ్యహర్మ్యమహిమల
విమలప్రాకారములను విలసిల్లుఁ గడుఁ. 122

ఆ. బహువితానవితానవిభ్రాజితములు
భూరిఘంటాసహస్రవిభూషితములు
చిత్రరత్నమయూఖభాసితములు నగు
పుష్పకంబులు మెలఁగు నప్పురవరమున. 123

సీ. తెక్కతేజీలపై నెక్కి మిన్నులుముట్ట
నందందు వడిఁదోలి యాడువారి
ఘనభుజాసత్వంబు గనుపట్ట సంగడం
బులుచేసి శైలముల్ మోచువారి
విపులబాహామధ్యవీథిఁ గాంతులు నిండఁ
గెంపులు దార్చి సుఖించువారిఁ
బ్రేమాతిశయముల భామల నురమున
డించక యేప్రొద్దు నుంచువారి

తే. [1]వేయి తలగడలనుగల వెల్లపాన్పు
లందుఁ బవళించి యానందమొందువారిఁ
గన్నుసన్నల ప్రొద్దులఁ గడపువారిఁ
గని నృపాలుండు బుద్ధి నిట్లని తలంచె. 124

---

1 వేయుందలలతలగడల.

మ. నరపాలత్వము దోషహేతువు మహేంద్రత్వంబు నీక్షింప
న, స్థిర మంభోరుహ సంభవత్వము మదిం జింతింప లోలంబు
నీ, నిరతిం జెందఁగ నేల యంచు నెఱపూన్కిన్ వైష్ణ
వుల్ దేవతాం, తరమంత్రాంతర సాధనాంతరములన్ వర్జించి
శుద్ధాత్ములై. 125

మ. గురుఁ డేకైవడి విష్ణుపూజనము దక్షుండై కృపం జెప్పె నా
వెరవొప్పన్ గమలాధినాథు [1]దమహృద్వీధిన్ మహాభక్తి
ను, స్థిరుఁ గావించి సమస్తకర్మములుఁ దత్ప్రీత్యర్థమై చేయు
చున్, హరిచిహ్నంబులు మేనఁ దాల్చి నిరపాయంబైన
యిచ్చోటునన్. 126

క. ఉన్నారు విష్ణుభక్తిన్
మన్నారు సమస్తలోకమహిమల నెల్లన్
గన్నారు హరిచరిత్రలు
విన్నారు మహాత్ము లీపవిత్రులు దలఁపన్. 127

తే. అనుచు నావిష్ణుభక్తుల కతిముదమున
మ్రొక్కి యజ్జననాథుఁ డంభోజగర్భ
సదృశు[2]లయినట్టి సన్మునీశ్వరుల కెల్ల
వినయపూర్వకముగను వందనముఁ జేసి. 128

సీ. విమలరహస్యమంత్రముల నెమ్మదిఁ బూని
తంత్రంబు లెల్ల [3]మోదమున నడిపి
సకలాంగముల నెల్లఁ బ్రకటంబుగావించి
షడ్గుణైశ్వర్య విశ్రాంతిఁ జెంది

---

1 నిజహృద్వీథిన్. 2 లైతగుసన్మునీశ్వరుల కెల్ల. 3, మోదమునఁ జల్పి.

యరిసమూహమ్ములఁ బోరిఁబోరి నణఁగించి
కడుదోరమైన దుర్గములనిల్పి
సతతసర్వాంసహాసంపత్తిఁ జెలువొంది
సంతోషబుద్ధి నిచ్చలునుబొదలి

తే. యవ్యయతపోధనంబు లత్యంతనియతిఁ
గూర్చి శ్రేయఃపదప్రాప్తిఁ గొమరుమిగిలి
రాజులన రూఢికెక్కినరాజయోగి
రాజులను జూచి మ్రొక్కె నారాజవిభుఁడు. 129

వ. అయ్యవసరంబున ఘోటకంబు దన్నుం గొనిచనఁ జనిచని తత్పురలక్ష్మీ తిలకాయమానం బగుశతకోటి బాలార్కప్రభాబ్జరాగ రౌప్యహేమమయంబై చందనాగరుధూపవాసనావాసితంబై దివ్యకాంతాసహస్రసేవితంబై యనవరతపఠత్కీరశారికాసామగానమనోహరంబై యొప్పు నప్పురంబున. 130

తే. బాలభానున కెనయైన భవ్యదివ్య
నవ్యమాణిక్యసింహాసనంబుమీఁద
నాత్మనఖస్థనలికా స్తుభాయతప్ర
భాసమూహంబు దిక్కులఁ బరిఢవిల్ల 131

చ. కనకమహీధరాగ్రమునఁ గానఁగవచ్చు నినేంద్రమండలం
బన మకుటంబు చెన్నుమెఱయంగ మెఱుంగిడినట్టి పైఁడి
క్క్మి నగెడుమేన వెన్నె లలమించులు చూపెడి వెల్లపట్టు[1]చేల నెఱులు వాఱఁగట్టి కమలాహృదయేశ్వరుఁ డేపుమీఱఁగన్ 132

---

1 చీ, ర.

సీ. కౌస్తుభమాణిక్యకలితమై విలసిల్లు
నురమున ముత్యాలసరులు మెఱయ
నతులితవజ్రకీలితదివ్యకుండలం
బులకాంతి మెఱుఁగుఁజెక్కుల నటింప
భర్మాచలోభయపార్శ్వస్థ శశిచండ
కరులునా శంఖచక్రములు దనరఁ
గమలాలయాంఘ్రిలాక్షాలాంఛనం బన
నొసలఁ గుంకుముబొట్టు పసలుచూపఁ
తే. గలువలకుఁ దమ్ములకు నవ్వుఁగఱపు లోచ
నంబుల ననూన కరుణారసంబు చిలుక
నఖిల మోహనాకారుఁడై యా జనార్ద
నుండు గొలువుండెఁ గన్నులపండువుగను. 133

సీ. తనపాదలాక్ష భూధరసుతాది నిలింప
భామినీసిందూరపటలిగాఁగఁ
దనయపాంగము జగద్దారిద్ర్యతిమిరౌఘ
పరిపూర్ణచంద్రాతపంబుగాఁగఁ
దనవినోదక్రీడకును బద్మసంభవాం
డంబులు చిన్ని[1]పన్నళ్లుగాఁగఁ
దనదృష్టికిని విరించనముఖ్యదేవనా
యకులెల్ల సాలభంజికలుగాఁగఁ
తే. దనరు నేయింటి యట్టిపద్మావధూటి
కమలవసుపాత్ర మాతులుంగ ముకురములు
నాల్గుచేతుల నలర నానలిననేత్రు
నంకపీఠికనుండె నయ్యవసరమున. 134

---

1 పనంట్లుగాఁగఁ; పన్నార్లుగాఁగఁ.

వ. ఆ చతుర్థనజననాయకుం డద్దేవదేవుసభామంటపంబున సన
కసనందనాదులం గనుంగొని వినమితశిరస్కుండై పురో
భాగంబున. 135

తే. శ్రీహరికి నాత్మభోగ మర్పించి శాంత
మూర్తియై పెక్కుభంగుల మొనసి సేవ
సేయు పన్నగరాజు నీక్షించి యమ్మ
హీవరుఁడు నాతనికి నమస్కృతులు చేసి. 136

వ. తదనంతరంబ. 137

సీ. తనతల్లి దాస్యంబు దప్పింప హరినోర్చి
యమృతంబుఁ దెచ్చిన యధికుఁ డితఁడు
క్ష్మాధరంబులఁబోలు గజకచ్ఛపంబులఁ
గబళించి మ్రింగిన ఘనుఁ డితండు
బ్రహ్మాండసంఘధురంధరుం డగు విష్ణు
నవలీలఁదాల్చు మహాత్ముఁ డితఁడు
సకలవేదములు శాస్త్రములు నంగములుగా
జనన మొందిన పుణ్యచరితుఁ డితఁడు

తే. పాపరాయని మదిలోని భయముమాన
శాంతిఁ ద్రిమ్మరు పాపభంజనుఁ డితండు
అనుచు నారాజశేఖరుఁ డహివిరోధిఁ
గని నుతుల్ చేసె క్షేమంబు గడలుకొనఁగ. 138

శా. విష్వద్ర్యజ్ఞహనీయకీర్తిఁ ద్రిజగద్విఖ్యాతచారిత్రు ది
వ్యైష్వాసోజ్జ్వలహస్తు సర్వరిపువాహినీవ్యంధకారార్కునిఁ
విష్వక్సేనపదాంబుజార్చన విధావిజ్ఞానపారీణు న
వ్విష్వక్సేనునిఁ జూచి మ్రొక్కె నిఖిలోర్వీభర్త సంప్రీతితోన్.

వ. ఇట్లు మ్రొక్కి యనంతరంబ జయవిజయులకుం బ్రణమిల్లి
యష్టమహాశక్తుల కభివందనంబుచేసి. 140

తే. తమ్మిలోఁ దరితుమ్మెద కొమ్మలెల్ల
నెమ్మి నుడిగమ్ము లొనరింప సమ్మదమునఁ
బొదలు కలశాబ్ధికన్యకుఁ బుండరీక
నయనునకుఁ బ్రేమనెఱఁగి యన్నరవరుండు. 141

వ. తదనంతరంబున నిట్లని తలంచె 142

చ. అనిశము నేమునీంద్రులు మహానియమంబున నే జగత్ప
తిం, గనుఁగొనఁ గోరి పుత్త్రధనకాంతల నాదిగ నుజ్జగించి
కా, ననములుచేరి ధీరత ననారతముం దపమొప్పఁజేసి రా
ఘనులు నెఱుంగలేని హరిఁగంటిఁ బురాకృతపుణ్యమెట్టిదో?

క. అని తలఁచుచు నజ్జనపతి
మనమున సంతసముఁ బ్రేమ మారొఁగన నొండొం
[1]టినిదరుమ హర్ష పులకిత
తనుఁడై వినుతించె బహువిధంబులభక్తిన్. 144

వ. అని శుకయోగీంద్రుం డిలావంతునకుఁ జెప్పినవిధం బెఱిం
గించిన విని యటమీఁదివృత్తాంతం బేమని యడుగుట
యును. 145

శా. శ్రీలక్ష్మీశ్వరపాదభక్తినిరతా చిత్తాబుజానక్షమా
పాలాగ్రేసర సత్కృపాకలిత దీవ్యద్వీటికాపేటికాం
దోళీఛత్త్రకళాచికామణిగణానూనాంక చేతోభవ
ప్రాలేయాంశు జయంతరూప రిపువీరవ్రాతసంహారకా.

1 టను బరమహర్ష పులకిత.

క. సతతాన్నదానసువ్రత
శతమఖవిభవాఢ్యదీనజనదౌర్గత్య
క్షితిధరశతకోటిమహా
వితరణగుణభూషసుజనవినుతచరిత్రా. 147

తోదకము.—

భావజమూర్తి నృపస్తుతకీర్తి
పావనశీల కృపారసలోలా
రావణవైరి పరాక్రమహారీ
యావతనేత్రవరాంబుజమిత్రా. 148

గద్యము. ఇది శ్రీమత్కౌండిన్యగోత్రపవిత్ర చరిగొండ తిమ్మనామాత్యపుత్త్ర సకలవిద్యాపారీణ శతఘంట సురత్రాణ సుకవిజనవిధేయ ధర్మననామధేయప్రణీతం బయినచిత్రభారతం బనుపురాణకథయందుఁ జతుర్థాశ్వాసము.

శ్రీ ర స్తు.

చిత్రభారతము

పంచమాశ్వాసము.

మన్మాణిక్య లస
చ్చామీకరకటకరుచిరశయదాన[1]ఝరీ
స్తోమపరితోషితార్థి
క్ష్మామండలకల్పభూజ మాదయపెద్దా. 1

వ. అవధరింపుము మృదుమధురవచనరచనాపరితోషితముని జాతుం డగుసూతుండు హరికథాశ్రవణాహ్లాదు లగుశౌన కాదులకు నిట్లనియె నట్లు తృతీయవ్యూహాధిపతియగు జనార్దనదేవుం గని నమస్కరించి తనకు గోచరించినచందం బున వినుతించి తత్తురంగాయత్తుండై చని ముందట. 2

మహాస్రగ్ధర.—
కనియెన్ భూపాలుఁ డత్యుగ్ర మకర కమఠ గ్రాహ పాఠీన
రంగ, ద్ఘనభంగాభంగఘోషక్షుభిత నిఖిలదిక్చక్రకుంభీంద్ర
నిద్రున్, వినుతాత్మద్వీపమధ్యావిరతపటు సభావేశ్మ నిద్రా
వశ శ్రీ, వనితారాట్తల్పభోగీశ్వర భరమణిదుర్వర్గ
భద్రున్ సముద్రున్. 3

---

1 ధునీ.

వ. కని యిట్లని తలంచె. 4

సీ. పద్మపత్రాక్షుండు పవళించు సౌధంబు
పుష్పబాణునితల్లి పుట్టినిల్లు
రాజశేఖరుని గారాబంపుఁ బూఁదోఁట
విపులామహాదేవి వెల్లచేల
యప్సరాంగనల నెయ్యంపుఁగేళాకూళి
యబ్జోదయస్థితి నమరు సరసి
కల్పవృక్షంబులు ఘనత మొల్చినకోన
పాకశాసను నడబాలగృహము
తే. మంచి సురధేను వుదయించు మందపట్టు
దివ్యరత్నంబు పొడమిన తెంకి శివుని
యువిదనై దోడు భయమందియున్న గొంది
యఖిలసౌభాగ్యరాశి యీయంబురాశి. 5

వ. మఱియును. 6

ఉ. ఆ పురుహూతుఁ దాడి భయమంది సమస్తసువస్తురాజిచేఁ
జూపడు శైలముల్ జలముఁ జొచ్చి సురేంద్రుని రాక
చూడఁగా, నేపున నిక్కెనో యన ననేకవిశేషములం
బొసంగి యీ, ద్వీపము లెల్లెడల్ వననిధిం గనుపట్టె మహో
న్నతాకృతిన్. 7

మ. వలమానోరగరాజరజ్జువలయవ్యాపారవన్మందరా
చల మీసింధువునందు నిల్పి సుమనస్సంఘాతముల్ దాన
వా, వలియున్ ద్రచ్చినఁ జూచి నిర్భరమహావర్తంబులం
బొల్చె నీ, జలముల్ దద్ధరణీధరభ్రమణమోజన్నేర్చు చం
దంబునన్. 8

వ. అని కొనియాడుచు సప్తమార్ణవంబు సరిగడచి చనునెడఁ దన్మధ్యంబున. 9

సీ. కొండయల్లునిమేనఁ గొమరారుసిరిమించి
చదువుతొయ్యలి మేనిచాయఁ దెగడి
నిండువెన్నెలమించు తండముల్లసమాడి
విరిమల్లెపువ్వులఁ బరిఢవిల్లి
వేలుపుఁజెట్లపై వింతకొమ్మలు చూపి
నింగిపెన్నేటి బెడంగుమీఱి
చలిగొండవెలిగట్టు చాయలగిలుమాడి
కొండెంపుఁదపసిఁ గైకొనక చెలఁగి
తే. చుక్కలమెఱుంగు లన్నియుఁ జూఱలాడి
పాలమున్నీటితరగల పసలనేలి
దెసలపైఁ దన వెలుఁగుల మిసిమి నెఱయఁ
బాపరాయఁడు [1]గడలిలో నేపునొందె. 10

వ. తదుపరిభాగంబున. 11

సీ. కమనీయ తపనీయ కౌశేయ మొసపరి
బాగుగా రింగులువాఱఁ గట్టి
మృగనాభికర్పూరమిళితచందనచర్చ
నీలదేహంబున గీలుకొలిపి
యనుపమదివ్యరత్నాంచితభూషణం
బులు మెఱుంగులనీనఁ బొసఁగఁ దాల్చి
శంఖకౌమోదకీ చక్ర[2]పద్మంబులు
కరచతుష్టయమున గరిమఁ బూని

---

1 నెగడె నీప్రాంతమందు. 2 ఖడ్గంబులు.

తే. పారిజాతనవీనపుష్పములతోడఁ
గుంతలంబుల నీటుగాఁ గొప్పదీర్చి
సతత యౌవనశాలియు సకలలోక
పాలకుఁడునై ముదంబునఁ బవ్వళింప. 12

క. సరసిజభవాదిదివిష
ద్వరులు దనుజబాధఁ దెలుప వారల మనవుల్
సరవిని నాకర్ణింపుచు
నిరుపమగతినున్న దేవు నృపుఁ డీక్షించెన్ 13

వ. ఈక్షించి యిట్లని తలంచె. 14

సీ. శ్రీసర్వదేవతాసేవితపదపద్మ
పద్మాలయామనోజ్ఞాతమిత్ర
మిత్రకోటిప్రభామేయతేజోమూర్తి
మూర్తిమద్భృతమహాముఖ్యవిభవ
భవశిరోవాహినీప్రభవాంచితచరణ
రణవిదారితదైత్యరాజచక్ర
చక్రనీరజగదాశంఖభూషితశయ
శయనీకృతోరగస్వామిదేహ

తే. దేహభృన్నానసాబ్జవర్ధితవిహార
హార[1]హారిపుండరీకాబ్జ హీరతార
తారకాభ్రనగేంద్రగంధర్వశర్వ
శర్వరీశ్వర సమకీర్తి సర్వవిజయ. 15

వ. అని యివ్విధంబునఁ జతుర్ధవ్యూహాధిపతి యగు శేషశాయి
నతిభక్తి నూహించునవసరంబున నాగంధర్వాంబు విచిత్ర

---

1 నీహారపుండరీకాబ్జతార.

గమనంబునఁ దన్నుం గొని చన దధిఘృతసురేక్షురసలవణ
సముద్రంబులు గడచి కింపురుషాదివర్షంబులు దాఁటి భరత
ఖండోర్ధ్వభాగంబునఁ గుండిననగరంబున కేఁగునవసరం
బున. 16

క. అనఘా, కృష్ణుఁడు నారద
మునితోఁ జెలికాండ్రతో యమునలో జలకే
ళి నెఱపి యొకపులినస్థల
మున భానునిగూర్చి యర్ఘ్యము నొసఁగెడుతఱిఁ. 17

క. వినువీథిఁ జనెడు హరియా
నన ఫేనకణము సమీరణవశంబున న
వ్వనజాక్షు జలాంజలియం
దునఁనే పడె దైవఘటనను గిరీటిసుతా! 18

క. ఆనురువుఁ జూచి కృష్ణుం
డానఁగ రానట్టి కినుక నక్షిద్వయి కెం
పూన మదంజలిలోపలి
కేనెపమునవచ్చి నిట్టి యెంగిలి వలఁచఁ. 19

చ. అని తలయెత్తి మింటఁ జనుసాశ్వనరేంద్రు నిఁ జూచి వీని
మ, త్కనదిషువహ్ని నేని నిశితం బగుచక్రముచేతనేని
యే, ననితలబ్రహ్మ కాచినరయంబున ముప్పదినాళ్లలోపలఁ
దునిమెద నాదువాక్యము వినుండు చరాచరభూతజాల
ముల్. 20

ఆ. అని ప్రతిజ్ఞఁజేసి యనిమిషవతానియు
సకల యాదవులును సంభ్రమమునఁ

గొలువఁ గృష్ణుఁ డలఘు గుణశాలి నిజధామ
మైనద్వారవతికి నరిగె నంత. 21

వ. ఇట్లు కృష్ణుండు ప్రతిజ్ఞఁజేసి చనిన యనంతరంబ యిచటఁ జతుర్థనుం డవ్విధంబేమియు నెఱుంగఁడు గావున నధిక సంతోషంబున నానాలోకాంతరస్థంబు లగుకల్పవృక్షకామధేనుచింతామణులను గరుడగంధర్వకిన్నర కింపురుషయక్షరాక్షసదిక్పాలబ్రహ్మలను దృతీయచతుర్థవ్యూహాధిపతు లగుజనార్దన శేషశాయులను దర్శించితిఁ గృతార్థుండ నైతి నని తలంచునంతలో నవ్వారువంబు యథేచ్ఛం దిరిగి నిజనివాసంబుఁ జేరు వారువంబుచందంబున నధికవేగంబునఁ గుండిననగరంబుఁ జేరి క్రమంబున నగరిమొగసాలఁ గదిసి నిలిచిన. 22

ఉ. ఆనరనాయకాగ్రణి హాయం బనురాగమునందునట్లుగా
నానవమల్లు డవ్వి వినయంబునఁ గంధర నప్పళించి లో
నూనినవేడ్కఁ దాని డిగి యొయ్యన లోనికి నేగెఁ దేజి
యుం, దోనరుదేర మంత్రులు గనుంగొని సంభ్రమ మొప్ప
మ్రొక్కఁగాఁ. 23

వ. అట్లేగి. 24

తే. చంద్రకాంత శిలానద్ధసౌధమధ్య
వేదికాపద్మరాగనవీనభద్ర
పీఠికాసీనుఁడై రాజబృందభృత్య
జనముఁ గన్గొని తగినమన్నన లొనర్చె. 25

వ. అయ్యవసరంబున మంత్రులు గరంబులుమోడ్చి యిట్లని విన్నవించిరి. 26

సీ. చంద్రహీనంబైన క్షణదాముఖముఁబోలె
జారచోరానందకారి యగుచు
ఘనమండలచ్ఛన్న దినము తెఱంగున
మానితతేజోవిహీన మగుచు
మాధవరహితమౌ మధువనంబునుబోలె
సిరిఁబాసి పాదటి చెన్నుదొఱఁగి
యధిపతిలేనిసైన్యంబు చందంబున
నత్యంతదైన్యంబు నావహించి
తే. దేవ నీలేమిఁ జేసి ధాత్రీతలంబు
చిన్నపోయెను విగతలక్ష్మివిహార
మగుచు నీపురి పతిలేనియతివఁ బోలి
కడునమంగళమై వింత బెడఁగు నిగిడి. 27
మ. అవరోధాంబుజపత్రలోచనలు దేవా నీవియోగంబుచే
నవరోధంబునఁ బొంది వాడిన శరీరాంగంబులన్ భూషణా
దివిశేషంబుల నుజ్జగించి సలిలార్ద్రీభూతనేత్రాబ్జలై
దివసం బెన్న మహాయుగంబులుగ నార్తింజెంది రత్యంతమున్.
క. మాపాలి భాగ్యవశమున
భూపాలక, నీవు మగుడఁ బుట్టితి వికఁ ధా
త్రీపాలనంబు సేయుము
శ్రీ పెంపు దలిర్పఁ శుభము చేకూఱంగన్. 29
వ. అనునవసరంబున మెఱుంగు మెఱసినచందంబునఁ జూచు
వారలకు నతివిచిత్రంబుగ. 30
సీ. చివురాకుఁ జేసినఁ జేసెఁగా కఙుఁ డందుఁ
దాఁటేటి నేసూటిఁ దారుకొలిపెఁ

జిలుదొనల్ చేసినఁ జేసెఁగాక జూఁ డందుఁ
నసఁటుల నేరీతి నలవరించె
సింగంబుఁ జేసినఁ జేసెఁగాక జూఁ డందుఁ
గుంభికుంభము లెట్లు కుదురుపఱిచె
శీతాంశుఁ జేసినఁ జేసెఁగాక జూఁ డందుఁ
దిమిరంబు నెట్టిచందమున నిలిపె
తే. ననుచు జనులెల్ల నచ్చెరువందఁ బాద
ములును మీఁగాళ్లు జంఘ లూరు లవలగ్న
మును గుచంబులు మోముఁ గొప్పును మెఱయఁగ
నామహాశ్వంబు నీరజాతాక్షి యయ్యె. 31
వ. ఇత్తెఱంగున నత్తురంగంబు నత్తుల్యమునీశ్వరుశాపార్ణ
వంబుఁ గడచి విచిత్రంబుగాఁ గామినియై దివ్యవిమానా
రూఢయై మేఘమధ్యవిరాజమానశంపాలతకైవడి నొప్ప
నప్పు డాచతుర్థనుండు విస్మితాత్ముండై యయ్యిందువదన
నీక్షించి యిట్లనియె. 32
ఉ. పువ్విలుకాని గారవపుఁబోటివొ శైలవిరోధిభామవో
యెవ్వతె వీవు నీరజదళేక్షణ మున్ను తురంగరూపమై
యివ్వగఁ బొంద నేమి నెప మెచ్చట నుండుదు నామ మెద్ది నీ
కెవ్వఁడు నాథుఁ డివ్విధము లెల్లయథార్థముగాఁగఁ జెప్పుమా
తే. అనిన నా పువ్వుఁబోఁడి నెయ్యమునఁ బలికెఁ
జిలుకకైవడి గండుఁగోయిలవిధమున
వీణెబాగునఁ జెవులకు విందుగాఁగ
నెట్టనంబునఁ దేనియ లుట్టిపడఁగ. 34
తే. ప్రాభవోపేంద్ర నా పేరు రంభ నాని
వాసదేశంబు స్వర్గంబు వాసవుండు

నిచ్చుఁ గ్రొత్తగ మన్నింప నెగడుదాన
నప్సరోభామినులలోన నధికురాల. 35

చ అతిమతి లోకజాలము భయంబునఁ జెంద హరింగుఱించి ని
ష్ఠురతప మాచరించెను వసుంధరఁ దుల్యుఁ డనంగ సన్మునీ
శ్వరుఁడొకఁ డాతపంబునెఱ వాదితనంబునమాన్పుమంచుస్వ
ర్గరమణుఁ డంపె నన్ను నధికంబుగ మన్ననఁ జేసి భూవరా!

ఉ. ఆదివిజాధినాయకునియానతి యాదలమోచి నేను ని
మ్మేదిని కేఁగుదెంచి మునిమీఁద ననేకవికారలీలలం
జాదుకొనంగఁ జేసినఁగ షాయితమానసుఁడై యతండు హ్రా
త్ఖేద మెలర్ప నన్నుఁ దమకించి శపించెను వారువంబుగాఁ.

తే. అంతనే నమ్మునీంద్రు పాదాంబుజాత
ములకు నెఱఁగిన నాతండు కలఁక యుడిగి
కరుణమీఱంగ శాపమోక్షక్రమంబుఁ
జెప్పె నిట్లని నరనాథ. చిత్తగింపు. 38

ఉ నీకు సమస్తలోకములు నిండిన వేడుకఁ జూపి తెచ్చి ల
క్ష్మీకరమైన యిప్పురముఁ జేర్చినయాక్షణమంద నీవు పూ
ర్వాకృతిఁ బొందఁజాలుదని యమ్ముని చెప్పిన నట్ల యేను లో
కైకశరణ్య నిన్ను భువనావలిఁ జూడఁగఁ జేసి తెచ్చితిఁ.

తే అనఘ నీదేహ మంటిన యట్టిపుణ్య
వశముమై నాకు సురలోకవాసమహిమ
దివ్యదేహంబు శాపంబు దీఱఁగడయుఁ
గలిగెఁ బ్రత్యుపకృతి నీకు నెలమిఁ జేతు 40

వ. అని సకలజనవశీకరణంబును సర్వదేవతాకర్షణంబును నిఖిల
జగన్మోహనంబును నిత్యలక్ష్మీకరంబును మోక్షప్రదంబును

నగునారాయణమంత్రరాజంబు నీకు నిచ్చెదనని యన్న రేంద్రునిం గృతస్నానుం గావించి హస్తమస్తకసంయోగంబుఁ జేసి దక్షిణకర్ణంబునం బ్రణవపూర్వకంబుగా నుపదేశంబుఁ జేసి మంత్రసిద్ధియయ్యెడుమని దీవించి యారంభ దననివాసం బగునాకలోకంబున కరిగె నిచ్చట నచ్చతుర్ధనజననాయకుండును దదుక్తప్రకారంబున మంత్రానుష్ఠానంబు జరుపుచుండెనంత. 41

శా. ఆరాజేశ్వరుఁ డొక్కనాఁడు నిజహర్మ్యాగ్రంబునన్ మంత్రులుం, దారవ్రాతము గొల్వఁ దాఁ గనిన నానాలోకవృత్తాంతముల్, గారాబంబునఁ జెప్పనత్తఱి వియద్గంగానిశానాథదు, గ్ధారాజాచలకాంతులం గెలుచు నంగస్ఫూర్తిఁ జెన్నొందఁగన్. 42

సీ. భర్గాద్రిశృంగస్థ పద్మరాగములన
శిరమునఁ గెంజడలొరపుచూప
శశిలోనఁ దవరు లాంఛనము చందంబునఁ
గృష్ణాజినము మేనఁ గీలుకొనఁగఁ
గాలకూటాశివక్షఃఫణీంద్రునిఁబోలి
ధవళయజ్ఞోపవీతంబు దనరఁ
బ్రాలేయ భూధరప్రాంతసంధ్యారాగ
వైఖరిఁ గటిసీమవల్కమమర

తే నాల్కపై నువ్వగింజైన నాననట్టి
యారివేరంపుఁదపసి కయ్యంబుగడుపుఁ
గూడుగాఁజేసి మెలఁగెడు కోడిగీఁడు
ముదురుచదువులబాపనిముద్దుపట్టి. 43

ఉ. నారదుఁ డేగుదెంచి నరనాథునిముందట నిల్చి వేడుకల్
దేరఁగ గాడ్పుచేత మహతీవరతంత్రులు విష్ణు కృష్ణ నీ
రేరుహనేత్ర భూమిధర శ్రీధర యచ్యుత రుక్మిణీమనో
హార ముకుంద కేశవజనార్దనయంచుఁ జెలంగి మ్రోయఁగన్.
వ. ఇవ్విధంబున సకలవిద్యావిశారదుండును నిజతనుప్రభా
విజితశారదనారదుండును నగునారదుండు వచ్చిన నాచతు
ర్థనుండు నిజపరిజనసహితంబుగాఁ బ్రత్యుత్థానంబుఁ జేసి
తనకిరీటం బతని పాదాగ్రంబులు మోవ సాష్టాంగం బెఱఁగి
యమ్మహాత్ముని పాదరేఖలు దనమందిరం బలంకరింప నడ
పించి సుఖాసీనుం గావించి యాతిథ్యం బొనరించి కృతాం
జలియై యిట్లనియె. 45
చ. మునివర, యెల్లకాలమును మ్రొక్కులచే నినుఁ బూజ
సేయునా, యనిమిషనాథు నింటికి నొకప్పుడు పండువు రీతి
వట్టి నీ,వ ననుఁ గృతార్థుఁ జేసి విభవంబులు నాకొనఁగూర్పు
కారణం,బునఁ జనుదెంచి తిచ్చటికిఁ బుణ్యుఁడ నైతిఁగదా
జగంబునన్. 46
వ. అనిన నమ్మహీధవునకుం గలహభోజనుం డిట్లనియె. 47
తే. భద్రమే నీకు రాజేంద్ర, ప్రజల కెల్లఁ
గుశలమే నీవు పాలించుక్షోణితలము
సత్యసంపదచేతఁ బ్రశస్తమగునె
పరిజనంబుల కెల్ల శోభనమె చెపుమ. 48
క. పరికించి పనులవారలఁ
దరబడి పదములను నిల్పు దానికి రాజ్య
స్ఫురణదగ మేన సకలా
భరణంబులరీతి వీడుపడకుండ నృపా. 49

వ. అని యడిగిన నాచతుర్థనుండు మునీంద్రా, నానేర్పుచందం
బునఁ బుడమిఁ బరిపాలింపుచునున్న వాఁడ, నన్నుఁ గరుణా
కటాక్షంబునం జూచి ధరణీపాలనవిధానం బానతీయ
వలయు నని యడిగిన నమ్మునీంద్రుం డతని కిట్లనియె. 50

క. పరులకును జింతసేయం
బరికింప నశక్యముగను బ్రజలం గనిపె
ట్టి రమణమీఱఁగ ధరణీ
నరనాథుం డేలవలయు నాతుకఁబోలెన్. 51

క. అరిఁ గోరుఁ గొనెడు తటి భూ
వరుఁడు ప్రజలమనసు నలఁపవలవదు దలఁపన్
ధరణి గుసుమములఁ గలిగిన
పరిమళములుగొనెడు తేఁటిబాగున నధిపా. 52

క. హితవరియై వెరవరియై
మతిమంతుఁ డనంగఁ దనరి మంత్రవిధాన
ప్రతిభాన్వితుఁ డగు నిత్యో
చిత వితరణశాలి మంత్రిఁ జేయఁగవలయున్. 53

క. ధరణిశరీరము జీవుఁడు
నరపతి జనులంగములును నయనయుగము మం
త్రి రమణుఁడుగావున సచి
వరహితుఁ డరయంగఁ జీకువడువున మెలఁగున్. 54

క. శూరుల విశ్వాసముగల
వారల ధీరులను హితుల వదలక దయ చే
కూఱఁగ నేలఁగవలయును
భూరమణులకెల్ల నిక్కముగ మనుజేంద్రా! 55

చ. అనవుడు నమ్మహీపతి సురాధిపమౌనివరేణ్యుతోడ ని
ట్లనియె భవత్ప్రసాదమున నత్యధికం బగునీతి రీతియె
ల్లను వినఁగల్గె నింక సఫలత్వమునొందె మదీయవర్తనం
బనఘవరేణ్య, నాకు భవదాగమనం బెఱిఁగింపఁగాఁదగున్.

వ. అనుడు నమ్మునీంద్రుం డమ్మనుజేంద్రున కిట్లనియె. 57

క. నినుఁజూడ దుఃఖమయ్యెడు
ననఘా నీయట్టివాని కా యాపద వ
చ్చిన కారణ మిదియని చె
ప్పిన నీనెమ్మనము మిగుల బెగ్గిలునేమో. 58

తే. అయిన నీకొక యతిరహస్యంపుఁబలుకుఁ
దెలియఁజెప్పంగఁబూని యేతెంచినాఁడ
నిచటికాంతల సచివులనెల్ల ననుపు
మంత్రభిన్నంబు గాకుండ మానవేంద్ర. 59

వ. అనిన నమ్మునీంద్రునివాక్యంబున వారల నంపిన నమ్మహీ
పతికి నాతం డిట్లనియె. 60

క. అనఘా మాయాతురగం
బునెక్కి నీ వుపరిలోకముల కేగి రయం
బున నీకుండినపురమున
కనిమిషమార్గమున రాఁగ యమునానదిలోన్. 61

ఆ. నీహయోత్తమంబు నెమ్మొగంబునఁ బుట్టి
ఫేనఖండ మనిలవేగవశము
నం దదంబు తర్పణము సేయుకృష్ణుని
హస్తయుగళజలములందుఁ బడియె. 62

మ. అది వీక్షించి బలానుజుండు పటురోషాయత్తుఁడై యుగ్ర
తం, బెదవల్లాడఁగఁ గన్నుదోయి యరుణస్ఫీతాకృతిం
మీఱ నున్నదుఁడై యెవ్వని ఘోటకానన జఫేనం బీగతిం
వచ్చె వాని దివౌకస్పతిగాచినం దునుముదున్ మాస
మాత్రంబునన్. 63

ఆ. అని ప్రతిజ్ఞఁజేసి యనుపమసంతోష
భరితుఁడగుచు నాత్మపురికి నేఁగి
యున్నవాఁడు భుజములున్న తాకృతిఁబొంద
నఘ దేహరక్ష యరసికొనుము. 64

వ. ఇవ్విధంబున నాకైలాటకంబుదపసి వేఁడినారసంబులు గర్ణం
బులఁ జొనిపిన చందంబున నమ్ముకుంద ప్రతిజ్ఞా ప్రకా
రంబు వినిపించి యథేచ్ఛం జనియె నిటఁ జతుర్థనుండును
భయాక్రాంతుండై తనలో నిట్లని చింతించె. 65

ఉ. ఏటికి వేఁటఁబోయి తేఁట నేటికి మాయపుఁదేజిఁ గంటి? నే
నేటికి దానిఁ బట్టికొన నేటికి నెక్కుటి నిత్తెఱంగు నా
కేటికి వచ్చె నివ్విధికి నెవ్వనిపాదము పట్టికొందు నీ
వేఁటయు నన్నుఁ బొందుపృథివీపతిభంగిఁగలంచె దైవమా.

సీ. అని వెచ్చనూర్చి ధైర్యంబూఁతగాఁగ న
మ్మనుజాధినాథుఁ డిట్లని తలంచె
నత్యంతచంచలం బైన ప్రాణముతీపిఁ
గులశీలధర్మముల్ గుందుపఱిచి
సరియైన మేదినీశ్వరులు నవ్వఁగ బాంధ
వులు సిగ్గుపెంపునఁ దలలు వంపఁ
గులహీను గుణహీను గోపాలు మాయి కృ
తప్రతిజ్ఞుని నెవ్విధమున శరణు

తే. చొత్తు నామంత్రరాజవిస్ఫురణచేత
దేవతాకర్షణముఁజేసి తెగువ మెఱసి
సంగరస్థలి నెదిరించి శౌర్య మెసఁగఁ
జత్తుఁ జంపుదు లోకముల్ సన్నుతింప 67

వ. అని నిశ్చయించి శుచియై త్రైలోక్యనాయకుండైన జంభా
రాతిం గుఱించి రంభాదత్తమంత్రానుష్ఠానంబు విధ్యుక్త
ప్రకారంబున నాచరించి యాకర్షించిన. 68

సీ. శిరమునదోఁపిన సురమహీరుహాపుష్ప
ములతావి దిక్కులఁ గలయఁ బొలయ
ననవిలుకానిబాణములఘాతము లనఁ
దనవేయికన్నులు దళుకుఁ జూప
వైరిగోత్రములఁ గ్రొవ్వారఁజేసిన వజ్ర
కాంతులు రోదసి గప్పుకొనఁగ
దివ్యమాణిక్యసందీపితభూషణం
బులు మేనిచెలువంబు నెలమి గొలుప

తే. గరుడగంధర్వదేవకింపురుషవరులు
గొలువ నైరావతము నెక్కి కుంభినీంద్రుఁ
డతులమంత్రంబు జపియించు నాక్షణంబ
యమరగణనాయకుండు ప్రత్యక్షమయ్యె. 69

వ. ఇవ్విధంబున నాదేవతాసార్వభౌముండు ప్రత్యక్షంబై నిలి
చిన నతండు సంతోషభరితాంతఃకరణుండై సాష్టాంగదండ
ప్రణామం బాచరించిన నతం డిట్లను రాజేంద్రా, నీవు నా
వలనంగోరు నభీష్టం బెయ్యది చెప్పుమనిన. 70

క. ఆరాజు ముకుళితకరాం
భోరుహుఁడై నేత్రయుగ్మమున హర్షాశ్రుల్

జారఁగ నెంతయు నతనికిఁ
గారుణ్యము పొడమునట్లుగా నిట్లనియెన్. 71

ఉ. నన్ను నకారణంబ యల నందకుమారకుఁ డుగ్రవృత్తి మీ
ఱన్నిఖిలం బెఱుంగ సమరంబునఁ జంపఁగఁ బూనినందుకే
నిన్ను గుఱించి యీజపము నిష్ఠ నొనర్చితిఁ జిత్తగింపు వే
గన్నులవేల్ప,సత్కరుణఁ గాచి భయంబుఁ[1]దలంగఁ జేయవే.

వ అనవుడు దేవతావల్లభుం డాకుండినవల్లభున కిట్లనియె. 73

మ. వనజాతోద్భవదత్తచండవరగర్వస్ఫూర్తి లోకమ్ము లె
ల్లను జీకాకుపడంగఁ జేసి భయదోల్లాసంబున న్మీఱు దై
త్యనికాయంబులమాటమాత్రమునఁ జక్రాగ్రంబునం ద్రుం
చు కృష్ణుని నోర్వంగలవాఁడవే కలన నేనుంగూడినన్
భూవరా! 74

మ. తనకాంతామణి సత్యభామకు వినోదక్రీడకై దేవలో
కనివాసం బగుపారిజాతము సురౌఘం బెల్లఁ గాపున్న చోఁ
గొని కృష్ణుం డరుగంగ నేఁ దోడరి తద్ఘోరాజి బెండొంది వీఁ
గినవాఁడ న్వినుమా నరేంద్ర, నిను రక్షింపంగ శక్తుండ నే.

వ. అనిన నాచతుర్ధనుండు దేవా, దేవకీతనయుం డగుకృష్ణుండు
సురలోకంబునకు నేతెంచి పారిజాతం బెవిధంబునఁ దెచ్చె!
నయ్యవసరంబున నీకు నతనికి నేకైవడిఁ గయ్యం బయ్యె
నానతీయవలయుననిన నతని కమరేంద్రుం డిట్లనియె. 76

ఉ. ద్వారకలోనఁ గృష్ణుఁడు ముదంబున రాజ్యము సేయుచు
న్మనోహారిణియైన రుక్మిణి గృహంబున నొక్కదినంబునందు
శృంగారరసంపుఁగుప్పలనఁగాఁ దగు చంద్రముఖీసహస్ర

1 దొఱంగఁజేయవే.

ముల్, గోరిక గొల్వఁ దారకలలోని శశాంకునిఁ బోలియుం
డఁగన్. 77

వ. అయ్యవసరంబున బదరికాశ్రమవాసు లగుభరద్వాజకణ్వ
కశ్యపవసిష్ఠవామదేవాది మునీంద్రులు చనుదెంచి మొగ
సాలగడచి నిలిచి దౌవారికులచేతఁ దమరాక యవ్విభున
కెఱింగించి తదనుజ్ఞాపూర్వకంబుగా నాస్థానంబుఁ బ్రవే
శించి యమ్ముకుందునిచేత నుచితసత్కారంబులఁ బడసిసుఖా
సీనులై యుండ నద్దేవదేవుం డాగమనప్రయోజనం బడిగిన
నమ్మును లిట్లనిరి దేవా, నరకాసురుం డను దానవేంద్రుండు
ధరణీమండలంబునఁ గల రాజకన్యకలం గొనిచని కారా
గారంబున నిడి తక్కిన భువనంబులం గలంచుచున్నవాఁడు
గావున నతనిం బరిమార్చి సమస్తజనుల రక్షింపుము. 78

తే. అనిని దానవకోటి నుక్కడఁచి సాధు
జనులఁ గరుణదలిర్ప రక్షణమొనర్చు
నీవ యక్కజను నరకు నేలఁగూల్చి
భువనములనెల్ల దయతోడఁ బ్రోవవలదె. 79

వ. అని విన్నవించిన యమ్మునిముఖ్యులపలుకు లంగీకరించి యని
పిన వారు నిజనివాసంబుల కరిగిరంత నరకాసురవధార్థంబు
ప్రయాణోన్ముఖుండై సత్యభామకు నెఱింగించి యయ్యం
గనాసమేతుండై గరుడారోహణంబు గావించి ప్రాగ్జ్యో
తిషపురంబు దఱియం జని. 80

ఉ. ఆపురరక్షకాసురుల నందఱఁ జక్రమునన్ హరించి యా
టోపముతో మురాసురుఁ గఠోరకరాసి నడంచి చాపవి
ద్యాపరుఁడై మదాంధునరకాసురుతోడ రణాంగణంబులో
నేపుదలిర్పఁబోరియొకయించుకకృష్ణుఁడుడస్సియున్నచోన్.

తే. సత్యభామ విరోధి యాశ్చర్యమందఁ
బోర నంతటఁ దెలిసి యప్పుండరీక
నయనుఁ డుద్దండచక్రంబున సురవైరి
శిరము ఖండించె దివిజులు చెంగలింప. 82

క. తదనంతరంబ తత్సం
పదతోడుత నతనియాఁక మగువగముల నిం
పొదవఁ గొని కుండలంబుల
నదితికి నీయంగఁ జనియె నమరావతికిన్. 83

తే వచ్చి సతితోడ నదితికి వందనంబుఁ
జేసి కుండలయుగళమిచ్చిన యనంత
రంబు నేనిల్ప నాకపురంబులోన
మూఁడుదినములు నిల్చె నమ్మురహరుండు. 84

తె. అంత నొకనాఁడు పౌలోమి యరిగి సత్య
భామఁ దోడ్తెచ్చి భూషణాంబరము లొసఁగి
మచ్చికలతోడఁ దేనియపిచ్చిలంగ
నుచిత సంభాషణము లాడుచున్న వేళ. 85

క. బృందారకుఁ డొక్కఁడు దా
నందనవనపారిజాతనవ్యకుసుమరా
జిం దెచ్చి మద్వధూటికి
నందిచ్చిన సత్యభామ కందొకటయినన్. 86

తే. ఇడక యాలేమప్రేమ నుపేక్షసేయఁ
దానె కబరీభరంబునఁ దాల్చె దివ్య
గంధలుబ్ధ భ్రమద్భృంగగణవిచిత్ర
ఝుంకృతులు దిక్కులను బ్రతిస్వనములీన. 87

వ. ఇట్లు ధరించి. 88

ఆ. మనుజకామినులకు విను దేవతాయోగ్య
వస్తువితతి యొసఁగ వలను గాదు
సత్యభామ, పారిజాతపుష్పంబులు
నీకు నీయరాదు నిక్కువంబు. 89

వ. అని పులోమజ శ్రీకృష్ణుప్రభావం బెఱుంగనిదై నోనాడిన
నాహరిప్రియ యచట నిల్వక తన విడిదికి నరిగి. 90

ఉ. ఈసును గోపము న్మదివహించి పులోమజవేఁడిమాటకై
గాసిలి మేనసొమ్ముడిపి కన్నులఁ గ్రమ్మెడునీటఁ జందనం
బోసరిలంగఁజేసి శిరమొయ్యన వంచి కపోలపాళిపైఁ
జే సమకొల్పి యొక్కయెడఁ జింతిలుచుండెడునంతలోపలన్.

మ. హరియబ్జాక్షినిఁ జేరవచ్చియను నీ వానందశూన్యాత్మ వై
పరితాపంబునఁ బొంద నేమినెప మాపౌలోమి [1]కల్పించెఁ?
బెద్దఱికం బేమియుఁజేయదో యచటి కాంతల్ నిన్ను నెగ్గా
డిరో,హరిఁగన్నమ్మయు గారవింపదొకొ నెయ్యం బొప్పఁగా
మానినీ! 92

చ. నరకునితోడఁ బోరునెడ నాకొక యించుక కేలుడస్సినన్
సుర లరుదంది నీవిధముఁ జూడ శరావలిచేత వైరితో
దుర మొనరించు సాహసము[2]దూఁకొని పైకొని కన్యకావలిం
బరిణయమాటకై పురికిఁ బంపినయందుకుఁ గోపగించితో.

ఉ ఏమిటి కింతవంత తరళేక్షణ! చెప్పుమటన్న లేచి య
బ్జాక్షిని చన్నుదోయిపయిఁ బయ్యెదకొంగు దలంగిజాఱ
నెమ్మో మరవాల్చి యూరుపుల ముంగరముత్యము గంద

1 గర్వించిపె. 2 తో విడిపించినకన్యకావళిం.

నేడిచెన్, గోమల నూతనస్వరముఁ గ్రోలుచు కోయిలపిల్లరో
యనన్. 94

తే. ఏడ్చి యాసత్య హరితోడ నింద్రదేవి
పారిజాతమహీజపుష్పములనీయ
దయ్యె మానవకాంత నీవనుచు నన్ను
నేవగింపుచుఁ దానే వహించెననిన. 95

ఉ. ఆరమణీశిరోమణిఁ బ్రియంబునఁ గౌఁగిటఁ జేర్చి కంటినీ
రారిచి చిక్కువడ్డకురు లల్లన కొప్పునదోపి యక్కునం
బేరులు చక్కదిద్ది వలిపెంబు చనుంగవఁ గేలఁగొల్పి యం
భోరుహపత్రలోచనుఁడు మోము గరంబున నెత్తి యిట్లనున్.

క. మానవసతివని నిన్నవ
మానముగావించి శచి సుమము లీదయ్యెం
గా నీకుఁ? బారిజాతం
బే నీయుద్యానవీథిఁ బెట్టెద ననుచున్. 97

చ. హరి పెకలించి తెచ్చి విహగాధిపుపై నిడియె న్ముదంబునన్
స్మరహరమౌళిచంద్రసహజాతము బంధురగంధలుబ్ధష
ట్చరణపరీతమున్ సతతసత్ఫలపోషితదేవజాతమున్
దరుణపలాశపుష్పసముదాయసమేతముఁ బారిజాతమున్.

వ. ఇట్లు పారిజాతం బపహరించి సత్యభామాసమేతుండై గరుడ
గరు దుద్ధూతవాతపరాభూతమేఘవ్రాతుండై చనునెడ.

శా. నా వారందఱుఁ గూడి యొక్కమొగమై నానాస్త్రసంతాన
ముల్, వైవన్ వారల లెక్కఁబెట్టక ప్రభావస్ఫూర్తి శో
భిల్లఁగా, వేవేగంబున శంఖ మొత్తిన భయావిద్ధాత్ములై

పాటి రే,నా వజ్రప్రతిమానబాణతతి నేయఁగా వ్యర్థమయ్యెం
దుదిన్. 100

క. ఏనలిగి మఱియు నేసితి
నా నగధరుమీఁద బంధురావని ధరసం
తానపతత్త్రసమూహా త
మో నిర్ధారణోగ్రహేళి మును దంభోళిన్. 101

వ. అదియును విఫలంబైన నేనును నిజావాసంబునకుం జనితిం గావున నమ్మహాత్మువలన నిన్ను రక్షింప శక్తుండఁ గానని యంతర్ధానంబునొందిన నా చతుర్థనుండు. 102

సీ. కడు వేఁడినిట్టూర్పు లడరించి కొండొక
చింతించి చిత్తంబు చిక్కఁబట్టి
తనమంత్రమున బృహద్భాను భానుతనూజ
రాక్ష సాంబుప వాయు యక్ష ఫాల
నయనుల నాకర్షణం బొనరించి కృ
ష్ణప్రతిజ్ఞావిధానంబుఁ జెప్పి
తనుఁ గావుఁడంచు మోమున దైన్యమడరంగ
మ్రొక్క నీక్షించి వారును ముకుంద

తే. మహిమ మెఱిఁగినవారలై మానవేంద్రుఁ
గావలేమని చనిన నాక్షణమ పార్వ
తీమనోనాథు శివు మిహికామయూఖ
ఖండధరు శూలపాణి శంకరుఁ దలంప. 103

సీ. కటినమర్చిన చేలఁ గన్గొన నీక్షించి
నెమ్మి భీతిలి వాహనమ్ము బెదర
వేయు మొగంబుల వింతఁజూపెడు తల
చుట్టుపై నెలవంక చుంగుగదల

నురమునిండినపాపసరముపైఁ దలకొన్న
తోరంపుఁబునుకల పేరు లొరయ
మలఁచిపెట్టిన రత్నములఁబోల్చు మేలి వీ
నులమించు కుండలంబులు చలింప

తే. నపుడు పొడచూప మ్రొక్కి పాదాంబుజములు
ఫాలమునఁ గీలుకొల్పి భూపాలకుండు
నన్నుఁ గృష్ణుండు చంపెదనన్న వాఁడు
గావుమన్న నాతనికి శంకరుఁడు పలికె. 104

క. క్షోణీశ్వర, వినుమే నీ
ప్రాణంబులు గావనోప హరివలనం; ద
ద్బాణసమిద్ధవిలాసము
బాణసమిద్ధరణిఁ గానఁబడినకతమునన్. 105

వ. అనిన దేవా యవ్వాసుదేవనందనునకును మీకును గయ్యం
బైన తెఱం గెఱింగింపవే యనిన నా రాజశేఖరునకు నా
రాజశేఖరుం డిట్లని యానతిచ్చె. 106

తే. బాణుఁ డనుబలిసుతుఁడు మద్భక్తవరుఁడు
దనకరంబులు సాహస్రతను జెలంగ
నసమవిక్రమశాలియై యతిశయిల్లి
శోణనగరంబు నేలు నక్షీణమహిమ. 107

వ. ఆ రక్కసులఱేఁ డొక్కకన్యం గని యుషయను పేరిడి
ప్రియంబునం బెనుప బాలచంద్రరేఖయుంబోలి దినదిన
ప్రవర్ధమానయై తల్లిదండ్రులకు నుల్లంబున నుల్లాసంబు
వెల్లిగొలుపుచుండె నంత. 108

శా. ఆరామామణి యొక్కనాఁడు దనహర్మ్యాగ్రంబునన్ హేమ
డోలారమ్యస్థలిఁ బువ్వుఁబానుపున బాల ల్పాదపద్మంబు
లొయ్యారం బొప్పఁగ నొత్త మే నలఁతవాయ న్నిద్దురం
జెందె న్నానారాగంబులఁ గామినీజనము విన్నాణంబుగాఁ
బాడఁగన్. 109

తే. ఎన్నఁడును జూచి వినియును నెఱుఁగనట్టి
సూనసాయకుముద్దులసూనుఁడైన
ఘనునిఁ బెంపునఁ గలలోనఁ గాంచి సిగ్గు
లీల రతిసౌఖ్యమునఁ దేలి మేలుకాంచి. 110

చ. కలయనియంటినేని మదిగాసిలునే నిజమేని నాథుతోఁ
గలయికలేకయుండునె జగన్నుతవీరుఁడు మారుఁ డీగతిన్
గలఁచఁ దలంచి మాయ యొడికంబుగఁ జేసెనొ కాక యీ
గతిన్, గలయును నిక్కముం గలపి కానఁగవచ్చునె ముజ్జ
గంబులన్. 111

చ. కనుఁగవ నీరు నించుఁ గరకంజము లల్లన మోడ్చి మ్రొక్కు
ముద్దునకును మోవిసాచుఁ జనుదోయి బయల్పడఁ గౌఁగి
లించుఁ జక్కనఁ గరుణింపవే యను నొకానొకయప్పుడు
నవ్వు నీవి సయ్యన విడఁబాఱ మేనుగరుపాఱఁగ సీత్కృతి
సేయు నెంతయున్. 112

ఉ. ఏమిటి కింతయల్క? నిను నేమనిదూఱితిఁ బ్రాణనాథ? నీ
సామెయిదానవైతి మనసందున నొండొక యడ్డపాటదే
లా మొగమిచ్చిచూచి మనసందలి నెవ్వ యడంచి నన్ను నీ
కాముని వారికప్పనముగా నొనరింపక బ్రాణమెత్తవే! 113

చ. [1]అలయికఁ జెంది కన్నుఁగవ యల్లన మోడ్చిన నన్నుఁ జూచి నీ
వలరఁగ బుజ్జగింపఁగఁ బ్రియంబులఁ జెప్పక నవ్వెదేల యో
దలఁచితి కా చెలంగ జనితంబగు వెన్నెలచేత నా కనుం
గలువల మోడ్పు మాన్పు; మన కా పగ? కైరవబాంధ
వాననా! 114

చ. [2]తనువును జింతఁ గొల్పెడిని దర్పకుఁడుం దయమాలి నొంచఁ
గో, రెను [3]నిలుపోప కేమి యొనరింతును మిమ్మును నేను
గూడఁగాఁ, గొనకొని కప్పురంబు నొక గ్రుక్కెడు గొందు
నో? వేఁడివెన్నెల, న్మునుఁగుదునో? ప్రసూనములముంచిన
పాన్పునఁ బవ్వళింతునో? 115

చ. అను బయలాలకించు హృదయంబునఁ బాయని నాథుఁ
జూడఁగాఁ, గనుఁగవ మూయ మ్రోలఁ బొడగానఁగ
వచ్చినయట్టులైనఁ గ్ర, క్కునఁ జని పట్టఁ జూచుఁ బొడగానక
కన్నుల నీరునించు లో, ననిచిన యట్టికూరిమి ఘనంబగు
మారునిబారి కగ్గమై. 116

ఉ. హారము భారమై మణిగణాకర బంధుర సౌధరంగసం
చారము దూరమై తనువు సంగతినొప్పెడు చందనాదిశృం
గారము క్రూరమై చెలియకైవడి నెమ్మియొనర్చునట్టి రా
కీరము వైరమై నిగిడెఁ గేసరిమధ్యకు నొక్కపెట్టునన్. 117

వ. ఇవ్విధంబున నవ్విలాసిని [4]యవ్వలరాచవారిపువ్వులవింటి
నారి కగ్గమై. 118

1 అలుకకు. 2 తనువున వింతఁ గొల్పెడిని. 3 నిలనోప నేమి యొనరింతును. 4 యవ్వలరాజు పువ్వులవింటినారి.

చ. శిర మొకయింత వంచి వెతఁజెంది కపోలమునందు హస్త
పంకరుహమ్ముఁజేర్చి యూరుపులకాఁకల చేతఁ గరంగునట్టి
ముంగరఁ గనుదోయి నీట నొడికంబుగ నార్చుచుఁ గొప్పు
జాఱఁగాఁ, జరణసరోరుహంబున రసాస్థలి వ్రాయుచు
నూరకుండినన్. 119

వ. అయ్యవసరంబున నలికజితశీతమయూఖరేఖ యగుచిత్ర
రేఖ యనుతత్ప్రియసఖి పంచబాణదోధూయమాన మానస
యగునమ్మానినిఁ జేరం జని యిట్లనియె. 120

తే. నీమనంబునఁ దగిలిన నెవ్వఁడొల్లఁ
బలుకు నాతోడ నాతోడు పద్మనేత్ర!
దాఁచనేటికి నెనరుగాదా, భవన్మ
నంబు సంతసపెట్టెద నమ్ము మబల! 121

తే. మఱియు నొక్కవిధంబు రామా! యెఱుంగఁ
జెప్పెద విరహవేదనఁ జెందువారిఁ
గావఁజూండొ యటంచు నాకాయజుండు
దిరుగుచున్నాఁడు వలపులదిమ్మెకాఁడు. 122

వ. అని చెప్పిన నప్పయోజముఖి యక్కర్పూరగంధి కిట్లనియె.

క. సుకుమారతనుఁడు నభినవ
మకరాంకుఁడు చంద్రసముఁడు మానవతీరం
జకుఁడగు నొక్కఁడు ననుఁ గలఁ
జికురంబుల దిద్ది కళలచేఁ గరఁగించెన్. 124

క. ఆ రాకొమరుని నన్నుం
గూరిచినఁ బ్రతుకుదానఁ గువలయనేత్రా!

నారీతియెల్లఁ జెప్పితిఁ
బోరామి దలంచి నీకు బొంకక యనినన్. 125

వ. ఆ చిత్రరేఖ యిట్లనియె. 126

ఆ. గణన కెక్కిన పురుషులోకములవారిఁ
జిత్రపటమున వ్రాసి రాజీవపత్ర
నేత్ర, నీమ్రోలనిడుదు నానేర్పు మెఱయ
నందు నీపతిఁ జూపు నే నతనిఁ దెత్తు. 127

వ. అని తదనుమతి నొక్కయేకాంతస్థలమున కరిగి యాకాంతా
మణి ముల్లోకంబులయందుం బేరుగల రాకుమారుల వ్రాసి
తెచ్చి యమ్ముద్దియముందటం బెట్టి. 128

తే. స్వర్గలోకంబు దేవతావరులఁ జూపి
యురగలోకంబు పన్నగేశ్వరులఁ జూపి
మధ్యలోకంబు భూపాలమండలంబుఁ
జూపుచోఁ గృష్ణపౌత్త్రునిఁ జూపె నంత. 129

తే. సిగ్గుతోఁగూడఁ బులకలు చెంగలించె
నవ్వుతోఁగూడఁ జెమట యాననము నిండె
సంతసముతోడ గద్గదస్వరము నిగిడెఁ
గామినీమణి యాతనిఁ గాంచినపుడ. 130

క. ఆసన్న యొఱిఁగి బాణసు
తాసఖి యాకృష్ణపౌత్త్రుఁ దననేర్పున సం
తోసంబు దనర మృదువా
చాసంపద నిట్టులనియె జగతీనాథా! 131

క. వనితా, యీతఁడు కృష్ణుని
మనుమఁడు ప్రద్యుమ్ననికిఁ గుమారుఁడు నామం

బున ననిరుద్ధుఁడు సంగర
మున ననిరుద్ధుండు రూపమున గురు మీఱన్. 132

వ. అని చెప్పిన. 133

తె. కలకలను నవ్వి యా కలకంఠి కలర
వముఁనఁ దన ప్రాణసఖి గారవమునఁ బలికెఁ
బలుకుపలుకునఁ గపురంపుఁ బలుకులొలుకఁ
దేనియలుచిల్క మానంబులోనఁ దొలఁగ. 134

తే. అంబుజానన యెంతగయ్యాళివాఁడె
రేయి నన్నింత చేసి కూరిమిఘటించి
పెక్కుభంగుల నాతోడఁ బెనఁగి యిప్పు
డూరకున్నాఁడు ముద్దుఁడొకో యనంగ. 135

వ. కావునఁ జెలియా నామీఁది మక్కువంబు నీమనంబునం గలిగెనేని నన్ను మారుని బారికి నొప్పనంబుచేయక యప్పం చబాణునికుమారునింగూర్చి కూర్చినతనంబున మీఱుమని చెప్పిన నప్పొలంతుక యనుమతి నప్పుడ యప్పడంతుక మనోవేగంబునం ద్వారకానగరంబున కరిగి నిజరమ్య హర్మ్యమధ్యకాంచనప్రేంఖోళికాకుసుమశయ్యాతలంబునఁ బ్రియారతిశ్రమసుఖనిద్రాముకుళితనయనుండగునిరుద్ధుం దనమాయాబలంబు పెంపున మేలుకొనకయుండఁ దెచ్చి నెచ్చెలియగు నయ్యుషాతల్పంబునఁ బెట్టిన. 136

ఆ. ఆ సరసిజనేత్ర యధికసంభ్రమమునఁ
జిత్రరేఖఁ దన విచిత్రవాక్య
ఫణితి వినుతిచేసి ప్రాణవల్లభు నని
రుద్ధుఁ జూచెఁ జంద్రరుచిరముఖుని. 137

వ. అయ్యవసరంబున ననిరుద్ధుండు మేలుకాంచి వింతలై తోఁచు
కాంతాజనహర్మ్యశయ్యాతలంబులఁ జూచి కలయో
యథార్థంబో యని చింతించి ముందటనున్న చిత్రరేఖం
గనుంగొని. 138

క. తరుణీ, నీవెవ్వతె వి
ప్పురి యేరిది? నన్నుఁ దెచ్చుపూనికి యేమి
త్తఱి నన నాతనికి సవి
స్తరతఁ దెలిపి యేలుమని యుషాసతిఁ జూపెన్. 139

చ. కురులు మొగంబునన్ జెదరఁ గ్రొమ్ముడి యించుకవీడఁ జెక్కు
లన్, జిఱునగవుల్ దొలంక మృదుచేలము జాఱఁగఁ గన్ను
దోయి గ్రొ,మ్మెఱుఁగులుచింద నెచ్చెలియమేను గరంబున
నూఁది నిక్కి త,త్తఱమును వేడ్కయుం [1]బెనఁగఁ దన్గను
గామినిఁ జూచె న త్తఱిన్. 140

క. తరుణీతరుణులు దారొం
డొరుల మొఱఁగి చూచుచూపు లొనరె న్మరుఁడి
ద్దఱపై నిగిడించు మనో
హరకువలయమల్లికామహాశుగములనన్. 141

ఆ. చిత్రరేఖ యర్ధశీతాంశురేఖాల
లాట కన్నెఱింగి బోటిపిండుఁ
దోడుకొనుచు నేగె మేడవెల్వడి వారి
తలఁపుతోడఁ దలుపు దారుకొలిపి. 142

వ. అంత. 143

---

1 బెనఁగ దండను గామినిఁ జూచె న త్తఱిన్.

క. అందందఁ బొడము తమకము
ముందటికిం దిగువ సిగ్గు మునుకొని నిలుపం
డెంద మురియాడ నిలిచిన
మందగమనఁ జూచి హరికుమారసుతుండున్. 144

చ. తలఁపునఁ దత్తఱంబొదవఁ దత్కరపద్మము కేలనంటినన్
దులిచెవధూటి కంకణమనోజ్ఞనినాదముమీఱ వెండియున్
వలపులతేనిపట్టి వగుహా తగవాయన నూరకుండె నా
నలినదళాయతాక్షి చిఱునవ్వులు తెప్పల నప్పళింపుచున్.

తే. అంగుళీయకసౌభాగ్య మరసిచూచు
వానికై వడిఁ గరపల్లవంబు కేల
నంటి యల్లన నాకుసుమాస్త్రతనయుఁ
డా వధూమణిఁ జేర్చె శయ్యాతలంబు. 146

వ. తదనంతరంబ. 147

సీ. క్రొవ్విరుల్ బాగుగాఁ గొప్పునఁ జెరివెడు
నెపమునఁ దలపైని నెరులు ముడిచి
కస్తూరిపత్రభంగములు దీరుచులీలఁ
గరుపాఱ గండయుగ్మంబు పుణికి
పేరులు చక్కఁగాఁ బెట్టెడుమిషమునఁ
జిన్నిగుబ్బలు గోరఁ జివుకఁజేసి
చేరంగఁ దిగిచి మచ్చికమాటలాడువై
ఖరి గళరవము చొక్కముగఁ జిల్క

తే. కప్పురముపల్కుఁ గొఱికించుకపటమునను
దక్కకందంద యధరామృతంబు [1]బీల్చి

---

1 గ్రోలి.

పారవశ్యంబు నొందించి వారిజాక్షి
లీల రతిసౌఖ్యజలధిలో నోలలార్చె. 148

వ. ఇత్తెఱంగున నత్యంతసంతోషంబున నుద్యానవనవిహారంబు
లను జలక్రీడావినోదంబులం గపటద్యూతంబులఁ బ్రొద్దు
గడుపుచునుండె నంతట. 149

చ. అలసతతోడఁ గౌను ఘనమయ్యెఁ దనూరుహరాజితోడఁ
జన్నులు నలుపెక్కెఁ జొక్కపుఁ గనుంగవతోడుత నంత
నంతఁ జెక్కులు తెలుపొందె నిక్కముగుకోరిక లీరిక లెత్తె
మట్టితోఁ, బులుసుపయిం బ్రియం బొదవె బోటికి గర్భము
నిల్చె నంతటన్. 150

వ. ఇవ్విధంబున నయ్యుషాకన్యక గర్భంబుదాల్చుట యెఱింగి
యమ్ముద్దియముదుపల్లు విచారించి యాశ్చర్యంబు నొంది
వందురి తద్దయు భయంబునం జెంది రయంబున బాణుని
యొద్దకు నేతెంచి యేకాంతంబున నిట్లనిరి. 151

క. భానునికరములకుఁ హిమ
భానునికరములకు మందపవనునకుఁ జొరఁ
రానిభవద్గృహమున ర
క్షోనాయక యుషకు నిపుడు చూలేర్పడియెన్. 152

తే. అని యెఱింగించి రంత నత్యంతరోష
కలుషితమనస్కుఁడై యాత్మకరసహస్ర
శస్త్రములు మంట లుమియఁ దత్క్షణమ బాణుఁ
డాయుషాభర్తృహర్మ్యంబు డాయ నరిగె. 153

చ. అలసతతోడ నెన్నొసలనంటిన లత్తుకబొట్టుతోడఁ జె
క్కులఁ గనుపట్టు క్రొన్నెలల గుంపులతోఁ బొలయల్క

కాఁకలం, దులదులరాలుచందనముతోడ నాయారపురీతి
నిడ్డ కుం,తలములతోడ నింపెసఁగు దర్పకనందనుఁ జూచె
నత్తఱిన్. 154

మ కని భీమంబుగ బెట్టదల్చి చటులోగ్రస్ఫూర్తితో నార్చి య
ద్దనుజేంద్రుం డరుదేరఁ జూచి కుసుమాస్త్రప్రోద్భవుండు
న్వడిఁ, ఘనబాణాసనపాణియై యెదిరి రక్షస్సార్వభౌముఁ
మహా, శనికల్పాశుగకోటినేసి పటురోషం బెచ్చఁగా
నార్చినన్. 155

వ. అయ్యవసరంబున నా రాక్షసేశ్వరుండు నక్కుసుమసాయక సంభవుం డగుననిరుద్ధుం డేసినయాశుగంబులు నడుమన ఖండంబులై పుడమిం బడునట్లుగా నొనరించె నంత నొం డొరులు దమయిచ్చల విచ్చలవిడిఁ బెచ్చుపెరుఁగుమచ్చ రంబునం బోరుచుండి రందు. 156

ఉ. ఆదనుజాధినాథుఁడు భయంకరవైఖరిఁ జేరిపోరి బా
ణాదిసమస్తసాధనవిహారము సల్పుచు బాలికామనగ
ఖేదము దైత్యమోదమును గీడ్పడఁ బన్నగపాశరాజిచే
రోదసి ప్రీలనార్చి యనిరుద్ధుని బద్ధునిఁ జేసె నుద్ధతిన్. 157

వ. తదనంతరంబ. 158

క. ఈవార్త నారదుఁడు చని
యావిష్ణుని కెఱుఁగఁజెప్ప నతఁడును ఘనసై
న్యావళులతోడ నగ్రజు
తో వేగముతోడ వచ్చె దుర్వారగతిన్. 159

వ. ఇట్లు వచ్చిన. 160

ఉ. యాదవులెల్లఁ గబ్బుమెఱయన్ బలినందనుపట్టణంబు ప్రా
సాదములెల్లఁ గూల్చి వనసంఘము నుగ్గుగఁజేసి గోపుర
క్ష్మోద మొనర్చి యున్నతపుఁగోటలు ద్రొబ్బి సమస్తదేవతా
హ్లాదముగాఁగ దోర్బలవిలాసముఁ జూపిరిదైత్యనాథుఁడున్.

క. తనబలముతోడఁ గూడన్
నను సన్నుతిఁజేసిపిల్చిన న్వచ్చితి నే
నును నాగణములతోఁ గృ
ష్ణునిరణపాండిత్యమహిమఁ జూడ నరేంద్రా. 162

ఉ. మారుఁ డుమాకుమారుఁడును మాధవుఁ డేనును సీర
పాణియున్, ధీరుఁడు కూపకర్ణుఁడు శినిప్రవరుండు గజా
స్యుఁడున్ రణో,దారబలుల్వధాతులుఁ బదాతులుఁ దల్పడి
యొండొరుల్ మహో,గ్రారత నప్డు పోరితిమి చోద్యము
నొంది సురల్ గనుంగొనన్. 163

వ. అప్పుడు. 164

క. హరిబలముచేత బలముం
హరిచే మద్బాహుసత్త్వ మడఁగియు బాణా
సురుఁడు గడుభక్తుఁ డగుటన్
బోరిఁబోరిఁ బోరితిమి కోపమున మనుజేంద్రా. 165

వ. తదనంతరంబు బాణుం డక్షీణబలుండై సాహోద్వేష్టుం డగు
కృష్ణునితోఁ దలపడిన సంగ్రామంబు భీమంబయ్యె నంత
నా కృష్ణుండు దన చక్రధారచే విచిత్రంబుగ నబ్బాణుని
బాహుశాఖలు వేయియు మొదలంట నఱికి మోడుపఱ
చిన నస్త్రతుల్యాజాగ్రంబు కరంబరుదుగా రెండుకరంబు లిప్పిం
చితి నంత నబ్బలితనయు సంభావించి యుపాసమేతుం డగు
ననిరుద్ధుం దోడుకొని సకలబలంబులు గొలువ ద్వారకానగ

రంబున కరిగెం గావునఁ గృష్ణునివలన నిన్ను రక్షింపరాదని
యప్పరమేశ్వరుండు ప్రమథగణంబులు గొలువఁ గైలా
సంబునకుం జనిన. 166

ఆ. ఆచతుర్థనుండు నత్యంత భయవిహ్వ
లాత్ముఁ డగుచుఁ జేయునదియు లేక
యతివిచారబుద్ధి నాహారనిద్రావి
హారసౌఖ్యములకు దూరుఁ డగుచు. 167

వ. కొండొకచింతించి కమలగర్భు నారాధించిన. 168

సీ. పాలునీరును నేరుపఱుపఁజాలినయట్టి
పులుఁగుబాబా మింటఁ బుటము [1]గులుకఁ
బసిఁడివన్నియమించు పైమించుతళుకులు
బాలాతపప్రభ గేలిబెట్ట
ముఖనీరజమున సమ్మోదమ్ముతో నిల్చి
పలుకులబోటి విభ్రమము నెఱప
సకలలోకములకు జననకారణమైన
తనదుచిత్తము గృప ననఁగి పెనఁగ
తే. సర్వదివిజులు దిక్పతుల్ సన్మునులును
గొలువఁ దన్మంత్రమహిమంబుఁ దలఁప నరిది
గాఁగ నాకంజగర్భుండు కడురయమున
వచ్చి యానరనాయకువద్ద నిలిచె. 169

వ. ఇవ్విధంబునఁ బ్రత్యక్షంబైన యవ్వేలుపుపెద్దం గనుంగొని
యతండు ప్రణామంబాచరించి యంజలిపుటంబు ఘటించి
యిట్లని విన్నవించె. 170

---

1 లులుక.

చ. జలరుహగర్భ నన్ను మురశాసనుఁ డూరక వైరమెత్తి క
ట్టలుక హరింపఁ బూనె నది యెమ్మువిధంబున నెమ్మనంబులో
పల మెఱుమంగ నీచరణపద్మములన్ శరణంబుఁ జొచ్చితిన్
గలఁక యణంచి కావుము జగన్నుతకీర్తులుమిన్నుముట్టఁగన్.

వ. అనిన వాణీవల్లభుండు క్షోణీవల్లభున కిట్లనియె. 172

సీ. పురుడువెళ్లకమున్న పూతనవిషదిగ్ధ
కుచదుగ్ధములనెల్లఁ గ్రోలి చంపెఁ
బసిబాలుఁ డగునాఁడ బండిరూపము దైత్య
వీరునిఁ గుసులకు విఱుగఁదన్నె
నేఁడాదిప్రాయంబువాఁడై రయంబున
నెరయఁ దృణావర్తు నెలమిఁగూల్చె
నడిచి యాడెడునాఁడ కడునద్భుతంబుగా
లీలమై మద్దుల నేలఁ గలిపె

తే. బకునిఁ జెండాడె [1]వత్సకు బారి సమరెఁ
జిలువ యైయున్న దానవుఁ బిలుకుమార్చె
[2]బాలవత్సాపహారు నన్ను భంగపఱచె
మనుజమాత్రుండె కృష్ణుండు మానవేంద్ర. 173

క. అనవుడు నమ్మనుజేంద్రుఁడు
వనజాసనుతోడ ననియె వాణీశ, నినుం
గను బ్రామనతఁడు చాలెనె
యనవుడు నాతనికిఁ దెలియ నతఁ డిట్లనియెన్. 174

సీ. ధరణీశ, యొక్కనాఁ డరుదుగాఁ గృష్ణుండు
దనతోడి గోపనందనులఁ గూడి

---

1 వత్సునిఁ. 2 బాలవత్సాత్ముఁడయి.

బృందావనంబునఁ గ్రేపుల మేపుచు
నాఁకొని చల్ది జలాశయంబు
దరిఁ [1]జేరి వాండ్రతోఁ దా నారగింపఁగ
నేగఁ దన్మహిమంబు నే నెఱుంగఁ
దలఁచి బాలురవత్సములఁ దలఁగింప నా
కృష్ణుఁ డవ్విధము నెఱిఁగియుఁ దాన
తే. కొమరులును లేఁగలును నయి గొల్లగుబ్బ
తలకు నాలకు ముద్దుగాఁ దనర నొక్క
వత్సరం బగునంత నే వచ్చినం జ
తుర్భుజాకృతితో నాకుఁ దోఁచె మఱియు. 175
తే. బాలవత్సకములయందుఁ బార్థివేంద్ర
శంఖకౌమోదకీచక్రశార్ఙ్గకరుఁడు
కౌస్తుభోరస్కుఁడును నీలకాంతితనుఁడు
నగుచుఁ బొడకట్టె నేనంత నద్భుతాత్ము. 176
క. చరణమ్ముల కెరఁగితి మ
చ్ఛిరములు దద్రేణుపటలిచేఁ బూతములై
పరగఁగ నానందాశ్రులు
గురియఁగ నాదేవుకడ ముకుళితకరుఁడనై. 177
మ. శివ సర్వాత్మక వాసుదేవ హరి రాజీవాక్ష గోవింద మా
ధవ దామోదర యజ్ఞభోక్త జగదాధారా ప్రపంచాత్మ
దా,నవ సంహారక చక్రపాణి మునివంద్యా బ్రహ్మ వైకుంఠ
కృ,ష్ణ విరాజధ్వజ యాదవేంద్ర సుగుణా నారాయణా
భూధరా 178

---

1 జెలికా.

క. అని సన్నుతించి కృష్ణున
కును నే దొంగిలిన బాలకులఁ గ్రేపులఁ గ్ర
క్కున నిచ్చితి నది గావున
ననఘా నినుఁ గావనోపనని యజుఁ డరిగెన్. 179

వ. తదనంతరంబ. 180

తే. నిఖిలరాజ్యంబు పాలించు నేర్పులుడిగి
దొరల నుపలాలనము సేయు వెరవుమాని
యంబుజాక్షులతోడి సయ్యాటమెడలి
యానృపాలుండు భీతి నిట్లని తలంచె. 181

ఆ. హరి ప్రతిజ్ఞఁ జేసె శరములచే నొండెఁ
జక్రధారనొండె సంగరమున
నొక్కమాసమున మహోద్ధతి ననుఁ జంప
నందుఁ గొన్ని దినము లరిగె నిపుడు. 182

వ. అని బహుప్రకారంబులఁ బరితాపంబునం బొరలు చతుర్ధను
సమ్ముఖంబున కొక్కభిల్లుం డరుదెంచి కేలుమొగిడ్చి. 183

క. జనవర మన పొలముల క
ర్జునుఁడు మృగయసమితితో నరుగుదెంచినవాఁ
డని విన్నవింప సంతస
మునఁ జెంది యతఁడును జిత్తమున నిట్లనియెన్. 184

క. కాయమునకుఁ బ్రాణములకు
నేయక్కఱ యట్టిచెలిమి యే నరునకుఁ బ
ద్మాయతలోచనునకు నే
నేయనువున మొఱఁగి యతని కిది యొఱఁగింతున్. 185

వ. అని కొంతదడవు చింతించి శౌరి పేరు నుడువక శరణు వేఁడెద నని తలంచి చంచు నిరూపితమార్గంబున నరిగి. 186

క. కనుఁగొనియె నా చతుర్ధన
మనుజాధీశ్వరుఁడు శూరు మందరధీరున్
ఘనతరకీర్తివిహారున్
వననిధిగంభీరు జంభవైరికుమారున్. 187

తే. కని మనంబున భయభక్తు లనఁగి పెనఁగఁ
గానుకలు మ్రోలఁ జాలుపుగా నమర్చి
చక్కఁ జాగిలి మ్రొక్కి హస్తములు మోగిచి
వినయమున వాని కిట్లని విన్నవించె. 188

క. మిన్నక బలియుఁ డొకఁడు నను
మన్నిగొనంబూని మెఱయ మన మెరియఁగ నా
పన్నశరణ్యుఁడవని నీ
మన్ననఁగన వచ్చినాఁడ మనుపుము నన్నున్. 189

తే. అనుచుఁ గ్రమ్మఱ మ్రొక్కి యజ్జనవిభుండు
లేవకుండిన హస్తరాజీవమున న
తనిఁ బ్రియమ్మున నెత్తి యర్జునుఁడు పలికె
నినుఁ బ్రియంబునఁ గాచెద ననుచు మఱియు. 190

మ. మనుజాధీశులఁ జెప్పనేల సకలామర్త్యుల్ దగన్ రేఁచి వ
చ్చిన శ్రీకృష్ణునిపాదమాన నిను రక్షింతున్ భయం బెద్ది
న,మ్ము నరేంద్రా విను మత్ప్రతిజ్ఞ భువనంబుల్ సాక్షిగాఁ
గావకుం,డిన మన్మూర్ధ్నము నాదు నిష్ఠురకృపాణిం ద్రెంచు
కొందునన్వడిన్. 191

వ. అని యాచతుర్ధనుమనంబున నమ్మిక లోదవునట్లుగా ఘోర
ప్రతిజ్ఞఁజేసి యనంతరంబ కృష్ణుం దోడరి యతండును
దానును ననేకాక్షౌహిణీబలంబులతోడ రణంబుఁజేసి
యతని చక్రధారచే ధర్మనందనుం డొక్కరుండును
దక్క నందఱు సమసి క్రమ్మఱఁ దత్కరుణాకటాక్షంబున
బ్రతికితిమని కలగాంచి యదరిపడి లేచి యప్పార్థుం డప్పార్థి
వున కిట్లనియె. 192

ఉ. ఎవ్వఁడు నీకు వైరి కత మెయ్యది నీయెడ వైరమెత్త నీ
కెవ్విధి భీతిపుట్టె నెపమేమి సమస్తము చెప్పుమన్న వాఁ
డవ్విధమెల్లఁ దెల్పుటకునై కరయుగ్మము మోడ్చిపల్కె నా
కవ్వడితోడుతం దన మొగంబున దీనత యంకురింపఁగన్.

తే. కాననంబున నేఁ దురంగంబుఁ గాంచి
దానినెక్కిన నతివిచిత్రంబుగాఁగ
దివ్యలోకంబులకు నేగి తీవ్ర మెసఁగ
మగిడి ఫల్గున, యాకాశమార్గమునను. 194

ఆ. యమునమీఁద వెడలి యరుదేర నత్తురం
గాస్యఫేన మంబుజాతహస్త
జలములోనఁ బడిన నలిగి యాతఁడు నన్నుఁ
జంపఁబూనె నెలకుఁ జక్రమునను. 195

క. అది కారణమున భీతిం
గదిసిన డెందంబుతోడఁ గమలోద్భవ రు
ద్ర దిగీశులఁ గావుఁ డనిన
నది దమచేఁ గాదటంచు నరిగిరి యంతన్. 196

వ. దురంతచింతాక్రాంతస్వాంతుండనై యుండి మద్భాగ్యవశం
బునఁ జింతాసముద్రంబు నీకరుణాకటాక్షంబను నావచేఁ
దరింపఁగంటి మంటినని విన్నవించిన. 197

ఉ. ఆనరనాథువాక్యము భయంకరమై తనవీనులందు ను
గ్రానలకీల సోఁకినక్రియం బరితాపము నొందఁజేయఁ గ
న్గోనల నశ్రు లుప్పతిల గుండెలు జల్లన వెచ్చనూర్పుచు
న్మానసవీథిఁ జింతిలుచు మ్రాన్పడియుండె నరుండు దుఃఖియై.

వ. ఇవ్విధంబునం గొంతదడవు చింతించి తనలో నిట్లని వితః
ర్కించె. 199

ఆ. ఏమి చేయువాఁడ నిట్టి దుస్సంధికి
నేటి కేగుదెంచి తీ పొలమున
కేడనుండి వచ్చె నీనృపుఁ డిచటికి
వీనిఁ గావ నేల పూని తిపుడు. 200

మ. మునుపే యాతఁడు కృష్ణుపేర్కొడివినన్ మోసంబునుం
జెందకే,మనుదుం దద్విభుతో రణాంగణమునన్ మార్కొలుఁ
గల్పించె నే, మనుదుర్ దైవము మాకు నెల్లఁ దనువుర్
ప్రాణంబులున్ రక్షకుం,డును నెయ్యుండును దేశికుండు
నలకృష్ణుండే కదా చూచినన్. 201

తే. అట్టి పరమాత్ముతోడ నే ననియొనర్పు
టెట్లు దేహంబుతోఁడఁ జయించుటెట్టు
లీ ధరాధిపుఁ గాపాడుటెట్లు దీని
కేమిచేయుదు నిందఱ కేది గతియొ. 202

సీ. [1]బ్రహ్మదేవునియంతవాఁడును వనభూమి
మాయ సేయఁగఁబోయి మాయఁబడియె
వామదేవునియంతవాఁడును నిజభక్తుఁ
గాపాడఁబోయి దా గాసిఁబడియె
వరుణునియంతటివాఁడును నిజభటా
నీతార్థుకు నోసంగి నిలిచి పొగడె
వాసవు సంతటివాఁడును సంగర
స్థలమున నెదిరించి [2]చాలఁ దూలె
తే. మఱియుఁ దక్కటి రిపువీరమండలంబు
పిలుకుమారె సరోజాక్షు పెంపుచేత
నరుఁడ నాకథ యెంత భండనమునందు
నిలువఁగలనే, యటంచు వెండియు నతండు. 203

వ. తనమనంబున నిట్లని వితర్కించె. 204

క. తనతనువు నిలుపుకంటెన్
దనమాట నిజంబుఁ జేయఁదగు ధీరులకున్

---

1 వనరుహోద్భవునంతవాఁడు బాలకవత్స
ముల దాఁచి తనయంత మోసపోయె;
వాసవునంతటివాఁడును సంగర
స్థలమున నెదిరించి ధరణిఁగూలె;
వేఁడిచూపఱియంతవాఁడు బాణాసుర
యుద్ధంబులోపల నోసరిల్లె;
వసుధాసుతునియంతవాఁడును సంగర
స్థలమున నెదిరించి ధరణిఁగూలె.

2 ధరణిఁ దూలె.

దనపలుకు నిలిపి సురలకుఁ
దనువొసఁగి దధీచి కీర్తిధన్యుఁడు గాఁడే. 205

క. శరణాగతుఁ డగువానిన్
గరుణం దనువైననిచ్చి కావఁగఁదగుభూ
వరునకుఁ బక్షికినై తన
శరీరమాంసంబు శిబి యొసంగఁడె కరుణన్. 206

క. జీమూతవాహనుం డొక
పామునకై విహగపతికిఁ బ్రాణములీఁడే
యామాట సూర్యచంద్రులు
భూమియుఁ గలకాలమును విబుధులుఁ బొగడఁగన్. 207

క. శరణా[1]తుగాచిన భూ
వరుఁడు దురగమేధయాగవర్గముఁ బుణ్యం
బరుదుగఁ జేకొనలేదా
నరకమునం[2]గూలి వేదనలఁబడు నెపుడున్. 208

క. కావున శరణాగతునిన్
భూవరుఁ గాచెదను సమరభూమిన్ హరిచేఁ
జావైన లెస్స యటుగా
దా విజయంబైన మిగుల ధన్యతగాదే. 209

క. తాతకును ధర్మసూతికి
నీతెఱఁ గెఱుఁగంగఁ జెప్పి యేనును వారుం
జేతనగుకొలఁదిఁ బెనఁగెద
మాతల [3]మఱి దైవ మున్నదని యాతనితోన్. 210

---

1 తరక్షుకు. 2 గూడి. 3 నున్నాఁడు దైవ మని యాతనితోన్.

క. అనఘా యిప్పుడు నీపుర
మునకు నరిగి నీదుసైన్యములఁగూడి రయం
బున రమ్మని పంపి సురేం
ద్రనందనుం డపుడు తనపురమ్మున కరిగెన్. 211

వ. ఇట్లర్జునుం డరిగినయనంతరంబ యాచతుర్థనజననాయకుండు మనంబున సంతోషంబునొంది నిజరాజధాని యైనకుండిన నగరంబున కరుగుదెంచి కతిపయదినంబులుండి చతురంగ బలసమేతుండై యమరావతీపురంబునుంబోలిన యింద్రప్రస్థపురంబునకుఁ జనుదెంచి యందు. 212

చ. అనిలతనూభవుండు దివిజాధిపనందనుఁడుం గవల్ ముదం
బునఁ గొలువన్ మణిప్రకరభూషితసౌధమునందుఁ గామినీ
జనమృదుహస్తసంకలితచామరవీజనజాతవాతపో
తనికరలోలకుంతలుని ధర్మతనూజునిఁ గాంచె వేడుకన్.

ఆ. కని యుపాయనంబుగా మత్తకరులు మ
ణులు మృగేక్షణామణులుఁ దురంగ
రత్నములు సువర్ణరాసులుఁ బ్రేమ స
మర్పణంబుచేయ నతఁడు మెచ్చి. 214

క. ఆనరనాయకునకు స
న్మానం బొనరించి నవ్యమణిపీఠిక నా
సీనుం జేసి సురేశ్వర
సూనుని దెసఁ జూచి ధర్మజుఁడు గనుసన్నన్. 215

తే. ఈతఁ డేభూవిభుండు పేరేమి యిటకు
రాఁ బ్రయోజనమేమిది క్రమము తోడఁ
దెలియఁజెప్పుమటన్న నా దేవరాజ
తనయుఁ డిట్లని పల్కె హస్తములు మొగిచి. 216

చ. అనఘవరేణ్య కుండినపురాధిపుఁ డీతఁడు పేరిటన్ జతు
ర్ధనుఁ డనునాతఁ డేను మృగరాజి నణంపఁగ వేఁటఁబోయి
యుండ నచటికేగుదెంచి కపటంబునఁ బల్కెను నన్విరోధి
యొక్కనృపుఁడు చంపఁబూనెఁ దగఁగావు మటంచు మహార్తి
తోడుతన్. 217

తే. శరణుఁజొచ్చినవారి రక్షణము సేయ
వలయు వీరులకని మదిఁ దలఁచి కావఁ
బ్రతినఁ జేసితిఁ దదనంతరంబ శౌరి
వైరి యని చెప్పె నీతండు వసుమతీశ. 218

క. శ్రీవిభునితోడి నెయ్యము
భూవరుప్రాణంబు గాచు పూనికయును నా
కేవెరవునఁ గూడెడునని
దేవర కెఱిఁగింప నరుగుదెంచితి భీతిన్. 219

తే. నాప్రతిజ్ఞయు నితనిప్రాణములుఁగావ
నేది తెరవగునట్టి దూహించు మనుచుఁ
బాదములమీఁద వ్రాలు నప్పార్థుఁ జేరఁ
దిగిచి యిట్లని పల్కె యుధిష్ఠిరుండు. 220

మ. సకలోపాయవిశారదుండు నయశాస్త్రప్రౌఢుఁ డాయోధ
నోత్సుకుఁ డుద్దండవిరోధిసంహారణదక్షుం డుగ్రశస్త్రాస్త్ర
జాలకళావేది గిరీంద్రధీరుఁడు సదోల్లాసాత్మపంకేరుహుం
డకలంకుం డగుకృష్ణునోర్వ నజదుర్గాధీశులున్ శక్తులే.

క. పోనీ శరణాగతికై
మేనులు హరి కొసఁగి కీర్తిమించి సురేంద్ర
శ్రీ నెగడెద మిది విడిచిన
హీనపుబ్రతుకేల రాజ్య మేటికి మనకున్. 222

తే. వాసవాత్మజ మును నీవు చేసినట్టి
ప్రతినయే మత్ప్రతిజ్ఞ యీరాజుఁ గాతు
ననుచుఁ దమ్ముని నూఱార్చి యమ్మహీశు
భయము మాన్పియు సంతోషభరితుఁ జేసె. 223

వ. ఇవ్విధంబున నమ్మహీపతియగుచతుర్ధను భయం బుడిపి యయ్యజాతశత్రుం డంతగపురంబున కరిగె నని శుక యోగీంద్రుం డిలావంతునకుఁ జెప్పినవిధం బెఱింగించిన నటమీఁది వృత్తాంతం బేమని యడుగుటయు. 224

మ అసికృత్తారినికాయ కాయజబుధాధ్యక్షాత్మసంజాత భీ
మసఖోద్భూతసమాన మానవ ధరా మందార,మందార ము
ఖ్యసమస్తగ్రహదత్తరాజ్య బలభోగ శ్రీయశో నిత్య, ని
త్యసమభ్యర్చితకృష్ణ!కృష్ణమకుమారా! మారజిత్ప్రాభవా.

క. ఉర్వీదేవసమూహా, శీర్వాదసమేధమానసింధురతురగా
ఖర్వశ్రీసంతానా, గర్వితరిపుహరణకరణ కౌక్షేయకరా. 226

తోటకవృత్తము.—
కరుణాకరమానస కమ్రయశః
పరిపూరితనిర్మలపద్మభవాం
డ రమారమణీమణినాథపదాం
బురుహద్వయపూజనపుణ్యనిధీ. 227

గద్యము. ఇది శ్రీమత్కౌండిన్యగోత్రపవిత్ర చరిగొండ తిమ్మనామాత్యపుత్త్ర సకలవిద్యాపారీణ శతఘంట సురత్రాణ సుకవిజనవిధేయ ధర్మననామధేయప్రణీతం బయినచిత్రభారతం బనుపురాణకథయందుఁ బంచమాశ్వాసము.

శ్రీ ర స్తు.

చి త్ర భా ర త ము

షష్ఠాశ్వాసము.

యువతీకరుణాపీ
ఘూయతసంపద్విశేష హరి భూవసహా రం
ధేయ శశిదాన హరశో
భా యెన్మలపల్లి మాదయప్రభు పెద్దా. 1

వ. అవధరింపుము మృదుమధురవచనరచనాపరితోషితముని
జాతుం డగుసూతుండు హరికథాశ్రవణాహ్లాదు లగుశౌన
కాదులకు నిట్లనియె నయ్యజాతశత్రుం డభ్యంతరమంది
రంబునకుం జని యంత వృత్తాంతంబును గుంతీద్రౌపదుల
కెఱింగించి భీమార్జున నకులసహదేవచతుర్ధనసమేతుండై
నిజబలంబక్షౌహిణీద్వితయంబునుం గొలువఁ గరినగరం
బున కరిగి తమతాత యగుభీష్మువాలికిఁ జని యతనికిం
బ్రణామం బాచరించి తదనుజ్ఞాపూర్వకంబుగా నుచితపీఠం
బునం గూర్చున్న యంత సహజసంభాషణంబులాడుచు నా
దేవవ్రతుం డాధర్మనందనున కిట్లనియె 2

తే. పాండవాగ్రజ యేమినెపంబు గలిగెఁ
దమ్ములును నీవు నధిక వేగమ్ము తోడ

నిచటి కేతేర నీమానవేశుఁ డెవ్వఁ
డీవిధంబంతయును నాకు నెఱుఁగఁ జెపుమ. 3

సీ. అనవుడు ధర్మనందనుఁడు గేలుమొగిడ్చి
యమ్మహాత్మునితోడ నర్జునుండు
వేఁటఁబోయినయట్టివిధమును గుండినా
ధీశుండు వచ్చి ప్రార్థించుటయును
నతనిఁ గావఁగఁబూని యనిమిషేశ్వరసూతి
ప్రతినగావించిన పద్ధతియును
దమ్మునిమాట యుద్ధతిమీఱఁ జెల్లింపఁ
నొడఁబడ్డచందంబు నుచితభంగిఁ
తే. దెలియఁజెప్పిన నాతండు కలఁకనొంది
వేఁడినిట్టూర్పు నిగిడించి విషమకార్య
మయ్యెఁ గృష్ణునితోడఁ గయ్యంబుకలిమి
ననుచుఁ జింతించి యిట్లను నతనితోడ. 4

శా. భద్రేభాయుతసత్త్వశాలి సమరప్రౌఢప్రతాపాఢ్యుఁ డ
చ్ఛిద్రప్రాభవుఁ డుగ్రవైరి దనుజశ్రేణీ తమస్సూర్యకో
పోద్రేకుండు గుణౌఘభూషణుఁడు దానోపాయదక్షుండు
నిర్నిద్రుం డాఢ్యుఁడునైనశౌరియనిలో నిల్వన్ హారుం
డోపునే. 5

క. ఎక్కడి చతుర్ధనుం డిటు
ద్రెక్కొని యేతెంచెఁ బుండరీకాక్షునితో
నెక్కడి పోరాటము మన
కక్కట సమకూడె దైవమా యని మఱియున్. 6

క. ఇలఁ దనదు మేలుఁగీడును
నలఘుమతిస్ఫురణఁ గరతలామలకము గాఁ
దెలియక [1]వెంగలితనమునఁ
బలికినఁ గీడొందు నెట్టి బలియునికైనన్. 7

మ. వనజాక్షున్ బలి వేఁడఁ జేసె నలదేవజ్యేష్ఠుశీర్షంబుఁ బో
నొనరించెన్ మరు రూపుమాపె నమరవ్రాతేశు నొంచెం
దపో,ధను లెల్లం బ్రతివాసరంబును మదిం "దస్మై నమః
కర్మణే",యనుచున్ మ్రొక్కఁగ దాని గెల్వ మనశక్యంబా
విచారించినన్. 8

క. కావలసిన యర్థంబులు
దైవప్రేరణము కతనఁ [2]దఱిఁ దామె యగున్
గావున నర్జును దూఱం
గా వల దీ రాజుఁ గావఁగాఁదగు మనకున్. 9

క. అని యాగంగానందనుఁ
డనిపిన ధర్మజుఁడు వేడ్క నవనీనాథుం
డును దమ్ములుఁ దోఁ జనుదే
ర నరిగె ధృతరాష్ట్రమందిరమునకు ననఘా. 10

వ. అదియు శరచ్చంద్రచంద్రికానూనప్రభాపటలచటులహీరవారస్థగితహేమకుంభవిరాజితంబును, బాలభానుభానువిజృంభమాణమాణిక్యబద్ధసమిద్ధభిత్తిమనోహరంబును శుద్ధస్ఫటికఘటితప్రాంగణప్రదేశంబును నానావిధవిచిత్రవితానసంతానసముల్లసితోపరిభాగంబును ముక్తాఫలవల్లరీప్రభాఝల్లరీతోరణాలంకృతంబును వివిధమణిగణరంగ

1 గబ్బితనంబున. 2 దముఁదామె.

పల్లీవిలసితంబును నై సరోవరంబునుంబోలె రాజహంస ధార్తరాష్ట్రనివాసంబై, హరికథావిలాసంబునుం బోలెఁ గర్ణానందకరంబై, రాక్షసకృత్యంబునుంబోలె దుశ్శాసన గౌరవంబై చండభానూదయంబునుంబోలెఁ దోషితపద్మినీ మండలంబై యొప్పు నందు. 11

సీ. అంగ వంగ కళింగ బంగాళ నేపాళ
చోళ బర్బర సింధు మాళవాంధ్ర
భోట పానాట కాంభోజ మహారాష్ట్ర
సౌవీర ఘూర్జర సాల్వ మత్స్య
లాట కర్ణాట మాళవ కుంతల మగధ
సావంత యామున యవన మద్ర
కొంకణ కేకయ కొంకణ హూణ కు
ళింద సౌరాష్ట్ర పుళింద పాండ్య
తే. కాశి కాశ్మీర నాట త్రిగర్తఘాట
భోట మలయాళ కోసల పుష్పితాది
భూపతులు దొరల్ మంత్రులు బుధులుఁ గొలువ
నోలగంబున ధృతరాష్ట్రుఁ డుండె వేడ్క. 12

తే. నిఖిల రాజన్యమౌళిమాణిక్యవిమల
కిరణ నీరాజితాంఘ్రి పంకేరుహుండు
నిరుపమానంతసంతోషభరితుఁ డగుచు
నిండుగొలువున దుర్యోధనుండు నుండె. 13

వ. అంత నయ్యజాతశత్రుండును భీమాద్యనుజచతుష్టయం బును జతుర్థనుండును దోడరా దౌవారికులవలన నవసరం బెఱింగినవాఁడై కొలువుకూటంబునకుం జని యయ్యాంబి

కేయునకు వందనం బాచరించి తనకు నెఱఁగిన దుర్యోధ
నాది కుమారులను దక్కిన రాజవరుల నాలింగన సంభా
షణాద్యుపచారంబులఁ గారవించి కనకపీఠికాసీనుండై
యందఱ నుచితాసనంబులఁ గూర్చుండ నియమించి తత్త
దుచితప్రకారంబున సంభావించుచున్న యవసరంబున
నచ్యుతుగ్రనుం డచ్చేఁకుజేనికి నమస్కరించిన. 14

క. ఆనరనాయకుఁ గౌరవ
భూనాథుం డెత్తి ధర్మపుత్త్రునితో నీ
మానవపతి యొవ్వం డిట
రా నేమికతంబు గలిగెఁ గ్రమమునఁ జెపుమా. 15

క. నావుడు ధర్మజుఁ డక్కురు
భూవరునకు నెడ్డఁ గరుణ పొడమఁ బలికె నా
దేవవ్రతునకుఁ జెప్పిన
తేవఁ నరుపూన్కి రాజు డెప్పరముఁ దగన్. 16

వ. ఇట్లు దెలిపి. 17

తే. అర్జునుప్రతిజ్ఞతోఁగూడ నవనినాథ
యితనిఁ బాలింపు మిందుకై యిచటకేగు
దెంచినాఁ డిట్టి కర్జంబు దేవవాహి
నీసుతుఁడు వీనిఁ బ్రోవఁగనే తలంచె. 18

క. మీామనమున నిక్కార్యం
బేమని తలఁచితి రన న్నరేంద్రుఁడు కృపతో
నీమనము గల్గియుండఁగ
నీ మనుజేశ్వరునిఁ గావ నెంతనె నాలోన్. 19

వ. శకుని కర్ణ దుర్యోధన దుశ్శాసనులుఁ దమలో విచారించి
హర్షించి రందు శకుని ధర్మజున కిట్లనియె. 20

ఆ. ధర్మతనయ నీకుఁ దగునె బేలవుఁబోలె
వాఁడిఁ జేసి యిట్లు నేఁడు పలుక
యాదవేంద్రు సత్వమంతయు మన మెఱుం
గుదుముగాదె [1]గెలువఁ గూడుననిన. 21

వ. కర్ణుం డిట్లనియె. 22

ఉ. అర్జునునంతవాఁ డితని నాదరణంబునఁ గావఁబూనె నా
నిర్జరులెల్ల వచ్చి ధరణీవరకోటులఁ గూడి విక్రమ
స్ఫూర్జితమూర్తులై యనికిఁ జొచ్చిన వీని వధింప శక్తులే
కర్జమునం దలంప నల కంజదళాక్షునిఁ జెప్పనేటికిన్. 23

వ. అనిన దుర్యోధనుం డిట్లనియె. 24

మ. వనజాక్షుండన నెంత చాపగురుఁ డశ్వత్థామయుం గౌత
ముం,డును మీరేవురు నేను బాహ్లికుఁడుఁ గర్ణుండుం మదీ
యానుజుల్, ఘనులీరాజులు భీమజాద్యసురులుం గంగా
సుతుం డాదిగా, మనసైన్యంబులు గూడి పొల్చిన రణస్థా
మండలి న్నిల్చునే. 25

వ. అని మఱియు వీరాలాపంబులాడి శరణాగతుండగు నీ
చతుర్ధనుం గావంబూనిన యర్జును ప్రతిజ్ఞ[2]తోన నడరు
నని నిశ్చయంబుగాఁ బల్కిన యనంతరంబ దుశ్శాసనుం
డిట్లనియె. 26

చ. మనము సమస్తభూవరసమాజము సేనలతోడఁగూడి రాఁ
బనుపుద మంత నా ధరణిపాలురు వచ్చిన సైన్యరాజితోఁ
గినుకదలిర్ప ద్వారవతికిం జని వేడెలు వెట్టి యా చతు

---

1 మేలుగూడుననిన. 2 నెగడెదునని.

గ్ధనునిభయంబుఁ బాపుదము దానవసంహరుఁ బాఱఁ
దోలుచున్. 27

వ. నాపుడు నాదుష్టచతుష్టయంబు నాలోకించి యుధిష్ఠిరుం
డిట్లనియె మనము సకలరాజన్యుల రావించి శ్రీకృష్ణుని
తలఁపుఁ దెలియ నొక్కదూతం బంపి యక్కార్యంబుఁ దెలిసి
చేయవలయు చందంబునఁ జేయుదము గాంగేయుం డిబ్భంగి
నిశ్చయించుననినఁ దక్కినవారలెల్ల నట్లకాకయని రంత
నంతవృత్తాంతంబు విని యశేషరాజన్యలోకంబును నిజ
సైన్యసమేతంబుగా రాఁబనిచి పాండవేయుల నిజనివాసం
బున కనిచి చతుర్ధనున కొక్కహర్మ్యంబు [1]విడిది యొసంగ
నియమించి దుర్యోధనాదులను దక్కిన భృత్యామాత్య
వర్గంబును వీడుకొలిపి కొలువు చాలించి యయ్యాంబి
కేయుండు సంజయుకరం బూఁతగాఁ గొని విదురుండును
దోడరా నభ్యంతరమందిరంబున కరిగె నంత నానాదేశా
ధీశులు తమతమ చతురంగబలంబులతో హాస్తిపురికి రాఁ
దొడంగి రందు. 28

ఉ. భండన భీమవిక్రముఁడు బాణకళానిపుణుండు మత్తవే
దండఘటాతురంగమరథప్రకరంబులతోడ మత్స్యభూ
మండలనాథుఁడైన యరిమానవిభంజనశాలి యావిరా
టుం డరుదెంచె సంగరపటుత్వమునం గురురాజువీటికిన్.

ఉ. సింధురబంధురాశ్వరథసేవితుఁడై చనుదెంచె సన్నభ
స్సింధురమానుజాత సురసింధురపాండురకీర్తి వేడుకన్

---

1 విడియ నొసంగ.

సింధువిభుండు సైంధవుఁ డసిప్రముఖాయుధదీక్షితుండు ద
ర్పాంధుఁడు యుద్ధరంగనిహతాహితవీరుఁ డుదారమూర్తియై

క. విందానువిందు లఖిలా
రిందము లుగ్రాహవసుపరిశ్రమసేనా
బృందముతో వచ్చిరి యా
నందం బెసఁగంగ హస్తినాపురమునకున్. 31

క. మత్తగజదానధారా
యత్తభ్రమరీవితానహారిస్వనముల్
చిత్తమున మెచ్చుచుఁ భగ
దత్తుం డేతెంచె గబ్బితన మేర్పడఁగన్. 32

క. క్ష్వేడాకంపితకూర్మ
క్రోడదిశాకుంభిగోత్ర గోత్రమరుద్భ
గ్రాడంబుధియై సమర
క్రీడారతిమీఱ ధృష్టకేతుఁడు వచ్చెన్. 33

తే. దర్పితారాతి రాజకాంతాకుచాగ్ర
హారిహారగుళుచ్ఛసంహారణచణకృ
పాణభూషితనిష్ఠురపాణియగుచు
సేనతోఁగూడ నా సుదక్షిణుఁడు వచ్చె. 34

క. నిజకరిహరిరథసుభట
వ్రజపాదోద్ధూతభూపరాగపిహిత నీ
రజహితులై కేకయు ల
క్ష్మజముగఁ జనుదెంచి రపుడు గరిపురమునకున్. 35

క. అక్షీణనిజమహాశుగ
లక్షీకృతవైరి నృపకలాపశరీరుం

డక్షౌహిణితోఁ బాంచా
లక్షోణీశ్వరుఁడు సుతులలమిరా వచ్చెన్. 36

శా. చండాయోధనకల్యుఁ డున్నతభుజాచంచద్గదాదండమా
ర్తాండప్రోద్భవతుల్యుఁ డుగ్రరిపు వీరస్వాంతశల్యుండు శ
ల్యుం డక్షౌహిణి తన్నుఁ గొల్వఁగ జయోద్యోగంబుతో
వచ్చె ను,ద్దండ ప్రక్రియమించ నచ్చటికిఁ బాతాళకుమా
ధీశ్వరా. 37

శా. రక్షోనాథశిఖావతంసము సమగ్రప్రాభవుం డుగ్రయు
ద్ధక్షోణీతలభీష్మమూర్తి రిపుకాంతాకంఠసూత్రచ్ఛిదా
దక్షాక్షుద్రకుఠారహస్తుఁడు సముద్యత్కోపోద్ధధూమధ్వ
జుం,డక్షీణోద్ధతివచ్చె భీమజుఁడు దా నక్షౌహిణీయుక్తుఁడై

శా. అంగాధీశుఁడు చోళవల్లభుఁడు పాండ్యక్ష్మాతలేంద్రుండు
కాళింగుం డాంధ్రవసుంధరాధిపతి పౌళిందుండు నేపా
ళుఁడున్, బంగాళేశుఁడు మాళవక్షితిపుఁడున్ బానాట
నాథుండు న,వ్వంగక్షోణివిభుండు నాదిగ జగద్వంద్యుల్
నృపుల్ వేడ్కతోన్. 39

వ. అరుగుదెంచిరి మఱియు మాహిష్మతీపతి యగునీలుండును విదర్భాధీశ్వరుం డగురుక్మియును మొదలుగాఁగల నానా దేశాగత రాజన్యులు పదునాలుగక్షౌహిణులతోడంగూడి చనుదెంచిన ధృతరాష్ట్రానుమతంబున దుశ్శాసనాదిధార్త రాష్ట్రులు తమతమమూలబలంబు[1] రెండక్షౌహిణులు కొలువ రథాధిరూఢులై యెదురుచని యా రాజసమూహంబుఁ దోడ్కొని హస్తిపురంబునకు వచ్చి యయ్యెతావుల విడియ

1 లేడక్షౌహిణులు.

నియమించిన వారలకు నప్పురంబునుం దన్మహోద్యాన ప్రాంగణప్రదేశంబునుఁ బట్టుచాలక క్రిక్కిఱిసి యుండె నంత. 40

తే. పాండవులుఁ గౌరవులు సర్వపార్థివులును
హస్తిపురమునఁ గూడుట యాప్తచరులు
దనకు వినిపింపఁ గృష్ణుఁ డుద్ధవునిఁ బిలువ
నంపి యాతనితోడ నిట్లనుచుఁ బలికె. 41

క. కలియును నూనెయు బలెమును
గలయక క్షీరోదకముల కరణిం గౌంతే
యులుఁ గౌరవు లిపు డెనసి స
కలనృపులను గూర్చినారు కరినగరమునన్. 42

వ. అందు. 43

తే. పాండవులు నాకు నొక్కింత పనియుఁ జెప్పి
కాని చేయరు నేఁ డిట్టికార్యమెత్తి
యెఱుఁగ వినిపింప రిందుల కేనెపంబొ
చిత్రమయ్యెడి బుద్ధి నీక్షించి చెపుమ 44

వ. అనవుడుఁ గృష్ణున కుద్ధవుం డిట్లనియె 45

తే మనము బంధుల మీ ధరామండలమునఁ
గలుగు నృపులును వారినే కలిసినారు
రిపుఁ డొకండును లేఁడు తర్కించి చూడ
నింక నొకమాట వినుమని యిట్టులనియె. 46

సీ. ఈధృతరాష్ట్రుపై నా ధృతరాష్ట్రుండు
వచ్చెనో పన్నగ[1]వైరిఁ గూడి

---

1 వరులఁ.

యీ రాజరాజుపై నారాజరాజెత్తి
యరుదెంచెనో యతఁడు లలమిఁ గొలువ
నీ ధర్మరాజుపై నా ధర్మరాజెత్తి
వచ్చెనో కింకరావళులఁ గూడి
యీ ధనంజయునిపై నా ధనంజయుఁ డెత్తి
వచ్చెనో ధర వడవడ వడంక

తే. నాత్మఁ బెనఁగొన్న సామ్యపుటలుక గలుగు
కతనఁ గాకున్న వీర లీకరణి గూడఁ
గారణం బేమి యచటి కొక్కరుని బంచి
తెలియఁగాఁదగు నిది వసుదేవతనయ. 47

వ. అనిన నయ్యాదవోత్తముండు త్రికాలవేది యయ్యును
రాజధర్మం బవలంబించి యక్రూరునిం బిలిపించి యతనితో
నిట్లని యానతిచ్చె. 48

క. పాండవులుఁ గౌరవులు వే
దండపురమ్మున సమస్తధరణీశుల ను
ద్దండతఁ గూరిచిరఁట యా
దండునకుంబోయి ధర్మతనయాదులతోన్. 49

క. మన సేమముఁ జెప్పి నయం
బున వారివిధంబు [1]సర్వముం దెలిసి రయం
బున రమ్మని యనుప నతఁడు
చనియె రథారూఢుఁడై గజపురమ్మునకున్. 50

వ. చని యతఁడు తత్పురోపవనప్రాంగణప్రదేశంబునఁ గ్రందు
కొనియున్న సకలసైన్యంబుల నున్నతప్రాకారగోపురాట్టా

1 త్త్వముం.

లకప్రాసాదంబులం గనుంగొనుచు నరిగి యరిగి రాజమం
దిరద్వారంబున రథావతరణంబుఁ జేసి దౌవారికులచేతఁ
దనరాక యాంబికేయున కెఱింగించి తదనుజ్ఞాతుండై సభా
మంటపంబునకుం బోయి యచ్చట గాంగేయ బాహ్లీకసోమ
దత్తాదిజ్ఞాతులును, ద్రోణకృపాశ్వత్థామాది మహావీరు
లును, యుధిష్ఠిరాదిపాండవేయులును, సుయోధనాది
కుమారవర్గంబును ద్రుపదసౌబలసైంధవాదిబంధువులును
మత్స్య మద్ర మగధ మాళవ నేపాళ చోళ కొంకణ
కొంకణ కోసల కుకుర కురు కరూశాది నానాదేశా
గత రాజవరులును విదురసంజయులుం గొలువ ననర్ఘ్య
మణిమయసింహాసనాసీనుండై పేరోలగంబున్న వైచిత్ర
వీర్యునకుఁ బ్రణామం బాచరించి గాంగేయద్రోణాదులకు
నమస్కరించి తనకు నభివందనం బాచరించిన కౌంతేయ
గాంధారేయాదుల నాలింగనంబు గావించి తక్కినవారల
చేత సంభావితుండై యంతకమున్న యొక్కయింతిచేతఁ
దనకని పెట్టించినకనకపీఠంబునఁ గూర్చుండి కుశలపూర్వ
కంబుగాఁ దత్తదుచితప్రకారంబున వినోదాలాపంబు లాడు
చున్నయక్రూరునకు నజాతశత్రుం డిట్లనియె. 51

క. క్రూరుఁడవుగాని నెపమున
సారససంభవుఁడు నీకు సార్థకముగన
క్రూరుండని పేరొసఁగెను
శ్రీరమణపదాంబుజాతచింతనహృదయా. 52

మ. హరికిన్ సేమమె సీరికిన్ముదమె సాత్యక్యాదితత్సోదరుల్
పరిణామంబున నున్నవారె శుకుఁడున్ బ్రద్యుమ్నుఁడున్
సాంబుఁడున్, దరుఁడున్ మోదముతోఁ జెలంగుదురె.

యోధశ్రేణికిఁ లెస్సయే, తరుణీసంఘము సంతసంబొదవ
నిత్యశ్రీల వర్తిల్లునే. 53

క. అనఘా నీవనిశంబును
వనజాక్షుని సేవఁ జేయువాఁడవు నెయ్యం
బున నొక్కవేళను దలం
చునె మమ్ముం గృష్ణుఁడు దయసొంపున ననుడున్. 54

తే. ఆయుధిష్ఠురుతోడ నిట్లనియె గాంది
నీతనూజుండు తన నేర్పు నెగడఁ గృష్ణు
నకును మీకును భేద మున్న దె యతండు
మిమ్ము నేప్రొద్దుఁ దలఁచు నర్మిలి దలిర్ప. 55

వ. అనవుడు నయ్యజాతశత్రుండు సంతసంబునంబొంది మహాత్మా
భవదాగమనంబునకుం గారణం బెయ్యది యనిన నక్రూరుం
డిట్లనియె. 56

ఉ. మీరును ధార్తరాష్ట్రులును మించినవైరముదక్కి క్షీర
ముఁ, నీరముఁబోలె నేకముగ నెమ్మిఁ జరించుట రాజ
వాహినీ, వారముతోడ నిచ్చటికివచ్చుటయుం దనుజాంత
కుండు దాఁ,జారులచే నెఱింగి కడుసంతసమొందెఁ బృథా
సుతాగ్రణీ. 52

వ. ఇత్తెఱంగున మీ వృత్తాంతంబు విన్నవాఁడై యావెన్నుండు
నన్నుం బిలిపించి యిట్లని యానతిచ్చె. 53

క. నీవచటి కరిగి యేమిటి
కై వచ్చిరో వారిజాడ లరసి వియద్గం
గావరనందనుఁ బొడఁగని
యా వాసవిఁ జూచి యడుగుమని నన్ననిచెన్. 59

వ. ఏ నమ్మహానుభావుని యానతి శిరంబున నిడుకొని యరుగు
దెంచితి మీార లపారసేనాసమేతుల రయి యిప్పట్టణంబున
నెట్టకేలకుంగూడఁ గతం బెయ్యదియని యడుగ నందు
లకు నయ్యుధిష్ఠిరుండును దక్కినవారలును మిన్నకయున్న
యంతన గాండివేయునకుం గాంధారేయాగ్రజుం డిట్ల
నియె. 60

సీ. అనఘాత్ముఁ డీ చతుర్ధనుఁడు దివ్యహయంబు
నెక్కి యాకసమున నేగుదేర
నా ఘోటకాస్యంబునం దుద్భవించిన
నురువు మారుతముచేఁ దొరిఁగి యమున
లోనున్న తనదుకేల్దోయిలోఁ బడఁగ నా
కృష్ణుండు నెలకు హరింతు ననుడు
విని భయంబునఁ దన వెన్నుఁజొచ్చిన వీని
గాండీవి కరుణతోఁ గావఁబూనెఁ

తే. గాన శరణొందువానిరక్షణముకొఱకు
నేము సేనలతోఁ గూడి యిచట నుంట
నెపము లేని ప్రతిజ్ఞ మాన్పించుటొండెఁ
చేజ మొప్పంగ నితని సాధించుటొండె. 61

క. పని యిదియె మాకు నిప్పుడు
విను మయ్యాదవుఁడు ప్రతినవిడిచి యతనిఁ దా
మనుచుట మంచిది లేదా
తనబలిమియు మాబలంబుఁ దానే యెఱుఁగున్. 62

శా. ద్రోణాచార్యుఁడు భీష్ముఁడుం గృపుఁడుఁ గర్ణుం డర్జునుండున్
జగత్ప్రాణాత్మోద్భవధర్మజుల్ గవలు నాహైడింబుఁడున్

ద్రౌణియున్, క్షోణీనాథులుఁ బోరనిల్వఁగ బిడౌజుండో
యజుండో [1]కదున్, వేణుధ్యానముఁజేసి [2]గొల్లసతులన్
వేఁగూడుటో కయ్యముల్. 63

వ. కావున బహుశాస్త్రజ్ఞుండవగు నీవు మాకృష్ణునకు బుద్ధిఁ
జెప్పి యా చతుర్థనుఁ జంపెదనన్న ప్రతిన మాన్పించు
మనవుడు నక్రూరుం డతని కిట్లనియె. 64

తే. రాజ్యగర్వంబు పెంపున రాజరాజ
మీఁదు గానక యాడితి మిన్నకీవు
సత్యసంకల్పుఁడైన యాచక్రపాణి
ప్రతిన మాన్పెదనని పూన భ్రష్టతరమె. 65

చ. సురల జయించి దేవపురి చూఱలుపట్టి సమస్తలోకముల్
పొరిఁబొరి నేర్చు నయ్యసురపుంగవకోటుల మాటమాత్ర
లో, శరములపాలుచేసి దివిషద్వరులెల్ల నుతింపఁబొల్చు నా
హరికిని మీకు హస్తిమశకాంతర మారసిచూడ నెమ్మెయిన్.

వ. మఱియును. 67

సీ. కల్పాంతశిఖికల్ప [3]కాళియఫణములఁ
జిదమిదగా మట్టి మదమడంచె
సత్వనిర్జితదిశాసామజశ్రేష్ఠంబుఁ
గువలయాపీడంబు నవనిఁ గూల్చె
విశ్వలోకాప్రతివీరుఁ జాణూరుని
బాహుయుద్ధంబునఁ బట్టి చంపె
బంధురబలు జరాసంధుఁ బద్నెనిమిది
మాఱులు రణభూమిఁ బాఱఁదోలె

1 కదా. 2 గొల్లెతలలో వేయాడుటే. 3 కాళియుఁబడముల.

తే. నరకమురదైత్యనాథుల నఱకివైచెఁ
బారిజాతంబుఁ గొని యింద్రు భంగపఱచె
బలితనయుతోడఁ బురహరుఁ గలననోర్చె
నడ్డ మెవ్వాఁడు గలిగె బ్రహ్మాండమునను. 68

క. పగ యా విభుతోఁ [1]గైకొనఁ
దగదని తెలుపంగ ననికిఁ దార్కొనితిర యే
దగరు గిరిఁ బూని తనతల
పగులఁగఁ దాఁకుటయె గాదె పరికింపంగన్. 69

క. కావున మీరందఱు నీ
భూవల్లభుఁ దోడుకొని ప్రభుత్వముతో మా
శ్రీవనితాధిపపదరా
జీవంబులు శరణుఁజొరుఁడు చేకొను మిమ్మున్. 70

వ. అనుడు నా సుయోధనుండు కోపోద్దీపితమానసుండై
యక్రూరున కిట్లనియె. 71

శా. ఏమేమి హరిశూరుఁడంటి నిజమా నే యా జరాసంధుఁడు
ద్దామప్రక్రియఁ జుట్టికొన్నఁ బురముల్ దర్పంబు డించెన్
సమి,త్సీమం దాయవనుండుద్రోల గుహఁ జొచ్చెన్ జూ
డఁగా నిన్నఁ గా,దా ముంజేతుల కంకణంబులకు నద్దం
బేల యక్రూరకా. 72

వ. అనవుడు నతం డా సుయోధను నలక్ష్యంబుఁ జేసి యుత్తరం
బియ్యక భీష్ము నుద్దేశించి మహానుభావా యితండు మదాం
ధుండు గావున నవ్వీరాగ్రేసరు ప్రభావం బెఱుంగక యా
డెడు శతానందశతంబును సక్రందన సహస్రంబును నైన నా

1 దలకొన.

నందకధరుండు క్రుద్ధుండై చూచిన యుద్ధంబున నిలువ
సమర్థంబులే కావున మీరెఱుంగని యర్థంబులేదా హరి
తోడి యాయోధనంబు మాని శరణాగతులై మనుం
డనవుడు మాఱుత్తరంబియ్యం డయ్యె నంత నక్రూరుం
డకౌంతేయుల నుపలక్షించి యిట్లనియె. 73

ఉ. నూనియతోడి కప్పురపునుగ్గు తెఱంగున ధార్తరాష్ట్ర సం
తానముఁ గూడి మీరు విబుధస్తవనీయచరిత్రులయ్యు స
న్మానవిహీనులై దురభిమానముఁ జెంది చరింపనేల మీ
మానసవీథిఁ జూడుఁ డిది మంచిదొ కృష్ణునిపొందుమంచిదో.

క. హరి మీకుఁ బ్రాణబంధువు
గురువుఁ సచివుండు రక్షకుఁడునై మిమ్మే
పురఁ గూర్మి నెల్లవేళల
నరయుచు రక్షించినందుకా యిది దలఁపన్. 75

వ. ధార్తరాష్ట్రులు సహజశాత్రవులయ్యు మిత్రభేదంబుకొఱకు
మిమ్ముఁ బొదివినారింతియె కాని నిక్కువంబగు మక్కువఁ
గాదు కృష్ణుండు మీమీఁద దయదప్పి నప్పుడఖిలరాజ్యం
బునుం జేకొనందలంచినారు గావున నీ నృపకీటకంబుఁ
జేపట్టి శార్ఙ్గితోఁ గపటంబుసేయుట కర్జంబు గాదని యర్జు
నున కిట్లనియె. 76

క. [1]విరసింపఁ దాతతనయునిఁ
బొరిగొను కృష్ణునకు నితరుఁ బొరిగొను టరుదా
మఱది వనుచనవు మానుము
హరి శరణముఁ జొరుము భద్రమయ్యెడుఁ బార్థా. 77

1 విరసించినచోఁ దనయుని.

వ. అనిన నయ్యక్రూరునకు నతం డిట్లనియెఁ గృహీతపరిత్యాగంబు సేయరామి నెఱుంగవే సర్వభూతాంతర్యామి యగు నప్పరమేశ్వరుం డేమి సేసినఁ జేయుంగాత మనియెఁ దదనంతరంబ యుధిష్ఠిరాదు లతనితో మా విన్నపంబుగా రమావల్లభునకు నెఱింగింపుమని యథోచితవచనంబులు కొన్ని వల్కి యే మతని సమ్ముఖంబునకు నొక బుద్ధిమంతు నంపి సర్వంబు విన్నపంబుఁ జేయించిన యటమీఁదఁ గావలసిన యర్థంబయ్యెడునని వినయపూర్వకంబుగా ననిపిన నయ్యక్రూరుండు రథారోహణంబుఁ జేసి రయంబున ద్వారకానగరంబునకుం జని. 78

క. తనరాక యొక్క వేత్రధ
రునిచేఁ [1]జెప్పంప విని యరుగుదేరంబం
చినఁ జని సోదరులును నం
దనులుఁ గొలువనున్న మురమథనుఁగని మ్రొక్కెన్. 79

వ. ఇట్లక్రూరాంతకునకు నమస్కరించి యతని యనుమతి నొక్క సువర్ణపీఠంబునం గూర్చున్న యవసరంబున నవ్విభుం డచ్చటి వృత్తాంతం బేమని యడిగిన నతం డిట్లను దేవా, భవదనుజ్ఞాతుండనై కరినగరంబున కరిగి యచ్చట నాంబికేయు పేరోలగంబునకుం జని యాతని యాదరణంబున నొక్క పీఠిక నాసీనుండనై యుచితాలాపంబు లాడుచున్న యంత నయ్యజాతశత్రుం డిచ్చటి యోగక్షేమంబడిగిన నేనందుల కుత్తరంబిచ్చి వారిపరిణామం బడిగి వారణపురంబున మాతంగశతాంగవీరభటసంఘంబులతో నానా రాజవరులు కూడియున్న కారణం బెయ్యదియన నయ్యాధి

1 జెప్పింప విని యరుగుదే నియమిం, చిన.

ష్ఠిరుం డూరకున్న పదంపడి దుర్యోధనుండు శరణాగతుం డైన యీ చతుర్ధనుం గాచెదనని మావిజయుండు పలికిన నేము వీరలతోడం గూడియున్నవారము కృష్ణుం డీ చతుర్ధనజననాయకుం జంపెదనన్న ప్రతినమానుట [1]మేలు లేదా యటమీఁదఁ దానే యెఱుంగునని యివి యాది గాఁగల యనుచితవచనంబులు వల్కినం దగిన యుత్తరం బిచ్చి యతని లక్ష్యంబుసేయక భీష్మాదులతోఁ దత్తత్ప్రకారంబుల వెన్నుచూపి కొన్నిమాటలాడి యాప్రజ్ఞాచక్షునకుం జెప్పి యే నరుగుదెంచునవసరంబున ధర్మజభీమార్జునులు దమమాటలుగా భవత్సన్నిధానంబున విన్నపంబు సేయుమని నాతో ననినతెఱం గెఱింగించెద నవధరింపు మందు ధర్మజుం డిట్లనియె. 80

చ. కమలదళాక్ష, మీఁజనకు గాదిలిసోదరి మాకుఁ దల్లి భా
వమునఁ దలంచిరేని నెనరువారము వెండియు దేవరందుఁ
గూరిమిగలయట్టిభక్తులము ప్రీతిమెయిం గరుణింపు సర్వ
భూరమణులలోన నెయ్యపుమఱందికి నీచనవియ్యఁజెల్లదే.

చ. వలపరిమూపుగో దివిజవల్లభునిం దెగఁజూచి వైరులన్
గెలువఁగఁజేసి శుభ్రతరకీర్తి దిశావలి నించి యింతగా
మెలపితి వీవ యిప్పుడొకమేదినిజేనికినై విరోధివై
నలఁచిన నవ్వరే సురగణంబులు మానవనాథకోటులున్.

వ. అనుడు భీముం డిట్లనియె. 83

చ. వెఱపున ధర్మనందనుఁడు [2]విన్నపమాడుటగాదు బాంధవం
బరిగెడునో యటంచుఁ దెగనాడకయుండుటగాని యర్జు

1 గడునుచితంబు. 2 విన్నన చెప్పుటగాదు.

నుం, డఱిముఱిఁ గాచినట్టి మనుజాధిపుఁ బైకొని బ్రహ్మ
రుద్రు లే, ద్రైఁ జనుదెంచి రేనియు వధింపఁగనోపుదురే
తలంపఁగన్. 84

క. కావున నీ కుండినపతిఁ
గావ నయం బెసఁగ నట్లు గాదా నన్నున్
దేవేంద్రనందనుని వసు
దేవతనయ! చూచి యెఱుఁగు దేకద యనుమీ. 85

వ. అనిన యనంతరం బర్జునుం డిట్లనియె. 86

చ. విను మనఘాత్మ నన్ను నరవిందదళేక్షణుఁ డింతవానిఁగాఁ
బెనిచె నటైన నీనృపతి భీతిలి చేరినఁ గాచినాఁడ నీ
తనికయి చచ్చుటొండె రణధారుణిలో గెలుపొండె మేలుగా
కని వినిపింపుమీ కొలువునందు బలాదు లెఱుంగునట్లుగన్.

వ. అని పలికె నంత భీష్మాదులెల్లన్ దేవసమ్ముఖంబునకు నొక
బుద్ధిమంతు నంపెదమని నన్నంపిన నేనుం జనుదెంచితినని
విన్నవించిన నయ్యరవిందనయనుండు గించి దరుణితలోచ
నుండై కొలువుగలయం గనుంగొని. 88

చ. వినఁ గడుఁ జోద్యమయ్యెఁ బృథివీవరకోటులతోడఁ గూడి
నేఁ, గినిసిన కుండినేశ్వరునిఁ గ్రీడియె కావఁగఁ [1]బూనె
నట్టె యే, మనఁగలవారమన్న ముసలాయుధుఁ డాలము
సేయఁబూనెఁ జే,వనిగుడ మూర సాంబకృతవర్మలు నవ్వరి
గేలిఁ బెట్టుచున్. 89

వ. మఱియుఁ దక్కినవారెల్లను వీరాలాపంబు లాడుచుండి
రంత నిక్కడ ధృతరాష్ట్రుండు విదురసంజయులతోఁ గూడఁ

---

1 బూనెనంట.

గర్జంబు దప్పెనని కటకటంపడి కొండొక చింతించి కుంతీ
తనయాగ్రజు నుద్దేశించి యిట్లనియె. 90

శా. అక్రూరుం డరుదెంచి యీకొలువులో నత్యంతవాక్ప్రౌఢి
నాచక్రిన్ సంగరకేళి గెల్వఁగ సరోజాతోద్భవుల్ నూర్వు
రున్, శక్రుల్ వేవురునైన నోపరనె నాచందంబు నిక్కంబు
యుద్ధక్రీడన్నన మెంత నీకు నయశాస్త్రప్రక్రియం జెప్పెదన్.

చ. వినయవివేకభూషణుఁ బ్రవీణుఁ గులీనుఁ బరేంగితజ్ఞు స
త్యనిరతు బుద్ధిమంతు నుచితప్రదుఁ గార్యధురంధరున్
గృపాత్ము నతిగుణాకరున్ బతిహితున్ జననాథుఁడు రాయ
బారిఁ జేసిన నతఁ డెట్టులైన ఫలసిద్ధిగఁ జేయు సమస్తకృత్య
ముల్. 92

వ. కావున నిట్టిగుణంబులుగలవాని నయ్యాదవవల్లభుపాలికిం
బెట్టి పంపుదమనుడు వల్లెయని కౌంతేయాగ్రజుండు తనతో
విచారింప శంతనుతనయుం డిట్లనియె. 93

క. దేవా జేయుఁడు బలమున
దేవాచార్యుండు నీతి ధీరత్వమునన్
దేవాచలంబు మన సహ
దేవుండని బుద్ధిఁ దెలిసితిన్ ధర్మసుతా. 94

క. అని యెఱిఁగించిన యమనం
దనుఁ డప్పుడు పిలిచి నకులుతమ్ముని నాశాం
తనవుని ముందఱ [1]నిడ నా
తనితో [2]నతఁ డిట్టులనె నుదారప్రౌఢిన్. 95

1 నిడియా. 2 నిట్లనియెఁదా.

తే. వత్స! నీ నేర్పు మీఱ నవ్వాసుదేవు
నకును నెఱిఁగింపుమని వచనములు గొన్ని
చెప్ప నవియును గురు యుధిష్ఠిర వృకోద
రార్జునాదులమాటల నాత్మ నిలిపి. 96

వ అందఱచేత ననుజ్ఞాతుండై యరుగ ధర్మజుండు తిరుగం బిలిపించి యిట్లనియె. 97

క. సహదేవ! నీవచనముల
కు హలాయుధకృష్ణసాత్యకులుఁ బ్రద్యుమ్నా
దిహరికుమారులు నతికుపి
తహృదయులై పల్కినను బెదరకుము తాల్మిన్. 98

వ. అని బుద్ధి చెప్పి యనిపిన రథారూఢుండై మితపరిజనంబులు గొలువ ద్వారవతీపురంబునకుం బోయి రాజమార్గంబునఁ దత్తద్విశేషంబు లీక్షించుచుఁ జనిచని పెనుమొగసాలఁ దఱిసి రథంబు డిగ్గి ద్వారపాలకులచేతఁ దనరాక విన్నపంబు సేయించి తదనుజ్ఞాపూర్వకంబుగా నాస్థానమంటపంబునకుం జని. 99

సీ. కనియెఁ బద్మదళాక్షుఁ గౌస్తుభమణివక్షు
శ్యామలదేహు నాజానుబాహుఁ
గాంచనకౌశేయుఁ గాంతావిధేయు గం
ధర్వకోటివిలాసు నవ్యహాసు
బ్రహ్మాండధారేయు బ్రహ్మానుసంధేయు
దనుజారిశరణు దేవనుతచరణు
జలజాప్తనుతతేజు సకలయాదవరాజు
భక్తమందారు శోభనవిహారు

తే. సకలదైవతమౌళిరత్నకిరణప్ర
చయవిభూషితపదసిరజాతు భువన
రాజిజనిహేతు నభ్రగరాజకేతు
శ్రీవధూటీమనస్సంచరిష్ణుఁ గృష్ణు. 100

వ. కని కృతాప్రణాముండై నిలిచిన నతని నుచితప్రకారం
బున సంభావించి భద్రాసనాసీనుం గావించి యిట్లని యాన
తిచ్చె. 101

మ. ముదమే యత్తకు ధర్మరాజునకు సమ్మోదంబె భీముండు
సమ్మదలీల న్విహరించునే కుశలమే మత్ప్రాణమైపాల్గు
నా, త్రిదశాధీశ్వరసూతికిఁ నకులుఁడుం బ్రీతాత్ముఁడే
సౌఖ్య సంపదఁ బాంచాలి మెలంగునే పరిజనుల్ భవ్యా
త్ములే యెప్పుడున్. 102

చ. అనవుడు మాద్రిపట్టి వినయంబున నిట్లని పల్కెఁ దేవకీ
తనయ! భవత్కృపామహిమ తల్లివిధంబునఁ బ్రోవఁగా
ముదంబ నెగడుఁగాక మాకును విపన్నత గల్గునె కుంతి
దేవియు, న్వినుతచరిత్ర ద్రౌపదియు నిండినవేడ్కఁ జరింతు
రెంతయున్. 103

వ. నావుడుఁ గృష్ణుండు సంతసిల్లి సహదేవునిం జూచి ప్రొద్దు
గ్రుంకుచున్నయది రేపకడ సహాసంభాషణం బయ్యెడుఁ
బథశ్రాంతి దీఱ విశ్రమింపుమని యొక్క ధర్మప్రాసాదంబున
విడియ నియమించి వీడుకొలిపి యప్పుడు గొలువు సాలించి
తాను నభ్యంతరమందిరంబున కరిగెనంత. 104

క. కమలినిఁ బుష్పిణిఁ గరముల
నిమురుటకున్నరియు వారుణీపరిచయదో

షమునకు రవి ప్రాయశ్చి
త్త మొనర్చుకొ నెనన నపరథనమునరిఁ బడెన్. 105

తే. ఎన్నఁడును బగలును నేఁడి యెడలసట్టి
భానుఁ గని బ్రహ్మ కోపించి వానినీచుఁ
గువలయాప్తున కీయఁ జిగురునఁ దోర
ణ మొనరిచె నన సాంధ్యరాగము దనర్చె. 106

క. నగపాలు సాంధ్యరాగము
నిగిడినఁ గెంజాయఁ దనరి నెఱచీఁకటిచే
నగపాలు నలుపునొందుచు
గగనము గురివెందగింజకై వడిఁ బొల్చెన్. 107

తే చలివెలుంగులతేఁడు రేచాను నిపుడు
పెండ్లియాడెడునంచు సంప్రీతి వేల్పు
ముద్దియలువెట్టు ముత్యాలముగ్గులనఁగ
గగనతలమున నిండి చుక్కలు వెలింగె. 108

సీ. సంధ్యాంగనామనోజ్ఞవినీలవేణికా
భారప్రభాకదంబం బనంగ
గగనభాగశరావకంజాతహితదీప
సంజాతసాంద్రకజ్జల మనంగఁ
బరధనాహరణతత్పరపశ్యతోహర
గణనియుక్తాదృశ్యకరణి యనఁగ
నఖిలనిర్మలపదార్థావబోధక్రియా
విజ్ఞానపరిపంథ్యవిద్య యనఁగ
తే. శ్యామలంబయి మేదురం బగుచుఁ గన్నుఁ
బ్రామి వెలియును లోను నేర్పడఁగనీక

నీరజాతోద్భవాండంబునిండ నంధ
కారపటలంబు నురువడిఁ గలయఁబర్వె. 109

చ. ఇనుఁ డొకయింత మాటునకు నేగిన యంతటిలోననే
నయం,బును దగవుఁ ద్యజించి నవపుష్పిణియయ్యె మధు
వ్రతంబు గైకొని సుఖనిద్రఁజెందె నదిగో వెసఁ బద్మిని
యంచు నింత న,వ్విధగతిఁ గైరవంబులు నవీనవికాసము
నొందె నత్తఱిన్. 110

క. జక్కవలడంగ నంబుధు
లొక్కుమొగిఁ బొంగ విరహులొగిఁ గ్రుంగ సురల్
గ్రుక్కిళ్లు మ్రింగ నలినము
నక్కిళ్లువడంగఁ దూర్పునను శశి వొడమెన్. 111

వ. ఇట్లుదయించి. 112

చ. క్రమమున దిష్టవర్తకుఁడు గౌరవమొప్ప సురేంద్రువీట వ
జ్రములు సుధారసంబు ఘనసంభవమౌక్తికకోటి విల్చి నె
య్యము దనరంగ నమ్మ వరుణాశకునై గగనాబ్ధిలోన వే
గమునఁ జరింపఁజేయు తెలికప్పలినాఁగ శశాంకుఁ డొప్పెఁ
దాన్. 113

చ. అల గురుపత్నిఁ బొందినదురాత్ముఁడు చంద్రుఁడు దన్గరం
బుల, న్బలువిడిఁ బట్టునో యనుచుఁ బద్మిని చాలభయంబు
నొంది తాఁ, దలుపులు మూసికొన్నగతిఁ దామరరేకులు
మోడ్చెఁ బట్టికి,న్వలదని చెప్పఁబోవుక్రియ వారిధి మిన్నులు
ముట్టె నెంతయున్. 114

చ. చెలియలికట్టఁ గైకొనక చిత్రముగాఁగఁ బయఃపయోధి
యి,ట్టలముగఁ బొంగి వీచులు దడంబడ లోకములెల్ల
ముంచెనో, చిలువలఱేని భూషణము చేసినవేలుపుకొండ

భూమిపైఁ, గలయఁ జరించెనో యనఁగఁ గప్పె జగం
బులఁ బండువెన్నెలల్. 115

చ. గిరులు సితాద్రులై తనరెఁ గేసరులయ్యె మృగంబు లెల్ల
సుం,దరులును భారతీమహిమ దాల్చిరి మానవులెల్లఁ జూడ
శం,[1]కరులనుఁ బోలి రాపగలు గంగలునాఁ గడు నొప్పెఁ
బక్షు లం,చరుచుల మీఱెఁ జంద్రకరజాలము సోఁకినఁ
జిత్రవైఖరిన్. 116

వ. అంతకుమున్న యమ్మురాంతకుండు సాయంకాలసంధ్యాక్రియలు నిర్వర్తించి సహదేవునిం బిలిపించి యతండునుం దానును సత్యభామామందిరంబున మరకతపాత్రంబుల షడ్రసోపేతరుచిరాన్నంబులు భుజించి హస్తప్రక్షాళనం బొనరించి కర్పూరతాంబూలం బొసంగి యతని విడిదికిం బోనియమించి తానును బాదాంతపర్యంత ముక్తాహారంబు ధరియించి పన్నీర పరిపూరితగలంతికాప్రభాగౌరవంబును జతురశీతిప్రభేదబంధచిత్రితకుడ్యవిరాజితంబును మనోజ్ఞపద్మరాగమణిదర్పణమండితంబును నీలకీలితకాంచనపాదుకాయుగళకలితపర్యంకాధఃప్రదేశంబును శ్రుతిసమ్మిళితవిపంచికాంచితంబును నలినపూగనాగవల్లీమౌక్తికచూర్ణకర్పూరపూర్ణరత్నస్థాపితహాటకపేటికారాజితంబును మంజులప్రవాళకృతమంచాలంబిత హంసతూలికాతల్పడోలావిలాసంబును మంజులమణిదీపసహస్రతేజోమయంబును ద్రాక్షాశర్కరాకదళీఖర్జూరగోక్షీరాదినవ్యద్రవ్య యుక్తంబును, సంకుమదకుంకుమకస్తూరీఘనసారసమ్మిళితహృద్య గంధసార

1. కరులనఁ బొల్చిరాపగలు.

సంపూరితముక్తాశుక్తివాసనావాసితంబును బహువిధవిచిత్ర
వితానసముల్లసితోపరిభాగంబును నిజసౌందర్యవిజిత విబు
ధాంగనాదాసీసహస్రపరిపాలితంబును నగు నొక్కమహో
త్సేధసౌధంబున సత్యభామాసమేతుండై సరసకేళీలోల
మనస్కుండై యలసి మలసి నిదురగదుర సుఖనిద్రాపర
వశుండై యుండె నప్పుడు. 117

తే చక్రవాకంబుకవలును జారిణులును
దక్కఁ దక్కిన జంతుసంతాన మెల్ల
వివిధసంతోషలీలల విఱ్ఱవీఁగి
మదులఁ బొడమిన యలసత నిదురఁజెందె. 118

వ. అంత. 119

తే. జక్కవలమించు టెఱకలచాయఁగూడి
మిగులఁ గమలానురాగంబు మిన్నుముట్టె
ననఁగఁ దూర్పున నంతంత కగ్గలించి
యరుణకాంతులు దిక్కుల నత్తమిల్లె 120

తే. చుక్కలును గైరవంబులు సొంపుదక్కి
ముచ్చుముణుఁగుచు నందంద ఱిచ్చపడియెఁ
జక్రవాకంబులును సరోజాతములును
గడఁగి వికసించె నయ్యుషఃకాలమునను. 121

చ. కలువలతేని తోడిచెలికాఁడు జగంబులలోనఁ గల్గు పు
ణ్యులు సురలోకసౌఖ్యముల కోర్కిమెయిం జను పెద్ద
త్రోవ మించుల తలకట్టు లోకముల చుట్టము చీఁకటిగొంగ
[1]వేఁడిలాగుల పెనుదిట్ట తూర్పుదెస కొండపయిన్ బొడ
తెంచె నత్తఱిన్. 122

1 వేండిలాగుల.

సీ. తన మనోహరదీప్తితతి దిశాకామినీ
సిందూరరేఖలఁ జెన్నుగొలుపఁ
దనవింత చెలువంబు దళదబ్జరాగసం
పదల నంతంతకుఁ బసలు గొలుపఁ
దన మేలిరంగు లుద్యద్ధాతురాగరం
జితధరంబులు క్రొత్తసిరులు గొలుపఁ
దన మెఱుంగులు ధరాతలముపై నిండంగఁ
గుంకుము నెఱపిన కొమరుఁ గొలుపఁ
తే. దన బెడంగుల విలసిల్లు వనములకును
సురుచిరంబుగఁ బల్లవస్ఫూర్తి గొలుపఁ
గెంపుఁజాయల గిరికొను మింపు మెఱసి
బాలభానుండు మింటిపైఁ బరిఢవిల్లె. 123

వ. ఇవ్విధంబున సూర్యోదయంబగుటయు నంతకుమున్న వైణిక వాంశిక వైతాళిక మధురగానంబులచేత వనజనాభుండు మేల్కని కాల్యకరణీయంబులు దీర్చి మనోహరవస్త్రగంధ మాల్యాభరణభూషితుండై యుద్ధవాక్రూరబలభద్ర సాత్యకిప్రద్యుమ్నానిరుద్ధాదులం బిలిపించి వారలుం దానునుం గొలువుకూటంబున కరుగుదెంచి తత్తదుచితాసనాసీనులై యుండిరంత. 124

తే. వనజనాభునియానతిగొని రయమున
వేత్రహస్తుండు పాండవవీరవరునిఁ
బిలువ నాతండు భూషణములు ధరించి
యింపుతోడుత హరికడ కేగుదెంచె. 125

వ. ఇట్లు వచ్చిన సహదేవునిం గూర్చుండ నియోగించి మృదు మధురసరససల్లాపంబులఁ బ్రొద్దుపుచ్చుచున్నంత నీ రాకకుఁ

గారణం బేమని యడిగిన నతం డయ్యదునాయకున కిట్ల
నియె. 126

సీ. ధరణిఁ గుండినపురీధవుఁడు చతుర్ధనుఁ
డను నొక్కరాజు మాయాహయంబు
నెక్కి యాకసవీది నేతెంచునప్పుడు
యమునలో మీరు దేవాళిఁ గూర్చి
తర్పణం బొనరింపఁ దద్ధరిముఖఫేన
ఖండంబు దైవసంఘటనకతనఁ
దమహస్తయుగళిలోన మహాద్భుతంబుగాఁ
బడుటఁ జిత్తమునఁ గోపంబు పొడమి
తే. యంబుజోద్భవ రుద్రాదు లడ్డపడిన
నీహయముమీఁద నున్న నరేంద్రుశిరము
చక్రమున నొండె నిష్ఠురాస్త్రముల నొండెఁ
ద్రుంతు మాసంబులో నని తొడరి తనఘ! 127

వ. అందులకు నతండు భయంబొంది ధనంజయుండు వేఁటఁ
బోవఁ దెలిసి యాచొప్పున నవ్విజయుకడకు వచ్చి భవ
న్నామధేయం బుగ్గడింపకయ వెరవున శరణంబు వేఁడిన
నవ్వీరుం డతనిం గావఁ బ్రతిజ్ఞఁ జేసి పదంపడి నీకు భీతిదుం
డెవ్వం డట్టివాని నామధేయం బేమని యడిగిన మీరని
చెప్ప నర్జునుండు మీతోడ శత్రుభావంబు భజింపఁబడె
నని విచారించి మగిడి పురంబున కేగుదెంచి తద్వృత్తాంతం
బంతయు యుధిష్ఠిరున కెఱింగించిన నతండును గరినగరం
బున కరుగుదెంచి భీష్మాదికురువృద్ధులతో విచారించి నన్ను
భవత్సన్నిధానంబునకుఁ బుత్తెంచునప్పుడు దమమాట

లుగా మీకు విన్నపంబుసేయుమని యందఱుం జెప్పినది
గాక ధర్మతనయుండు నాతో నిట్లనియె. 128

ఉ. నీకరుణావిశేషమున నీరజలోచన సవ్యసాచి నీ
లోకులు చూచి యేమనక లోఁగుచు నుండుదు రిట్టిచోట
నీ,వే కినుక న్నరుం బరిభవించినఁ బెంచిన చిల్కఁబట్టి చీ
కాకుపడంగఁజేయుటయకా మదిలోఁ దలపోసి చూచినన్.

చ మనమునఁ గోపగింపకుము మాధవ చిత్తమునం దలంప నీ
మనుజవిభుండు క్రొవ్వి యవమానముఁ జేసినవాఁడు
గాఁడు మన్నన యొనరింపు దైవికమునం దురగానన ఫేన
మింత జాఱినఁ దెగనేల సర్వము నెఱింగిన దేవుఁడ
వీవెఱుంగవే. 130

వ. అని చెప్పుమనియె నని విన్నవించి యతండు మఱియు నిట్ల
నియె. 131

క. వనజాక్ష! రాజధర్మం
బున శరణాగతునిఁ గావఁబూనె న్నాయ
ర్జునుఁ డించుక గురు గంగా
తనయ కృప ద్రౌణిముఖ్య దార్ఢ్యులతోడన్. 132

తే. ధర్మతనయుండు పెక్కువిధముల నీకుఁ
బ్రియము చెప్పంగ నీయల్క పేర్చె నేల
యింతమాత్రంబునకు నెనరేల చెఱుచు
కొన మనలకును నామాట వినుము కృష్ణ. 133

చ. అనుఁ డొకయింత నవ్వి జలజాక్షుఁడు గన్గొనలందుఁ గెంపుఁ
జా,య నిగుడ రామసాత్యకిగదాసమబాణులఁజూచి పాండు
నం,దనుల నయంబు వింటిరె కదా తమమాట నిజంబుసేయ

నే, పెనఁగెద రింద్రుఁడుఁ విధుఁడుఁ జేర్చిన నావచనంబు
తప్పునే. 134

సీ. నీలాంబరుఁడు నవ్వె గేలిఁబెట్టె గదుండు
కృతవర్మ కన్నులు గిలిపె సాంబుఁ
డల్లన తలయూఁచె నసమబాణుఁడు భుజం
బప్పళించెను [1]జేతులార్చె నుగ్ర
సేనుండు చేవైచెఁ జేకితానునిపైని
ననిరుద్ధుఁ డక్రూరుఁ డదిమె బుషభుఁ
జారుదేష్ణుండు రోషమునఁ బండ్లు కొఱికె
సారణుఁ డట్టహాసంబుఁ జేసెఁ

తే. బెదవి విఱిచెను సాత్యకి మదము మెరసి
చూచె దీప్తిమంతుండు భోజులును యాద
వులును వార్ష్ణేయులును మది నలుకవొడమి
గుజగుజలుపోయి బీరముల్ గొనిరి మిగుల. 135

క. ఈరీతిఁ జేయ సభ్యులఁ
దేరఁగఁ గని పాండుసుతుఁడు తెలిగన్నుల సాం
ఖ్యారాగమొదవ నుడుగని
వీరత్వము మెఱయ ననియె వినఁ జిత్రముగన్. 136

ఆ. నెనరు మనసులోన నిలిపి యీతెఱఁగున
సామభాషణములఁ బ్రేమతోడ
లోకులెల్ల మెచ్చ మీకుఁ జెప్పితిఁ గాక
బలిమి మమ్ము గెలువఁగలరె మీరు. 137

---

1 జతురాడెనుగ్ర.

క. సకలాస్త్రకోవిదుని యు
ద్ధకళానిపుణుని విరోధిదర్పవనీపా
వకుని నసహాయశౌర్యా
ధికు నర్జును గెలువఁగలఁడె త్రిణయనుఁడైనన్. 138

వ అనవుడు సహదేవునకు వాసుదేవుం డిట్లనియె. 139

చ. నిజము నిజంబు పాండుధరణీవరసూనులు మీరు మత్తది
గ్గజములవంటివారలు జగన్నుతశౌర్యనిధు ల్నతారిభూ
భుజు లతిశౌర్యు లుగ్రసురపుంగవ[1]నందనుఁడాహవోగ్రుఁ
డౌట జగమెఱుంగు నక్కటకటా పలుమాఱును నెంచ
నేటికిన్. 140

చ. ఘనబలుఁడైన యానరుఁ డొకండు నదీతనయుండుఁ గుంభ
జుండును ధృతరాష్ట్రభూవరతనూజులు భానుసుతుండు
వాయునందనుఁడును ద్రోణజుండు వసుధావరులుం దమ
లావుమీఱి యెకినిసిన యానృపాలు రణకేళిఁ జలంబునఁ
గావకుందురే. 141

వ అనిన బలభద్రుండు క్రోధారుణితలోచనుండై సహదేవుం
గటాక్షించి కృష్ణున కిట్లనియె. 142

చ. అనఘ భవద్భుజాబలమహత్త్వ మెఱుంగనివారిరీతి ని
ట్లనియెద రర్జునుండును దృణాకృతి నీఘనరోషవహ్నికిం
గనుఁగొన ధార్తరాష్ట్రు లనఁగా సరిదుద్భవకుంభజాతభీ
మ నకుల మిత్రసూనులన మాకొకలక్ష్య మెయెన్ని భంగులన్.

చ ఘనతరదివ్యబాణములకుందువ శౌర్యముచేవ యైన య
ర్జునుఁడు భవద్విరోధి నృపరుం గరుణించెను నీప్రతిజ్ఞ

1 తుల్యులునాహవోగ్రుఁడౌట.

మూ,ను నలిననేత్ర యంచుఁ దననోటికివచ్చినరీతి నాడఁ
గా, మనము గలంగ నీపడుచుమాటలు మాకు రుచింప
వేమియున్. 144

శా. హేళిం గేలఁ దెమల్తునో జగము లీరేడు న్వడిం
ద్రుంతునో, వ్యాళాధీశసమానమత్పృథులబాహాలాంగ
లాగ్రంబుచేఁ, గేళిక సప్తసముద్రనీరములు నా కెంజేతికిం
దెత్తునో, యీలోకంబునఁ గల్గు రాజు లనఁగా నేలెక్క
తర్కించినన్. 145

వ. అనుడు సీరపాణికిఁ జక్రపాణి యిట్లనియె. 146

తే. నాసహాయంబు లేకున్న నరుఁడు నరుఁడు
నాసహాయంబుగలిగిన నరుఁడు హరుఁడు
ఇత్తెఱంగెల్ల భీష్మాదు లెఱిఁగి యెఱిఁగి
హేల చేసిరి యిప్పని జేల లగుచు. 147

వ. అనుటయు సహదేవుం డదిరిపడి యిట్లనియె. 148

సీ. ద్రోణుని పంపున ద్రుపదుఁ దెచ్చినయప్పు
డబ్జాక్ష నీసహాయంబు గానెనా
దారుణ మత్స్యయంత్రం బేయునప్పుడు
నబ్జాక్ష నీసహాయంబు గానెనా
పాంచాలికై మహీపతుల గెల్చినయప్పు
డబ్జాక్ష నీసహాయంబు గానెనా
[1]సింధుదేశాధీశు సైంధవు గెల్చునాఁ
డబ్జాక్ష నీసహాయంబు గానెనా

---

1 ఖాండవవనమంతఁ గాల్చివచ్చిన యప్పు డబ్జాక్ష.

తే. యేల యీమాటలాడంగ నింద్రసూతి
యొకసహాయంబుఁ గోరునే యుగ్రమైన
గాండివంబును గవదొనల్ పాండురాశ్వ
విమలరథమును దేవదత్తమునుఁ దక్క. 149

వ. కావున జగదేకవీరుండును నసహాయశూరుండును నగు గాండీవితోడ భండనంబునేయ నాఖండలాదులోపరనినఁ దక్కినవారలం జెప్పనేల యదియునుం గాక యతనిసూరెల నున్న మహాయోధవరుల నెన్నెద నవధరింపుము. 150

చ. చతురంభోధిపరీతభూవలయరక్షాదక్షబాహాబలో
ద్ధతరాజన్యసమూహశుష్కగహనోద్యద్దావవహ్నిచ్ఛటా
యితశాతోగ్రకుఠారభార్గవమదాహిస్తంభనోదగ్ర మం
త్రితమార్వ్యరవ భీష్ము భీష్ము నని వారింపంగ మీఁశక్యమే.

శా. దివ్యాస్త్రజ్ఞుఁడు, ఘోరసంగరకళాధిష్ఠాత, దక్షుండు, గౌ
రవ్యాచార్యుఁడు, మేరుధీరుఁ, డరివీరక్షోణిభృద్వజ్రి,
భూరివ్యాళాధిపకోపనుం, డతిరథశ్రేష్ఠుండు, ద్రోణుండు శ
స్త్రవ్యాపారముసూప నిల్వఁగలవారా వీరలున్ మీరలున్.

చ. కృపుఁడను పేరుగాని రణకేళి మెయిం దలపోసిచూడ ని
ష్కృపుఁ డతులప్రతాపుఁడు వశీకృతదివ్యశరుం డజేయుఁ
డు, గ్రపుఁదటీ వానిమ్రోలఁబడిరా విధియున్ననఁ జేయఁ
జాలఁ డట్టిపురుషవర్యు గెల్వఁగలఁడే యొకఁడైన మురారి,
వీరిలోన్. 153

మ. నిటలాక్షాగ్ని[1]కణంబులై మెఱయ నిర్భిద్రప్రభావంబు మి
క్కుటమై మ్రోలఁగఁ గొండనాఁదగు మహాకోదండ

1 శరంబులై.

మెక్కించి తాఁ, జటులక్రీడయొనర్చు రుద్రుఁడన నశ్వ
త్థామ సూపట్ట ని,చ్చటివారెల్లను గెల్వకుండుదురె వాచా
ప్రౌఢినైనం దగన్. 154

మ. ప్రళయార్కప్రతిబింబమై మొగముదోఁపన్ జూపులన్
వహ్నికీలలు గ్రమ్మంగఁ గృతాంతదండమనఁ గేలన్ దండ
మొప్పంగ మూఁకలపై మారిమసంగి భీముఁడు మహోగ్ర
క్రీడసూపంగ మీ,పలరక్తంబులు జాఱ నవ్విభుఁ దలంపన్
జూడఁగా నేర్తురే. 155

మ. బకదైతేయుని ప్రాణముల్ వెఱికి శుంభల్లీలమై నాహిడిం
బకు భంజించియునైన చేతికసి వాపంజాలలేనైతి నిం
కొక ఘోరాహవకేళి గల్గవలెనంచువ్వీళ్లు నా వాయుపు
త్రకుఁ డేవేళను గోరు నట్టిపని దాఁడానయ్యె నీచేఁతలన్.

క. గద తుండంబు, భుజంబులు
పాదలెడు కుంభములు దంతములు దంతరుచుల్
ముదమెసఁగ సుయోధనుఁడను,
మదకరి మీవాహినిం గ్రమంబునఁ గలఁచున్. 157

క. స్వర్ణాగధీరుఁ డుగ్ర
స్వర్ణాగోద్ధతుఁడు వైరిజనవనదహనుం
డర్ణోరాశిగభీరుఁడు
కర్ణుఁ డతని మ్రోల నిల్వఁగలరా మీరల్. 158

శా. మాయాజాలవిధానధీమహితుఁ డస్త్రైన్యదక్షుండు క్రో
ధాయత్తాత్ముఁడు దివ్యబాణనిధి దైత్యాధీశలోకాధిపా
జేయుం డిద్ధసమిద్ధరాశివిశిఖాస్ఫీతుండు భీమాత్మజుం
డాయోధాగ్రణి మ్రోల నిల్వఁగఁ దరంబా వీరిలో నేరికిన్.

క. శల్యుఁడు నిహతాహితవా
త్సల్యుఁడు విజయప్రదోగ్ర శస్త్రాస్త్రకళా
కల్యుఁడు రణవిషమాంబక
తుల్యుఁడు సంగ్రామమున్నఁ దోడనె యుబ్బున్. 160

వ. మఱియును. 161

సీ. ద్రుపదుఁ డాయోధననిపుణుఁ డాతనిసూను
లంతకంటెను ఘను లాహవమున
విరటభూపతిమహావీరుఁ డాతనికంటె
బాహ్లికుఁ డతి భుజాబలధనుండు
సోమదత్తుఁడు రణోద్దాముఁడు భూరిశ్ర
వుండు భండనమున దండిమగఁడు
భగదత్తుఁ డరిమానభంజనుండు సుదక్షి
ణుఁడుఁ గేకయులును నీలుఁడును యవన

తే. విభుఁడు శకునియు విందానువిందనృపులు
రుక్మియును ధృష్టకేతుండు రూఢయశులు
పాండ్యనాథుండు సింధుభూపతియుఁ జూడఁ
జిచ్చు కబళింతురన నాజిఁ జెప్పనేల. 162

వ. వెండియు దుశ్శాసనాదిధార్తరాష్ట్రకుమారవర్గంబును నంగ
వంగ కళింగ బంగాళాదినానాదేశాగతరాజపుంగవులును
సముద్రంబులు గలంచి యువ్వెత్తునఁ గులపర్వతంబులు పెక
లించి యవ్విజయుని ప్రతిజ్ఞ నిలుపఁబూని మదంబున దమ్ము
నెఱుంగకయున్నవా రదిగావున. 163

సీ కపికేతనంబు భీకరతఁ దోఁపకమున్న
తొడరి గాండీవ మెక్కిడకమున్న

పటుతరశరపరంపరలు పర్వకమున్న
బాంధవుల్ ధరణిపైఁ బడకమున్న
రక్తవాహినులు ఘోరముగఁ బాఱకమున్న
సకలబలంబులుఁ జాకమున్న
యాదవు లుగ్రబాణాగ్నిఁ గ్రాఁగకమున్న
ధృతి వాహినీశులు తెగకమున్న

తే. దేవదత్తరవంబు వీతేకమున్న
తెల్లగుఱ్ఱపుఁ గొదమలతేరు రాక
మున్న విజయుండుగాచిన యన్నరేంద్రుఁ
గావు తక్కునబుద్ధులుగావు కృష్ణ. 164

ఉ. లావును శస్త్రనైపుణిబలంబును జూచిన మాకు మీకునున్
వావిరి మేదినీధరలవంబుల యంతర మీవిరోధ మే
లా వసుధేశుఁ జంపెదుచలంబు హరింపుము మేలుగాఁగ ల
క్ష్మీవర కాదయే నిసుఃపచీలకు హర్మ్యముఁ గాల్చినట్లుగున్.

వ. అని పల్కు నాసహదేవుపల్కులు ముల్కులచందంబునఁ
గర్ణరంధ్రంబుల సోఁకిన. 166

తే. తోఁక ద్రొక్కిన భుజగేంద్రు వీఁక సటలు
గుదిచి పెఱికిన సింగంబుకొదమమాడ్కి
దండతాడనకుపితోగ్రపుండరీక
భంగిఁ గృష్ణుండు రోషించి పలికె నిట్లు. 167

క. వినుఁడీ మున్నొక్కచతు
ర్ధనుఁ జంపెదనంటి నిపుడు ధర్మతనయు నొ
క్కని డించి సంగరస్థల
మున నందఱఁ ద్రుంతుఁ జక్రమునఁ జిత్రముగన్. 168

ఆ. అని ప్రతిజ్ఞసేయ నఖిలలోకంబులు
వడఁకె గిరులు దూలె వార్ధు లింకెఁ
జుక్కలురిలె బ్రమసి సోమసూర్యులు ద్రోవఁ
దప్పనడచి రింద్రతనయతనయ. 169

వ. అయ్యెడ సహదేవుండు పోయివచ్చెదనని బలభద్రాదులకు
నెఱింగించి కొలువుకూటంబు వెడలివచ్చి రథారోహణంబు
గావించి రయంబునఁ గరినగరంబున కరుగుదెంచి. 170

తే. సకలరాజన్యులును బంధుజనులు సుతులుఁ
బాండవేయులుఁ గెలఁకుల బలసికొలువ
విదురసంజయు లిరుమేలఁ గదిసి నిలువ
నున్న ధృతరాష్ట్రుఁ గనుఁగొని యుచితభంగి. 171

క. పలికెఁ సహదేవుఁడు దా
నెలమిఁ ద్వారకకు నేగి కృష్ణుననిన మా
టలచందము నందుల కతఁ
డలిగి ప్రతినచేయుటయు బలాదుల తెఱఁగున్. 172

వ. ఇట్లు పలికిన యనంతరంబ. 173

క. కినుక దలిర్పఁగ దుర్యో
ధనుఁడుఁ దుశ్శాసనుండుఁ దర్పంబునఁ గృ
ష్ణునిపురికి నిపుడ కదలుద
మని తమకించుటయు భీష్ముఁ డను వారలతోన్. 174

వ. మీర లిక్కార్యంబెఱుంగరు నిలువుండని వైచిత్రవీర్యు
నుద్దేశించి యిట్లనియె. 175

సీ. ధర్మనందన సుయోధను లీచతుర్దశ
రక్షణార్థంబుగా రాజవరుల

బంధుల మిత్రుల గంధేభసైంధవ
స్యందనభటుల నందంద కూర్చి
రనఘ యీపెన్మోన యష్టాదశాక్షౌహి
ణీసంఖ్య యయ్యె దాని నైలంపఁ
గావఁ గృష్ణునితోడఁ గయ్యంబు సేయంగ
మనయోధులందు నర్జునుఁడకాని
తే. తత్కారుం డింతభారంబు దాల్చి నిల్చు
వాఁడు లేఁడది గావున వాహినీప
తిత్వమున కితఁడంబ మరుత్వదాత్మ
జాతుఁ బట్టంబు గట్టుట చాల మేలు. 176
వ. అనిన నగుంగాక యనియె నంత నావివ్వచ్చుం డాదేవ
వ్రతున కిట్లనియె. 177
మ. అనఘా యిట్లని యానతీఁ దగునె యోధాగ్రేసరస్ఫూర్తి
మించిన మీరుఁ గృపుఁడుఁ ధనుర్ధరుఁడు రాజీవాప్త
సూనుండు రాజును భీముండును ద్రోణజుండు సకలక్షోణీ
శులు న్నుండి యుండిన చో నా కభిషేకవైభవము దండిం
బూనఁ గర్తవ్యమే. 178
క. వీరలలోపల నొక బలు
వీరుం డొండేని లోకవిఖ్యాతుఁడవై
మీఱిన నీవొండెఁ నే
నారాజత్వంబు [1]దాల్చిన నైలరయన్. 179
క. వినుము నానేర్పున నా
దానవరిపుతోడఁ బోరెద న్మీరుఁ దే

1 దాల్చినన్ మీమ్రోలన్.

వానీకము నను మెచ్చఁగ
నానాశస్త్రాస్త్రముల రణస్థలి ననినన్. 180

వ. భీష్ముం డిట్లనియె. 181

తే. అనఘ, నీమాట యట్టిదయగు నిజంబు
వినుము వీరలనెల్లఁ గాదనుట గాదు
సకలవైరులయని యొక్కచంద మంబు
జోదరునితోడ రణము వేఱొక్కవిధము. 182

వ. కావున నీచతుర్థనుం గావను గృష్ణున కెదురించను నీవ సమర్థుండవు. నీపిఱుందన యుధిష్ఠిర దుర్యోధన దుశ్శాసన శకుని సైంధవ ద్రుపద విరాట ఘటోత్కచులును ధృష్టకేతుండును సుదక్షిణ పాండ్య భగదత్తులును గేకయులేవురును నీలుండును రుక్మియు శల్యుండును విందానువిందులును గూడఁ బదునెనమండ్రు నక్షౌహిణీపతులయ్యెదరు. వీరలు నేనును గురు కృపాశ్వత్థామ కర్ణ బాహ్లీక సోమదత్త భూరిశ్రవులుం దక్కిన యోధవీరులును సంగరంబున నీచెప్పినరీతిన తిరిగెదమనిన నయ్యర్జునుం డియ్యకొని నాకు సారథియుం జక్రరక్షకులును మహాయోధులు గావలయుననిన నతండున్నిగుల విచారించి యశ్వంతకు నక్షౌహిణీపతిత్వంబునకు నియమించి శల్యు సారథ్యంబునకు నియ్యకొలిపి చక్రరక్షకత్వంబునకు నొడం బఱచిన నుత్తమౌజుండును యుధామన్యుండును నట్ల గాక యనిరంత. 183

తే. ఉత్తమంబైన యభిజిన్ముహూర్తమునను
భూసురాశీర్నినాదంబు బోరుకొనఁగ

జాహ్నవీనీరముల చేత సవ్యసాచిఁ
జిత్తమలరంగ నభిషిక్తుఁ జేసి మఱియు. 184

వ. ఇట్లు సకలాక్షౌహిణీపతిత్వంబునకు నయ్యర్జును నభిషిక్తుం
జేసి మున్ను చెప్పిన పదునెనమండ్ర నేకైకాక్షౌహిణీ
నాయకత్వంబునకు నియోగించి యంత వృత్తాంతంబు
నెఱింగించిన నోలగంబు చాలించి యందఱ ననిపి ధృత
రాష్ట్రుం డభ్యంతరమందిరంబున కరిగె నెల్లవారలుఁ దమ
తమ విడుదలకేగి సుఖంబుండిరని శుకయోగీంద్రుం డిలా
వంతునకుఁ జెప్పిన మీఁదటివృత్తాంతంబేమని యడుగు
టయు. 185

శా. మందారద్రుమమంజరీస్రుతసుధా మాధుర్యవాగ్ధుర్య స
ద్బృందాంభోరుహ పద్మమిత్ర రిపు భూభృన్మంత్రి మంత్ర
క్రియా, సందోహాంబుధర ప్రభంజన కళా సర్వజ్ఞ మీనే
క్షణా, కందర్ప ప్రతిగండభైరవ సమగ్ర శ్రీధనాధీశ్వరా.

క. హారిదంత దంతిదంత
ద్విరసనపరివృఢ వియన్నదీ శశి నాగా
భరణ సితాభ్రసితాభ్రా
మర భూరుహచారుకీర్తి మన్మథమూర్తీ. 187

స్రగ్విణి —
మాదయాపాత్ర సంపద్ధరామండలా
మాదయాత్మోద్భవా క్ష్మాసురాఖండలా
మ్రోదినీ భాను దీవ్యత్ప్రతాపానలా
మ్రోదినీరాడ్గభీరా ద్విడబ్ధానిలా. 188

గద్యము. ఇది శ్రీమత్కౌండిన్యగోత్రపవిత్ర చరిగొండ తిమ్మ నామాత్యపుత్త్ర సకలవిద్యాపారీణ శతఘంట సురత్రాణ సుకవిజనవిధేయ ధర్మననామధేయప్రణీతం బయినచిత్ర భారతం బనుపురాణకథయందు షష్ఠాశ్వాసము.

శ్రీ ర స్తు.

చిత్రభారతము

సప్తమాశ్వాసము.

కర నిజగోత్రాబ్ధిసు
ధాకర నత రాజమకుటతటఘటితమణి
శ్రీకర [1]ఘృణిమయ పదయుగ
భీకర రిపుగోత్రవజ్ర పెద్దామాత్యా. 1

వ. అవధరింపుము మృదుమధురవచనరచనాపరితోషిత ముని జాతుండగు సూతుండు హరికథాశ్రవణాహ్లాదులగు శౌనకాదులకు నిట్లనియె నట్లందఱుం దమతమ నివాసంబులనున్న యంత నర్జునానుమతంబున దుర్యోధనుండు సకలసైన్యంబులవారలఁ గురుక్షేత్రంబునకు నడువుండని చెప్పించి ప్రస్థానభేరి సఱపించిన. 2

సీ. పటుగదాతాడితఘటముచందంబున
బ్రహ్మాండభాండకర్పరము వగిలె
ఝంఝానిలాధూతశాఖిశాఖలభంగిఁ
గులవసుధాధరంబులు చలించె

---

1 మణిమయ.

విలయకాలానలవిస్ఫులింగములన
నొక్కుమ్మడిని మింటఁ జుక్కలురిలె
వజ్రసాధ్వసమున వాపోవుకైవడిఁ
జక్రవాళము ప్రతిస్వనమునీనె
తే. మఱఁగఁ గ్రాఁగు కషాయంబు తెఱఁగు మీఱి
జలధులంతంతకును ముంపుజాఱనింకె
ధరణి చక్రంబుకైవడిఁ దిరుగఁజొచ్చెఁ
గౌరవేంద్రుప్రయాణభేరీరవమున. 3
వ. ఇవ్విధంబునఁ బ్రయాణభేరి సెలంగిన యమ్మఱునాఁడు
ప్రభాతసమయంబున. 4
తే. సకల సేనాధిపతులును సంభ్రమమున
సంగరోచితశృంగారభంగి మెఱసి
డెందముల సంతసంబువాటించి గబ్బు
మీఱి యంతంత సన్నద్ధులైరి యధిప. 5
వ. అగ్రజుండును బరిమిత పరిజనంబుతో నంతిపురంబునకుం
జని గాంధారీ ధృతరాష్ట్రులకును విదుర సంజయులకును
నెఱింగించి తదనుమతి గొని వెడలి భూసురాశీర్వాదంబు
లును మంగళపాఠక గీత రవంబులును వందిమాగధ జయ
జయస్వనంబులును శంఖ భేరీ మృదంగారావంబులును
దుములంబులై రోదసినిండ దివ్యరథారూఢుండై యుద
యాద్రిపైఁ బొడకట్టు చండభానుండునుంబోలె భీష్మ
ద్రోణ కృపాశ్వత్థామ కర్ణ గాంధారరాజాదులుం
జతుర్థనుండును యుధిష్ఠిరాధి సోదరులును దమతమ చందం
బులు మెఱయ సామజ సైంధవ స్యందనారూఢులై తోడరా
నిజరాజధానియగు హస్తిపురి నిర్గమించెనప్పుడు. 6

చ. పిడుగులు నల్గడంబడియెఁ బెల్లుగ నెత్తురువానవట్టె మి
న్నడరెఁ దురంగపుచ్ఛముల నగ్నికణంబులు రాలెఁ గైదు
వుల్, పాడిపాడియయ్యె మత్తగజపుంగవగండ మందాంబు
ధారలుᳲ, దోడిఁబడి యింకె సైనికధనుర్ధరు లాత్మ
భయంబు నొందఁగన్. 7

వ. ఇట్లు మహోత్పాతంబులు గనుంగొని యగ్గాండీవి శాంతన
వానుమతంబునఁ దచ్ఛాంతివిధానంబు గావించి నడచిన
యవసరంబున. 8

సీ. మత్తవారణగండమండలీనిస్సర
ద్దానధారల సముద్రములు పొంగ
నాశీరచరణగంధర్వరింఖోద్ధూత
ధూళిచే గగనసింధువు గలంగ
నిష్ఠురస్యందననేమిఘంటానినా
దముల హేమాద్రిసింహములు [1]చెదర
బరభయంకరవీర బలబాహుఖడ్గదీ
ధితులచేఁ జండాంశుదీప్తి పొదల
తే. విజయదుందుభికాహళవేణుశంఖ
మురజఢక్కాహుడుక్కాసమూహరావ
మఖిలదిక్కులు నిండ బ్రహ్మాండమగల
సేన లరుదెంచె నా కురుక్షేత్రమునకు. 9

క. పాండవులుఁ గౌరవులు భీ
ష్ముందును ద్రోణుండు ద్రుపదముఖ్యులు నచటᳲ
మండిత నివాసములయం
దుండిరి జయకాములగుచు నుచితప్రీతిన్. 10

---

1 శిరములు చెదర.

వ. అంత నర్జునుం డాత్మస్కంధావారంబునకు రక్షగాఁ దూర్పున ధృష్టకేతుని నాగ్నేయంబున విందానువిందులను దక్షిణభాగంబున సుదక్షిణుని నైరృతి ప్రదేశంబున నీలునిఁ బశ్చిమస్థలంబునఁ గేకయులను వాయవ్యంబున వంగాధీశ్వరుని నుత్తరంబున భగదత్తుని నైశాన్యంబున సింధుదేశాధీశ్వరుని వారి మధ్యంబునఁ బాంచాలరాజ మత్స్యవల్లభులను నియమించె నంతకుమున్న సుయోధనునియోగంబునఁ బనులవారును సకలపదార్థంబులు వలయువారలకు నొసంగుచుండి రెల్లజనంబులు సంతోషభరితాంతఃకరణులై యుండిరని చెప్పుటయు. 11

క. అనవుడు శుకయోగికి న
ర్జునసూనుం డనియె నాకురుక్షేత్రమునం
దనికై పాండవులుండిన
వనజాక్షుం డెవ్విధమున వచ్చె నచటికిన్. 12

తే. అనుడు శుకయోగి యయ్యర్జునాత్మజాతు
తోడ సిట్లనుఁ బాండుపుత్త్రులు శమంత
పంచకంబున నుంట యాప్తచరు లెఱిఁగి
విన్నవించిన నయ్యదువిభుఁడు నవ్వి. 13

వ కొలువుకూటంబునకే తెంచి బలభద్రసాత్యకిప్రముఖులం బిలిపించి వారలతో నిట్లనియె జతుర్ధనరక్షణార్థం బర్జునునకు సహాయులై యవంతీవిభులగు విందానువిందులును విదర్భాధిపతియగు రుక్మియు యవనపాండ్యాధీశ్వరులును గాంభోజపతియగు సుదక్షిణుండును జేదిపతియగు ధృష్టకేతుండును గేకయమహీశు లేవురును బ్రాగ్జ్యోతిషాధీశుం డగు భగదత్తుండును బాంచాలపతియగు ద్రుపదుండును

మత్స్యమద్రసింధునాథులగు విరాటశల్యసైంధవులును రాక్షసరాజేంద్రుండు నాదిగాఁగల నానాదేశాగత రాజన్య బలంబులు పదునాల్గక్షౌహిణులును ధర్మజ సుయోధనుల మూలబలంబులు నాలుగక్షౌహిణులునుగూడఁ బదునెనిమి దక్షౌహిణులయ్యె నంతటికి నర్జునుం డధిపతియై భీష్మ ద్రోణ కృపాశ్వత్థామ కర్ణ బాహ్లీక సోమదత్త భూరిశ్రవులు మొదలుగా సమస్తయోధులుం గొలువఁ గురుక్షేత్రంబున కేతెంచియున్నవారని చారులు చెప్పిరి కావున మన మిచ్చటికిఁ బోవవలయు. వారలకు సమానులయిన మన యోధుల నేర్పఱచెదనని హలాయుధున కిట్లనియె.

సీ. నీవు భీష్మునకు శైనేయుఁ డశ్వత్థామ
కును వృకధ్వజుఁడు ద్రోణునకుఁ జేకి
తానుండు బాహ్లీకతనుజాతునకు నని
రుద్ధుండు కృపునకు నుద్ధవుండు
మత్స్యేంద్రునకు దీప్తిమంతుండు రాజరా
జునకు సాంబుఁడు సూర్యతనయునకు గ
దుండు మారుతికి వృకుండు కేకయులకుఁ
జారుదేష్ణుండు దుశ్శాసనునకుఁ

ఆ. బుష్కరుండు పాండ్యభూపాలునకు గాంది
నీసుతుండు ద్రుపదునికి సునంద
నుండు నా సుదక్షిణునకును గృతవర్మ
శల్యునకు శుకుండు సైంధవునకు 15

వ. రెండియుఁ దక్కిన యోధులు వారల యోధులకు నేనర్జునునకుం బాలుపడిన జయింపవచ్చునని కొలువు సాలించి యంతఃపురంబున కరిగె నందఱుం దమతమ నివాసంబు

లకుఁ జనిరంత నయ్యాదువల్లభుండగు శ్రీకృష్ణుని యను
మతంబునఁ జారుదేష్ణుండు ప్రయాణభేరి వేయించిన 16

మ. శరధి వ్రాతము పంకమై నిలిచె నక్షత్రంబు లుర్లె న్దిశా
కరిసందోహము మ్రొగ్గె భూధరము లాకంపించె సూర్యాగ్ని
చంద్రరుచుల్ మాసె నభంబు బిట్టడరెఁ బాతాళంబు
భీతిల్లె శంకర నీరేరుహసంభవుల్ భ్రమసి రుగ్రంబైన భేరీ
ధ్వనిన్. 17

వ. అయ్యవసరంబున యదువృష్ణిభోజాంధకాదులు యుద్ధ
సన్నద్ధులైరి. కృష్ణుండును సముచితశృంగారం బంగీకరించి
యంతఃపురంబు వెడలి. 18

తే. సైన్య సుగ్రీవ మేఘపుష్పక బలాహ
కములతో నరిచాపమార్గణగణాది
సకలసాధనములతోడఁ బ్రకట గరుడ
కేతనముతోడఁ దగు తేరు ప్రీతిఁ జూచి. 19

వ ఆరథమునకుఁ బ్రదక్షిణము గావించి మహీదేవతల దీవనలు
గొని వాదిత్రనాదంబులు చెలంగ రథారోహణంబు చేసిన
బలభద్రసాత్యకిప్రభృతిభ్రాతృవ్రాతంబును ప్రద్యుమ్న
సాంబ సారణ చారుదేష్ణ దీప్తిమ ద్భాను భానువింద శుక
వృక పుష్కర వేదవాహ శ్రుతదేవ సునంద చిత్రబర్హ
వరూధికవిన్యగ్రోధారుణాదికుమారసంఘాతంబును ననిరు
ద్ధాదిపుత్త్రసమూహంబును, నుద్ధవాక్రూరకృతవర్మ చేకితా
నాదిబంధుసందోహంబునుగూడి తమతమబలంబులు గొలువ
నిజకేతన చ్ఛత్ర చామరశంఖశిరస్త్రాణతనుత్రాణ ధనుర్బా

ణాది నానావిధచిహ్నచిహ్నితంబు లగురథంబు లెక్కి
రయ్యవసరంబున. 20

సీ. శుభమస్తు దేవతాచూడావతంస యం
చు సరోజగర్భాదిసురలు పల్క
భద్రమస్తు సుపర్వపరిపంథిహార యని
సిద్ధమునీంద్రు లాశీర్వదింప
మంగళమస్తు రమానాథ యని యక్ష
వనితలు గర్ణపర్వముగఁ బాడ
విజయోస్తు తే జగద్వినుతవిక్రమ యని
వందిమాగధులు కైవారమొసఁగ
తే. నాగ ఘీంకారఘంటానినాదములును
ఘోరగంధర్వవిపుల హేషారవంబు
నిష్ఠురస్యందనోదగ్ర నేమిరావ
మును దిశల్ నిండఁ గదలె నా మురహరుండు. 21

వ. ఇవ్విధంబున నశేషబలసమేతుండై కపిలి రాజమార్గంబున
నల్లనల్లన చనుదెంచు నప్పుడు. 22

తే. పౌరపుణ్యపురంధ్రు లభ్రంకష కన
కమయ సౌధాగ్రములనుండి కంసవైరి
మీఁదఁ జల్లిరి లాజసమ్మిళితపుష్ప
ములు జయధ్వను లాకాశమునఁ జెలంగ. 23

వ. అందు. 42

ఉ. అక్కట యింతమాత్రమునకై భువనంబులయందు నెల్లఁ
బే, రెక్కిన యాదవోత్తము లనేకులు గొల్వఁగ మేటి
కయ్యముల్, పెక్కులు గెల్చినట్టిహరి పెంపునఁ దాఁ జన

నేల యిందులో, నొక్కఁడ చాలు నోర్వఁగ రణోర్విని
గౌరవపాండవేయులన్. 25

క. అని పలుకువారు గొందఱు
ఘను లర్జునుమూఁకలోనఁ గలరు నదీనం
దన గురు కర్ణాశ్వత్థా
మ నకుల కృప వాయుతనయ మద్రేశాదుల్. 26

క. వారలయం దొక్కొక్కఁడ
యీరేడుజగంబులందు నెక్కుడు కడిమిం
దేరినవారలు వీరలు
నారూఢబలాఢ్యులిఁక జయము విధి యెఱుఁగున్. 27

క. అనువారలునై చూడఁగ
ననుజులుఁ దనుజులును గొల్వ నతిసంతోషం
బున సేనలు మున్నుగ న
వ్వనజాక్షుఁడు వెడలె ద్వారవతిపురమునఘా. 23

వ. అప్పుడు. 29

సీ. పరశు తోమర గదా ప్రాస కృపాణ చా
పశరాఢ్యులై వీరభటులు చనఁగ
సమరసన్నాహభీషణయోధజనమనో
రథసమానంబులై రథము లరుగ
నిజవేగజితమనో నిలజవవాజిసం
హతి ధరాతలము గ్రక్కతిలఁ బర్వఁ
బృథులఘంటాజాతభీషణారావంబు
సురల బెగ్గిలఁజేయఁ గరులు నడవ

తే. నా మహాభారమోర్వక యవని క్రుంగ
దిక్కరులు మ్రొగ్గ శేషుండు దిరిగె ముడుక

కచ్ఛపంబును దలయెత్తఁ గానఁదయ్యెఁ
గ్రోడమును నిల్వనోపక కొమ్ము వంచె. 30

వ. ఇవ్విధంబున బంధు భ్రాతృ పుత్రమిత్రాదిజనంబులు పరివేష్టించి కొలువ శమంతపంచకంబునకుం జనుదెంచి యంతకమున్న పన్నినం గనుపట్టు పట్టాంశుకవిరచితాభ్యంతర నివాసంబులును, నీలపటకల్పితానల్ప కుంజరశాలలును, ధవళాంబరకృతమందురలును, చిత్రచేలనిర్మితంబులగు గుడారంబులును, విలసిల్లు నిజశిబిరంబు గోధూళికాలగ్నంబునం బ్రవేశించి సాత్యకి ప్రద్యుమ్నానిరుద్ధాదుల నయ్యైతావుల నుండ నియమించి బలభద్రాదుల నుచితస్థానంబుల కనిపి రథంబు డిగ్గి యభ్యంతరంబున కరిగి. 31

తే. నలిననేత్రుండు పన్నీట జలకమాడి
వస్త్రభూషణమాల్యముల్ వరుసఁ దాల్చి
బుధులతోఁ గూడి సంధ్యాదివిధులు దీర్చి
యన్నపానాదికృత్యంబు లాచరించి. 32

క. అరవిరిపూఁబానుపుపై
మురాంతకుఁడు పవ్వళించె ముద్దియ లడుగుల్
పరిపరిలాగుల నొత్తఁగ
మరువపుసురటీలు వీవ మది ముదమొదవన్. 33

వ. అనవుడు నుదారస్వాంతుండగు నిలావంతుండు హరిగుణానురాగియగు శుకయోగి కిట్లనియె. 34

క. హరి యివ్విధమున సేనా
పరికరములతో శమంతపంచకమునకుం
ద్వరితముగ వచ్చినంతట
హరిసూనుం డేమిచేసె నానతియీవే. 35

వ. అనుడు శుకయోగీంద్రుం డిట్లను నాతెఱంగున హరి సుఖ నిద్రం జెందినం దత్సైన్యంబులవారలును మజ్జనభోజనాది కృత్యంబులుదీర్చి విశ్రమించిరంత నిక్కడం బాండవస్కంధా వారంబున నొక్క రమ్యప్రదేశంబునం గరదీపికాసహ స్రంబులు వెలుంగ బాహ్లికాది సుహృద్వృద్ధులును ద్రుపదాది బంధులును ద్రోణాది మాన్యులును గర్ణాది¹దారలును ధర్మజ సుయోధనాది పౌత్రులును బరివేష్టింపం గాంచన పీఠికాసీనుం డై యున్న గాంగేయునకు నర్జునుం డిట్లనియె.

మ. హరి యేతెంచె సమస్తబంధువులు సైన్యాధీశులుఀ నందనుల్ కరిగంధర్వరథాశ్వసేనలు సమగ్రప్రీతిం గొల్వంగ సం గరకేళీపరులై మదీయరథులుం గాల్పరివ్వచున్నారు ని ర్భరదర్పంబున మించి రేపకడ సంగ్రామంబు సేయందగున్.

క. అనుడుం గిరీటికి గంగా
తనయుం డిట్లనియె నతని తలంపెఱిఁగి ప్రియం
బున నట్లే చేయుద మీ
జననాథుల ననుపు యుద్ధసన్నద్ధులు గాన్. 38

వ. అన నప్పార్థుండు పార్థివోత్తములం గనుంగొని యిట్లనియె.

మ. హరితో నీధరణీవరాగ్రణికినై యాయోధనక్రీడకుఀ బురికొంటన్ననుం గూడి మేనులు తృణంబుల్ గా విచారించి వీరరసోద్రిక్తమనస్కులై మెఱయువారల్ నిల్వుఁడాత్మక శరీరరతిం జెందినభూవరుల్ చనుఁడు పుత్రభ్రాతృసం యుక్తులై. 40

వ. అనిన వారెల్లను నైకమత్యంబున నర్జునున కిట్లనిరి. 41

---

1 ప్రభులును.

క. సురనాథతనయ సంగర
ధరణిని బ్రాణంబులొసఁగెదము "కా చింతా
మరణే రణే" యనెడు పలు
కెఱుఁగమె నీకేల మమ్ము నిట్లాడంగన్. 42

వ. అనిన నర్జుని యెల్లి కయ్యంబునకుఁ జయ్యన సన్నద్ధులై రండని యనిపిన నెల్లవారలుం దమతమ విడిదలకరిగిరి. అనంతరంబ భీష్ముండును బాహ్లిక ద్రుపదాదులును నిజ నివాసంబులకుంజనిరి. వారలచేత ననుజ్ఞాతుండై తానును నిజస్థానంబున కరిగి యుచితప్రకారంబున నుండె నంత. 43

క. తెలతెలవేగినఁ బణిహా
రులచే నన్నరుఁడు భూవరులకు దొరలకుఁ
బలములతో నాయితమై
నిలుఁడని చెప్పించె నంత నిజశిబిరములన్. 44

సీ. పక్కెరల్ [1]వన్నింప భద్రదంతావళ
ఘటలుగావించు ఘీంకారరవముఁ
బల్లనల్ గట్టుచో నుల్లాసముగఁ జేయు
సైంధవశ్రేణి హేషారవంబు
నాయితమొనరింప నందంద తిరుగంగఁ
దేరులఁ బరఁగు చక్రారవంబు
సన్నద్ధులగుచు నుత్సాహంబుతో వీర
వరులొనరించు నాహ్వానరవము
తే. విజయభేరీమృదంగాది వివిధతూర్య
రవములొక్కట దివి భువి నవియఁజేయఁ

---

1 వేయుచో.

బూర్ణచంద్రోదయాత్యంతఘూర్ణమాన
సాగరంబును బోలి తత్సైన్యమడరె. 45

వ. అయ్యవసరంబున సూర్యోదయం బైనఁ జతురంగబలంబులు సహగణాలఁ గనుఁగొని నేల యీనిసచందంబున సంగరంబునకు నరుగం దొడంగె నంత. 46

సీ. కాంచన పద్మరాగశ్రేణిచే నొన
ర్చినయట్టి దివ్యకిరీటమమర
నతులిత వజ్రమయంబై యభేద్యమై
తనరు వర్మము మేన ఘనతచూప
మరకతమాణిక్యమయదండయుక్తప్ర
తాపాంక వానరధ్వజము మీఱ
నంభోజసంభవస్యందనరథ్యవి
భ్రాజితగంధర్వరథము మెఱయ
తే. మద్రనాథుండు నొగలపై మహిమఁ జెలఁగ
గాండివంబును గవదొనల్ కాంతిఁ బూని
దేవదత్తనినాదంబు దిశలు నిండ
విజయుఁ డత్యుగ్రమూర్తియై వెడలెననికి. 47

వ. వెండియు భీష్మ ద్రోణ కృపాశ్వత్థామ కర్ణ బాహ్లీక సోమదత్త భూరిశ్రవులును ధర్మజ భీమ నకుల సహదేవులును దుర్యోధన దుశ్శాసన దుర్ధర్షణ దుష్ప్రసహాది ధార్తరాష్ట్రశతంబును ద్రుపద శిఖండి ధృష్టద్యుమ్నాది పాంచాల వర్గంబును విరాట ధృష్టకేతు సుదక్షిణ యవన నీల విందానువిందులును గేకయమహీపాలు రేవురును భగదత్తాలంబుస హాలాయుధ ఘటోత్కచాదులును రుక్మి

సైంధవ శకున్యాది నానాదేశాధీశ్వరులును దమ తమ చతు
రంగబలంబులు గొలువ రథారూఢులై నిజకేతన చ్ఛత్ర
చామరాది నానాలాంఛనంబులు మెఱయ, శంఖంబులు
మ్రోయించుచు నొండొరుల సంగరోచితాలాపంబులాడుచు
నద్దేవేంద్రనందనుంగూడ నడచిరంత నందఱుంగలయం
జూచి. 48

సీ. వివిధశస్త్రాస్త్రప్రవీణులై తగు వీర
బలము నొక్కమ్మడిఁ బౌజుకొలిపి
వానికిఁ బ్రాపుగా వాయువేగములైన
గుఱ్ఱంపుదళములఁ గుదురుపఱచి
వానికిఁ గాపుగా నానారణక్రియా
శూరులచే మీఱు తేరులునిచి
వానికి బాసటగా నున్న తద్వీప
ప్రచయంబు చాలుపువాఱఁజేసి
తే. నడుమ నొక్కొక్క రాజు నేర్పడఁగ నునిచి
యనిమిషాధీశనందనుం డనువెఱింగి
మానుషవ్యూహ మొనరించె భూనుతముగ
సకలయోధులుఁ జూచి యాశ్చర్యమొంద. 49

వ. ఇవ్విధంబున మానుషవ్యూహంబుఁ బన్ని యందునకుముం
దట గాంగేయ రాధేయులును దానును వామభాగంబున
గురుకృపాశ్వత్థామలును దక్షిణపార్శ్వంబున భీమ ధృష్ట
ద్యుమ్న ఘటోత్కచులును నడుమ యుధిష్ఠిర నకుల సహ
దేవ దుర్యోధన దుశ్శాసనాదులును జతుర్థనుండును వెనుక
బాహ్లీక సోమదత్త భూరిశ్రవులును నెడనెడ ద్రుపద

శిఖండి విరాట ద్రుష్టకేతు కేకయ నీల సుదక్షిణ విందాను విందులును భగదత్తాలంబుస హాలాయుధ రుక్మి సైంధ వాదులు తమతమ తనుత్రాణ శిరస్త్రాణ చాపబాణతూణం బులు ధరియించి హస్త్యశ్వరథారూఢులై వీరాలాపంబులు నిగుడం బడమరమొగంబై నిల్చిన నమ్మెన పరభయం కరంబై యుండె నంతకమున్న యక్కడ. 50

మ. వనజాక్షుండును వైణికోత్తములు భవ్యప్రక్రియంబాడ మేల్కని కాలోచితకృత్యముల్ నడపె నక్కాంతేయు లాయోధనంబున కేతెంచువిధంబెఱింగె బలరాముండు న్మదింబొంగి గొబ్బున సేనల్ వెడలింప వేత్రసమితింబుచ్చెన్ రణక్షోణికిన్. 51

వ. తదనంతరంబ. 52

ఆ. గరుడకేతనంబు గగనంబు నొరయంగ
ఖడ్గబాణచాపగదలమెఱుఁగు
లెల్లదిశలు నిండ నెలమి దారకుఁ డర
దమ్ముఁ దేరఁ గడుముదమున నెక్కె. 53

మ. రమణీయంబగు పాంచజన్యజనితారావంబు గర్జావిశే
షముగా ఖడ్గమరీచిజాలము తటిత్సంఘుంబుగా నుగ్రచా
పము దేవేంద్ర శరాసనంబుగను శుంభత్కృష్ణమేఘుంబు
పార్థ మహాగ్నిచ్ఛటమీఁదికేఁగె శరధారాఖేల నోన్మాదియై.

వ. మఱియును. 55

ఉ. విధ్వమలాంశురేఖయన వెల్లనిగాత్రము చెంగలింపఁ దా
లధ్వజమొప్ప సీరముసలంబులు భీషణవృత్తిఁ జూప శం
ఖధ్వని లోకజాలములు గంపమునొందఁగఁ జేయ వచ్చెన

శ్లాఘ్యమునన్ సురాళి గొనియాడఁ బ్రలంబవిరోధి యా
జికిన్. 56

ఉ. అత్యధిక ప్రతాపము జనావళి సన్నుతిఁ జేయ సంగరా
చిత్యము మీఱ వర్మము విచిత్రకిరీటముఁ దాల్చి శస్త్రసాం
గత్యమున న్విరోధులకుఁ గాలుఁడనం గడు భీకరాకృతిన్
సాత్యకి వచ్చె భర్మరథజాలము మ్రోయఁగ యుద్ధభూమికిన్.

శా. విద్యుల్లీలఁ జెలంగు ఖడ్గలతికావిర్భూతరుగ్జాలముల్
ఖద్యోతప్రభ నించఁ శంఖరవ మాకాశంబునం బర్వ యు
ద్ధోద్యోగంబున మత్స్యకేతనముతో యోధావళుల్వెంట
రాఁ, బ్రద్యుమ్నుం డరుదెంచె వైరికులగోత్రచ్ఛేదదంభో
ళియై. 58

మ. ఘనబాణాసన బాణకుంతపరిఘా ఖడ్గంబులన్మించు మిం
చినతేరున్నతలీలనెక్కి సిడముల్ జిత్రాతపత్రంబు మీ
ఱ నవీనోజ్జ్వల దివ్యవర్మము శిరస్త్రాణంబుఁ జూపట్టఁగా
ననిరుద్ధుం డనిరుద్ధవృత్తి నడచెన్ హర్షంబు సంధిల్లఁగన్.

శా. చండప్రక్రియ మేఘడంబరము లాశాచక్ర మొక్కుమ్మడిన్
నిండన్నవ్యరథంబుపై నిలిచి తూణీరంబులున్ సజ్యకో
దండంబున్ ధరియించి కంకటశిరస్త్రచ్ఛన్నుఁడై చారుదే
ష్ణుం డేతెంచె మహోజ్జ్వలాకృతి రణక్షోణీజయోత్సా
హియై. 60

ఉ. అంబుజలోచనప్రతిముఁ డాహవకేళిధురంధరుండు బీ
రంబున విల్లు నమ్ములుఁ గరంబులఁ బూని విపక్షభీకరా
డంబరవృత్తి దిక్కులు వడంకఁ మహారథమెక్కి వేడ్కమై
సాంబుఁడు వచ్చె వాహినులసంఖ్యలు గొల్వఁగ యుద్ధ
భూమికిన్. 61

సీ. ఇద్ధసంగ్రామస్థలోద్ధవుం డుద్ధవుం
డుగ్రసేనుం డాజినుగ్రసేనుఁ
డభియాతిరాజమహాక్రూరుఁ డక్రూరుఁ
డరితమోనిచయోద్యదరుణుఁ డరుణుఁ
డతులితధీరతాకృతవర్మ కృతవర్మ
కాంచనమణిమయాంగదుఁడు. గదుఁడు
దారుణ సమరైకతానుండు చేకితా
నుం డాస్యజితపుష్కరుండు పుష్క
తే. రుండును శుకుండు దీప్తిమంతుండు భాను
విందుఁడు సునందనుండును వేదవాహుఁ
డును బృహద్భానుఁడును వృకుండును రథంబు
లెక్కి చనిరనికి ధరణి గ్రక్కదలఁగ. 62

వ. మఱియు భానుదేవుండును సారణుండును శ్రుతదేవుండును వరూథియుఁ జిత్రబర్హియు నాదిగాఁగల యోధులు దమ తమ సేనాసమేతులై యొండొరులఁ గడవఁ బంతంబులు వలుకుచు సింహనాదంబులు సేయుచు శంఖంబులు పూరించుచుఁ గృష్ణునింగూడి చని రంత నిరంతరదానధారా గంధలుబ్ధ పుష్పంధయ ఝుంకారబధిరిత దిక్తటంబులై చలితఘంటాఘణఘణారావ నిజఘీంకార ప్రతిధ్వనిత చక్రవాళాచల గహ్వరంబులైన మత్తదంతావళంబులును, మత్తదంతావళ మదజలకలితమార్గ దుర్గమకర్దమంబుడెక్కల త్రొక్కుడులచే నింకిపగిలి బీటలై రజోవికారంబుఁజెంది యొగసిమొగసిచూచు గంధర్వ గరుడసీమంతినుల సీమంతసీమలసిందూరరేఖలై తత్కబరీభర విలసిత మందారతరు

ప్రసూన నిష్యందమానమరందమదవ దిందిందిరంబులపైఁ
బుష్పొడియొప్పునంగప్పి మెఱయ నడతెంచు భీషణ హేషా
ఘోషంబుల జయసూచనంబు చేయు వాయువేగ తురంగం
బులును, వాయువేగ తురంగంబుల గట్టిపఱచి సారథులు
వలసినయెడలకు నడిపింప యుద్ధసన్నద్ధులగు రథికులకు
నెఱకలై మెఱుఁగులువచ్చిన భుజంగమంబుల తెఱంగునం
దనరు విచిత్రకేతనంబులును, గేతనంబులఁ బొలుపొంది
యాత్మచక్రనేమిధ్వానంబులచేత శైలగహ్వరంబుల ని
ద్రించు సింగంబుల మేలుకొల్పు రథంబులును రథంబుల
కంటెఁ వడిగలిగి ధనుర్బాణపట్టిసప్రాసపరశ్వధశూలభిండి
వాలకరవాల తోమరక్షురికాగదాది నానావిధాయుధ
సన్నద్ధులై యుబ్బున నిబ్బరంబైన బెబ్బులుల చందంబునఁ
గొదమసింగంబుల తెఱంగునం బొంగి నింగి పగుల
నార్చుచు నొండొరులఁ గడవఁ బఱతెంచు వీరభటులుం
గలిగి యెడలేక ఘోషించు విజయభేరీమృదంగ కాహళా
దుల యారావంబుల నమరి యిరువది యక్షౌహిణులుం
గనుపట్టు నాత్మసేనాసముద్రం బర్జునద్వీపంబు ముంపుట
కునై యెదురునడచి నిల్చిన. 63

ఉ. ఆ హరి పాండవేయులు నయంబునఁ బన్నినయట్టి మానుష
వ్యూహముఁజూచి యందునకు నోర్చి జయించుటకై మహా
చల, వ్యూహమొనర్చెనంత నరియోధులు విస్మయమొంది
సంగరో, త్సాహముఁ దక్కిరాత్మల భుజంగమరాజసుతా
తనూభవా. 64

వ. అని మఱియు నిట్లనియె నట్లు పన్నిన యమ్మొగ్గరంబుముం
దఱఁ దానును బలభద్రుండును సాత్యకియును వామ

భాగంబునఁ గృతవర్మ ప్రద్యుమ్నానిరుద్ధులును దక్షిణ పార్శ్వంబున గద సాంబ చారుదేష్ణులును మధ్యప్రదేశం బున బంధుమిత్రామాత్యసహితుండై సెలయేరులతోడి నడ గొండలనఁ బొల్చు గంధసింధురంబులు పరివేష్టింప రథా రూఢుండై యుగ్రసేనుండును బశ్చాద్భాగంబున నుద్ధ వాక్రూర చేకితానసారణాదులును నెడనెడ బృహద్భాను భానుదేవ శ్రుతదేవ వృక శుకారుణాదికుమారులునుం దమతమ యడియాలంబులు మెఱయనుండిరి. వారల యుద్ధంబుఁజూడ నంతకమున్న పురందరాది బృందారకులు విమానారూఢులై యంతరిక్షంబున నిల్చిరంత. 65

క. మోహారములు రెండును స
న్నాహంబునఁ దారసించినఁ ఫల్గున సే
నాహంకృతి యుడివో ను
త్సాహంబున శౌరి పాంచజన్యంబొత్తెన్. 66

క. వెండియు రాముఁడుఁ బ్రద్యు
మ్నుండును సాత్యకియు సారణుండును ననిరు
ద్ధుండును గృతవర్మయు సాం
బుండును శంఖంబులపుడు మొరయించిరొగిన్. 67

తే. సకలయాదవసేన యుత్సవముతోడ
సింహనాదంబు లొనరింప సింహనాద
ముల యటంచును భీతిపెంపునఁ గిరీటి
బలములోఁగల కుంజరంబులు వడంకె. 68

వ. మఱియుఁ గృష్ణుని సైన్యంబునందు విజయభేరీశంఖ కాహ ళాదులు మొరయించిన నారావంబు ప్రళయకాల ఘూర్ణ

పూర్ణార్ణవధ్వానంబు ననుకరించె సకల యోధవీరులును
గయ్యంబునకుఁ గాలు ద్రవ్వుచు ధనుర్గుణటంకారంబులు
నిగిడింపుచుఁ జతురంగబలంబుల మున్నునడపించిరంత. 69

క. ఈకైవడి హరిసేనా
నీకము నడ తేరఁ జూచి నిష్ఠుర కోపా
ద్యాభిఁ గౌటిల్యమున సుభ
ద్రాకాంతుం డపుడు దేవదత్తంబొత్తెన్. 70

సీ. తదనంతరంబున ధర్మపుత్త్రుం డనం
తవిజయంబును వృకోదరుఁడు పౌండ్ర
మును మాద్రిపెద్దనందనుఁడు సుఘోషంబుఁ
దెలివిమీఱఁగ సహదేవుఁడు మణి
పుష్పకంబును నదీపుత్త్రుండు గురుఁడును
గృపుఁడు ద్రౌణియుఁ గురుక్షితివిభుండు
హైడింబుఁడును ద్రుపదాధీశుఁడును మత్స్య
పతి వికర్ణుఁడు నలంబుసుఁడు సర్క

తే. పుత్త్రుఁ[1] డాదిగ యోధులద్భుతముగాఁగ
శంఖములను మ్రోయింపఁ దత్స్వనములను
విజయదుందుభి తమ్మటవ్రజరవంబుఁ
గూడి యొక్కట సర్వదిక్కులుఁ బగిల్చె. 71

ఉ. వాసవిఁ జేరవచ్చి మనవారలకుం జెలవిమ్మటంచు దు
శ్శాసనుఁ డాడి యవ్విభుని సమ్మతినొంది చెలంగి యాత్మసే
నాసమితిం రయంబున రణంబునకుం బురికొల్పునంత ను
ల్లాసముతోడ నమ్మొన చలంబున యాదవసేన దాఁకినన్.

1 దుమొదలుయోధు.

చ. హారులు హారుల్ రథావళి రథావళి యోధులు యోధు
లుగ్ర కుంజరములు కుంజరంబులును సందడిగాఁ దలపడ్డ
నప్పుడ,బ్బురవస మిట్టిదట్టిదనిపల్కఁ దలంప నశక్యమయ్యెనా
సరసిజసూతికైనను భుజంగమహారునకైనఁ జూడఁగాన్.73

వ. మఱియు నుభయసైన్యంబులం గనుపట్టు వీరభటులు
చటులచక్రచంక్రమణవిలాసనిరుపమాభ్యాసులై యాసున
రేసి పోతరించి యాఁబోతులరీతి గంధసింధురంబుల
చందంబునఁ గొదమసింగంబుల తెఱంగునం దలంపడి
పోరుచోఁ గఠోరంబుగ వారలు మీఱినపంతంబుల
నంతంతకు నడుగులెక్క లెక్కగొనక యొండొరుల నేరు
పునం బొడువఁ గడువడిఁ డింపుచు నిప్పులొలుక సరి
దాటులుగ విళంగిలవయిచుచు బిరుదునం దివురుకొనునెడ
వెఱపులుగని కుమ్మి నెమ్మి సంతసిల్లి అంకెలువైవ నంకంబు
లను సూడిపట్టి నెట్టనఁ జంపి చచ్చువారలు, నద్దాయుధం
బులఁ బ్రవీణులై సంచలింపక యొకండొకండు పదుగురేగుర
తోడ భ్రమరీ విశేషంబులం జరియింపుచు డాయుచు
వ్రేయుచు నొండొరుల వ్రేట్లుదప్పించి దాఁటుచు నీటున
నరి కెదిరించి యుఱుకుచుఁ బరస్పరహేతిగతుల నంగం
బులు వ్రీలినఁ బిఱికివాఱక సాహసంబున మించి నేల
కొఱగువారును, నానావిధాయుధానీకంబులు ధరియించి
బంటుతనంబున శూరులతోడం దలపడి సంగరప్రకారం
బునం బెఱవారలు చూచుచుండఁ బోరాటం బొనరించుచు
హుంకారంబు నిగిడించుచు నొక్కసాధనంబు దమమేను
నొంప నది నెత్తురుకాఁక వీకఁ దిగువరాకున్న నొండొక

యాయుధంబుగొని నఱక నదియుఁ దుత్తుమురైన వేఱొక
శస్త్రంబునఁ బొడిచి విడిచి పుడమి యద్రువఁ గలియంబడి
బాహాబాహిం బెనంగి త్రెళ్లువారును, గైదువులంకించి
అంకెలువైచుచుఁ బదువురు నేవురు జోకలై యురువడించి
మేనులు సింపుచుఁ బొంచి పొంచి పదలాఘవంబుల నెదిరి
యితరేతరముష్టాముష్టి మోములుపగులఁ బోరి పడువార
లును, మఱియు నూఱు నిన్నూఱుఁ దుటుముతుటుములై
చటులగతిం గయ్యంబులుసేయఁ జొచ్చి హెచ్చినగర్వం
బున నన్యోన్యప్రాసంబులఁ గర్ణాద్యవయవంబులు దెగిన
సిబ్బితి నిబ్బరంబై మగుడఁజాలక విడనిమచ్చరంబునఁ గచా
కచిం బెనంగి మడియువారును సహస్రసంఖ్యలగు శూరులు
గుంపులై గర్వంబు పెంపున మూఁకల కుఱికి గదలఁ గదల
నీక పోరి యొండొరులయేట్ల లుకలుకలై కూలువారలును,
దమతమ దొరలు తెరలియొరఁగు టెఱుంగక యరిగియరిగి
తిరిగివచ్చి పతులకడఁ జతురతఁ బోరి ప్రాణంబులు విడుచు
వారలును, మున్నొకని గుఱిచేసి కూడం జనునెడ నడుమ
నొకండు దలద్రెంచినం బడక వాని నఱికి పడిపోరలు
మొండెంబులును, మనుజులుం దనుజులుం జొట్టంబులు
మొదలగువారలు పోరునెడ నడుమ సొచ్చి తెంపుచేసి
మృతిఁబొందువారలును, భయంకరంబైన పొలికలనం
దొరఁగు రక్తమాంసపుఁదిట్టలు సూచి వెఱచి తలఁకొక
లెఱుంగలేక వెఱ్ఱియాటలాడుచు నుభయసైన్యంబుల
వారలు చూచి నవ్వఁ బరువులువెట్టువారును గశాతాడ
నంబునం జేసి తురంగమంబులం గదలించి డాసి యితరే
తర ప్రహారణంబుల నశ్వపల్యాణసహితంబుగా వ్రేటాఱు

తునియలై కీలుదప్పిన బొమ్మలచందంబునం గూలు రావూ
త్తులును నంకుశాఘాతకుపితంబులై యొండొంటి మర్మం
బులు గాడ దంతాదంతింబోరి మావంతులతోడఁ బీనుంగు
లైన యేనుంగులును, సారథులురవడించి యుగ్యంబుల
పగ్గంబులు వదలి కదియఁద్రోలినఁ బరస్పరబాణఘట్టనల
రథంబులు తిలప్రమాణఖండంబులై దొఱఁగిన విరథులై
కరవాలంబులుం బలుకలుంగొని యోలమాసగొనక యొం
డొరుం డాసియు వ్రేసియుఁ దప్పించియుం గుప్పించియుఁ
బోరిపోరి పొలిసిన రథికులుం గలిగి యాసందడి కయ్యంబు
భయంకరంబై యుండెనంత. 74

ఉ. వాసవనందనుం గడచివచ్చి వికర్ణుఁడు దోడుగాఁగ దు
శ్శాసనుఁడేచి సొంబుని నిశాతశరంబులనేయ నవ్విభుం
డీసును మచ్చరంబు మది హెచ్చఁగఁ గృష్ణుఁడు మెచ్చ
నార్చి యుల్లాసముతోడ వాఁడి దెరల న్విశిఖంబుల నొంచి
వెండియున్. 75

క. శరములరెంట వికర్ణుని
తురగంబుల నొంచి పడగఁ ద్రొమ్మిదితూపు
ల్వఱపి పొడిచేసి సారథి
నురువడి నొకకోలచేత నుక్కడఁగించెన్. 76

ఉ అత్తఱి దుస్సనేనుఁడు రయంబునఁ దీవ్రశరంబుచేత వీ
రోత్తము సాంబునొంచి మఱియుం బదునేను మెఱుంగు
టమ్ములు,వ్వేత్తున సారథిం దగులనేసి తెరల్పినఁ గృష్ణనంద
నుం, డొత్తిలి శాతబాణమున నొక్కటనేసె నతండు
మూర్ఛిలన్. 77

చ. కడువడి సారణుండు తెలిగన్నులఁ గెంపుదలిర్ప నగ్రజుం
గడచి శరద్వయంబున వికర్ణునిసారథిఁ జంపి యుబ్బునన్
సిడ మిగుమూడుబాణములఁ జెక్కలువాపుచు వాని
బాహులం, బెసిదపుటమ్ము లాఱు వఱపెన్ గగనంబు
గలంగ నార్చుచున్. 78

ఉ. వాఁడును రోషమెత్తి హరివాహిని బెగ్గిల సాంబుతమ్ముని
న్వాఁడి నిశాతబాణముల నొంచి హయంబులఁ గేతనంబుఁ
గ్రొవ్వాఁడి శరంబులేసి నెఱవాదితనంబునఁ ద్రుంప
నాతనిన్, బోఁడిమిమూన్ని యార్చెఁ గురుపుంగవ సైన్యము
దైన్యమొందఁగన్. 79

తే. అది గనుంగొని కృష్ణసైన్యంబులెల్ల
నార్చి భేరులు మొరయింప నర్జునుండు
తనబలంబులఁ బురికొల్పి తానుఁ గడఁగి
తోరమగుకిన్కతోడఁ బ్రద్యుమ్నుఁ దాఁకి. 80

తే. అతనిపై జాలుకొన ముంచెనంపవెల్లి
మీనకేతుండు నతనిపై మించి నూఱు
సాయకంబులు వఱపె మాద్రేయు లలిగి
చారుదేష్ణునిఁ దాఁకి రుత్సాహమొదవ. 81

క. ఆ రుక్మిణీకొమరుండును
వారలరథ్యములమీఁద వడి నూఱమ్ముల్
తోరముగ నేయ వారును
ఘోరాస్త్రములేసి హరులఁ గూల్చిరి నేలన్. 82

వ. అంత. 83

సీ. సురనదీసూనుండు హరిపూర్వజునిమేన
నాలుగుబాణముల్ నాటె నతఁడు
కోపించి హలముచేఁ గూల్చె రథ్యంబుల
భీముండు సాత్యకిఁ బేర్చి నూఱు
శరములనేసిన బరవసంబున వాఁడి
తూపుల నేడింటఁ దునిమెఁ బడగ
ద్రోణుండు కృతవర్మఁ దోడరి తొమ్మిది నార
సంబులు పరఁగింపఁ జండసాయ

తే. కముల నేనింట నతఁడు దత్కంకటంబు
చూర్ణముగఁజేసె నల్కమైఁ గర్ణుఁ డంబ
కంబు లిరువది ననిరుద్ధుఁ గాఁడనేయ
నతఁడు నన్నింట నొప్పించె నతనిమేను. 84

తే. ద్రౌణి పదిఁ జేకితానుని తనువు మూఁడు
బాణముల నొంచె నతఁడు నక్షీణశక్తి
నాలుగమ్ముల నతని గంధర్వములను
దనువు లెడఁబాపి యొకటఁ గేతనముఁ ద్రుంచె. 85

తే. బాహ్లికుం డుగ్రసేనునిఁ బదిశరముల
నొంచె నాతండుఁ దూపులేను నిగిడించె
నతనిదేహంబు దల్లడమంద సోమ
దత్తుఁ డొకయమ్ముచేత నుద్ధవునిఁ గ్రుచ్చె. 86

క. భూరిశ్రవుఁ డరుణునిపై
ఘోరాస్త్రంబులరవది నిగుడ్పఁగ నాతం
డీరేడు వెడఁదతూపుల
సారథి రథ చాప కేతుజాలముఁ ద్రుంచెన్. 87

వ. వెండియు ధర్మనందనుండును, సుయోధనుండును, ఘటోత్క
చుండును, నీలుండును, గేకయులును, ద్రుపదుండును, విర
టుండును, సుదక్షిణుండును, విందానువిందులును, గురు
కరూశాది దేశాధీశులును నొక్కుమ్మడి శరపరిఘ శక్తి
తోమర శూలాది బహువిధాయుధంబుల నరిబలంబులు
బడలువడ నుద్దండవృత్తి మోడుపఱచి రందు ఘటోత్క
చుండు 88

శా. మౌర్వీరావము దిక్కులందు వెడల న్మాయాబలస్తోముఁడై
వార్వాహంబున మింటికిం జని శిల ల్వర్షించు నొక్కొ
క్కచోఁ, గర్వోద్రిక్తమనస్కుఁడై రథికులన్ ఖండించు
నొక్కొక్కచోఁ, దుర్వారాశుగకోటిఁ గాలుబలముం
దూలించు నొక్కొక్కచోన్. 89

వ. మఱియును. 90

మ. ఒకచో నాఱుచు నొక్కచోఁ జటుల చాపోల్లాసము
ల్సేనవా,రికిఁ గానంబడఁజేయు వేఱొకచోఁ గ్రీడా
గతిం గుంజరప్రకరంబు న్వడిఁ జెండివైచు నొకచో రథ్యం
బులన్ గూల్చునొం, డొకచోఁ జీఁకటిఁ గొల్పునంపగమిచే
నుద్దామతేజంబునన్. 91

క. ఈరీతి నింద్రనందను
వారలు వెఱఁగందఁ గృష్ణవాహిని గలఁగన్
ఘోరాస్త్ర పరంపరచే
వారక పదివేలరథుల వడి మడియించెన్. 92

ఉ. వెండియుఁ గృష్ణసైన్యములు వీఁగి సనన్వడిఁ ద్రోలఁ జూచి
సాం, బుండును సాత్యకిం గలసి పూనికతోడ ఘటో

త్కుచుఁ గడు మహిఁ, గాండము లేసి నొంచి తురగంబుల పించ
మడంచి సారథిన్, గుండెలు వ్రీలఁ జేయుటయు ఘోర
పరాక్రమప్రవృత్తి నాతఁడున్. 93

ఉ. ఒందురథంబుపై కుటికి యుగ్రత సాత్యకిఁ గృష్ణనందనుం
బెండుపడ న్నిశాతశరబృందము లేసిన వారలిద్దఱున్
వెండియు భీమనందనునివిల్లునుపిడంబునుఁ దేరు సారథిం
జండతరాశుగప్రతతిఁ జక్కుగఁ జేసి చెలంగి యార్చినన్.

క. విరథుండై యవ్వీరుఁడు
కరమున గదఁ బూని విలయకాలుండనఁగాఁ
బఱతేరఁ జూచి సాత్యకి
శరముల నేనింట దానిఁ జక్కుగ నేయన్. 95

క. అనిరుద్ధుండును ఋషకే
తనుఁడు బలుఁడు సారణుఁడు నుదగ్రస్ఫూర్తిన్
ఘనబాణజాలముల నొం
చిన నాతఁడు తెచ్చుపడి విచేష్టితుఁ డయ్యెన్. 96

వ. అప్పుడు. 97

క తనతోడుకుఁ బెక్కురథికులు
గనుకని నొప్పింప నుదరి కడువడిని మరు
త్తనయుఁడు ప్రళయాంబుదని
స్వనమో యన నార్చి బాహుసారము మీఱన్. 98

ఉ. సారణు నైదుతూపులను సాంబుని దొమ్మిదిసాయకంబుల
న్నీరిఁ బదేడుబాణముల నిష్ఠురపత్త్రుల రెంట సాత్యకిన్
గ్రూరశరంబుచేత ననిరుద్ధుని మారుని మూఁడుకోలలం
దూఱఁగ నేయ వారలును దోడనె కప్పిరి భీము నమ్ములన్.

వ. వెండియు. 100

మ. అనిరుద్ధుం డొకతూపుచేత బకదైత్యధ్వంసిచాపంబు గ్ర
క్కున ఖండించె బలుండు నాగట రథాంగంబు ల్వడం
గొట్టెం గే,తన మాసాత్యకి ద్రుంచివైచె విలసత్కాండ
ద్వయి న్మినకే,తనుఁడుం సాంబుఁడు నేసి రాశుగతతిం
దత్కాయ మత్యుద్ధతిన్. 101

వ. అంత 102

మ. గదచేఁ ద్రిప్పుచు రౌద్రవైఖరి మహాకల్పాంతక ప్రౌఢి బె
ట్టిదుఁడై భీముఁడు చండభాస్కరునికంటెన్ దీవ్రమై నెమ్మొ
గం,బు దలిర్పం గనుదోయి నిప్పులురులన్ భూమండలం
బెల్ల గ్ర,క్కదలన్ రాముని తేరు దక్షిణము నుగ్గై రాలఁ
గొట్టె న్వడిన్. 103

శా. ఆవీరుండును బాదచారియయి బ్రహ్మాండంబు గంపింపఁ
గ్రో,ధావష్టంభమునన్ మరుత్తనయు సంహారంబు గావిం
పఁగా, వేవేగం బటతేరఁ గన్గొని మహావీరుండు పార్థుండు
రో,షావేశంబున నేగుదెంచెఁ బరయోధానీకము ల్బెగ్గిలన్.

వ. అతనితోడన యుత్తమోజుండును, యుధామన్యుండును,
ధృష్టద్యుమ్నుండును, విరాటుండును, రుక్మియు, భగదత్తుం
డును, కేకయులును నేతెంచి రంతకమున్న. 105

శా. అశ్వత్థామయు భీష్ముఁడుం గృపుఁడు ద్రోణాచార్యుఁడుం
గర్ణుఁడున్, విశ్వంబెల్ల వడంక నార్చి సమరోర్వీరేణుసం
ఘంబు స,ప్తాశ్వుం గప్పు శతాంగముల్వఱపి తాలాంకున్మ
దంబేద నీ,లశ్వేతోరుగరుద్వితానశరజాలంబేయఁగా
న త్తతిన్. 106

శా. అభ్రధ్వానసమానశార్ఙ్గనినదం బాకాశసంచారుల
న్విభ్రాంతిం బొరలింపఁ జేతనరుచు ల్విన్నందనత్యంత కో
పభ్రూమండలి భగ్నులై మెఱయ శుంభత్పాంచజన్యా
రవా, దభ్రవ్యాప్తి మహీధ్రము ల్వడఁక దైత్యధ్వంసి
యే తెంచుచున్. 107

సీ. భీష్మునిమ్మాట నొప్పించి యశ్వత్థామఁ
బదియేనుతూపులఁ బాఱఁగొట్టి
ద్రోణుని నిరువదిబాణంబులఁ దెమల్చి
భీముని మున్నాట బెండుపఱచి
కర్ణుఁ బంద్రెండుమార్గణముల నొంచేసి
ద్రుపదనందను మేనఁ దూపుసొన్పి
మత్స్యనాయకుని మైమఱు వాఱుశరములఁ
జించి యొక్కట రుక్మి నొంచి నరక

తే. తనయ కృపులను నిష్ఠురాస్త్రముల గ్రుచ్చి
కాండపంచకమునను గేకయుల నొగ్చి
నిమిషమున నొక్క యక్షౌహిణీబలంబుఁ
బిలుకుమారిచె నానాస్త్రముల నరేంద్ర! 108

వ. అయ్యవసరంబున నర్జునుండు గర్జత్కాలమేఘంబు చందం
బున సింహానాదంబుఁ జేసి దేవదత్తంబు పూరించి కర్ణ
గాంధారేయాదులఁ గయ్యంబునకుఁ బురికొల్పిన. 109

ఉ. వారలు తూర్యబంధురరవంబు లెసంగఁగ సింహనాదముల్
బోరనఁ జేసి యద్భుతముఁ బొందిసురల్ గన శౌరి సైన్య
ముఙ్, దారుణలీలఁ దాఁకినఁ బదంపడి యయ్యదుయోధ

వర్యులుం, ఘోరపరాక్రమస్ఫురణఁ గో ల్తలఁ జేసిరి పార్థ
నందనా. 110

వ. అందు బలభద్రుండును భీష్ముండును, సాత్యకియు నశ్వ
త్థామయు, బ్రద్యుమ్నుండును ద్రోణుండును, జేకితా
నుండును సోమదత్తుండును, ననిరుద్ధుండును గృపుండును,
గృతవర్మయు ధృష్టద్యుమ్నుండును, నుగ్రసేనుండును
బాహ్లికుండును, సాంబుండును గర్ణుండును, నక్రూరుం
డును నజాతశత్రుండును, నుద్ధవుండును ద్రుపదుండును,
గలియు విరాటుండును, గదుండును భీముండును, సార
ణుండును ఘటోత్కచుండును, జారుదేష్ణుండును దుశ్శా
సనుండును, దీప్తిమంతుండును దుర్యోధనుండును, భాను
దేవుండును భూరిశ్రవుండును, బృహద్బాహుండును ధృష్ట
కేతుండును, రుక్మియు భానువిందుండును, వృకుండును
గేకయులును, నరుణుండును భగదత్తుండును, బుష్కరుం
డును పాండ్యాధీశ్వరుండును, యవనాధిపుండును వేద
వాహుండును, శ్రుతదేవుండును సుదక్షిణుండును,
సునందనుండును నీలుండును, జిత్రబర్హియు వరూధియు,
విందానువిందులును స్వగోత్రధుండును, నకుల సహదేవు
లును దక్కిన యోధులును దుర్ధర్షణాదులును, హేతి
ప్రాసపరశ్వధ పట్టిస భిండివాల ధనుర్బాణ నానావిధా
యుధ సన్నద్ధులై యొండొరుల వ్రేసియుఁ ద్రోసియుఁ
ద్రుంచియుఁ జించియుఁ బొడిచియు నడిచియుఁ జిమ్మియుఁ
గ్రుమ్మియు మొత్తియు హత్తియు ననేకప్రకారంబులఁ
జమిలికయ్యంబు సేయునెడఁ గుంజరంబులఁ గుంజరంబు
లును, ఘోటకంబుల ఘోటకంబులును, నరదంబుల నర

దంబులును, బదాతులఁ బదాతులుం దలపడి పిలుతివియని
భీరంబునఁ బరస్పరశస్త్రంబులఁ బొడిచియు నొడిచియు,
వ్రచ్చియు గ్రుచ్చియుఁ గుదిపియుఁ జదిపియుఁ గొట్టియు
ముట్టియు ననేకోపాయంబులఁ బోరుసమయంబున. 111

క. రారాజు తమ్ములెల్లన్
ఘోరమదేభముల నెక్కి కొని యలువదివే
లేరుపు లేనుంగులతో
నారామునిమీఁదికేఁగ నతఁడుద్వృత్తిన్. 112

క. ఏనిక మొత్తము లెదిరెదు
నే నిఁక మొత్తకయడంగ నెగ్గుననని మ
త్తానేకపములఁ గొన్నిటిఁ
బీనుంగులఁ జేయఁదొడఁగెఁ జేర్చినకినుకన్. 113

వ. అట్టియెడ నా సుయోధనుతమ్ములు దుష్ప్రహ దుర్మర్షణ
దుర్ముఖ దీర్ఘబాహు భీమబాహు భీమ సుషేణ సులోచన
సేనాపతి జలసంధ విచిత్ర తర్షణోగ్రాలోలుపులు పదు
మువ్వురును మత్తకుంజరంబుల నొక్కపెట్టునం డీకొల్పి
చుట్టుముట్టిన నతం డందఱికి నన్నిరూపులై హాలంబునన్
దగిలిచి తిగిచి ముసలంబునఁ దత్కుంభమధ్యంబులం దివిచి
జంభారాతి కుంభినీధరంబుల దంభోళిచేఁ గూల్చుచందం
బున నందఱ గూల్చి దుష్ప్రహుసామజంబుతోడన చదిపి
తత్సోదరుఁడగు భీమునిశిరంబు డొక్కసొర నడఁచి
తత్కుంభికుంభములు వగులందన్ని యనంతరంబ భీమ
బాహుం దురవడించి తన దంతావళంబుచే నవ్వీరునిం
బొడిపించిన నతం డచలాకారుండై తద్దంతిదంతంబులు

వెఱికి వానిన వాని నేనుంగుతోడఁ బీనుంగుఁ గావించినఁ
దక్కిన పదుగురును దలపడి సింహనాదంబులు చేసి యెదిరిన
నా హలాయుధుండు వారలతోడన యవ్వారణంబుల
మారిమసంగి పొంగి నింగి వగులనార్చిన. 114

ఉ తమ్ములు సచ్చిరంచును మదాబటి యర్జునుఁ జేరవచ్చి శో
కమ్మున రాజరాజుపలుకన్ సురరాజతనూభవుండు వే
గమ్మున రాజులున్ గజనికాయములుం దనతోడ రాఁగ
నొక్కుమ్మడిఁ దన్నుఁదాఁక బలుఁ డుద్ధతితోడ హలంబుఁ
ద్రిప్పుచున్. 115

చ. నిలిచిన సర్వసైన్య ధరణీవరముఖ్యులు రేఁగి సాయకం
బులు నిగిడించి రాకసము పోఁడిమి గానఁగ రాకయుండ న
బ్బలుఁడును వానిఁ గైకొనక బంధురహస్తహలంబుచేత
రాజులఁ బొలియించి వాజుల వసుంధరఁ గూల్చి రథాలి
నూర్చుఁగాన్. 116

ఉ. అర్జునుఁ డగ్నికల్ప నిబిడాశుగముల్ పరఁగించి వానిపై
నూర్జితశక్తి సూప నతఁ డుగ్రగనాఁగలిఁ గేలఁ ద్రిప్పుచున్
నిర్జరనాథనందనుని నేలకుఁ దే నడతేర సీరి వి
స్ఫూర్జితమూర్తిచూచి దివిజుల్ భయమంది చలించిరందఱున్

వ. అయ్యవసరంబున భీమసేనుం డర్జునుం దలకడచి యమ్మహా
వీరు నెదుునెడఁ బ్రద్యుమ్నానిరుద్ధ సాత్యకి కృతవర్మ
గద చేకితానులు రథారూఢులై కదలి పాండవ సేనా
మధ్యంబున నొక్కండును బాదచారియై భీమార్జునుల
మీఁద నురువడించు బలభద్రుం గనుంగొని వారును వేగం
బున వచ్చి విచ్చుచుండాఁకి. 118

సీ. సాత్యకి యిరువదిసాయకంబుల శల్యు
నేసెఁ బ్రద్యుమ్నుండు నేడు వెడద
తూపుల వర్మంబు దూఱనిగిడ్చె గ
దుండు తొంబదియాఱు కాండములను
గపికేతనమునించె విపులాస్త్రములునాల్గు
కృతవర్మ హయములఁ గీలుకొల్పెఁ
జేకితానుండు నిశితభల్లముల రెంటఁ
దఱిమి గాండీవంబుదాఁకనేసె
తే. మీనకేతనసూనుండు మెఱుఁగులొల్కు
రత్నపుంఖశరంబు లుగ్రంబుగాఁగ
భూనభోంతర మదరంగ నా నిలింప
సార్వభౌమాత్మజుని నేసె గర్వమడర. 119
వ. అప్పుడు. 120
ఉ. ఆ జగదేకవీరుఁడగు నర్జునుఁ డందఱకన్నిరూపులై
రాజితపుంఖసాయక పరంపర లభ్రమునిండ నాత్మనే
నాజనులెల్ల నుబ్బ గదనంబదునార్వుర నొక్కపెట్టునం
గాజుపడంగ నేసెఁ దెలిగన్నులఁ గెంపుదొలంక వెండియున్
సీ. కృతవర్మసారథిఁ గెడపె మూఁడమ్ముల
గదునిపై నాల్గు మార్గణములేసె
నంబకయుగళి సాత్యకి మేన నాటించెఁ
గ్రూరాస్త్రమున ననిరుద్ధునిడము
పడవైచెఁ బుడమిని ప్రద్యుమ్ను నత్యుగ్ర
భల్లసంహతి మూర్ఛపాలుచేసె
నతనిసారథి నేరుపడర నవ్వీరునిఁ
గొనియేగెఁ దమ సైన్యమునకు వేగ

తే. చేకితానునియురము నిశితమహాస్త్ర
పంచకమ్మున గ్రుచ్చె నప్పార్థుఁ డంతఁ
గర్ణ గాంగేయ గురు కృపు లడిమి మెఱసి
హరికిఁ గ్రేడించి తత్సేన కరిగిరపుడు. 122

శా. ధృష్టద్యుమ్నుఁడు నా సుయోధనుఁడు మాద్రీసూనులున్
సంగరావష్టంభోజ్జ్వలమూర్తులై హరిని దివ్యస్ఫూర్తిబా
ణంబులన్, ధృష్టప్రక్రియ నేసి యార్వ నతఁడున్ ధీరా
త్ముఁడై యందఱం, జేష్టల్ దక్కఁగ శార్ఙ్గముక్త విశిఖశ్రేణి
న్వ్యాసం జేసినన్. 123

మ. భగదత్తుండు నలంబుసుండును విదర్భస్వామియున్ సైంధ
వుం,డు గురుప్రోద్భవుఁడున్ హలాయుధ విరాటుల్ సీలుఁ
డుం గేకయుల్,రఘుభూపాలురుఁగూడి యవ్విభునిమీఁదన్
మార్గణవ్రాతముల్, నిగుడంజేసి ధరాతలంబు వడఁకన్
విక్రాంతులై యార్చినన్. 124

తే. అప్పు డయ్యంపవెల్లికి నరుదుగాఁగ
సంచలింపకయుండె నా సారసాక్షుఁ
డంబుదంబులు జలధార లగ్గలముగఁ
గురియఁ గనుపట్టు సీలాద్రి తెఱఁగుమీఱి. 125

వ. తదనంతరంబ యతఁడు. 126

సీ. భగదత్తు మేన డెబ్బదితూపులడరించి
ద్రౌణిబాహుల శరద్వయము నాఁటి
నారాచయుగళి సైంధవువిల్లు ఖండించి
మూఁడుబాణము లలంబుసుని మేనఁ

గిలించి యొక వాఁడికోల రుక్మిఁ దెమల్చి
ద్రుపదనందను[1]నిపైఁ గ్రూరభల్ల
[2]పంచకం బేసి యంబకషట్కమున సుయో
ధను మూర్ఛనొందించి ఘనశిలీము

తే. ఖముల రెంట విరాటువక్షంబు వ్రస్సి
కవల నెనిమిదియమ్ములఁ గాడ నేసి
కాండవింశతి నీలకేకయుల గ్రుచ్చి
యుగ్రమార్గణమున హాలాయుధుని నొంచె. 127

వ. అయ్యవసరంబున. 128

ఉ. వీరరసంబు వెల్వడిన వీఁకను[3] రక్తము గ్రమ్మ నద్దొర
లొక్కరకితోరుకింశుకములో యనఁ బొల్చియు ధీరచిత్తులై
తోరముగాఁగ నార్చి జయదుందుభు లొక్కట మ్రోయఁ
బేర్చియ,వ్వీరశిఖామణిం దఱిమి వేయిశరంబుల నేసి రుద్ధతిన్.

ఉ. అత్తఱిఁ గృష్ణుఁడార్చుచు మహాశుగసంహతి వానినన్ని
టిన్, దుత్తుమురై పడంగ వడితో నొనరించుచు వారి
కెల్ల వి,ల్లెత్త శరంబులెత్తఁ దలలెత్త నశక్యముగాఁగ నేసె
ను,వ్వేత్తున యాదవోత్తములు హెచ్చఁగఁ బాండవసేన
భీతిలన్. 130

చ. మఱియు నతండు వారలఁ దెమల్పఁగఁ బూని తదీయ
వాజులన్, నెఱి చెడఁగొట్టి సారథుల నేలపయిం బడఁ
ద్రోచి తేరుల, న్వ్రీలుగఁగ మోఁది కేతువులు విండ్లును

1 మేను దూసిపాఱ. 2 భల్లపంచకమేసి బాణషట్కమున సుయోధ
ను మూర్ఛపాలొనరిచి విశి. 3 మేనులఁ గ్రమ్మనెత్తురులొక్కరకితోరుకింశుక
ములో.

నొక్కటఁ ద్రుంచి వర్మము,ల్పఱియలు చేసి త త్తనువుల౯
నిగిడించె న నేకబాణముల్. 131

తే. వార లెల్లను విరథులై పోరికెడగఁ
దలఁగిపోయినఁ గృష్ణుఁ డుద్దండ[1]లీల
నరిబలంబులు దల్లడమందఁ జూచి
యశనికల్పాశుగంబు లేయంగ నంత. 132

క. ఒర లెడు మత్తేభంబులుఁ
దెర లెడు తురగములు నేలఁద్రెళ్లెడు రథముల్
పొర లెడు యోధులు నల్లడ
వఱ లెడు రక్తంబులయ్యె వాసవిసేనన్. 133

వ. అది గనుంగొని యర్జునుండు. 134

శా. కృష్ణుం దాఁకి గుణధ్వనుల్ నిగుడ నక్షీణాశుగశ్రేణి న
త్యుష్ణజ్వాలలు గ్రమ్మ నేయ నతఁడుం దోర్దర్పవారించి యా
జిష్ణుప్రోద్భవు మేన శాతశరరాజిన్నిండఁ గీలింప వ
ర్ధిష్ణుండై యతఁడు౯ మదింగనలి శౌరిస్సుంచె వాలమ్ములన్.

వ. మఱియును. 136

ఉ. మచ్చర మెచ్చఁ గృష్ణుఁడు సమగ్రభుజాబలలీలఁ బేర్చి వి
వ్వచ్చుని దేహమంతయును వాఁడిశిలీముఖకోటి నుద్ధతి౯
గ్రుచ్చ నతండు నాహరి నకుతింతవైఖరి నట్లు చేయఁ గ
మ్మచ్చులరీతిఁ బొల్చిరపు డా దనుజారియు నా కిరీటియున్.

వ. ఇవ్విధంబున నా కృష్ణార్జునులు మనంబున ఘనంబగు మచ్చ
రంబున రామరావణుల కైవడి నంధకాంతకాంతకుల
లాగున జలధరంబులచందంబున గర్జనతర్జనంబులు నిగుడ

---

1 వృత్తి.

హుంకారఠంకారంబులు మెఱయుఁ బోరుచుండిరంత ఘటో
త్కచాలంబుస హలాయుధులును బాహ్లిక సోమదత్త
భూరిశ్రవులును ధృష్టకేతు నీల సుదక్షిణులును విందాను
విందులును గేకయ మహీపాలురేవురును యవనపాండ్యాధి
పతులును ద్రుపద విరాట రుక్మి సైంధవులును గూడి యాదవ
సైన్యంబు దైన్యంబునొంద శంఖంబులుపూరించియు ధను
ష్టంకారంబులు గావించియుఁ గ్రూరనారాచంబుల మేనుల
గ్రుచ్చియు శరంబుల నురంబుల వ్రచ్చియు భిండివాలం
బుల గుండెలు వీలనొంచియు భల్లంబుల శిరంబులు డొల్లఁ
ద్రుంచియుఁ బేర్చి యార్చి రయ్యవసరంబున. 138

సీ. బాహ్లికుఁ డుఱక యంబకములు మూఁడు దుగ్ర
సేనుపైఁ బఱపినఁ [1]జీడ రేఁగి
యతఁ డొక్కతూపున నతనివిల్లుండించి
యాఱుబాణముల రథ్యములఁ జంపి
విరథుఁడై తను నేయు కురువృద్ధుపై శక్తి
యడరింప నది ఘోరమగుచు వచ్చి
యతనివక్షస్స్థలం బవలీల నాఁటిన
నెత్తురు గ్రక్కుచు నేలఁ గూలె

తే. నది గనుంగొని తత్పుత్త్రుఁడైన సోమ
దత్తుఁ డా భోజపతిమీఁద దారుణాస్త్ర
కోటు లడరించి యొకవాలుగొని రథమున
కుఱికి యాతని తలతెగ నఱకెఁ గడిమి. 139

వ. మఱియు. 140

---

1 జిమ్మ రేఁగి.

క. ఆయుగ్రసేను రథికుల
వేయివిధంబులఁ గలంచి విగతాసులుగాఁ
జేయుచు బాహ్లీకనందనుఁ
డాయోధన భీష్మమూర్తియై తను నొంపన్. 141

తే. నూఱుతూపులఁ జేకితానుండు సోమ
దత్తుపై నేసె నతఁడు చేయెత్తకుండ
మఱియుఁ బిడుగున కెనయైనమార్గణమున
నలిగియేసిన నవ్వీరుఁ డవనిఁ గూలె. 142

వ. ఇట్లు సోమదత్తుండు పడిన. 143

తే. పార్థుసేనలు దుఃఖవిభ్రాంతిఁ బొందె
వారివరూథిని సంతోష మడరి యార్చె
నది గనుంగొని మత్స్యేంద్రుఁ డలుకతోడ
నుద్ధవునిఁ దాఁకి యేసె శరోత్కరమున. 144

క. ఆతఁ డవి నడుమఁ జడియుచు
భూతల మగలంగ నొక్క భూరితరాస్త్రం
బాతనిపై నిగుడించిన
భూతము లార్వంగఁ దనువు బోరన విడిచెన్. 145

వ. ఇవ్విధంబున మత్స్యమహీనాయకుండగు విరాటుండు దెగినఁ దద్బలంబులు హాహానినాదంబుగావించె నయ్యాదవ నాయకుబలంబులు సింహనాదంబొనరించె నంతఁ బాంచాలపతి క్రుద్ధుండై యుద్ధవునిపై శరపరంపరలు వరఁగించిన నతండును దోర్దర్పోన వారించె నయ్యవసరంబున ద్రుపదుండు. 146

తే. ఆఱుతూపుల నతనిరథ్యములఁ దునిమి
నాలుగమ్ముల సారథి నఱికి యొక్క
కోల విలుద్రుంచి వర్మంబు వ్రీల రెండు
శరములేసి యతనిమీఁద శక్తిఁ బఱపె. 147

క. అది భూతల మద్రువంగా
నదరులు గ్రక్కుచును వచ్చి యాయుద్ధపు బె
ట్టిదముగఁ డాఁకుడు ధరణిం
జదికిలఁబడి కూలె పార్థుసైన్యములార్వన్. 148

వ. ఇవ్విధంబున నుద్ధవుండు సమిద్ధరణింబడిన నడలుచు నక్రూ
రుండు క్రూరనారాచంబుల ద్రుపదు గ్రుచ్చి నాలుగుబాణం
బుల ఘోటకంబులఁ గూల్చి సారథి నొక్క నిశాతశరంబున
శిరంబు ద్రుంచి కేతు చ్ఛత్ర చామరంబులు భూతలంబునం
దొరలించిన నతండు విరథుండై వాలునుం బలకయుం
బూని సింహచంక్రమణ విలాసంబున నతని తేరిపయింగవి
యుడు నతం డనేక నిశితశరంబులం బరఁగింపం దనవాలున
జడియుచుఁ జేర నేతెంచిన నయ్యక్రూరుం డర్ధచంద్ర బాణం
బున నప్పాంచాలపతి మూర్ధంబు ద్రుంచి సింహనాదంబు
గావించిన. 149

క. ఆ రవము విని శిఖండి మ
హారోషంబెత్తి చూడ్కి యక్రూరునిపై
ఘోరముగ నిడి రయంబునఁ
జేరఁగ నేతెంచి పటువిశిఖములఁ గప్పెన్. 150

తే. అతఁడు నేర్పునఁ ద్రుంచె నాయంబకముల
మఱియు ద్రుపదాత్మజుఁడు వాఁడిమార్గణముల

నతని రథ్యధనుర్వైజయంతులను హ
రించి యొకకోల నతని ఖండించి యార్చె. 151

వ. ఇవ్విధంబున నక్రూరుండు దెగిన నయ్యాదవబలంబుఁ జలంబునఁ బోరి కడికండలు సేయు శిఖండిం గనుంగొని హైడింబ హలాయుధాలంబుసులును ధృష్టకేతు సైంధవ యవన రుక్మి పాండ్య భూరిశ్రవులును గేకయ పంచకంబును విందానువిందులును దమతమ శంఖంబులు పూరించి యాదవబలంబు దఱియంజొచ్చి యొక్కపెట్టున. 152

సీ. కర్ణము ల్గుంభము ల్గరములుఁ బాదము
ల్దంతముల్ దనువులుఁ దఱిగి తఱిగి
ముఖములుఁ గేసరంబులు వాలములు ఖురం
బులు నీరుపక్కియల్మోది మోది
యగములు చక్రముల్ నొగలాతపత్రముల్
చిందంబులును బొడిచేసిచేసి
శిరములు నురములుఁ జెక్కులు ముక్కులుఁ
దొడలుఁ గరంబులుఁ దునిమితునిమి

తే. యేనుఁగుల నొంచి హయముల యేపుడించి
యరదములఁ ద్రుంచి కాల్బూరయద టడంచి
సంగరంబున నిబ్బంగి శౌర్య మెసఁగ
నేర్పుమైఁ గూల్చె రక్షోహిణీబలంబు. 153

వ. అంత మధ్యాహ్నంబయ్యె నప్పుడు శిఖండి ఘటోత్కచాదులవిక్రమంబునకు దేవత లద్భుతంబునొంది యిట్లనిరి. 154

ఉ. రావణకుంభకర్ణులపరాక్రమముం [1]గ్గన కాఖువిక్రమ
శ్రీవిభవంబుఁ గైటభునిచేఁతయు నంధకు దోర్బలంబు నా
భూవనితాకుమారకునిపోఁడిమిఁ గంటిమిగాని యిట్టి శౌ
ర్యావహకేళిసల్పెడు మహాత్ములఁ జూచి యెఱుంగ మెన్నఁ
డున్. 155

వ. అని యగ్గింప నయ్యోధవరులు సింహనాదంబులు చేసినఁ
దద్రవంబు విని సాత్యకి ప్రద్యుమ్నానిరుద్ధాదులు రయం
బునఁ బఱతెంచి వారలపై శరవర్షంబులు గురియించి నిలువ
రించి రయ్యవసరంబున నవ్వాలిచక్కి భీష్మద్రోణకృపకర్ణు
లొక్కుమ్మడిఁ బ్రళయకాలరుద్రచతుష్టయంబు తెఱంగున
మెఱపుమెఱసినభంగి యంత్రకారుల బాగున మెఱసి
యొక్కచో ధనుర్గుణ టంకారంబులు నిగిడింపుచు,
నొక్కచో నిజహేతిప్రభావిలసితంబులు గావింపుచు
నొక్కచోఁ గేతనంబులు మెఱయ రథవేగంబులు గను
పట్టంజేయుచు, నొక్కచో సింహనాదంబులు సేయుచు
నొక్కచో శంఖంబులు పూరించి విజృంభించుచుఁ, గీలూ
డ్చినఁ గెడయు బొమ్మలయోజంగూలి కుప్పలుగొన నేకా
క్షౌహిణీబలంబుఁ దునుమాడి యందు రక్తప్రవాహంబులు
వఱపిరి. హతశేషులు గాందిశీకులై యొండొరులు విఱిగి
పడిన రథంబులసందున నీఁగియు గజకళేబరంబుల నొది
గియు సమసిన సైంధవంబుల పక్కెరలఁ జొచ్చియు శవం
బులనడుమంబడి కాలుచేయాడించకయుం గొందఱు నిలు
వం దక్కినవారు కృష్ణకృష్ణ గావుమనునెలుంగు సూపఁ
దన్నాదంబు విని యామురాంతకుండును దారకునిచే

---

1 మధురుగ్రవిక్రమ.

రథంబు వేగంబునం బఱపించి తన సేనకుం జెయివీచి యోడ కుం డని నిలువరించు నవసరంబుఁ బ్రొద్దుగ్రుంకె నంతక మున్న యర్జునుండు తమసైన్యంబులం దివియించి భీష్మ ద్రోణకృపాశ్వత్థామధర్మజసుయోధనకర్ణాదులుం దానును గరదీపికాసహస్రంబులు వెలుంగ నిజస్కంధావారంబున కుం జని సముచితప్రకారంబున నందఱ ననిపి మజ్జనభోజనా దులు సల్పి సుఖంబున నుండె నంత నిక్కడ. 156

ఉ. సీరియు మాధవుండు హతశేషవరూధినితోడఁ గూడి య
క్రూరుని యుద్ధవుం దలఁచి కుందుచుఁ బాండుతనూజసేనపై
వైరము మిక్కుటంబుగ నివాసము చేరఁగఁబోయి మందిర
ద్వారమునందు నిల్పి పరివారమునంపి యథోచితంబుగన్.

వ. అన్నపానాదికృత్యంబుల నిర్వర్తించి యెప్పుడెప్పుడు సూర్యోదయం బయ్యెడు నని రణకుతూహలాయత్తచిత్తులై యుండి రయ్యుభయబలంబులు తమతమ శిబిరంబుల కరుగంజూచి దేవతలు దివంబునకుం జనిరని శుకయోగీం ద్రుం డిలావంతునకుం జెప్పె నని చెప్పిన నటమీఁది వృత్తాంతం బేమని యడుగుటయు. 158

మ. శతపత్రోద్భవవంశపావనదయాసత్యాన్వితస్వాంతసం
తతగోకాంచనఘోటకాంబరధరాధాన్యాదిదానాఢ్య
యూ, ర్జితనానావనదేవతాగృహధరిత్రీదేవకళ్యాణకా
వ్యతటాకోరునిధానసంతతసమగ్రైశ్వర్యభాగ్యోన్నతా.

క. దుర్మంత్రివదనముద్రా
కర్మఠ దుగ్ధాబ్ధికన్యకాధవపూజా

నిర్మలమానస నృపనయ
మర్మజ్ఞ దయాసముద్ర మానగుణాఢ్యా. 160

మణిగణనికరము —

శరశరవణభవజనకగిరి సుధా
కరకరహరిహయ కరిహరిహరి భూ
ధరధర సితజలధరసురతరు సుం
దరదరవృషవిబుధమునిసమయశా. 161

గద్యము. ఇది శ్రీమత్కౌండిన్యగోత్రపవిత్ర చరిగొండ తిమ్మ నామాత్యపుత్త్ర సకలవిద్యాపారీణ శతఘంట సురత్రాణ సుకవిజనవిధేయ ధర్మననామధేయప్రణీతం బయినచిత్ర భారతం బనుపురాణకథయందు సప్తమాశ్వాసము.

శ్రీ ర స్తు.

చిత్ర భారతము

అష్టమాశ్వాసము.

రంగరాజసేవా
పారంగతహృదయ కమలభవవంశపయః
పారావారసుధాకర
మారసమానావతార మాదయపెద్దా. 1

వ. అవధరింపుము మృదుమధురవచనరచనాపరితోషితముని
జాతుం డగుసూతుండు హరికథాశ్రవణాహ్లాదులగు శౌన
కాదులకు నిట్లనియె నట్లు రామకృష్ణులుఁ దక్కిన యోధ
వరులును సూర్యోదయంబుఁ గోరుచు నాహవకుతూహలా
యత్తచిత్తులై యుండి రనవుడు శుకయోగీంద్రునకు నిలా
వంతుం డిట్లనియె. 2

క. ఈరీతి నుభయసేనలుఁ
బోరాడఁగ దినములెన్ని పోయెఁ గలనఁ
భూరిబలు లెవ్వరెవ్వరు
వీరత్వముమీఱఁ దెగిరి వివరింపఁగదే. 3

వ. అనుడు నయ్యులావంతునకు నయ్యోగికేసరి యిట్లను నిత్తెఱంగున మఱియును బదియాఱుదినంబులు [1]సంగ్రామంబు భీమంబై చెల్లె నందుఁ బాండవసైన్యంబున భీష్మద్రోణకృపాశ్వత్థామకర్ణభూరిశ్రవులును యుధిష్ఠిరభీమార్జుననకులసహదేవదుర్యోధనదుశ్శాసనులును శిఖండిధృష్టద్యుమ్నులును శల్యుండును నుత్తమోజుండును యుధామన్యుండును ఘటోత్కచాలంబుసహాలాయుధులును సైంధవ విందానువిందులును నీలసుదక్షిణపాండ్యయవనకేకయులును జతుర్థనుండును [2]నక్షౌహిణీబలంబులుం దక్కఁ దక్కిన [3]సైన్యంబులతోడ బాహ్లికాదులు గెడసిరి. యాదవబలంబున రామకృష్ణసాత్యకిగదులును బ్రద్యుమ్నసాంబసారణచారుదేష్ణబృహద్భానుభానుదేవదీప్తిమదరుణాది కృష్ణకుమారవర్గంబును ననిరుద్ధచేకితానకృతవర్మలును నక్షౌహిణీద్వయంబునుం దక్కఁ దక్కినసైన్యంబులతోడంగూడ నుద్ధవాదులు మడిసిరి. పదునెనిమిదవనాఁడు ప్రభాతసమయంబునఁ బార్థుండు మేల్కాంచి సంధ్యాదికృత్యంబులు నిర్వర్తించి గురుకృపాశ్వత్థామయుధిష్ఠిరదుర్యోధన కర్ణాది యోధవీరసమేతుండై యున్న [4]గంగానందనుం బాలికిం జని యతనియనుమతి నొక్క యుచితాసనంబునం గూర్చుండి వినయపూర్వకంబుగా నతని కిట్లనియె. 4

క. అనఘా నేఁ డెవ్విధమున
మొన దీర్పఁగవలయు నందు మురవైరికిఁ గుం

---

1 సమరంబు భీమంబై. 2 జతురక్షౌహిణీబలంబులుం. 3 బలంబులతోడ. 4 గంగానందనుంగాంచి యతనియనుమతి.

డినపతి దగులుపడకయుం
డ నుపాయము దలఁచి చెప్పఁడా వెరవడరన్. 5

క. అనవుడు గంగాసుతుఁ డ
య్యనిమిషరాజాత్మజునకు ననియెం గడునే
ర్పున శకటాకృతిగా మన
మొన నిల్పుదమందు దాతము చతుర్ధనునిన్. 6

వ. అని సంగరంబునకుఁ జయ్యన వెడలుం డని యనిపిన సకల
సైన్యంబులు గొలువ నతండు గట్టాయితం బైనరథంబు
శల్యుండు దేర రథారోహణంబు గావించి కపికేతనంబు
మెఱయఁ జక్రరక్షకులగు నుత్తమోజుండును యుధా
మన్యుండును దోడరాఁ జనియె ననంతరంబ భీష్మద్రోణ
కృపాశ్వత్థామకర్ణయుధిష్ఠిరవృకోదరనకులసహదేవసుయో
ధనాదియోధవీరులు సంగరోచిత శృంగారంబు లంగీకరించి
నిజకేతనచ్ఛత్రచామరశరశరాసనాదినానావిధచిహ్నచిహ్ని
తంబు లగురథంబులెక్కి విజయభేరీమృదంగశంఖకాహ
ళాదివాద్యంబులు మొఱయ యుద్ధభూమికింబోయి రంత.

క. స్వారాజనందనుఁడు దన
తేరొయ్యనఁ బోవనిచ్చి దృఢతరశకటా
కారంబుగా నమర్చెఁ
వారణ రథతురగసుభటవర్గము వరుసన్. 8

వ. ఇవ్విధంబున శకటాకారంబుగా మోహరంబుమీఱం బన్ని
యందు నంతరవ్యూహంబుగాఁ బద్మవ్యూహంబు సమకట్టి
దాని మధ్యప్రదేశంబున సూచీవ్యూహం బేర్పఱిచి
తన్ముఖంబునఁ గేకయపంచకంబును నట పిఱుంద సుదక్షి

ఱుండును దత్పశ్చాద్భాగంబున నక్షౌహిణీబలంబు ము
న్నిడుకొని నకులసహదేవసహితుండై యుధిష్ఠిరుండును
దత్పూచీమూలస్థానంబునఁ జతుర్థనుండును నతనిచుట్టును
గురుకృపాశ్వత్థామకర్ణదుర్యోధనదుశ్శాసన హాలాయుధా
లంబుసవిందానువిందరుక్మిసైంధవభగదత్తయవనపాండ్యా
ధీశులు నుండునట్లుగా నియమించి యర్జునుండు తానును
గాంగేయుండును వృకోదరుండును భూరిశ్రవుండును
శిఖండియు ధృష్టద్యుమ్నుండును ఘటోత్కచుండును దమ
తమ యడియాలంబులు మెఱయ శంఖంబులు పూరించుచు
ధనుష్టంకారంబులు నిగిడించుచు సింహనాదంబులు గావిం
చుచు నప్పను మొగ్గరంబు ముందట నిల్చియుండి రవిగనుం
గొని పురందరాదిబృందారకు లద్భుతంబంది రక్కడ. 9

మ బలభద్రుండును గృష్ణుఁడుఁ భుజబలప్రస్ఫీతులై నందను
బ్బలియుల్ పౌత్రులుఁ దమ్ములుఁ సమరఖేలాలోలతంగొల్వ
న్నార్పులెసంగం జనుదెంచి రాకలనికిఁ భూషాకిరీటధ్వజం,
బులకాంతుల్నభమెల్ల నిండ రభసంబున్వేడ్కయు స్మిఱఁ
గాన్. 10

వ. ఇవ్విధంబున యాదవవీరులు చదిమిపెట్టిన బంటుతనంబునఁ
జతురంగబలసమేతులై పాండవబలంబునకు ననతిదూరం
బున రామకృష్ణులు మున్నుగా నుండి రందు. 11

ఉ ఆహరి వెన్నుదన్ని కుసుమాయుధసాత్యకిసాంబసారణుల్
బాహుబలంబుమీఱఁగఁ గృపాణశరాసనసాయకాది స
న్నాహముతోడ నిల్చి రరుణప్రముఖాత్మజులుఁ విరోధి సే
నాహరణప్రవీణులయి నవ్వుచుఁ బొల్చిరి వారిచక్కటిన్.

వ. అంతకమున్న రామకృష్ణులం గడచి కృతవర్మయుఁ జేకితా
నుండును సవరణలతోడి యరదంబులెక్కి తమతమ బలం
బులును దాము నిజశంఖంబులు మొరయించి సింహ
నాదంబు లొనరించి యతిరయంబునం జని యర్జును
సైన్యంబుఁ దాఁకిన నిరువాఁగునుం గలసి పదాతులుఁ
బదాతులును రథంబులు రథంబులునుఁ దురంగంబులుఁ
దురంగంబులును గుంజరంబులుఁ గుంజరంబులును ఘోరం
బుగాఁ బోరు నయ్యవసరంబున. 13

శా. ధృష్టద్యుమ్నుఁడుఁ జేకితానుఁడును సందీప్తప్రతా
పాఢ్యులై, ద్రష్టల్ మెచ్చఁగఁ బోరిపోరి తమరథ్యంబుల్
ధరం గూలినన్, ముష్టాముష్టిఁ [1]జెలంగనంతట బలంబున్
గర్వమున్ మీఱ నుత్కృష్టుండై ద్రుపదాత్మజుం డతని
మర్దించెన్ రిపుల్ బెగ్గిలన్. 14

తే. అది గనుంగొని కృతవర్మ యదరులుమియు
బాణములఁ గప్పె ద్రుపదభూపాలసుతుని
నతఁడు నడుమన వారించి యతనిమేనఁ
దొమ్మిదమ్ములు గ్రుచ్చి సూతుని హరించె. 15

సీ. సారథ్యమును దాన సల్పుచు నుభయసై
న్యంబు లచ్చెరువంద నా యదుప్ర
వీరుఁడు పాంచాలవిభుకుమారునిఫాల
మున నొక్కబాణంబుఁ జొనుప నతఁడు
మూర్ఛిల్లె నప్పుడు ముమ్మరంబైన శో
కమున శిఖండి యాగ్రహమునిగుడఁ

---

1 బెనంగిరంతట.

కృతవర్మఁ దాఁకి తత్కేతనచ్ఛత్రచా
మరకిరీటంబులు ధరణిఁ గూల్చి
తే. నతఁడు నట్లన గావించె నలుకఁ బోడమి
యమ్మహావీరుఁ డతనిరథ్యములఁ జంపె
విరథుఁడై యాదవుఁడు గద వేసెనతఁడు
నడుమనే త్రుంచి నొప్పించె నారసమున. 16
క. కరవాలము గొని సైనికు
లరుదందఁగ నాశిఖండిహయముల నతఁడుర్
ధరణిం గూలిచె నాతఁడు
శరమునఁ గృతవర్మశిరము చయ్యనఁ దునిమెన్. 17
ఉ. అప్పుడు రుక్మిణీరమణుఁ డాగ్రహ మాత్మఁ దలిర్ప దేవతల్
డెప్పరమంది కన్గొనఁ గడిందిమగంటిమి మీఱఁ బార్థుపై
నిప్పులు చిందుబాణములు నించి నభంబడరంగ నార్చినర్
గప్పె నతండు నంపగమిఁ గాలునుఁ జేయియు నాడ
కుండఁగన్. 18
క. బలభద్రుండును భీముం
దలపడి వక్షము ముసలమున నడువ నాతం
డలుకఁ బదమ్ముల నతని హ
రులఁ గూలిచి స్యందనము విఱుగ నేసె వడిన్. 19
మ. విరథుండై యమునావిదారకుఁడు పృథ్వీభూతసందోహసం
హరణోద్యుక్తకృతాంతుఁడో యనఁగ రోషావేశచేత
స్కుఁడై, కిరసీరాగ్రమునర్ మరుత్సుతు శతాంగం
బుద్ధతిర్ బట్టినర్, హరిసైన్యంబులు నవ్వ నాతఁ డుతికేర్
హర్యక్షలీలన్వేసన్. 20
వ. ఇట్లు భీముఁడుభూమికి లంఘించిన. 21

క. అఱిమఱి సారథితోడన్
మఱియుపడగతోడ హయసమూహముతోడన్
జిఱజిఱను ద్రిప్పి యరదము
పఱిపఱిగాఁ గొట్టి భీముఁ బైకొని కినుకన్. 22

క. ముసలమున వ్రేయ నాతం
డసమున గేడించి దాఁటి హలధరువక్షం
బసరొత్తఁగ గదచేఁ గొ
ట్టె సురలు గనుఁగొని తన మగఁటిమి నుతియింపన్. 23

శా. ఆలో భీమునిపైఁ బురత్రితయసంహారంబుగావించు న
ప్పాలాక్షుండననేగి మాధవుఁడు శుంభల్లీలఁదద్బాహులన్
గీలించెన్ బదునాల్గుతూపు లది వీక్షిం చర్జునుం డాహరిం
దూలించెన్ విశిఖంబులన్ సురలు సంతోషించి భూషిం
పఁగన్. 24

క. హరి యంతట రోషంబున
నరుని యురంబాడనేసె నారాచములన్
శరమొకటిగ్రుచ్చి నొసటను
గరవాలున బలుఁడు గొట్టి కడువడి నార్చెన్. 25

వ. ఆసమయంబున. 26

మ. అవనీమండలమెల్ల గ్రక్కదల బ్రహ్మాండంబు భేదిల్ల వా
సవి రోషంబున రామకృష్ణులపయిన్ సమ్మోహనాస్త్రంబు
మంత్రవిధిన్ మహోర్వినమర్చి యేయుటయు మూర్ఛంబొంది
రద్దారకుండు వడిన్ వారలఁ గొంచు [1]సత్యకసుతుండుం
దోడ నేతేరఁగన్. 27

---

1 సత్యసుతుఁడుం దోడ్తోడ నేతేరఁగన్.

క. చనియె నిట వాయుతనయా
ర్జునులార్చి కడంగి హరివరూథినిపైఁ జే
ర్చి నిశితశరములఁ గురియం
గని వారలఁ గప్పె మరుఁడు కాండంబులచేన్. 28

వ. వెండియు. 29

మ. అనిరుద్ధుండు ధనుర్గుణధ్వనులు మిన్నుందంగ నేతెంచి లో
చనయుగ్మంబున వహ్నికీల లురులన్ సవ్యాపసవ్యంబులన్
ఘనబాణంబులు పింజపింజ గఱవంగా వారిపై నేసి యా
ర్చిన భూరిశ్రవుఁ డుగ్రమూర్తియయి వచ్చెన్ సేనలగ్గింపఁగన్. 30

సీ. వచ్చి యాయనిరుద్ధువక్షస్స్థలంబు మూ
డంబకముల నేసి హయములపయి
బదితూపులడరించి గుదియించి సారథి
గుండె వ్రీలఁగ నొక్కకోలఁ జొనిపి
కత్తివాతమ్మున కాండాసనంబు న
డిమికి వ్రయ్యలుగ ఖండించి బిరుదు
చిందంబు నాల్గువిశిఖముల భేదించి
భల్లత్రయంబునఁ బడఁగ ద్రుంచి
తే. యార్చిన నతఁడు వేఱొక్క యరద మెక్కి
యొండువిల్గొని యవ్వీరు బెండుపఱచి
గొడుగుఁ బడగయు విల్లును గుఱ్ఱములును
సూతునింద్రుంచె నమ్ములసోన గురిసె. 31

క. వాలున భూరిశ్రవుఁడుం
గేలీగతి వైవ బుఖ్యకేతుఁడు దానిన్

వాలమ్మునఁ జూర్ణంబై
నేలంబడ నేసి యాతనిఁ గోలించెన్. 32

వ. వెండియు. 33

శా. ఖద్యోతోజ్జ్వలమూర్తియై రిపులకుం గాన్పించు కౌరవ్య
వీరోద్యోగంబు నిరర్థకంబయి చనన్ యోధావళిన్
ముంచు ధృష్టద్యుమ్నాదిరణప్రవీణులయవష్టంభంబు
వారించునా ప్రద్యుమ్నాత్మజుఁ డొంటిమైఁ గురుచమూ
పాథోధిమంథాద్రియై. 34

వ. అయ్యవసరంబున భూరిశ్రవుండు దెలివొంది యెక్కుడఁ
జూచినఁ దానయై విహరించు హరిపౌత్రుని పయికి నడరు
నెడ వృకోదరుండు రోషరక్తాక్షుండై యట్టహాసంబుఁ జేసి
నిలునిలుమని యదల్చి గదాదండంబున నవ్వీరుని వక్ష
స్థలంబు వగుల నేసిన నతండు వాతాహతిం జలించు మహీ
రుహాంబు చందంబున నీషత్కంపితతనుండై కోపంబున
నతనిం గరవాలంబున నేసిన నది ఖండంబులు గావించి
యంతకాకారుండై. 35

క. మరుదుద్భవుండు గదచే
హరిపౌత్రునిశిరము వ్రేయ నది దునిసి సమి
ద్ధరణీస్థలమునఁ బడియెన్
హరియనుచుం బార్థుసేన నార్పులు నిగుడన్. 36

వ. ఇవ్విధంబున ననిరుద్ధుంజంపి సింహనాదంబుఁ జేసి సరో
వరంబుఁ గలంచు గంధసింధురంబు చందంబున యాదవ
సైన్యంజొచ్చి హెచ్చిన గర్వంబున గదఁద్రిప్పుచు రథులఁ
గెడపియు సారథుల మడిపియు సిడంబులు పొడిఁ జేసియు

గొడుగులు పడఁగొట్టియుఁ దురంగంబుల నిరంగంబులఁ గావించియు భటులఁ జటులగతి సంహరించియుఁ దనివి చనక మఱియును. 37

సీ. కుంభరక్తము చిప్పుక్కన నెమ్మొగమ్ముపైఁ
    జిందంగ గదచేతఁ జిదిమిచిదిమి
యొకటిఁ జేపట్టి యొండొక్కటిపై ద్రొబ్బి
    చరణాగ్రమున నేలఁ జమరిచమరి
తుండముల్ చుట్టి చేతుల తీఁటవోవంగ
    ఘోరవిక్రమకేళిఁ గొట్టికొట్టి
కడకాళ్లు వట్టి ఘింకారంబు సేయంగ
    వీచి నల్గడఁ బాఱవైచివైచి
తే. కింకిణీఘంటికాపతాకాంకుశప్ర
కరవరత్రశస్త్రాసిచామరనియంతృ
భీషణోదగ్రమత్తకుంభివ్రజంబు
భీముఁ డవలీలఁ జంపె నాభీలలీల. 38

వ. అయ్యవసరంబున. 39

చ. కొడుకువిధంబెఱింగి కనుగోనల నీరును విస్ఫులింగముల్
వడిఁగురియంగఁ బాండవబలంబు భయంపడిచూడ మాఱుఁ
డవ్వడముడిఁదాఁకి యార్చి యదువర్గము మెచ్చ గుణంబు
మ్రోయఁగాఁ, బిడుగులవంటిబాణములు పెల్లుగ నేయ
నతండు నుగ్రుఁడై. 40

వ. ఆశంబరాంతకుపైఁ గవిసి యంతకదండంబునుంబోలిన తన గదాదండంబున నతని వక్షస్స్థలం బుపలక్షించి వేసిన నవ్వీరుండు సోలి యాలోన మేలుకని విలయకాలుండునుం

బోలె విజృంభించి విశిఖంబుల వెల్లి ముంచి మఱియు
నొక్క ఘోరనారాచంబున నమ్మారుతకుమారుజత్రు
దేశంబు గాడనేసిన నతండు మూర్ఛిల్లె నది గనుంగొని
యాదవబలంబున సింహనాదంబులు చెలంగె నాభీముండు
దెలివొందునంతకు ధృష్టద్యుమ్నుండు ప్రద్యుమ్ను నిం
దాఁకి పుంఖానుపుంఖంబులుగా నిశితశరపరంపరలు వరఁ
గించి యొక్కభల్లంబున నుల్లంబు నొనాడనేసిన నతండు
వెడఁదతూపున నతని విల్లువిఱుగ నేసిన నవ్వీరుండును
వేఱొండు కోదండంబుఁ గొని యమ్ముల దొరఁగించిన నవి
తోడనె తునియలై దొఱఁగునట్లుగా నేసి మఱియును. 41

క. ప్రద్యుమ్నుఁడు దరిగా ధృ
ష్టద్యుమ్ను ని నేసె నశనిసమసాయకముల్
ప్రద్యోతములై నిగిడి జ
యోద్యోగము హెచ్చఁ బార్థయోధులు బెదరన్. 42

క. అవియెల్ల ద్రుపదనందనుఁ
డవలీలం దూలనేసి యవ్వీరుని [1]మూ
డు విషమశాతశరము లే
సి వెగడుపఱచెను విరోధిసేనలు చెదరన్. 43

వ. వెండియు నా దండిమగలు దమలో నొండొరులపై నిగి
డించు నిష్ఠురకాండంబులచే సూతాశ్వచ్ఛత్త్ర చామర ధ్వజ
సహితంబులుగా రథంబులు గూలిన విరథులై కృపాణంబు
లును ఖేటకంబులుం బూని మిక్కుటంబైన యుక్కున
నొక్కరొక్కరుల లెక్కగొనక డాసియు వ్రేసియు వ్రేట్ల

1 వ్రైఁ, బవిసమశాతశరములేసి.

కుం దప్పించి కుప్పించియు బహువిధగతులం గొంత ప్రొద్దు పోరునెడం దెలిపిగని యా ధృష్టద్యుమ్నుండును బ్రద్యుమ్ను నిశిరంబు హరించి సింహనాదంబుఁ జేసిన యాదవసైన్యంబు దైన్యంబునొంది నల్గడలంబఱచినం జూచి శోకరోషంబులు మనంబునం బెనంగొన సాంబసారణాదు లెలుంగుఁజూపి తమ సేనకుం జెయివీచి మరల్చి తిరంబు చేసి ధృష్టద్యుమ్నాదులపై నురువడించిన నుభయసైనికులకుఁ బోరు ఘోరంబయ్యె నందు. 44

తే. మేఘముల్ పెక్కుగూడి భూమీధరంబు
నంబుధారలచేఁ గప్పు ననువు దోఁప
నమ్మహావీరు లర్జును నాక్రమించి
శరపరంపరఁ గప్పిరి సాహసమున. 45

వ. వెండియు. 46

సీ. చారుదేష్ణుఁడు శతసాయకంబుల నారిఁ
దెంచె సాంబుండు పదింట సిడము
జవ్వాడ నేసెను సారణుం డేనుమా
ర్గణముల శల్యునురంబు గ్రుచ్చె
భానువిందుఁడు బృహద్భానువిందుఁడు భాను
దేవుండు వృకుఁడుఁ [1]బన్నెండుదూపు
లఁ దురంగములఁ దూలనొనర్ప నరుణ పు
ష్కరులు తచ్చక్రరక్షకుల నొంచి
తే. రొక్క మొగిఁగలియ వేదవాహుఁడు సునంద
నుండు శుకుఁడును దీప్తిమంతుండు నాది

---

1 బంద్రెండుదూపు.

రైన కృష్ణతనూభవు లతని మెదలఁ
గదలరాకుండ నేసి రాగ్రహము నిగుడ. 47

తే. అప్పుడా సవ్యసాచియు హరకరాగ్ర
దీప్తశూలంబుగతి మించుదివ్యశరము
నారి సంధించి వేయ నానావిధముల
నతివిచిత్రంబుగా నొంచె నారథికుల. 48

వ. ఇవ్విధంబున నర్జునుండు హరికుమారుల నిశ్శేషంబుగా వధి
యించిన దుర్యోధన ప్రముఖయోధులు హతశేషబలం
బును జలంబునఁ జంపిరంత నిట రామకృష్ణులు సాత్యకి
దారకులు సేయు శిశిరోపచారంబులవలన మూర్ఛందేఱి
ఖండంబులైన శుండాలంబులును నొఱఁగిన తురంగంబులును
బఱియలైన యరదంబులుం గూలిన కాలుబలంబును
మ్రగ్గిన కుమారవర్గంబునుం గలిగి నిర్మనుష్యంబైన
యాత్మసైన్యంబుఁ జూచి శోకవ్యాకులితమనస్కులై
రయ్యవసరంబున. 49

సీ. సంవర్తచండభాస్కర మండలంబునా
నాస్యంబు భీకరంబై వెలుంగఁ
గల్పాంతవిస్ఫులింగంబు లొక్కుమ్మడి
నిగిడె నాఁ గన్నులనిప్పు లురులఁ
బ్రళయకాలోగ్రనిర్భరసింహనాదంబు
నాఁ బాంచజన్యస్వనంబు నిగుడఁ
గల్పాంతసమయమేఘవ్రాతనిర్ఘోష
మన శార్ఙ్గ గుణరావ మగ్గలింపఁ

తే. బహుళచ్ఛాయ దిక్కులఁ బర్వుచున్న
గాశపతి కేతు వభ్రంబునందుఁ గ్రాల
దానవధ్వంసి శత్రులు దల్లడిల్ల
రామసాత్యకు లిరువంకఁ గాఁగ నడచె. 50

వ. ఇవ్విధంబున రామసాత్యకి సమేతుండై కృష్ణుఁడు రాఁజూచి భీష్మార్జునులు తమతమ బలంబులం బురికొల్పిన దూర్యస్వనంబులు చెలంగఁ జండభానుమండలంబునుం బొదువు నీహారంబు విహారంబున దావపావకజ్వాలాజాలంబు పయిం జను శలభంబుల విధంబున నొక్కమొగి నురువడించి యమ్మువ్వురపయి లెక్కకు నెక్కువ యగునమ్ములం గప్పిన ముప్పిరికొను రోషంబున. 51

సీ. పర్జన్యుఁ డద్రులఁ బడఁగొట్టు వైఖరిఁ
గుంజరంబుల నేలఁ గూలఁ దన్ని
శార్ధూల ముద్ధతి సారంగములభంగి
సైంధవంబుల బారి సమరి వైచి
కరి పద్మములఁ ద్రుంచు కైవడి రథికుల
గళము లొక్కుమ్మడి నులిమివైచి
బలుగాడ్పు తరువులఫలముల డుల్చువ
డువునఁ బదాతుల డొల్లఁగొట్టి

తే. భీష్మునొప్పించి భీముని బెండుపఱచి
యర్జునుని మోఁది హైడింబు నదటడంచి
ద్రుపదనందను సారథిఁ ద్రుంచి రథము
చక్కుగావించి యార్చె ముసలధరుండు. 52

క. గొడుగులు గడువడిఁ ద్రుంపుచు
సిడములు గెడపుచును జోళ్లుచింపుచు రథముల్
పొడిపొడి సేయుచు నమ్ముల
ముడియించెన్ యోధుల మురమర్దనుఁడు వెసన్. 53

తే. కరుల హరుల రథంబులఁ గాల్బలముల
రూపుమాపి చెలంగి మెఱుంగు మెఱసి
నట్టు లెల్లెడఁ బొలయుచు నాశినిప్ర
వరుఁడుఁ బెక్కండ్రు రథికుల వసుధఁ గూల్చె. 54

సీ. భూరిమదోత్కట పున్నాగ జాలని
వాసంబు గంధర్వవారపదము
నిష్ఠురస్యందననికరాలయము శిత
కుంతసహస్రవిశ్రాంతభూమి
యర్జున నకుల శల్య ద్రోణ నిలయంబు
గాంగేయ భూదార ఖడ్గసీము
శకుని పలాశసంచయనిత్యవాసంబు
కమనీయపుండరీకస్థలంబు

తే. నగుచుఁ గనుపట్టు పార్థుసైన్యంపుటడవి
రామకృష్ణ శినిప్రవర ప్రచండ
వీతిహోత్రత్రయం బుగ్ర హేతులడరఁ
గాల్చె లోకంబులెల్ల నాకంపమొంద. 55

వ. అయ్యవసరంబున నర్జునుండు కోపోద్దీపితమానసుండై రామ
సాత్యకులతోఁ దలపడి పోరుచుండంజూచి కృష్ణుం డమ్మొ
గ్గరంబుఁ గదియునెడ భీష్మ భీమనందన భూరిశ్రవ శిఖండి
ధృష్టద్యుమ్ను లడ్డంబునొచ్చి సాయకాసారంబుల ముంచిన

నతండును నవ్వీరవరుల నంపగమిం గప్పి నిశ్చేష్టితులఁ గావించి భేదించి సూచీవ్యూహంబు సొచ్చి యచ్చట నెదురుపడు కేకయులపై నిశితశరానీకంబులు నిగిడించి వారలం గడచి చనునెడ సుదక్షిణుం డడ్డంబువచ్చిన నతని నొక్క నారాచంబునఁ జచ్చినట్ల యుండునట్లుగాఁ జేసి పోవు నప్పుడు ధర్మనందనుండుగవలునుం దానును నతనిపై నాశుగసముదాయంబులు వఱపిన నవి నడుమన చూర్ణంబులై తొరఁగ నేసిన యమ్మువ్వుర మూఁడువాఁడిబాణంబుల నొప్పినొందించి తద్బలంబు బడలుపడ నడచి పద్మవ్యూహంబు డగ్గఱి పాంచజన్యంబొత్తిన. 56

సీ. ఆకృష్ణుఁ జూచి సైన్యంబు భీతిల్లి బె
బ్బులిఁ గన్న మృగములపోల్కిఁ బఱవ
నది చూచి యర్జునుఁ డాకుండినేశ్వరుఁ
[1]డటఁ జచ్చియుండునో యని తలంచి
తనతోడఁ బోరు సాత్యకి సీరపాణుల
డించి తీవ్రమున నేతెంచి సేన
మగుడంగఁ బురికొల్పి బెగడు చతుర్ధన
జననాథుఁ దెల్పి యా చక్రపాణిఁ

తే. దాఁకి నిబిడాశుగంబుల తళ్లుగురియ
నతఁడు నాతనిఁ గప్పెఁ బేరంపసమితి
నంతనారామ శైనేయు లరుగుదెంచి
యాముర్రాంతకుఁ గూడి రుద్దామలీల. 57

---

1 దలజడిఁ బొందునో యని తలంచి.

వ. ఇవ్విధంబున నాయిద్దఱు కృష్ణుని గూడి రంతకమున్న
భీష్మాది యోధవీరులు నరుగుదెంచి గాండీవిం గలసి
యందఱు నొక్కపెట్టున నమ్ముగురిపైఁ గవిసిన దారుణం
బైన రణంబయ్యె నందు సాత్యకిం దలపడి ధృష్టద్యు
మ్నుండు మగఁటిమిమీఱిన నయ్యిద్దఱు నన్యోన్యబాణ
ఘట్టనల శతాంగ తురంగ సూత కేతు బాణాసన తను
త్రాణ శిరస్త్రంబులు ధరణిపయిం దొరఁగిన విరథులై
నేలకు లంఘించి కుంతంబులు గొని పంతంబులు పలుకుచు
బెబ్బులులనయంబున గంధసింధురంబుల చందంబున సింగం
బులభంగిఁ బొంగి నింగివగుల నార్చుచుఁ బదాభిఘాతంబుల
భూతలంబు చలింపఁ జిమ్మియుఁ గ్రుమ్మియు బహువిధ
గతులఁ బోరుచుండి రయ్యవసరంబున. 58

చ. కడువడిఁ బాఱు తేరు పదఘట్టన భూమివడంక మోమునం
బడిన గజంబులం జిదిమి పాముచు యోధుల నుగ్గుసేయు
చున్, గడఁగిన రామునొంచె బలగర్వమునన్ శరజాల
మేసియు, వ్వాడముడిపట్టి యవ్విభుఁడు వాని తురంగ
ములన్ వధించినన్. 59

క. వెండియు ఘటోత్కచుం డు
ద్దండత బాణంబులేయఁ దలఁకక బలభ
ద్రుండు హలంబునఁ దత్కో
దండము రాఁదిగిచి విఱిచి తను వ్రేయుటయున్. 60

మ. కచభాగం బురియాడి వెన్నొఱయ రక్షస్సైన్యముల్పాఱ
నేల చలింప న్మణిహారజాలములు రాల న్వ్యోమయాన
స్థులై, ఖచరుల్ గన్గొని నవ్వఁ జేలము విడంగా భీతిమై

నా ఘటో, త్కచుఁ డేగెం దనతంత్రి తేరునకుఁ జిత్తం
బుత్తలం బందఁగన్. 61

వ. అప్పుడు కృష్ణుండు కుండిననాథుండగు చతుర్థనుం జేర
వచ్చిన ధనంజయుండు దేవదత్తంబు పూరించి నారిసారించి
యొక్క సారవంతంబగు సాయకంబున దారకు పేరురంబు
దూఱనేసి హయమ్ముల రయమ్మున నొక్కొక్కయమ్మున
నెమ్ములు ప్రీలునట్లుగాఁ జేసి సింహనాదంబు చేసినం గించి
దరుణిత నయనుండై. 62

ఉ. పుష్కరలోచనుండు వసుపుంఖశరంబుల నాలిగింట ధా
నుష్కకులాగ్రగణ్యు నరు నొవ్వఁగఁజేసి కడంగి డగ్గఱం
బుష్కరసంచరుల్ భయముఁబొందెరతండునుగోపగించి య
వ్విష్కర రాజకేతనుని వేయిశరంబులనేసె నత్తఱిన్. 63

శా. భుగ్నభ్రూకుటి ఫాలభాగుఁడయి యంభోజాక్షుఁ డప్పా
ర్థుపై, నాగ్నేయాశుగమేయ నాశరము బ్రహ్మాండంబు
భేదిల్లఁగా, నగ్నిజ్వాలఁ గరాళమై యరిగినం బ్రాణేచ్ఛఁ
దత్సైన్యము, దిగ్భ్రాంతమై నలువంకల న్విఱిగి వేవే
గంబునన్ బాఱెనన్. 64

వ. అప్పుడు. 65

శా. జంభారాతితనూభవుండలిగి తచ్ఛస్త్రంబుపై నేసె సం
రంభంబొప్పఁగ వారుణాస్త్ర మది ఘోరంబై నభోవీథి నీ
లాంభోదంబులు నిండఁగప్పెఁ దిమిరంబంతంతకున్ బర్వాది
కుంభుల్ మ్రొగ్గఁగ మ్రోయుచున్ భువనసంక్షోభంబు
గావింపుచున్. 66

క. కడువడిఁ బిడుగులు దొరుగుచుఁ
బుడమి యడల నిష్ఠురాశ్మములు గురియుచు న
ప్పుడదాచి నడచి వివిదల (దివిజుల)
సుడివరపుచు వచ్చుశరముఁ జూచి కడంకన్. 67

మ. వనజాక్షుండును మంత్రపూర్వకముగా వాయవ్యబాణం
బు నే, సినఁ దచ్ఛస్త్రము దానిఁ ద్రుంచి కుధరశ్రేష్ఠంబు
లుఱ్ఱూఁతలూఁ, గ నిలింపుల్ భయమొంద నబ్ధులు గలం
గఁ భూమి గంపింప న, ర్జునుపై నుద్ధురలీల వచ్చుటయు
ధీరుండై యతం డుగ్రతన్. 68

క. నాగాస్త్రమేయ నదియుఁ
భోగిసహస్రములచేతఁ బొడవడఁచెం ద
ద్వేగం; బంతటఁ బోవక
యాగోవిందుం డెమల్ప నడరిన నతఁడున్. 69

సీ. కడుభయంకరలీల గరుడాస్త్రమేసిన
నర్జునుండును దాని నైంద్రబాణ
మునఁ దుత్తుమురుఁజేసె వనజాక్షుఁ డలిగి రౌ
ద్రాశుగంబు నిగిడ్చె ననిమిషేంద్ర
తనయుండు దానన దానివారించె యా
దవనాయకుండు చిత్తమున నల్గి
బ్రహ్మాస్త్ర మురువడిఁ బఱపిన ఫల్గునుం
డును బ్రతిశరములే కునికి వేగ
తే మదర బ్రహ్మాస్త్రమేయ నయ్యాశుగములు
నిగిడి యొండొంటిఁ దాఁకి వహ్నిచ్ఛటలు చెఁ
దరఁగఁ బోరాడి తామ శాంతంబు లయ్యె
నఖిలదేవత లాశ్చర్యమంది చూడ. 70

వ. అంత. 71

చ. ఒకగుఱిఁ బెక్కుచాపధరు లొక్కమొగిం దగులంగ నేసిన
ట్లు కమలనేత్రుఁ జుట్టికొని డాసి ఘటప్రభవుండు భీష్ముఁ
డుఁ, నకులుఁడు కర్ణుఁడుం గృపుఁడు నాగపతాకుఁడు
దుస్ససేనుఁడుఁ, శకునియు ధర్మజుండును నిశాతశరంబుల
నేసి రుగ్రతన్. 72

వ. మఱియు నశ్వత్థామయు సహదేవుండును ఘటోత్కచుం
డును శిఖండియు ధృష్టద్యుమ్నుండును భగదత్తుండును
నీలుండును సుదక్షిణుండును గేకయులును విందానువిం
దులు నాదిగాఁగల సకలయోధులు చండకాండంబుల
బెండుపడ నేసిన. 73

ఉ. అప్పుడు కృష్ణుఁడుఁ మనమునందుఁ జలింపక కుంభజాతునిఁ
నిప్పులవంటిబాణమున నివ్వెఱఁగందఁగ నేసె వారలు
న్నుప్పిరిగొన్న యట్టిచలముఁ బలముఁ గరువంబుమీఱఁగాఁ
గప్పిరి కేతనంబుఁ దురగంబుల సారథిమేను నమ్ములన్. 74

చ. అలుఁగులు దాఁకి కౌస్తుభమునం దనలాగ్నికణంబులొలిపై
జలజలరాల నాభరణజాలము నుగ్గుగ దుల్లి జోడులో
పలనడఁగంగ మేనదరలఁ బాఱఁగ రక్తము గ్రమ్మి బాఱఁ దూ
పులు నిగిడించి చేదివిభు భూమిపయిం బడ నేసి యార్చినన్.

సీ. పరిపూర్ణచంద్రబింబసముజ్జ్వలాస్యంబు
ప్రళయకాలానలప్రభలసీన
శారదచంద్రికాసమకటాక్షంబులు
గల్పాంతసమయాగ్నికణములుమియఁ

బుష్పచాపోల్లసద్భ్రూమండలము భూప
జాతనాశకధూమకేతువుగను
దందశూకాధీశతుండిలదోర్దండ
మంతకదండభయంకరముగ
తే గుంభినీధ్రంబు లూఁగ దిక్కుంభివరులు
మునుఁగ నబ్ధులు గలఁగ నంభోజహితుఁడు
ద్రోవ దప్పంగ దేవత ల్దొట్రుపడఁగ
రాక్షసారాతి ఘోరచక్రంబుఁ దలఁచె. 76
వ. అప్పుడు. 77
శా. రక్షోనాయకకంఠరక్తయుతధారాశోణరోచుల్ దినా
ధ్యక్షాంశుప్రకరంబు నుద్దవిడి మాయం జేయఁగా భూమి
భృత్పక్షచ్ఛేదనదక్షఘోరసుర రాడ్దంభోళికోటిప్రభా,
వాక్షీణంబగు చక్ర మక్షణమ దైత్యారాతిచే నిల్చినన్.
క. కరచక్రముఁ జూచి యుధి
ష్ఠిరు నొక్కనిఁ గాచి నిఖిలసేనాధరణీ
వర నర చతుర్ధనులఁ జెం
డి [1]రమ్మని హరి గనలి వడిఁ బ్రయోగించెన్. 79
తే. మన్ను మిన్నును నేకమై మంటలెగయఁ
జక్రమే తేరఁగాఁ జూచి సవ్యసాచి
యున్న యత్నంబులన్నియు నుడిగి యా చ
తుర్ధనునిఁ దనవెనుకకుఁ ద్రోచి నిలిచె. 80
వ. అంత. 81
మ. ఘననిర్ఘోషసమానరాన మడరంగాఁ జక్రమే తెంచి కుం
డిన భూనాథున కడ్డమైనిలుచు గాండీవిన్ హరించెన్ జతు

1 రమ్మనుచుఁ బల్కిహరి.

ర్ధను కంఠంబును గ్రక్కున్ దునిమె దుర్గాధీశ నీరేజజా
త నిలింపాధిపు లాత్మభీతిలఁగ భూతవ్రాతము ల్బెగ్గిలన్. 82

వ. ఇట్లు తునిమిన. 83

చ. నరునిశిరంబు కేశవ! వినాయకకేతన! చక్రి! దైత్యసం
హార! పరమాత్మ! మాధవ! మురారి! సరోరుహపత్రనేత్ర
భూ, ధరధర! యిందిరారమణ! దానవవైరి! యటంచుఁ
బల్కుచున్, ధగపయి వ్రాలె నంతట సుదర్శన ముగ్రత
మీఱ వ్రేల్మిడిన్. 84

సీ. గాంగేయ కుంభజ కర్ణ దుర్యోధనా
శ్వత్థామ శల్యుల సంహరించి
మాద్రేయ కృప హిడింబతనూజవర జగ
త్ప్రాణసంజాతుల బారిసమరి
సింధుభూవర దుస్ససేన ధృష్టద్యుమ్న
రుక్మి శిఖండుల రూపుమాపి
కేకయాధిప సుదక్షిణ నీల భగదత్త
విందానువిందుల వెల్లఁబుచ్చి
తే. పాండ్య సౌబల యవన భూపాల ధృష్ట
కేతు బాహ్లీకపౌత్త్రులఁ గీటడంచి
యుత్తమౌజు యుధామన్యునుర్విఁ గూల్చి
మఱియుఁ దక్కిన శూరుల మారిమసఁగి. 85

వ. ఇవ్విధంబున సంవర్తసమయ సముజ్జృంభమాణ కుంభీనస
రాజకటకచటులనిటలతట శిఖిశిఖాసంకాశజ్వాలంబై ప్ర
ళయకాల ప్రచండ మార్తాండమండల విడంబి విస్ఫులింగ
భయంకరంబై కల్పాంత ప్రవర్ధమాన బృహద్భాను జిహ్వా

సంహాతి దుర్నిరీక్షంబై పుష్కలావర్తకాది మహాంభోధర సంభూత నిర్ఘాత జాల బంధుర ధ్వానానూనస్వానముఖరిత బ్రహ్మాండంబై కాలకూటంబు లీల సంస్పృష్టరాజశేఖర కంఠంబై బడబానలంబు చందంబున నపహృతవాహినీనాథ జీవనంబై వర్షాకాలంబు తెఱంగునఁ బ్రవర్ధితకబంధంబై భగవదవతారంబు చెలువున సంస్థాపితధర్మంబై పాటితరక్షశ్చక్రంబగు చక్రం బాక్రమించినఁ దత్సైన్యంబునం గెడయు రథులును మఱియు సారథులును విఱుగుతేరులును నోఱగుశూరులును డొల్లు మాతంగంబులును ద్రెళ్లు తురంగంబులును నొరలు సవారులును బొరలుయోధులును గూలినపదంబులును, రాలిన రదంబులును జెదిసినశిరంబులును జదిసినకరంబులును, దునిఁగిన మెడలును బెనఁగిన తొడలును బగిలిన బొమ్ములును నొగిలిన యొమ్ములును దరలు గుండెలును నొరలు కండలును జూర్ణంబులైన గొడుగులును విశీర్ణంబులైన పడగలును నుగ్గైననానావిధ శస్త్రంబులును దుత్తుమురైన తనుత్రాణశిరస్త్రాణంబులును గూడి నెత్తురుటేరులం గలసి పఱచెనందు. 86

సీ. కీలాలవాహినీజాలంబు ప్రవహింప
        నందంద వడి నోలలాడుఁ గొన్ని
తెగగలమాంసంబు తెట్టెల దిట్టలై
        వేడుకఁగని పాతులాడుఁ గొన్ని
గజమస్తకంబు లక్కజముగాఁ జేపట్టి
        యచ్చునగండ్లుగా నాడుఁ గొన్ని

సమరోర్విఁ బడియున్న శస్త్రఖండంబుల
నను వుమీఱఁగ వేటులాడుఁగొన్ని
తే. భూమిపాలక భూషణంబులు ధరించి
మెఱసి దమవారిమ్రుందట ముఱియుఁగొన్ని
యివ్విధంబున భూతంబు లెసక మెసఁగఁ
గ్రీడసల్పుచుఁ జనియెఁ గిరీటితనయ. 87
వ. ఇవ్విధంబున భూతంబులు దిరుగ నంతకమున్న తనబలంబు
సుదర్శన నివృత్తంబగుట ధర్మనందనుం డెఱింగినవాఁడు
గావునఁ గురు పితామహజ్ఞాతి బంధుమిత్రామాత్యుల
నానాదేశాగత రాజన్యులం గనుంగొనియెడువాఁడై రథం
బు డిగ్గివచ్చి గాంగేయుం గనుంగొని మూర్ఛంజెంది కొంత
తడవునకుం దెలిసి కన్నీరుదొరుఁగ నతని పాదంబులపై
వ్రాలి యిట్లనియె. 88
తే. అనఘ! స్వచ్ఛంద మరణుండ వనఁ గల్గు
మగలకెల్లను మగఁడనఁ బొగడనెగడు
పరశురాముని గెల్చిన బాహుబలుఁడ
వైన నీవును బొలిసి తేమందు విధిని. 89
వ. అని శోకించి యచ్చటఁబాసి గురుకృపాశ్వత్థామ కర్ణదుర్యో
ధనాదులం జూచుచు నేగి యొక్కచో నిల్చి యందఱం
దలంచి యిట్లనియె. 90
సీ. సంగరోగ్రులు దివ్యశస్త్రాస్త్రనిపుణులు
గురు కృపాశ్వత్థామ లరిదిమగలు
ప్రకటదోర్బలులు బాహ్లీక సోమదత్త భూ
రిశ్రవుల్ విపులకీర్తిప్రతాపు

లభియాతి శైల జంభారులు గర్ణ దు
రోధన శకుని శల్యులు దలంప
మార్తాండ తేజులు మత్స్యకేకయ పాండ్య
పాంచాలదేశాధిపతులు మఱియు

తే. నఖిల విశ్వంభ రాధ్యుల కధికు లిట్టి
వారలును వచ్చి చచ్చిరి పోర నా ని
మిత్తమయి యాయఘంబు నేమిట నడంగు
దైవమా యని చింతించుఁ దల్లడించు. 91

వ. ఇవ్విధంబునఁ గొంత ప్రొద్దు దుఃఖించి యనంతరంబ యచ్చో
టువాసి ముందఱం బరశు పట్టిస ప్రాస ముద్గర తోమర
గదా శూల భిండివాల కరవాలాది నానావిధాయుధ
శకలంబులపై నవయవ భేదంబు లెఱుంగరాక కూలిన
కాల్బలంబులకు నెడగలిగిపోవుచుఁ గేతన చ్ఛత్ర చామర
ధనుర్బాణ రథ తురంగ సారథిసమేతంబుగా సమసిన రథిక
వరులకు నీసడింపుచు రావాహుత్తసహితంబుగాఁ గుప్పలు
గొనఁబడిన గుఱ్ఱపుఁదిట్టలకు నోసరిల్లుచు మావంతులతోడం
బీనుంగులైన యేనుంగులకు నోహటింపుచుఁ జనియచ్చట
భీమసేనునిఁ దద్వామ దక్షిణపార్శ్వంబులఁ ద్రెళ్లినకవలనుం
గని యొల్లంబోయిన యుల్లంబున మూర్ఛిల్లి యెట్టకేలకుం
దెలిసి పేరుపేరున నిట్లని విలపింపందొడంగె. 92

సీ. దుర్యోధనుండు బద్ధునిఁ జేసి ముంప నా
నదినుండివచ్చిన నాఁటి శక్తి
మమ్ము లాక్షానివాసమ్మునఁ గీడుచెం
దకయుండఁ దెచ్చిననాఁటిశక్తి

వనమధ్యమున హిడింబుని యుద్ధమునను బ్రా
ణములను గొన్నట్టి నాఁటిశక్తి
విక్రమంబున నేకచక్రమ్మున బకదా
నవు జీరివైచిన నాఁటిశక్తి

తే. యెవ్విధంబున మడఁగె నేఁ డెందడంగె
నే తెఱంగున డాఁగె నేఁ డెచటి కేఁగె
హా మదేభాయుతత్రాణ హా గదాప్ర
వీణ హా వీర హా జగత్ప్రాణతనయ. 93

తే. నకుల సహదేవులార భండనపటిష్ఠు
లార సౌందర్యలక్ష్మీకుమారులార
పోయితిరె మీరు నేఁడు నాపొందు విడిచి
యంచు విలపించు నలుదిక్కు లాలకించు. 94

తే. మఱియు భీమాత్మసంభవు మానసమునఁ
దలఁచి యంతంత కార్తనాదంబునిగుడ
నేడ్చె నదివిని భూతంబులెల్ల నడలె
మృగసమూహంబు పక్షులు మేఁతలుడిగె. 95

వ. ఇవ్విధంబున రోదనంబు చేయుచుఁ గొన్ని యడుగులు నడచి
చతుర్థనుం గనుంగొని పుడమిం బడి యిట్లనియె. 96

క. నినుఁగావఁ బూని యర్జునుఁ
డనిఁ దన శౌర్యంబు నెఱపి హరిచేఁ దెగెఁ గుం
డినవాథ, యిట్టిభాగ్యము
గనఁజాలఁగ నైతి నెంత కలుషాత్ముఁడనో. 97

వ. అని నివ్వెఱపడి నిట్టూర్పు నిగిడించి లేచి తత్పురోభాగం
బుననున్న యర్జునుని నతనిముందఱనున్న శల్యుని నతని
పార్శ్వంబులఁ గూలిన యుత్తమౌజ యుధామన్యులను
దేఱిచూచి దుఃఖాక్రాంతస్వాంతుండై దానిచెంగటంబడి
యున్న యన్నరు కళేబరంబుడగ్గఱంజని తచ్ఛిరంబు తన
యంకతలంబున నిడుకొని నెమ్మనంబునం గ్రమ్మిన యుమ్మలి
కంబు పెంపున రిమ్మగొని సొమ్మసిలి యమ్మహీతలంబునంబడి
పెద్దతడవునకుఁ గ్రమ్మఱఁ దెలివొంది కన్నీరు దొరుఁగ
నిట్లనియె. 98

సీ. ద్రోణుశాసనమున ద్రుపదుఁ దెచ్చినయట్టి
నీభుజావిభవంబు నేఁడడంగె
నంగారపర్ణుని భంగపెట్టినయట్టి
నీదివ్యశక్తి దా నేఁడడంగె
దారుణమత్స్యయంత్రం బేసిమించిన
నీ శరాసనవిద్య నేఁడడంగెఁ
బాంచాలికై మహీపాలుర గెల్చిన
నీవిక్రమస్ఫూర్తి నేఁడడంగె

తే. హా సరోజాతవైరికులావతంస
హా జితోద్దండపరిపంథిరాజహంస
హా మహాశౌర్య హాసురాహార్యధైర్య
హా జయదీవర హా హరిహయకుమార. 99

వ. అని పనవి రోదనంబుసేయుచున్న యమ్మేదినీనాథుదైన్యా
లాపంబులు విని బలభద్ర సాత్యకులు కృష్ణునిపాలికిం జని
సాంత్వనవచనంబుల నిట్లనిరి. 100

చ. వనజదళాక్ష! యింద్రసుతు వాహినిఁ గాల్చినపోటిలో
మెఱుం, గొనరు తెఱంగునన్ నిలిచి కుంచుచు నొక్కఁడు
విన్నవారికి, న్మన మెరియంగ బాంధవసమాజము మాటికిఁ
బేరుగ్రుచ్చి యొక్కని తలమ్రోలఁబెట్టుకొని గద్గదకంఠము
మీఱ నేడ్చుచున్. 101

వ. నీచక్రంబునకుఁ దప్పియున్నవాఁ డెవ్వఁడో దెలియఁడు.

క. అని చూడుమనిన వారల
కనియెన్ దనుజారి యేడ్చునాతఁడు యమనం
దనుఁడు ధనంజయ శిరమది
మన మఱుగుద మతని యడలు మాన్పఁగవలయున్. 103

వ. అని యాసంకర్షణ సాత్యకులుం దానును రథారూఢులై
కదలి యాత్మసేనామధ్యంబున మాతంగ తురంగాది చతు
రంగబలసమేతులై భూతలంబునం బడిన ప్రద్యుమ్న
సాంబ సారణాదికుమారుల ననిరుద్ధ యుద్ధవాక్రూర చేకి
తాన కృతవర్మ గదాది యాదవవీరులం గనుంగొనుచు
శోకవ్యాకులితమనస్కులై చని పాండవబలంబు దఱిసి
పోవుచుఁ గృష్ణుండు వారలకిట్లనియె. 104

సీ. ఇతఁడు గంగాసూనుఁ డీతఁడు కుంభజుఁ
డీతఁ డశ్వత్థామ యితఁడు కృపుఁడు
ఈతఁడు రాధేయుఁ డీతఁడు సైంధవుఁ
డితఁడు దుర్యోధనుఁ డితఁడు ద్రుపదుఁ
డితఁడు దృష్టద్యుమ్నుఁ డితఁడు శిఖండి యి
తఁడు పాండ్యనాథుఁ డితఁడు విరాటుఁ
డీతఁడు హైడింబుఁ డీతఁడు భగదత్తుఁ
డితఁడు సుదక్షిణుఁ డితఁడు నీలుఁ

తే. డితఁడు కాంభోజనాయకుం డితఁడు యవనుఁ
డితఁడు శిశుపాలనందనుం డితఁడు రుక్మి
యితఁడు వడముడి యితఁడు బాహ్లీకసుతుండు
ఈతఁడు తదాత్మసంభవుఁ డితఁడు శకుని. 105

వ. అని మఱియు నకుల సహదేవాదులఁ బేరు పేరం జెప్పుచుఁ బాడరియున్న పార్థు తేరు చేరం జని రథంబు డిగ్గి నిలిచిన.

చ. తనతొడమీఁదనున్న విబుధప్రవరాత్మజు నుత్తమాంగ
మొ,య్యన యరదంబుమీఁద నిడి యా హరిపాదములందు
వ్రాలి లో,చనముల నశ్రుపూరము వెసఁ బ్రవహింపఁగ
దీనభావ మా,ననమున నంకురింప యమనందనుఁ డాతని
తోడ నిట్లనున్. 107

ఆ. అఖిలభూతసముఁడు నపవర్గదాయకుం
డంబుజాతనేత్రుఁ డనుచుఁ బలుకు
మాటదప్పకుండ మాధవా నను్ఁ జక్ర
కోటిఁ ద్రుంచి వీరిఁ గూడ నంపు 108

వ. అనిన బలభద్రసాత్యకిసమేతుండై యప్పద్మలోచనుండు నట్లు పరిదేవనంబొనర్చి తనకుఁదాన యూఱడిల్లి యతని నూఱార్చుచుండ వెండియు నతం డిట్లనియె. 109

ఉ. తమ్ములుఁ రాజులుం దెగినదానికి నీగతి నిల్వలేక శో
కమ్మున నుంటగాదు తనుఁ గావు మటంచుఁ జతుర్థనుండు
త్రా,సమ్మున నన్నుఁ జేరె మనుజప్రభుఁ డంచును నిట్టివానిఁ
జ,క్రమ్మున కప్పగించి తిఁకఁ బ్రాణము లేటికి నాకు మాధవా.

క. అని కరుణ పుట్టఁ బల్కెడు
మనుజేంద్రునిమీఁదఁ గృప నమర్చినచూడ్కుల్

కొనసాగ నినిచి హ_స్తం
బున నిమిరి యతని కపుడు విభుం డిట్లనియెన్. 111

ఉ. ఇంత దలంక నేల ధరణీశ్వర యీ రణభూమిఁబడ్డ భూ
కాంతులలోన నొక్కరుని గ్రక్కున నిచ్చెద వేఁడుమన్న నా
యంతక నందనుండు వినయంబున హస్తయుగంబు మోడ్చి దై
త్యాంతక యీచతుర్ధనన్నృపాగ్రణి నిమ్మన నాతఁ డిట్లనున్.

క. గురు కృప భీష్మాశ్వత్థా
మ రాజరాడ్భీమపార్థ మాద్రేయ దివా
కరసుత ఘటోత్కచాదులు
హరివిక్రము లుండ నితని నడుగఁగ నేలా. 113

వ. అనవుడు ధర్మనందనుండు కృష్ణున కిట్లనియె. 114

సీ. సకలరాజన్యచారుకిరీటఘృష్టపా
దద్వంద్వుఁ డగుసుయోధనునికంటె
మత్ప్రాణసములు భీమప్రతాపులునైన
మరుదుద్భవాదిసోదరులకంటె
పరమపుణ్యులు కృపాపరులైన కర్ణగాం
గేయగురుద్రోణికృపులకంటె
బలవంతులగు మత్స్య పాంచాల కేకయ
పాండ్యాదివిశ్వభూపతులకంటె

తే. నిష్టుఁడైనట్టి కుండినాధీశు నిమ్ము
చాలు నిదియె సమస్తవిశ్వంభరాధి
పత్య మిచ్చుట యేరికిఁ బడయరాని
బ్రహ్మపదము నొసంగుట పద్మనాభ. 115

వ. అనవుడు నప్పరమేశ్వరుం డిట్లని యానతిచ్చె. 116

తే. సర్వభూతదయాపర సత్యసంధ
రాజపూజితపదపద్మ రాజతనయ
శోభనాకార నీచిత్తశుద్ధికాత్మ
జాల మెచ్చితిఁ గుండిసేశ్వరునితోడ. 117

క. జీవించుఁగాత మత్కృప
జీవాతువు గాఁగ నుభయసేనలు నిపుడే
దేవాధిప శంకర వా
ణీవల్లభు లాత్మలోన నివ్వెఱఁగందన్. 118

ఆ. అని యతండు పల్క నఖిలజనంబును
మిగుల నిదురఁబోయి మేలుకొన్న
చెలువ మూమతింపఁ జెక్కు చెమర్పక
లేచె నపుడు సవ్యసాచితనయ. 119

వ. అంత. 120

క. నరనాథాగ్రణి వినుమా
బరవసమునఁ జచ్చుటయును బ్రతుకుటయు మదిఁ
బరికింపక రోషంబున
దురమునకును నుభయబలముఁ [1]దొడరుడునంతన్. 121

క. హలధరుఁడు ధర్మజుండును
బలమున కడ్డంబువచ్చి బ్రతికినచందం
బుల విప్పి చెప్పఁ దిరిగెఁ
నలినాక్షునిమహిమఁ దమమనములఁ బొగడుచున్. 122

వ. ఇవ్విధంబున నజాతశత్రునకుఁ బ్రియంబుగా నుభయ
సైన్యంబులకుఁ బ్రాణంబు లొసంగిన సకలలోకాధ్యక్షుం

---

1 దొడరుటఁ గనుచున్.

డగుపుండరీకాక్షుని యక్షీణప్రభావంబునకు సమందానంద కందళితహృదయులై పురందరాదిబృందారకులు మందారాభినవప్రసూనవర్షంబులు గురియించిరి సిద్ధవిద్యాధరాదులును గిన్నరకింపురుషాప్సరోజనంబులును గీతనృత్యవాద్యంబుల సంతసించి రట్టియెడ సుయోధనాదిధార్తరాష్ట్రులును యుధిష్ఠిరాదిపాండవేయులును ద్రుపదవిరాటాదినానాదేశాధీశ్వరులును గాంగేయుండు మున్నుగాఁ దమతమ సైన్యంబులు గొలువ నరుగుదెంచి రథంబులు డిగ్గి యద్దేవునకుఁ గృతప్రణాములై నిలిచిరా యనంతరంబ విజ్ఞాననిధి యగు నాదేవవ్రతుండు కృతాంజలియై యిట్లని స్తుతించె. 123

దండకము.—శ్రీకామినీమానసాంభోజమిత్రాదళత్పద్మనేత్రా రిపువ్రాతజైత్రా మునిస్తోత్రపాత్రా సదానందయోగీంద్రసన్మానసారామచైత్రా మహాఘౌఘవల్లీలవిత్రా జగజ్జాలరక్షావిధాదక్షదక్షాత్మజానాథవంద్యా సముద్రంబులన్ బుద్బుదవ్రాతముద్భూతమై పొల్చి తన్నీరమధ్యంబునన్ లీనమైపోవురీతిన్ సరోజాతగర్భాండముల్ నీప్రభావంబుచే నుద్భవించున్ జెలంగున్ మడంగున్ ముకుందా భవద్రోమకూపంబులం దత్పయోజాతగర్భాండసంఘంబు వాతాయనాయాత యాతానుజాతంబనన్ బొల్చునందొక్క బ్రహ్మాండమధ్యంబునన్ రాజసుల్ తామసుల్ సోమరుద్రాబ్జముఖ్యుల్ జగన్నాయకా తావకానంతకళ్యాణలీలాగుణశ్రేణిలో నొక్కఁడైనన్ యథార్థంబుగా బుద్ధినీక్షించి వర్ణింపఁగా శక్తుఁడే భక్తవశ్యా పయఃపూరసంపూరితానేక కుంభాంతరద్యోతమానేందు బింబాకృతిన్

బెక్కు దేహంబులం దాల్చియుఁ భిన్నమార్గంబులం దోఁచి నీవద్వితీయుండవై యుండుదీశా భుజాచక్రధారావినిర్భిన్న రక్షఃకులాధ్యక్షకంఠా నృకంఠీరవా మేదినీ నీర తేజోనభస్వద్వియత్స్వాంత చిద్బుద్ధ్యహంకార సంఘంబుచే నీ ప్రపంచంబు గావించి [1]తద్వ్యోధసూక్ష్మాకృతిం బొల్చు దేహంబులన్నిత్యపూర్ణుండవై యుండియుం [2]ద్వచ్ఛరీరంబుజీవాకృతిన్ నీవిశేషంబు చింతింపఁగా శక్తిలేకుండి నీమాయ గీలించినన్ గామినీపుత్ర హేమాదిసంపద్విశేషంబులం జొక్కి నిక్కంబుగా నమ్మి నెమ్మిన్ భవత్పాదపంకేరుహధ్యానమున్ మాని గర్వంబునం బర్వి మూఢాత్ములై చచ్చుచుం బుట్టుచున్ సద్గతిం గాన రంభోజసద్మాధిపా యందులోఁ గొందఱత్యంతయుక్తాత్ములై సుందరీనందనస్వర్ణసంఘంబుల న్రోసి కాంతారముం జేరి యాధారలింగస్ఫురన్నాభిహృత్తాలు మూలాది కాధోముఖవ్యాప్తచక్రంబులన్ సంతతాభ్యాసలీలాపటుత్వంబున న్నిండుగాఁ ద్రిప్పి యాధారశక్తిం బ్రకాశింపఁగాఁ జేసి బాహ్యేంద్రియద్వారముల్ మూసి వాతాగ్నులం గూర్చియు న్మధ్యమార్గంబుచే నూర్ధ్వసంచారులై మీఱఁగాఁ జేయుచుం జిత్సుధాపానకేళీరతిం జెందుచున్ నిన్ను నానందరూపంబుగాఁ జూతురు రాజన్మశుద్ధాత్ములై కొందఱార్యుల్ మదింగామ్యకర్మంబులన్ మాని యేదేవతాభక్తియున్నించి యేమంత్రసంసక్తియున్ లేక దంభంబు గామంబు లోభంబు క్రోధంబు మోహంబు మాత్సర్యమున్ దప్పఁగాఁ ద్రోఁచి నీ చిహ్నముల్ బాహుయుగ్మంబులం బూని నీదాసభావంబు

---

1 తద్వ్యర్థసూక్ష్మాకృతిం బొల్చు. 2 దచ్ఛరీరస్థజీవాకృతిన్

నిక్కంబుగా నాత్మలోఁబట్టి నీనామసంకీర్తనల్ జిహ్వాఁ
గిలించి నీపాద తీర్థంబు నిత్యంబునుం గ్రోలి నీభుక్తశేషంబు
భక్షించి నీదాసవర్గంబుతోఁగూడి క్రీడించి సత్కర్మముల్
నీకు సంప్రీతిగాఁ జేయుచున్ ధన్యులై మించి నీసన్నిధానం
బునం దెప్పుడున్ నిత్యసౌఖ్యంబుతో నుండు రంభోధి
శాయీ సరోజాతగర్భు న్విచిత్రంబుగా మూర్ఛనొందించి
తద్వక్త్రపద్మస్థవేదంబులం గొన్న విన్నాణియున్నట్టి యం
భోధిలోఁ జొచ్చి దాఁగున్న యాసోమకుం జోరమీనా
కృతింబట్టి కట్టల్కతోఁ జంపి యావేదముల్ బ్రహ్మమోదం
బునంబొందఁగా నియ్య వేదుగ్ధవారాశి మధ్యంబునన్ మంద
రాగంబు మీఱంగఁ గవ్వంబుగాఁ జేసి భోగీశ్వరుం
ద్రాడుగాఁజుట్టి దేవాసురుల్ మచ్చరం బెచ్చఁగాఁ ద్రచ్చుచో
నగ్గిరీంద్రంబు[1]పాథోధిలోఁ గ్రుంగినన్ గచ్ఛప స్వచ్ఛరూపం
బునం దద్ధరం బుద్ధరింపన్ ధరన్ మోసి దేవాళికిం బ్రాపు
గావే ధరామండలం బెల్ల నుద్దండకేళిన్ హిరణ్యాక్షుఁ
డక్షీణదోర్విక్రమారంభుఁడై చాపచందంబునం జుట్టి పాతా
ళలోకంబున న్నిల్చినన్ ఘోరదంష్ట్రాకరాళోగ్రభూదార
లీలావతారంబున న్వైరిదైతేయునిం జించి చెండాడి సర్వం
సహాకామినిం[2]గొమ్మునన్నిమ్ముగా నెత్తవే మత్తవేదండరీతిన్
మదోద్రిక్తుఁడై యుగ్రదైత్యుండు పుత్త్రుం బరీక్షించి నీ
దేవునిన్ స్తంభగర్భంబునం జూపుమా యంచుఁ దానుక్క
కంబంబు వ్రేయన్ మహాక్రోధరంహంబునన్ శ్రీనృసింహా
కృతిం[3]బేర్చి యద్దానవేంద్రున్ నఖాగ్రంబులన్ జీఱవే

1 పాథోధిలోమ్రగ్గినన్. 2 గొమ్మునన్నిమ్మితో నెత్తవే. 3 బొల్చి.

మీఁటి లోకత్రయిం బాదపద్మంబుల న్మట్టి వైరోచనిన్
నాగలోకంబునన్ ముంపవే త్రెంపవే సర్వరాజన్యకంఠా
వలిం జండబాహాకుఠారోగ్రధారన్వడిన్ జామదగ్న్యుం
డవై పెంపుమీఱ న్నిలింపారియైనట్టి యాలోకవిద్రావణు
న్నిర్జితైరావణున్ రావణుం బుత్రమిత్రాదియుక్తంబుగా
భానువంశాబ్ధి రాకాసుధాంశుండవై త్రుంపవే బాహు
శక్తిన్ బ్రలంబాది దుష్టాత్ములంగొట్టి కాళింది నుద్ధండ
లీల న్విభేదింపవే రౌహిణేయుండవై, దానవుల్
భీకరాకారులై లోకజాలంబు గారింపఁగా వారి
[1]నిర్బంధులంగా మహాశైలకోదండుచే [2]పట్టి గెల్పించిమున్
మించవే కల్కిరూపంబునన్ దేవ నీమోము దిక్పాలురన్
వహ్నియు, న్నేత్రముల్ చంద్రసూర్యుల్, శ్రుతుల్
దిక్కులున్, భూమి గర్భంబు స్వేదంబు పాథోధు, లుచ్ఛ్వా
సనిశ్వాసముల్ వాయువుల్, శైలముల్ శల్యముల్,
రోమముల్ వృక్షముల్, నాభి యభ్రంబు శీర్షంబు స్వర్గంబు
భార్యల్ ధరిత్రీరమాకామినుల్ పార్శ్వయుగ్మంబహో
రాత్రముల్ గాఁగ విశ్వాత్ముఁడై పొల్చు నీమోమునన్
బ్రాహ్మణుల్ బాహులన్ రాజులూరుప్రదేశంబునన్
వైశ్యులంఘ్రిద్వయిన్ శూద్రులుంబుట్టిన న్వారికిన్ ధర్మ
మార్గోపదేశంబుగా వేదశాస్త్రమ్ములంజేసితే నీశ నిన్ను
న్నుతింపంగ నేనెంతవాఁడన్ జడుండన్ మహాహీన
చిత్తుండ మత్తుండ నన్నుంగటాక్షింపుమీ భక్తమందార
వేదాంతసంచార భవ్యప్రకారా నమస్తే నమస్తే నమః.

---

1 శార్ఙ్గావతారంబుచేతన్ మహాశైల. 2 బిట్టు.

వ. అని బహుప్రకారంబుల వినుతించు నప్పరమభాగవతో
త్తము నయ్యాదవనాయకుండు మృదుమధురభాషణంబుల
నాదరించి ధర్మజ భీమ దుర్యోధనాదులను సకలరాజన్యు
లం దత్తదుచితప్రకారంబుల సంభావించి చిన్నవోయి
యున్న యర్జునుని జేరందిగిచి యాలింగనంబుఁజేసి హృద
యానందంబుగా గారవించి చరణంబుల కెరఁగిన చతుర్థుని
మన్నించి గాంగేయాదుల ద్వారకానగరంబునకు రానియ
మించి తత్తన్నివాసంబుల కనిచి బలభద్రుండును దానును
జతురంగబల పరివృతుండై నిజస్కంధావారంబునకుం జని
యథోచితంబుగానుండి యమ్మఱునాఁ డుభయసైన్యంబులుఁ
గొలువ ద్వారకానగరంబునకుం జను నవసరంబున. 125

మ. బలముల్ముందరఁగాంచెఁ గాంచనమయప్రాసాద హర్మ్యాగ్ర
నిర్మల గంధోత్కటకుంభ ధిక్కృత నభోమధ్యజ్వలత్తా
రకన్, లలితారామసదాత్త పల్లవలతాంత ప్రోల్లసత్కో
రకన్, కలుషాంభోనిధి తారకన్ భటసమగ్రద్వారకన్
ద్వారకన్. 126

సీ. భవ్యప్రవాళసంబద్ధమందిరరోచు
లుభయసంధ్యారక్తినోటుపఱుప
హారినీలమాణిక్య హర్మ్యాగ్రశోభలు
దర్శ కుహూ తమస్తతి జయింపఁ
జారువజ్రాంచితసౌధశృంగద్యుతుల్
పండువెన్నెలతోడ మెండుకొనఁగఁ
బద్మరాగోపల ప్రాసాదకాంతులు
చండభానుప్రభఁ జౌకఁజేయ

తే. సంజ కడ లివి కృష్ణపక్షరాత్రి యామ
లివ్వి శుక్లనిశీథిను లివ్వి దినము
లివ్వియని బుద్ధిలోపల నేర్పరింపఁ
బద్మగర్భుండు నేరఁ డప్పట్టణమున 127

సీ. అనవద్య వేదవేదాంగశాస్త్రాంభోజ
గర్భోరగేంద్రులై గణనకెక్కి
యధికకోదండవిద్యాభీమ భార్గవ
రామ దాశరథులై రాశి కెక్కి
నానానిధానరత్నవ్రాత గుహ్యకే
శ్వర సింధురాజు లై వాసికెక్కి
రణరంగరిపుసంహరణక్రియాజంభారి
బలభద్రులై చాలఁ బ్రణుతికెక్కి

తే. యజ్ఞములొనర్చి శత్రుల నదటడంచి
వృద్ధి జీవనమునమించి విప్రసేవఁ
జేసి చెలఁగుదు రప్పురసీమ ధరణి
సురలు రాజులు వైశ్యులు శూద్రవరులు. 128

క. నిరుపమ సుధామయములై
పరమోన్నతిఁ జెంది మధ్యభాగవినీల
స్ఫురదురుచిహ్నంబులచే
సరసత హర్మ్యములు చంద్రసామ్యముదాల్చెన్. 129

సీ. కరికుంభములఁ బోలి కందుకంబులనేలు
నున్నని వక్షోజయున్ను లమరఁ
గలువ రేకులమీఱి జలచరంబులఁ గేరు
తిన్నని నిడువాలుఁగన్ను లమర

నళులకై వడిఁబొల్చి హరినీలముల గెల్చు
  కప్పున గిరికొను కొప్పు లమరఁ
గుందనంబు హరించి క్రొమ్మెఱుంగులమించు
  మేలిమిఁ దగు [1]బొందమేను లమర

తే. మెలఁగుదురు ముద్దుఁబలుకులు దొలఁకుకలికి
మొలక నగవుల వెన్నెల తళుకుచిలుక
నలరుదురు లీల రతిపతినైన మిగుల
వలవఁగాఁ జేయనేర్చినవారసతులు. 130

చ. ప్రవిమలలీలఁ దద్వనవిరాజితకేళి మహీధరాగ్ర వ
జ్రవిపులపద్మరాగరుచిజాలము లెల్లపుడున్ జెలంగుచుం
గువలయపద్మసంహతులకున్మది హెచ్చును గుందులేని యు
త్సవ మొనరింప డెందమున సంశయమంది కృశించె జక్కవల్.

చ. హరియును గుంభసంభవుఁడు నాగ్రహమెత్తి ధరాధరంబు
లన్, శరధుల నుద్ధతింగొన మనంబునఁ జూచిన భీతినొంది ద,
ద్ధరములు వార్ధులున్ హరిపదంబొగిఁ జొచ్చి భయంబు
దక్కి ని, ల్పురమణ సాలముల్పరిఖలున్ గనుపట్టె మహో
జ్జ్వలాకృతిన్. 132

వ. అది మఱియును. 133

సీ. కకుబంతవిశ్రాంతగంధేభముల జోడు
  కోడెలో యన నొప్పుకుంజరములుఁ
గమలాప్తరథతురంగంబులపిల్లలో
  యనఁ బొలుపొందు భవ్యాశ్వములును

---

1 నును మేనులమర.

సౌరమాఘవన కౌబేరరథంబుల
యాకృతిఁ గనుపట్టు నరదములును
శౌర్యతిరస్కృతచండకంఠీరవ
ఘోరపరాక్రమవీరభటులుఁ
తే. గలిగి పరభీషణాకృతిఁ జెలఁగినిత్య
కాహళీవేణుడమరు ఢక్కామురజక
దుందుభి మృదంగ శంఖదుత్తుంభ డిండి
మధ్వనిశ్రేణి దిశలు గ్రమ్మఁగఁ దనర్చు. 134
తే. అమిత తేజోమయంబైన యప్పురంబు
మెఱయుఁ గైవారమై తగుపరిఖతోడఁ
బరిధి సంయుక్తమై పొల్చు పద్మమిత్ర
మండలంబునుబోలి యఖండమహిమ. 135
సీ. పగడంపుఁగంబాలపైఁ గట్టినట్టి ర
త్నమణీనికరతోరణముల చేతఁ
గర్పూరకస్తూరికావజ్రరాసులఁ
గనుపట్టు మేలియంగళ్ల చేత
గందాననల్కి ముక్తారంగవల్లికల్
గిలింపఁదనరు ముంగిళ్ల చేతఁ
గాంచనదండసంకలితనానావస్త్ర
సమితిఁ జెన్నొందు సౌధముల చేత
తే. విమలమణిజాలనీరాజనముల చేత
ననుపమ దశాంగధూపవాసనల చేత
నమితమంగళగీతవాద్యముల చేతఁ
బుడమిలోఁ గడునొప్పు నప్పురవరంబు. 136
వ. కాంచి యబ్బలంబు చేరంజను నవసరంబున. 137

సీ. పరశుతోమరగదాపట్టిసశూలచా
పశరాఢ్యమౌ కాలుబలము నడచె
రమణీయ వివిధచిత్రచ్ఛత్రకేతన
కాంతులఁ దగురథాంగములు నడచె
నూపురకింకిణీనూతనక్వణనంబు
గడునొప్పు ఘనతురంగములు నడచె
దానగంధాంధలుబ్ధభ్రమద్భ్రమరఝం
కారనాదము మీఱఁ గరులు నడచెఁ
తే. దమ్ములును గర్ణుఁడును సోమదత్తుఁడును ద
దాత్మజుండును రుక్మియు యవనపతియు
నాదిగా భూమిపతులెల్ల నలమికొలువ
రాజసము మీఱ నారాజరాజు నడచె. 138
వ. తదనంతరంబ యజాతశత్రుండు బాలశీతాంశురేఖయుం బోని యంకుశంబు కేలంగీలించి మాణిక్యశాతకుంభమయ ప్రకరచామర రమణీయ ఘంటానిగళభూషితై రావతకుల సంభవ చతుర్దంత దంతావళారూఢుండై నకుల సహదేవు లుభయపార్శ్వంబుల నిలిచి వింజామరలు వీవఁ బరిపూర్ణ చంద్రమండలసమాన పుండరీకంబు భీమసేనుండు పూన నర్జునుండు తాంబూలకరండంబు ధరింపఁ జతుర్ధనుండు మంద మందానిలంబు సుడియునట్లుగా సురటి ద్రిప్ప సాంబ సారణ చారుదేష్ణబృహద్భానుభానుదేవ భానువింద సునం దనాది హరికుమారవర్గంబు ముందట బలసికొలువఁ సాత్యకి గద ప్రద్యుమ్నానిరుద్ధు లుత్తమాశ్వంబులనెక్కి [1]హాయు తొలంగు లొనరింప నుగ్రసేనుండును నుద్ధవుండును నక్రూ

1 హాయిపకళాయి.

రుండును జేకితానుండును గృతవర్మయు నాదిగాఁగల యాదవవీరులు భీష్మ ద్రోణ కృపాశ్వత్థామల మున్నిడుకొని పశ్చాద్భాగంబునం గొలిచి యేతెర ఘటోత్కచాది రాక్షసవీరులు తమతమ బలంబులతోడఁ బిఱుందరా వామదక్షిణభాగంబుల సామజంబు లెక్కి వచ్చు రామకృష్ణులతోడ నుచితాలాపంబులాడుచుఁ బౌరపుణ్యాంగనలు రమ్యహర్మ్యాగ్రములనుండి మంగళ పల్లవ లాజపుష్పంబులుచల్లి దీవింప భూసురాశీర్వాదనాదంబును మంగళపాఠకగీతరవంబును వందిమాగధ జయధ్వానంబునుం జెలంగఁ గుంజర ఘంటానినాదంబులు రోదోంతరాళంబు నిండ విజయభేరీ మృదంగ కాహళ వేణు శంఖ తమ్మట మురజ ఢక్కహుడుక్కాది నానావిధవాద్యధ్వానంబులు లోకాలోక పర్వతంబునఁ బ్రతిశబ్దంబు నిగిడింప నైరావతారూఢుండైన దేవతా సార్వభౌముచందంబునఁ బ్రవేశంబు చేసె నంతక మున్న యాయితంబులయిన హర్మ్యప్రాసాదంబుల బల భద్రపుండరీకాక్షులు నానాదేశాగత రాజన్యులను భీష్మాదులను విడియ నియమించి యక్రూరు మందిరంబున ననుజ సమేతుండైన యజాతశత్రునుంచి యఖిలబలంబులకు సకల పదార్థంబు లొసంగుచుఁ గతిపయదినంబులు నిల్పి యొక్క నాఁడు కృష్ణుం డుగ్రసేన శూరసేన వసుదేవ పురస్సరంబుగా భీష్మ ద్రోణాది మాన్యులకును యుధిష్ఠిరాది పాండవేయులకును సుయోధనాది గాంధారేయులకును రాధేయాది మహాయోధవీరులకును ద్రుపద విరాటాది నానా దేశాధీశ్వరులకును ఘటోత్కచాలంబుస హలాయుధాది

రక్షోనాయకులకును జీని చీనాంబరానర్ఘ్య రత్నాభరణ తురంగరత్న చతుర్దంతదంతావళాది నానావస్తువ్రాతం బులును వలయువారలకు దోరహత్తుగా నొసంగి యందఱ ననిచి యందు నయ్యుధిష్ఠిరున కెఱింగించి యర్జునుం దన యొద్ద నునుచుకొని సుఖంబుండెనంత. 139

సీ. అయ్యుధిష్ఠిరుఁడు భీష్మాది కౌరవ వృద్ధు
లును ధార్తరాష్ట్రులు జనపతులును
దనతోడ నేతేర ననుపమసంతోష
భరితుఁడై ఖాండవప్రస్థమునఁ బ్ర
వేశంబుచేసె భూమీశులనందఱుఁ
ధమనాళ్ల నిల్పి సోదరులుఁ దాను
నిత్యసంతుష్టులై నిరతంబు బ్రాహ్మణ
పూజసేయుచు మహాభూరిమహిమఁ

తే. గీర్తిసౌహార్దములు గడుపూర్తిఁ జెంది
యెపుడుఁ దనయందె నిలువంగ విపులశౌర్య
వీర్యధైర్యజవములతో విభవ మెసఁగఁ
జిరతరశ్రీల రాజ్యంబు సేయుచుండె. 140

క. అని శుకయోగీంద్రుం డ
య్యనిమిషరాట్పౌత్త్రునకు దయాపరుఁడై చె
ప్పిన వృత్తాంతము సంతస
మున సూతుఁడు శౌనకాదిమునులకుఁ జెప్పెన్. 141

శా. శ్రీమత్కాశ్యపగోత్ర దుగ్ధజలధిశ్రీ కామినీసోదరా
హేమక్ష్మాధరధీర బుద్ధిజితభోగీంద్రామరాచార్య సం
గ్రామోపార్జితభూరిభూవరసమగ్రప్రాభవా పన్నగ
స్వామి క్ష్మాధరకూర్మభూమిభరవాస్తవ్య స్వబాహార్గళా.

క. కృష్ణాంబికాకుమారక
కృష్ణాంఘ్రిసరోజయుగళకీర్తనసేవా
నిష్ణాత నిఖిలభువనచ
రిష్ణు సముజ్జ్వలయశః పరిష్కృతమూర్తీ. 143

శ్రీవృత్తము.—
శ్రీరమణీవార సరసీరుహామదభ్రమర
శిష్టజనరక్షణమహీమం
దార జలజాతనయనాహ్లాదయకైరవసు
ధాకర నదీవరగభీరా
వైరివసుధారమణవారణసమూహమృగ
వల్లభ నిలింపపతిభోగా
నీరజభవప్రణయినీకరలసత్కమల
నిస్సృతమరందనిభవాక్యా. 144

గద్యము. ఇది శ్రీమత్కౌండిన్యగోత్రపవిత్ర చరిగొండ తిమ్మ నామాత్యపుత్త్ర సకలవిద్యాపారీణ శతఘంట సురత్రాణ సుకవిజనవిధేయ ధర్మననామధేయప్రణీతం బయినచిత్ర భారతం బనుపురాణకథయందు సర్వంబును నష్టమాశ్వాసము.

సంపూర్ణము.

చెన్నపురి: వావిళ్ల రామస్వామిశాస్త్రులుఅండ్ సన్స్ వారి
'వావిళ్ల' ప్రెస్సున ముద్రితము.—1934.